A-000456

సంపుటము – X
నెం. 3

27 నవంబరు, 1997,
గురువారము,
(శక సం. 1919,
అగ్రహాయణ–6)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ. నెం.
1.	సభా కార్యక్రమము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి.	.. 321
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.	.. 327
3.	స్వల్పవ్యవధి ప్రశ్న – వ్రాతపూర్వక సమాధానములు.	.. 349
4.	జీరో అవర్.	.. 353
5.	అర్జీల సమర్పణ.	.. 390
6.	సభా సమక్షములో ఉంచిన పత్రములు.	.. 394
7.	కమిటీ నివేదికల సమర్పణ: ప్రభుత్వరంగ సంస్థల కమిటీ నివేదిక.	.. 394 ..
8.	ప్రభుత్వ ప్రతిపాదన: 1963, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు చట్టం షెడ్యూలులో "మాక్సీకాబ్" అను కొత్త కేటగిరి చేర్చుటను గూర్చి."	... 395

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు
		శ్రీ డి. అప్పల సూర్యనారాయణ
		శ్రీమతి కె. ప్రతిభాభారతి
		శ్రీ కర్రి సుబ్బారెడ్డి
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
ఉపకార్యదర్శులు	:	శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ఎ.కూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ వి. కాశిరాజు
షేష్ రిపోర్టర్	:	శ్రీ వి. లక్ష్మీనారాయణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పన్నెండవ సమావేశము : తొమ్మిదవ రోజు)

గురువారము, నవంబరు 27, 1997

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

సభాకార్యక్రమము

. వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(All the Members belonging to Congress-I, CPI and CPM on their legs)

Sri P. Nageshwar Rao (Khammam):- Sir, we have given Adjournment Motion.

Sri P. Janardhan Reddy:- Sir, power ....

(Interruptions)

Mr. Speaker:- I have received three Adjournment Motions.The first one is given notice of by Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkat Reddy, Kanna Lakshminarayana, K. Bapi Raju, D.L. Ravindra Reddy, J.C. Diwakar Reddy, D. Nagender, K.R. Suresh Reddy, E. Pratap Reddy, D.S. Redya Naik, N. Venkatrama Raju, Gudibanda Venkat Reddy, S. Sambaiah, R. Venkat Reddy, T. Jeevan Reddy, N. Varadarajulu Reddy, Y.S. Vivekananda Reddy and M. Sikhamani with regard to shortage of power supply in the State with special reference to supply of power to the ryots in the State. It has been disallowed. You discuss it in drought.

The second Adjournment Motion was given notice of by Sarvasri P. Indra Reddy, P. Purushotama Rao, Y. Kista Reddy and M. Narsimhulu with regard to injustice done to the Telangana region in providing only 2.25 lakhs of posts as against 6.25 lakhs of posts ought to have been provided from out of 15.25 lakh posts created in Government sector, public

out of 15.25 lakh posts created in Government sector, public undertakings and corporations since the formation of Andhra Pradesh. It has been disallowed. You discuss it in the Backward areas of the State.

The third Adjournment Motion is given notice of Sarvasri Ch. Vittal Reddy, P. Nageshwar Rao G. Mallesh, K. Subba Raju, V. Satyanarayana, K. Ramakrishna and D. China Mallaiah. It is with regard to the incident that occurred on 24.11.1997 in Srirampuram, Singareni Workers Union Office of Adilabad District destroying the furniture worth of Rs. 1,25,000/- by the Naxalite group of Singareni Karmika Samakhya. It has been disallowed. You can raise it in Zero Hour.

Now Question No. 4239.

(The Minister for Medical and Health tried to read out the answer amidst interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- సార్, రాష్ట్రంలో పవర్ సరిగా లేక ప్రజలు చాలా యిబ్బందిపడుతున్నారు. యిది చాలా యింపార్టెంట్ సార్. యిప్పుడు అవకాశం యివ్వండి

Mr. Speaker:- Atleast today you cooperate with us. I will see that discussion on drought begins. Please cooperate. Please don't waste the time of the House. You can discuss it in drought. It will come today. The first speaker will be from your Party.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్ష, ఈ రోజు తొమ్మిదవ రోజు. ఈవేళ కూడా కరువు మీద చర్చించడానికి కరువు అయితే ఎలా సార్. మనకు చాలా యిబ్బంది కలుగుతోంది.

Mr. Speaker:- Let us not waste even a single minute. We will see that discussion on drought begins today. I will try my level best to bring discussion on drought in the morning itself.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- ఎఫ్. అండ్ టి. విషయం కాదు, బిండారావిల్స్ విషయం కాదు, ఎందుకు వాళ్ళు ఆ విధంగా భయపడుతున్నారు. కనీసం మూడు గంటల పాటు కూడా పవర్ సరిగా సరఫరా కావడం లేదు.

Mr. Speaker:- Please cooperate. Let us not waste even a single minute. I will close Question Hour at 10 '0 clock. After that I will give opportunity in Zero Hour. Afterwards, I will take up matters under Rule 304. At 12.00 noon or 12.30 p.m. I will bring drought.

శ్రీ డి· నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- సార్, మూడు గంటలపాటు కూడా యివ్వడం లేదు· ఈ ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలి· గ్రామాలలో రైతులు యిబ్బంది పడుతున్నారు సార్?

Mr. Speaker:- I will bring drought discussion at 12.00 noon or 12.30 p.m.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, కశ్చన్ అవరీను వాయిదా వేసి దీన్ని చెకప్ చేయాలి· రాష్ట్రంలో విద్యుత్ కొరత చాలా తీవ్రంగా వుంది·

Mr. Speaker:- Already so many issues have been posted. Let us not waste even one minute. So many issues have been posted. You can discuss. First opportunity will come to you on drought. You discuss the same subject. I don't prevent you at all. You can discuss. I have no objection. Let us not waste even one minute. I am very clearly saying that at 10 0' clock, I will close Question Hour. I will give half an hour for Zero Hour upto 10.30 a.m. For one hour, there will be discussion on matters under Rule 304. At 12.00 noon, I will bring discussion on drought. You can discuss. Now Question No. 4239. Minister for Health.

(The Minister for Medical and Health once again tried to read out the answer amidst interruptions)

Let us not waste time. Today is the 9th day. We are not able to discuss even the posted matters. Let us confine to the business. Today we will discuss drought during which you can raise the same issue. Let us not waste even five minutes. Time is very important today and tomorrow. Please don't waste.

Sri D. Nagender:- Power is also an important issue. What is this?

Mr. Speaker:- You can discuss it during drought. I don't prevent you. I request you to resume your seats. First opportunity will be given to you on drought. I don't prevent you. You discuss whatever you want today in drought.

Sri P. Janardhan Reddy:- Sir, mike.

Mr. Speaker:- I don't permit you during Question Hour. If time is there, I will put for discussion. I have no objection at all.

Sri D. Nagender:- Tomorrow.

Mr. Speaker:- Tomorrow there are other issues. I will give you opportunity. No problem. You can discuss tomorrow if you want, but today let us not waste time.

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):- సార్, కరువు వేరు, కరెంట్ విషయం వేరు· దానికి, దీనికి లింకు పెట్టకండి సార్· పర్మిక్యులర్ విషయం మీద కూడా మాట్లాడనీయకుంటే ఎలా సార్·

Mr. Speaker:- Hear me. We don't have any time. I don't object. I don't prevent you. You speak on power also.

శ్రీ బి· జీవన్‌రెడ్డి:- బంజారాహిల్స్ విషయం కాదు, ఎల్·అండ్ టి·విషయం కాదు, మేము ప్రజాసమస్యల గురించి మాట్లాడుతాం·

Mr. Speaker:- They are suffering because of you. I can't allow you to waste time. Please resume your seats. This is not the way to behave daily. You are not interested in discussing issues already posted, but you are bringing a new issue and spoiling the time.

(Repeated interruptions from the Congress-I Members and protest to the same by CPM Members.)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కూడా ప్రజలు యిబ్బంది పడుతున్నారు. రైతులు ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారు. రైతుల మీద లాఠీ ఛార్జీ చేస్తారా మీరు?

Mr. Speaker:- I am sorry. You don't confine to the issues decided in the Business Advisory Committee.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఎలక్ట్రిసిటీ బోర్డుకు రైతులు వెళితే కొట్టి పంపించారు. ముఖ్యమంత్రి రోజా ఢిల్లీకి పోవడం, మళ్లీ హైదరాబాదుకు రావడం జరుగుతోంది. రైతుల సమస్యలు పట్టించుకోకుండా ఈ విధంగా తిరిగితే ఎలా సార్. ప్రజా సమస్యల గురించి ఎవరికి చెప్పుకోవాలి.

(అంతరాయం)

Mr. Speaker:- You have not discussed the issues included in the agenda. How can I bring in a new issue?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- స్పీకర్ సార్, ఈ పవర్ సరిగా లేకపోవడం వల్ల తెలంగాణాలో రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు.

Mr. Speaker:- I am sorry. You cannot prevent. Every day you cannot kill time. It is not good. I am sorry. Then I don't bring in for discussion at all. Unless you complete the agenda decided in the Business Advisory Committee, I don't bring in new issues. You have not raised this issue in the Business Advisory Committee. Whatever you have raised, I have brought before the House. If you don't complete the eleven issues, I don't bring in new issues. Now, the Minister for Health.

(The Minister for Medical and Health once again tried to read out the answer amidst interruptions)

I am sorry. This is not the way. You nhave not completed even a single issue out of the eleven issues decided in the Business Advisory Committee. How can I bring a new issue?

9·10 ఉ· శ్రీ బి· జీవన్‌రెడ్డి:- ప్రభుత్వ బాధ్యత అధ్యక్షా, ·····

Mr. Speaker:- I am sorry. Not the Government.

(Interruptions)

I am sorry. I can't bring in new issues unless you complete the eleven issues which have been raised. I am very firm. If you say like that. I will be very firm. Unless you complete the eleven issues which have been decided in the Business Advisory Committee, I don't bring in any new issue. If you want to discuss it, you discuss it in drought. I will permit you.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీకి మొన్న పిలుస్తామన్నారు ···

(అంతరాయం)

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:- బ్యాక్‌వర్డ్ ఏరియాస్, డ్రౌట్, కరువు అంటే ···

Sri D. Nagender:- Sir, tomorrow.

Mr. Speaker:- How can I post tomorrow. Only tomorrow is available. You have raised 11 issues in the Business Advisory Committee and I have posted them. Unless you complete the 11 issues, how can I take up a new issue? There is no time. If time is there, I can take up another issue. Today and tomorrow you complete drought and day after tomorrow I will take up backward areas. If you complete them, I will take up other issues. I am very clear. Unless you complete the eleven issues which have been decided in the Business Advisory Committee, how can I bring in another issue?

Sri M. Kodanda Reddy:- Sir, power ....

Mr. Speaker:- I am sorry. How many issues you bring in a day? కోదండరెడ్డిగారు మీరు వినలేదేమో, నేను చెప్పేది వినండి ··· I am very clear ఇవాళ, రేపు మీరు డ్రౌట్ ·····

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:- రైతులను మాట్లాడనివ్వరు· వాళ్లను కొట్టి వంపుతారు····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- పవర్ ఇంపార్టెంట్ ఇష్యూ· గవర్నమెంట్ ····

Mr. Speaker:- Don't ask me to repeat. Let us not waste time. Even a single minute is very important. Today and tomorrow you discuss drought. I will take up discussion on backward areas in the State.

శ్రీ కనుమూరి బాపిరాజు (అత్తిలి):- పవర్ ఎస్సెన్షియల్ సర్· పవర్ లేనిదే ఏమి లేదు·

Mr. Speaker:- You discuss in drought. I don't prevent you.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

గ్రామాల్లో ఎం·బి·బి·యస్· వైద్యుల సేవ

71-

*4239- సర్వశ్రీ పి· జనార్ధన్‌రెడ్డి, డి·ఎఫ్· రవీంద్రారెడ్డి (మైదుకూరు), గాదె వెంకటరెడ్డి (పర్చూరు), కె· లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), జె·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి), కె·ఆర్· సురేష్‌రెడ్డి (బాలకొండ), ఎన్· వరదరాజులరెడ్డి (పొద్దుటూరు):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎం·బి·బి·ఎస్· డిగ్రీని ప్రదానం చేసే ముందు ప్రతి వైద్యవిద్యార్థి, హౌస్ సర్జన్‌షిప్‌తోపాటుగా గ్రామాలలో పనిచేయడాన్ని తప్పనిసరి చేయాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా;

(ఆ) లేనిచో, ముఖ్యంగా, అల్పాదాయ వైద్యులు పెద్ద సంఖ్యలో గ్రామాలలో నియామకాన్ని నిరాకరిస్తున్నప్పుడు వైద్యుల సేవలను గ్రామీణ ప్రాంతాలలో ఏవిధంగా లభ్యం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది;

(ఇ) గత మూడు రిక్రూట్‌మెంట్ల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఎజన్సీ ప్రాంతాలలో పని చేయడానికి నిరాకరించిన/జాయిన్‌కాని పురుష, మహిళా వైద్యుల సంఖ్య ఎంత?

వైద్య,ఆరోగ్య శాఖమంత్రి (డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి):- (అ) లేదండీ·

(ఆ) ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య సర్వీసులలో నియమించబడిన డాక్టర్లు, తమ సర్వీసుల రెగ్యులరైజేషనుకు, ఇంక్రిమెంట్లను డ్రా చేయడానికి తప్పనిసరిగా 3 సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో పనిచేయాలి అని ఒక షరతును నియమావళిలో పొందు పరచడమైనది· గిరిజన ఆరోగ్య సర్వీసులను ఏర్పాటు చేసి, 252 డాక్టర్ల పదవులను భర్తీ చేయడం జరిగింది·

(ఇ) గత మూడు రిక్రూట్‌మెంట్లలో ఈ క్రింద తెలియజేసిన మహిళా, పురుష డాక్టర్లు ఉద్యోగాలలో చేరలేదు·

		పురుషులు	మహిళలు
1993–94	గ్రామీణ	136	74
1996	గ్రామీణ	8	3
1996	గిరిజన	10	6
1997	గ్రామీణ	6	2

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, హౌస్ సర్జన్‌లతోబాటు, ఎమ్‌బిబిఎస్ డిగ్రీ పొందడానికి ముందు ప్రతి ఒక్క వైద్య విద్యార్థి తప్పనిసరిగా గ్రామాలలో సర్వీసు చేయాలనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందా అంటే లేదన్నారు· ప్రభుత్వం పట్టుబట్టి నప్పుడు కంపల్సరీ ఏదైనా పెట్టాలి· కంపల్సరీ పెట్టాలంటే సిటీలో ఉన్న వారు గ్రామీణ ప్రాంతాలకు పోవాలంటే స్పెషలీగా రాయితీలు ఇస్తే బాగుంటుంది· 1993, 94, 95, 96లో పోలేదని చెప్పడం జరిగింది· వారు ఎందుకు వెళ్లలేదు? వారి ఇబ్బంది ఏమిటి? వైద్యరాబాదు చుట్టుపక్కల ప్రాంతాలు చూసిన తరువాత వారు ఇబ్బంది తెలియచేస్తున్నారు వైద్యరాబాదులో ఎమ్·బి·బి·ఎస్· చేసిన తరువాత గ్రామాలకు వెళ్లాలంటే వెళ్ల లేకపోతున్నారు· గ్రామీణ ప్రాంతాలలో గిరిజన ఏజెన్సీ ఏరియాలలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని ఫిలప్ చేశారు? వారు అక్కడికి వెళ్లడానికి కొత్త రాయితీలు ఏమైనా ఆఫర్ చేశారా? ఏమైనా కన్‌సెషన్ ఇస్తే వెళ్లడానికి ముందుకు వస్తారు· దానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది?

డాక్టర్ ఎస్· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ హౌస్ సర్జన్ చేసేటప్పుడు విద్యార్థులకు రూరల్ పోస్టింగు కూడా ఉంటుంది· గ్రామీణ ప్రాంతాలలో పోస్టింగు ఇవ్వాలనుకున్నప్పుడు, వారు పోస్టు గ్రాడ్యుయేషన్‌కు అప్లై చేయాలంటే గ్రామీణ ప్రాంతాలలో 1, 2 సంవత్సరములు పని చేసే వీలుంది· మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకారం ఒక సంవత్సరం హౌస్ సర్జన్‌షిప్ ఉండాలి· దాని తరువాతనే డిగ్రీ వస్తుంది· అప్లై చేసేందుకు వారు రూరల్ ఏరియా లోపల డాక్టర్లుగా పనిచేయాలనే నిబంధనలు ఉంచుకోవచ్చు· ఇప్పుడు 700 డాక్టరు పోస్టులు ఖాళీలు ఉన్నాయి· ప్రభుత్వం కూడ అనుమతించింది· పైకోర్టు ఎస్·సి·లలో ఉన్న వర్గీకరణ కోసం స్టే ఇచ్చారు· స్టేను వెకేట్ చేయించి సీట్లను భర్తీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మొత్తం శాంక్షన్ అయిన పోస్టులు ఎన్ని? గిరిజన ఏరియాలలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి· అక్కడ వారి ఖర్చులకు సరిపోవడం లేదు· దాని గురించి ప్రభుత్వం నిర్ణయము చెసి వారికి కన్‌సేషన్ ఇవ్వడానికి ముందుకు వస్తుందా? పి·డి· భేయాలంటే గ్రామీణ ప్రాంతాలలో సర్వీసు చెయాలని చెబుతున్నారు· వారు అక్కడ సర్వీసు చేయాలంటె వారికి తగిన వసతులు లేకుంటె ఎలా వెళతారు? అసలు ఎన్ని శాంక్షన్ పోస్టులు ఉన్నాయి· ఎస్·సి·, ఎస్·టి·లు కోర్టుకు ఎందుకు వెళ్ళడం జరిగింది?

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– గ్రామీణ ప్రాంతాలలో మొదటిసారిగా ఆంధ్రప్రదెశ్‌లో ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ క్రియెట్ భేయడం జరిగింది· 250 మంది డాక్టర్లను భిలష్ చేసుకున్నాము· వారి వద్ద నుండి యాభైవేల రూపాయల బాండ్ తీసుకున్నాము· వారు ఐదు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో పని చెయాలనే నిబంధనతో నియమించుకున్నాము దాని ప్రకారము 250 మంది డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్నారు· రూరల్ ఏరియాలలో కూడ యూనియన్స్ వచ్చి వారు రెంట్ ఫ్రీ క్వార్టర్స్ ఇవ్వమని, అలవెన్సు ఇవ్వ మని అడుగుతున్నారు· దానిని కూడా పరిశీలిస్తున్నాము·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, While answering question No. (a) నో అన్నారు మంత్రిగారు· మా ఉద్దేశ్యము ఏమిటంటే విద్యార్థులు చదువు కొనేటప్పుడు రూరల్ ఏరియాలలో చదువుకొంటె ప్రజలకు సేవ భేసే అవకాశం ఉంటుంది· అది ఒక గ్యారంటీగా కూడా ఉంటుంది· ప్రభుత్వం దయచేసి భవిష్యత్తుగా కన్సిడర్ చెసి తప్పనిసరి భేస్తె బాగుంటుంది· డాక్టర్లు రూరల్ ఏరియాలలో 3 సంవత్సరాలు పని భేసె కండిషన్ బాగానె ఉంది· ప్రభుత్వం ఎంతమందికి మూడు సంవత్సరాలు పూర్తి కాకుండా వివిధ కారణాల వల్ల రిలాక్సేషన్ ఇచ్చింది? కొందిమంది డాక్టర్లకు సంబంధించి ఎవర్నైనా రికమెండెషన్ చేసుకుంటే వాళ్లను ప్రత్యేకంగా కన్సిడర్ చేసి డెప్యూటెషన్ మీద పెట్టారు·

9·20 ఉ· మోర్ నో, ట్రయిబల్ ఏరియాలలో పనిభేసే డాక్టర్లను కూడా ఏవో కారణాలు చూపించి డిప్యుటేషన్‌పై పంపారు, వీటిని కూడా కేన్సిల్ భేస్తారా అని అడుగు తున్నాను·

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– రీసెంట్‌గా ఈ సిస్టంలో స్పెషల్టెడ్ డాక్టర్లను కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో నియమించడం జరిగింది· మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తికాకున్నా ఆర్థోపెడిక్ సర్జన్‌గానీ, వేరే సర్జన్‌గాని లేక ఎం·డి· పీడియాట్రిక్స్ గానీ – అలాంటి స్పెషలిస్టుల సర్వీసెస్‌ను బాగా ఉపయోగించుకోవా లన్న ఉద్దేశ్యంతో కొన్ని రిలాగ్జేషన్స్ భేసింది కరెక్ట్· ఇక ట్రయిబల్ హెల్త్ సర్వీసెస్‌లో వున్న 252 మందిలో ఏ ఒక్కరిని కూడా డిప్యూటేషన్‌పై గాని, వేరే విధంగా గాని మార్చ లేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– స్పెషలిస్ట్స్‌కు రిలాగ్జేషన్ ఇచ్చారు· నేను మనవి భేసేది ఆర్థోపెడిక్ సర్జన్స్‌కుగానీ, పీడియాట్రీషియన్స్‌కుగానీ – హోస్ట్ గ్రాడ్యుయేట్స్‌కు

పి·హెచ్·సి·లలో పోస్టింగ్స్ ఇచ్చారు· అయితే వారికి స్పెషలైజేషన్ ఉందని జనరల్ హాస్పిటల్స్‌లో వేశారు· నేను కోరేది ఏమిటంటే రూరల్ ఏరియాస్‌లో కూడా వారి సర్వీసెస్ అవసరం· ఆర్థోపెడిక్ సర్జన్స్ సర్వీసెస్‌గానీ, పీడియాట్రీషియన్స్ సర్వీసెస్‌గానీ రూరల్ ఏరియాస్‌లో కూడా అవసరమే కాబట్టి వారిని అక్కడ ఉంచమని కోరుతున్నాను·

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– రవీంద్రారెడ్డిగారు కూడా డాక్టరే· పి·హెచ్·సి·లలో ఆపరేషన్ ఫెసిలిటీస్ లేవు, థీయేటర్స్ లేవు, అలాంటి పిహెచ్·సి·లలో ఆర్థోపెడిక్ డాక్టర్స్, సర్జన్స్ వుంటే వారి సర్వీసెస్‌ను పూర్తిగా ఉపయోగించుకోలేము· దానిబదులు ఎక్కడైతే డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఖాళీలు వున్నాయో అక్కడ వారిని తీసుకోవడం జరిగింది· అంతే తప్ప వేరే ఉద్దేశం లేదు· గ్రామీణ ప్రాంతాలలో ఉపయోగపడేవిధంగా ఇవన్నీ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– ఇప్పుడు ఏ గవర్నమెంట్ హాస్పిటల్‌లో వున్న ఆపరేషన్ థీయేటర్స్ కూడా సర్జరీకి ఉపయోగకరం కాదు· నిజంగా చెప్పాలంటే ఉస్మానియా హాస్పిటల్ వంటి పెద్ద హాస్పిటల్‌లో వున్న థీయేటర్స్ కూడా ఉపయోగకరంగా లేవు· అలాంటప్పుడు దీనిని ఒక సాకుగా తీసుకొని పి·హెచ్·సి·లలో స్పెషలిస్టులను వేయడం లేదు· అసలు పీడియాట్రీషియన్స్‌కు ఆపరేషన్ థీయేటర్స్ ఎందుకండీ? అందువల్ల పీడియాట్రీషియన్స్, డెర్మిటాలజిస్ట్స్ వంటి వారు అక్కడ వుంటే వుండనివ్వండి· అంతేకాని పి·హెచ్·సీలలోని పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ అందరినీ తీసుకువచ్చి జనరల్ హాస్పిటల్స్‌లో పెడితే ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది·

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి:– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్యం చేయించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు· ఎందుకంటే మా దగ్గర కామనూర్ గ్రామంలోని పి·హెచ్·సి·లో ఒక డాక్టరును పోస్ట్ చేయడం జరిగింది· మళ్ళీ మూడు నెలలకే ట్రాన్స్‌ఫర్ చేశారు, ఆయనను మూడు నెలల క్రిందట ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది· ఎక్కడ పోస్ట్ చేసిన డాక్టర్‌ను అక్కడ ఏ 3 సంవత్సరాలపాటు పనిచేయించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే ఎందుకు ఈరకంగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు? పి·హెచ్·సి·లలో ఆపరేషన్ థీయేటర్స్ కూడా సర్వనాశనం అయిపోయిన పరిస్థితులు ఉన్నాయి· ఒకచోట పోస్ట్ చేసిన డాక్టర్‌ను అక్కడే 3 సంవత్సరాలు ఉంచడం అనేది ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటేనే అమలుజరుగుతుంది· ఇలా ట్రాన్స్‌ఫర్ చేయడంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా చేయాలనే పరిస్థితి వస్తున్నది·

మిస్టర్ స్పీకర్:– మీరు సప్లిమెంటరీ అడగాలే గాని స్పీచ్ ఇస్తే ఎట్లా? టైం ఎక్కువుంది మనకు?·····

శ్రీ ఎన్· వరదరాజులు రెడ్డి:– ఈ ప్రభుత్వం అంతా సిఫారసులతోనే నడుస్తున్నది····

శ్రీ గాడె వెంకటరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి· అయితే వీటిలో మేల్, ఫిమేల్ డాక్టర్లు వుండాలన్న నిబంధన వుంది కాని చాలా కేంద్రాలలో మేల్ డాక్టర్ లేరు, ఫిమేల్ డాక్టర్ లేరనే విషయం మనవిచేస్తున్నాను· ముఖ్యంగా రూరల్ ఏరియాలలో ఏమాత్రం సౌకర్యాలు లేకపోవడంవల్ల అక్కడ డాక్టర్లు వుండడం లేదు· వారంతా పట్టణాల్లో వుంటున్నారు· అందువల్ల వారికి ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పిస్తే తప్ప అక్కడ వుండరు· వారికి వివిధమైన ఇన్సెంటివ్స్ ఇస్తారనేది ఒక అంశం· ఇక మూడవది ఏమిటంటే చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భవనాలు లేవు· డాక్టర్లు వుండడానికి సౌకర్యాలు లేవు· అందువల్ల వారికి సౌకర్యాలు కల్పిస్తారా? ఇక నాలుగవ అంశం ఏమిటంటే చాలామంది డాక్టర్లు ఉద్యోగాలలో చేరిన తరువాత సెలవు పెట్టి విదేశాలకు వెళ్లి ప్రాక్టీస్ చేసి డబ్బు సంపాదించుకొంటున్నారు· వారు సెలవుల్ని కలాగే కంటిన్యూ చేయడానికి యాక్సెప్ట్ చెస్తున్నారు· అలాకాకుండా వారి సర్వీసెస్‌ను టెర్మినేట్ చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె· రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, మంత్రిగారికి కూడా తెలుసు, చాలామోట్ల ఒక్కొక్క డాక్టరును 3, 4 పి·హెచ్·సి·లకు ఇన్‌ఛార్జ్‌గా నియమించారు· చాలా మంది డాక్టర్లు సెలక్ట్ అయిన తరువాత విదేశాలకు వెళ్ళడం లేక పై చదువులు చేస్తున్నారు· అలా జరగకుండా వుండాలంటే డాక్టర్ల అపాయింట్‌మెంట్ జరిగిన తరువాత ఇన్ని సంవత్సరాలపాటు లీవ్ వేరియడ్ వుండదు అని కఠినమైన నిబంధన పెడితే బాగుంటుంది· ఇక రెండవది ఏమిటంటే ఇంటర్వ్యూలు జరిపేటప్పుడు ఎన్ని పోస్టుల్ని భర్తీచెయకలసి వుందో ఆ ప్రకారం అభ్యర్థుల్ని పిలిచి వాటిని మాత్రమే భర్తీచేస్తున్నారు· అలా కాకుండా సెలక్షన్ లిస్టు తయారుచేసి ఎప్పుడెప్పుడు ఖాళీలు ఏర్పడతుంటాయో అప్పుడప్పుడు ఆ లిస్టులోని అభ్యర్థులను ఎబ్జార్బ్ చేసుకొంటూపోతే ఈ సమస్య పరిష్కారమౌతుంది· అందువల్ల సెలక్షన్ లిస్టును ఒకేసారి ప్రిపేర్ చెస్తారా?

శ్రీ ఎం·ఎ· గఫూర్ (కర్నూల్):– అధ్యక్షా, రాష్ట్రంలోని చాలా మండలాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లేవు· ప్రతి మండలానికి ఒక పి·హెచ్·సి·ని ఏర్పాటుచేస్తామని గవర్నమెంట్ పాలసీగా చెప్పారు· కాని చాలా మండలాలలో లేవు· కాబట్టి పి·హెచ్·సి·లు లేని మండలాలన్నింటిలో పి·హెచ్·సి·లను ఏర్పాటుచేస్తారా? ఇకపోతే పి·హెచ్·సి·లలో డాక్టర్లు లేరు· ముఖ్యంగా ఫిమేల్ డాక్టర్లు లేనందువల్ల గిరిజన ప్రాంతాలలోని మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు· అందువల్ల ఫిమేల్ డాక్టర్లను నియమించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటుందా? ఇక ప్రభుత్వం 2000 వేల సంవత్సరం నాటికి అందరికీ వైద్యం అందించాలంటోంది· అలాంటప్పుడు పి·హెచ్·సి·లలో ఎం·బి·బి·ఎస్· డాక్టర్లను నియమిస్తే వారు టౌన్స్‌లో ఉంటున్నారు· కాబట్టి ఒక కొత్త కాన్సెప్ట్ గురించి ప్రభుత్వానికి ప్రపోజల్ కూడా ఇవ్వడం జరిగింది· అదేమిటంటే వైద్యాలో బేర్‌ఫుట్ డాక్టర్స్ సిస్టం ఉంది· ఆ పద్ధతి మన దేశంలో వుండేట్టు చేస్తే బాగుంటుంది· రాష్ట్రంలో కొత్తగా శ్రీ ఇయర్స్ కోర్సును ప్రవేశపెట్టి ఆ కోర్సు పూర్తిచేసిన వారిద్వారా గ్రామాలలో వైద్య సహాయం కల్పించాలి· అలాంటి కోర్సును ప్రవేశపెడతారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కెకల్):– అధ్యక్షా, రాష్ట్రంలో 1100 పి.హెచ్.సి.లు వుంటే 700 డాక్టర్లు లేరని అన్నారు. అంటే ఇక ఎక్కడ వున్నట్లు? గ్రామాలలో ఏం వున్నట్లు? నేను దగ్గర దగ్గర 15 సంవత్సరాలనుంచి చూస్తున్నాను. ఈ శాసనసభలో వచ్చిన ప్రతి ఆరోగ్య శాఖామంత్రి ఖాళీలను భర్తీ చేస్తున్నాం, త్వరలో అప్పాయింట్‌మెంట్స్ చేస్తున్నాం అని చెప్పుకొంటూ వస్తున్నారే కాని అప్పాయింట్ అయిందీ లేదు, వారిని దగ్గరికి పోయింది లేదు. అందువల్ల గవర్నర్‌గారు చెప్పినట్లు ప్రతి ఊరినుంచి ఒకరిద్దరిని పిలిచి కొంత కాలం ట్రెయినింగ్ ఇచ్చి కనీసం ప్రాథమిక వికిత్స సదుపాయాలైనా గ్రామాలలో ఏర్పాటుచేస్తారా? లేకుంటే ఈ 700 పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అదయినా చెప్పండి.

శ్రీ సిపాచ విద్యాసాగరరావు (మెట్‌పల్లి).– అధ్యక్షా, మంత్రిగారు కడప జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా వున్నారు కాబట్టి కడప జిల్లాకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్వంత జిల్లా అయిన మహబూబ్‌నగర్‌ను కూడా మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారు రాష్ట్ర వ్యాపితంగా రిక్రూట్‌మెంట్ అయిన డాక్టర్లు జాయిన్ కాలేదని సమాచారం ఇచ్చారు. అసలు రాష్ట్ర వ్యాపితంగా రూరల్ ఏరియాస్‌లో ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి, ఎన్ని పోస్టులు భర్తీకావలసి వుంది అనేది చెప్పాలి. ఇంతకుముందు చెన్నాలో వున్నట్లు బేర్‌ఫుట్ డాక్టర్లకుగానీ, జనతా ప్రభుత్వం వున్నప్పుడు రాజ్‌నారాయణగారు ప్రవేశపెట్టిన సెంట్రల్ స్కీమ్ క్రింద గానీ పని చెస్తున్నవారికి ఇంతవరకూ సేలరీస్ కూడా ఇవ్వడం లేదు. అందువల్ల మీరు వెంటనే అక్కడ డాక్టర్లను పోస్ట్ చేయించకపోతే గ్రామాలలో వుండే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్‌కైనా 1, 2 సంవత్సరాలు ట్రెయినింగ్ ఇచ్చి వారి సర్వీసెస్‌ను ఉపయోగించుకొనే పద్ధతి ఎందుకు ఆలోచించరు?

9 30 ఉ

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– స్పీకర్ సార్, మొత్తం రాష్ట్రంలో కనీసం 20 వేల డాక్టర్ అన్‌ఎంప్లాయీస్ వున్నారు. వారికి పోస్టింగ్స్ ఇవ్వడం లేదు కనీసం లాస్టు 10 ఇయర్స్‌నుంచి అప్పాయింట్స్ లేవు. డాక్టర్స్ రూ. 19/– లకు డేలీ వేజెస్ మీద పనిచేస్తున్నారని మీరు చెప్పారు. దానిని ఎన్‌హాన్స్ చేయాలి. ఆ సాలరీస్ గురించి ఆలోచిస్తారా? 4 వెలు, 5 వేల రూపాయలు ఇచ్చే వారికి కేవలం 19 రూపాయలు ఇస్తే ఎట్లా? ఈరోజు ఒక మేస్త్రీ రోజుకు రూ. 140 తీసుకుంటున్నాడు. ఒక డాక్టరు మేస్త్రీకంటే తక్కువ అయిపోయిండు.

శ్రీ డి. శివరామ్:– ఎంతోమంది డాక్టర్స్ నిరుద్యోగులుగా వున్నారు. గ్రామాల్లోని హాస్పిటల్స్‌లో ఎన్నో ఖాళీలు వున్నాయి. ఇక్కడ సెలెక్షన్ ప్రాసెస్ చాలా లోపభూయిష్టంగా వుంది. మీద్వారా మంత్రిగారికి చెప్పేది ఏమిటంటే, ఎవరు అయితే గ్రామీణ ప్రాంతాలలో డ్రైవిల్ ఏరియాస్‌లో మొన్న జరిగిన సెలక్షన్‌లో కొంతమంది పోస్టు గ్రాడ్యుయేట్స్, సూపర్ స్పెషాలిటీస్ వారు ఉన్నారు. పోస్టుగ్రాడ్యుయేట్స్‌ను సెలెక్టు చేయకుండా ఎవరు అయితే గ్రామాలకు పోతారో వారినే సెలెక్ట్‌చేసి వుంటే బాగుంటుంది. ఎవరు అయితే రూరల్ హాస్పిటల్స్‌లో పనిచేస్తామని వ్రాసి ఇస్తారో వారికి మాత్రమే అప్పాయింట్ చేసి పంపించండి?

శ్రీ పి· శ్రీనివాస్‌రెడ్డి (బన్సువాడ):– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతంలో ఉన్న హాస్పిటల్స్‌లో చాలా రోజులనుంచి డాక్టర్లు కొరతవుంది· కొత్తగా ఎంతమందిని అప్పాయింట్ చేశారు· వారిలో ఎంతమంది జాయిన్ అయ్యారు? ప్రైమరీ సెంటర్స్‌లో జిల్లాల వారిగా ఎన్ని ఖాళీలు వున్నాయి· ఇంతవరకు ఎంతమందిని భర్తీచేశారు?

శ్రీ డి· నాగేందర్:– స్పీకర్ సార్, మంత్రిగారు ఇంతమంది అడిగిన ప్రశ్నలకు ఏ విధంగా సమాధానం చెప్పుతారో నాకు తెలియదుగాని, ఈ రూరల్ ఏరియాస్‌లో, ట్రైబల్ ఏరియాస్ పనిచయేడానికి డాక్టర్లకు మీరు ఎలాంటి సదుపాయాలు కలుగచేస్తున్నారు? పోవడానికి డాక్టర్స్ సిద్ధంగా వున్నారా? డాక్టర్స్ సిటిలోగాని, రూరల్ ఏరియాస్‌లో గాని చాలామంది ఐడిల్‌గా వున్నారా? వారు రూరల్ హాస్పిటల్స్‌కు పోకపోవడానికి గల కారణాలు ఏమిటి? మంత్రిగారు ఇన్ని వేకెన్సీస్ ఉన్నాయని చెప్పారు కిన్నరర్‌కట్‌గా ఫిగర్స్ ఇచ్చారు· వేరే ప్రశ్న అడిగితే ఫిగర్స్ ఇవ్వరు కాని దీనికి మాత్రం ఫిగర్స్ అన్ని మాపించారు· కాబట్టి, ఒక మొత్తెల్ మెడికల్ వాన్ ఇచ్చి మంత్రిగారిని పంపించండి.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ప్రాథమిక రోగ్య కేంద్రంలో డాక్టర్స్ కొరత వుండడానికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వుంటుందని నేను భావిస్తున్నాను· డాక్టర్స్ నియామకంలో ఖచ్చితంగా మూడు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతంలో పనిచేయాలని నిబంధన ఉన్నప్పటికి కూడా వారు పని చేయడం లేదు· స్పెషల్టెడ్ సబ్జెక్టు వున్నవారితో నియామకం చేయడంవల్ల, వారికి రిలాగేషన్ చేయడం వల్ల యీ పరిస్థితి ఉత్పన్నం అవుతున్నది· దీనిని ఎదుర్కొనడానికి రాష్ట్ర స్థాయిలో కాకుండా జిల్లా కలక్టరు అధినంలో డిస్ట్రిక్ట్‌వైజ్, డిసెంట్రలైజేషన్ చేసి సెలెక్షన్ చేస్తే స్థానికంగా జిల్లాలలో అక్కడికక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీలను భర్తీచేసే అవకాశం కలుగుతుంది· ప్రభుత్వం దీనిని పరిశీలిస్తుందాయని మీద్వారా మంత్రిగారిని అడుగుచున్నాను·

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– దాదాపు 1007 పోస్టులు వివిధ హాస్పిటల్స్‌లో గ్రామీణ ప్రాంతంలో డాక్టర్స్‌ను గవర్నమెంటు ఫిలప్‌చేయాలని డిపార్ట్‌మెంట్‌కు కొరడం జరిగింది· శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పింది కరెక్ట్ కాదు· నేను మంత్రిగా వుండి 800 పోస్టులను ఫిలప్‌చేశారు· 1007 పోస్టులను ఫిలప్ చేస్తే ప్రతి హాస్పిటల్‌లో డాక్టర్లు వుండే అవకాశం వుంటుంది· అన్ని పోస్టులను ఫిలప్‌చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– ఎంతకాలంమండి?

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– అది కోర్టులో వున్నది· సే వున్నది· ఇంకా, జాప్యం చెయకుండా కేవలం మెరిట్ ప్రాతిపదిక మీద పోస్టులను ఫిలప్ చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రాఘవరెడ్డిగారికి మనవిచేస్తున్నాను· తరువాత, శ్రీ వరద రాజులరెడ్డిగారు చెప్పారు· కొన్ని జిల్లాలలో ఎక్కువ పోస్టులు వుండవచ్చు, కొన్ని

జిల్లాలలో తక్కువ వుండవమ్మ. 1007 పోస్టులను ఫిలప్‌చేసి అన్ని హాస్పిటల్స్‌లో డాక్టర్లను వేస్తాము. తరువాత, కొంతమంది విదేశాలకు సెలవు పెట్టి పోతున్నారని చెప్పడం జరిగింది. అన్‌ఆథరైజ్డ్ అబ్సెంటు అయితే సర్వీసు రూల్స్ ప్రకారం చర్యతీసుకుంటాము. 5 సంవత్సరాలు దాటితేగాని చర్య తీసుకోలేము. రెండు సంవత్సరాలు అన్‌ఆథరైజ్డ్ అబ్సెంట్ వుంటే డిస్‌మిస్ చేయడానికి ఏ విధంగా సర్వీసు రూల్స్‌ను ఎమెండు చేయాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నది. రెసిడెన్షియల్ క్వార్టర్స్ వుంటే బాగా వుంటుందని డబ్బు ఇస్తే వారి పేరు మీద కట్టడానికి అభ్యంతరం లేదు. ఎవరు డబ్బు ఇస్తేవారి పేరు మీద క్వార్టర్స్ కట్టడానికి సిద్ధంగా వున్నాం. శ్రీ డి. శివరామ్‌గారు మాట్లాడుతూ, సెలెక్షన్ ప్రాసెస్‌లో తప్పు వున్నది; పోస్టు గ్రాడ్యుయేషన్ వారిని సెలెక్టు చేస్తున్నారని అన్నారు. రూరల్ సర్వీస్‌కు సంబంధించి ఎం.బి.బి.ఎస్. వారిని సెలెక్టు చయాలి కాని, వెడ్ చేసి సెలెక్టు అవుతున్నారు. తరువాత పోస్టు గ్రాడ్యుయేట్ అని బయటకు వస్తున్నది. డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో తక్కువ వున్నచోట వారి సర్వీసును ఉపయోగించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతంలో వున్న పి.హెచ్.సి.లలో సేవ చేసే అవకాశం వున్నది. స్పెషలైజ్డ్ రిక్రూట్‌మెంటు అవకాశంతో వారిని ఉపయోగించడం జరుగుతున్నదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. శ్రీ గఫూర్‌గారు చెప్పారు. బేర్ ఫూట్ ఆపరేటర్స్ గురించి చెప్పారు. వారి విషయంలో సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడి పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ, ట్రైబల్ ఏరియాస్‌లో సుమారు 250 మంది డాక్టర్స్ లేరని చెప్పారు. అక్కడ అందరినీ అప్పాయింట్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను. ఈరోజు గ్రామీణ ప్రాంతంలో మంచి వైద్యం, మెరుగైన వైద్యం అందించడానికి రూ. 30 కోట్లు ఇచ్చి ప్రతి హాస్పిటల్‌లో మెటీరియల్, ఇక్విప్‌మెంట్ రిపేర్, బెడ్స్, బెడ్‌షీట్స్ అన్ని కూడా పర్చేజ్ చేశాము. మంచి వైద్య సహాయం అందిస్తున్నాము. దానికి అందరి సహకారం కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, తమరు సమయం ఇచ్చారు. కాని, ఆ సమయానికి ఫలితం లేదని బాధ. ఎందుకంటే అధ్యక్షా, మినిస్టరుగారు సమాధానం చెప్పరు. సుమారు 800 పోస్టులు నా హయాంలో పూర్తి చేయలేదు కాని, మిగతావి కూడా భర్తీ చేయడానికి సిద్ధంగా వున్నాను అని చెప్పారు. స్పెసిఫిక్‌గా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏమిటి, 1007 పోస్టులని భర్తీచెయ్యడంలో ప్రభుత్వం నిర్ణయం ఏమిటి అనేది అసెంబ్లీకి స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది. ఈ మాట ఎందుకు చెబుతున్నాను అంటే గతంలో మునిసిపల్ మంత్రిగారు ఈ పట్టణానికి మంచి నీరు ఇవ్వకపోతే చెవి పట్టుకు లాగమన్నారు. చెవి పట్టి లాగడానికి ఆయన ఇక్కడ లేరు. మంత్రిగారు బాధ్యతగా స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇస్తే బాగుంటుంది.

9-40 ఉ.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:– 1007 పోస్టులను ఎక్కడెక్కడ వేకెన్సీలు వున్నాయో...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ కె· బాపిరాజు:– ప్రభుత్వం వద్ద గల ప్లాన్స్ ఏమిటి? నిధులు ఏమిటి? ఏ రకంగా చెయ్యబోతున్నారనేది కేటగారికల్‌గా చెబితే మాకూ, ప్రజలకూ గౌరవం ఉంటుంది·

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– ఈ రాష్ట్రంలో ఐ·ఎస్·ఐ· హాస్పటల్స్‌లో కానీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో కానీ, రూరల్ ఏరియాస్‌లో కానీ, గిరిజన ప్రాంతాలలో కానీ ఎక్కడెక్కడ వేకెన్సీలు ఉన్నాయో గుర్తించాము· 1007 వేకెన్సీలు వున్నాయి· వాటిలో రిక్రూట్‌మెంట్ జరపడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది· కొందరు కోర్టుకు వెళ్ళారు· దళితులలో ఎ·బి·సి·డి· వర్గీకరణ లేదని వెడితే కోర్టు స్టే ఇచ్చింది· కోర్టులో అప్పీల్ చేసి, దళితులకు తప్ప, మిగతా వారిని రిక్రూట్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– జనార్ధనరెడ్డిగారు చెప్పారు· తాను వచ్చినప్పటినుంచీ 8౦౦ పోస్టులు భర్తీచేశామన్నారు· వారు మొదట మధ్యంలో కొంతకాలం చేశారు· ఫారెస్ట్ శాఖలో ఉంది అడవులలో కొంత కాలం చేశారు·

మిస్టర్ స్పీకర్:– అవన్నీ బాగు చేసి, ఇప్పుడు హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చారు· ఇది కూడా బాగు చేస్తారు·

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– నా అవసరం జనార్ధన్‌రెడ్డిగారికి ఉంది· అందుకే వైద్యశాఖకి వచ్చారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– వారెం చెప్పారో మళ్ళీ చెప్పమనండి· వినలేదు· ఏజెన్సీ ఏరియాస్‌లో, గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్ పని చెయ్యాలి, ప్రజలకు సేవ చెయ్యాలనేది మా ముఖ్య ఉద్దేశ్యం· దానికోసం ఈ ప్రశ్న వెయ్యడం జరిగింది· దీనికి మంత్రిగారు అంటున్నారు· ఎం·బి·బి·ఎస్· చేసిన తరువాత మూడు సంవత్సరాలు పని చెయ్యాలి, ఇంక్రిమెంట్ అప్పుడే వస్తుంది, కంపల్సరీ అన్నారు· అప్పుడు డిగ్రీ ఇస్తాము అన్నారు· దానివల్ల సమస్య పరిష్కారం కాదు· డాక్టర్స్ వెళ్ళాలి అంటే వసతులు వారికి కల్పించాలి· రెసిడెన్షియల్ క్వార్టర్స్, అలవెన్సులు ఇస్తే బాగుంటుంది· అప్పుడే ఎవరయినా వెడతారు· కంపల్సరీ అంటే ఉద్యోగం సరిగ్గా చెయ్యరు· ఏ ఉద్దేశంతో అడిగామో, దానికి సరిగ్గా రిప్లయి ఇవ్వకపోతే ఎట్లా? చెప్పమనండి· ఎం·బి·బి·ఎస్·కి ఎంత డబ్బు ఖర్చు చేసినా నోటు రావడం కష్టం· అతి కష్టంగా చేస్తున్నారు· చేసిన తరువాత మూడు సంవత్సరాలు పని చెయ్యాలి, లేకపోతే ఇంక్రిమెంట్ రాదు, అప్పుడే పర్మనెంట్ చేస్తాము, ఉద్యోగ భద్రత ఇస్తాము, డిగ్రీ ఇస్తాము అనడం న్యాయం కాదు· వసతులు ఇప్పుడేం ఇస్తున్నారు? ముందు ఏం ఇస్తారు? చెప్పమనండి·

శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి):– రెండు విషయాలు మంత్రిగారిని అడగదలచుకున్నాను· ప్రధానంగా ప్రసూతి సౌకర్యాలు ఉండడం లేదు· కనీసం టెక్నీషియన్స్ అయి,

అవగాహన గల నర్సులు కూడా ఉండడం లేదు· గర్భిణీ స్త్రీలు చాలా ప్రమాదాలకు గురి అవుతున్నారు· వారికి ఏ రకమైన సౌకర్యాలు లేవు· ప్రాథమిక సౌకర్యాలు కల్పించే అవకాశం ఉందా? కోట్లాది రూపాయలు ఖర్చుచేసి డాక్టర్లను తయారు చేస్తున్నాము· వారు విదేశాలకు పోకుండా, వీసాలు రాకుండా ఏమయినా కంట్రోల్ చేసే అవకాశం ఉందా? గ్రామీణ ప్రాంతాలలో మూడు సంవత్సరాలు సర్వీస్ చెయ్యాలని అంటున్నారు· మూడు సంవత్సరాలు కాదు కదా మూడు నెలలు కూడా ఉండడం లేదు·

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్ ఉండాలంటే, వసతులు ఇవ్వాలని జనార్ధన్‌రెడ్డిగారు అన్నారు· కొన్ని గ్రామీణ ప్రాంతాలలో గవర్నమెంట్ క్వార్టర్స్ ఉన్నాయి· వసతులు లేనిచోట హెచ్·ఆర్·ఎ· ఇస్తున్నాము· ఇంకా ఏదయినా ఇన్‌సెన్టివ్స్ కావాలని యూనియన్స్ అడుగుతున్నాయి· ట్రయిబల్ వెల్ఫేర్‌లో రూ· 50 వేలకు, 5 సంవత్సరాలకు బాండ్ తీసుకున్నాము· వారు కూడా అడుగుతున్నారు· ఓరల్‌గా అధికారులు కూర్చుని మాట్లాడడం జరిగింది· అవి కూడా పరిశీలించి, మరిన్ని వసతులు కల్పించే ప్రయత్నం చేస్తాము· మెడికో లీగల్ కేసులు పి·హెచ్·సి·లకు ఇచ్చాము· అప్పుడు డాక్టర్స్ ఖచ్చితంగా ఉంటారనే ఉద్దేశంతో వాటిని అప్పగించడం జరిగింది· భారతిగారు చెప్పారు· విదేశాలకు వెళ్లకుండా చెయ్యాలన్నారు· అనాథర్నెజ్‌గా, పర్మిషన్ లేకుండా అబ్సెంట్ అయితే, రెండు సంవత్సరాలు రాకపోతే, వెంటనే డిస్‌మిస్ చెయ్యడానికి గాను వెంటనే పరిశీలించి, రూల్ ఛేంజ్ చేయడం జరుగుతుంది·

శ్రీమతి పి· భారతి:– ప్రసూతి సౌకర్యాల గురించి చెప్పలేదు·

(జవాబు లేదు)

కరీంనగర్ జిల్లా, యమపూర్ గ్రామ దళితులకు పట్టాలను జారీచేయుట

72–

*6125– శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, యమపూర్ గ్రామ దళితులు, నిర్ధారిత భూమి శిస్తును చెల్లిస్తూ, సర్వే నెం· 326లోని 12 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంగల ప్రభుత్వ భూమిని 50 ఏళ్లకు పైబడి సాగు చేస్తున్నా ఇంతవరకు వారికి స్వాధీనం ప్రకారం పట్టాలు జారీ చేయలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, స్వాధీనం ప్రకారం ఫలితము 1981 సంవత్సరపు ఓఎస్·నెం· 120 లో వొందిన మెట్‌పల్లి, జిల్లా మున్సిఫ్ కోర్టువారి 24·8·1986 తేదీగల 'కోర్టు డిక్రీ'ననుసరించి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి;

(ఇ) లేనిచో, అందుకుగల కారణములేవి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):– (అ) యమహూర్ గ్రామానికి చెందిన దళితుల స్వాధీనంలో సర్వే నెం· 326 లోని 19·10 ఎకరాల విస్తీర్ణంగల భూమి ఉన్నది· వారు 5·00 ఎకరాల విస్తీర్ణంగల మాగాణి భూమిని సాగుచేస్తున్నారు· వారు అందకెసిన రెవిన్యూ రసీదుల ప్రకారం, మిగిలిన భూమిని 1973–74 లగాయతు సాగుచెయకుండా ఉంచేశారు· రిజర్వు అటవి భూమిలో వెర్సిన గండిపడిన ధర్మాజీకుంట సాగునీటి వనరులోని షికమ్ భూమిగా ఇది వుంది· నిర్వాసితుల్నెన కుటుంబాల వారికి పునరావాసం కల్పించడానికి, శ్రీరాంసాగర్ ప్రాజక్టు అధికారులకు ఈ స్థలాన్ని అప్పగించడం జరిగింది· అందు వలన, ఆక్రమణదారులకు భూమి కేటాయింపులను చేయలేక పోవటం జరిగింది·

(ఆ) ప్రభుత్వ భూమిపై అధికారపరిధి లేనప్పటికి 24·8·1936 తేదిగల 1981 లోని ఓఎస్·నెం· 120 లొ మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు పిటీషనర్లపేరిట ఒక డిక్రీని మంజూరు చేసింది ఈ భూమి పిటిషన్లు స్వాధీనంలో ఉన్నందువల్ల సదరు కోర్టు జారి చేసిన డిక్రీని పురస్కరించుకొని ఏవిధమైన చర్య తీసుకోలేదు·

(ఇ) రెవిన్యూ శాఖకు ఈ భూమిని అప్పగిస్తేతప్ప దళితులకు ఈ స్థలాన్ని కేటాయించడం జరగదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్ష్, ఈ భూమి 326 సర్వే నెంబరుకు నా నియోజకవర్గంలో ఉంది· నేను ఎం·ఎల్·ఏ·గా ఉన్నప్పటినుంచి ఇది చూస్తున్నాను· అక్కడకు వచ్చిన ప్రతి ఎం·ఆర్·ఓ· – ఈ భూమి మీద సాగుచెస్తున్న దళితులనుంచి డబ్బు వసూలు చెయ్యడం, కోర్టులలో కెసులు వెయ్యడం వల్ల వెలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు· ఈ భూమిలో దళితులు 50 సంవత్సరాలనుంచి కబ్జాలో ఉన్నారు· ప్రభుత్వం ఈ భూమిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వల్ల ముంపుకు గురి అయిన గ్రామాలకు ఇవ్వడం జరిగింది· శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధికారుల చేతిలో ఈ భూమి ఉంది· న్యాయానికి రికార్డు ప్రకారం ప్రాజెక్టులో భూమి కోల్పోయిన వారికి ఈ భూమి చెందాలి· దానికి భిన్నంగా దళితులు ఉన్నారు· న్యాయంగా వారికి చెందాలి· కనుక శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధికారులను, రెవిన్యూ అధికారులను, ఛెంబర్‌లో పిలిచి మంత్రిగారు సమస్య పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– ఈ ప్రశ్న వచ్చిన తరువాత, సంబంధిత అధికారులతొ నెను మాట్లాడాను· ఇటు దళితులదీ న్యాయమైన కోరికే· చాలా సంవత్సరాలుగా భూమిలో సాగు చేస్తున్నారు· ప్రాజెక్టు అధికారులకు అప్పగించి, నిర్వాసితులకు ఇవ్వాలని అప్పట్లో డెసిషన్ తీసుకోవడం వల్ల పట్టాలు ఇవ్వలేకపోయాము· వారిది న్యాయమైన కోరిక· తప్పకుండా రివర్ బ్యాక్ చేస్తాము· శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధికారులనుంచి మా డిపార్ట్‌మెంట్ తీసుకుని, పట్టాలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము·

లేపాక్షిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

73–

*4967– సర్వశ్రీ బి· మునికుంటప్ప (రాయదుర్గ్), కె· రామకృష్ణ, బి·సి· గోవిందప్ప (కల్యాణదుర్గ్):– సమాచారం, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పర్యాటక శాఖవారు హిందూపురం శివార్లలో నిర్మించిన గృహాలు వ్యర్థంగా యున్న విషయం వాస్తవమేనా;

(ఆ) వాటిని ఏ ప్రయోజనం నిమిత్తం నిర్మించారు; వాటిపై వెచ్చించిన మొత్తమెంత;

(ఇ) లేపాక్షిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖమంత్రి (శ్రీ టి· సీతారం):– (అ, ఆ, ఇ) అధ్యక్షా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో హిందూపూర్ పట్టణానికి రెండు కిలో మీటర్ల దూరంలో హిందూపూర్–బెంగుళూరు రాష్ట్ర రహదారి పైన రాష్ట్ర పర్యాటక శాఖ 6 కాటేజీలను అంటే 20 డబల్ బెడ్ రూమ్స్‌ను, ఒక రెస్టారెంట్‌ను నిర్మించడం జరిగింది· వీటిలో ఒక కాటేజీ వంటగదిగా, భోజనం గదిగా మార్చడం జరిగింది· మిగతా 5 కాటేజీలు యాత్రికుల సౌకర్యాల కోసం ఏర్పాటు చేయబడినాయి· పై కాటేజీలను నడపడానికి పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ తగు చర్యలను గైకొంటోంది· ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడానికి 1994–95 లో పత్రికల ద్వారా ప్రకటన ఇస్తే, ఒక్కరు కూడా రాలేదు· 1996 మేలో టెండర్స్ పిలిస్తే ఒకే ఒక టెండర్ వచ్చింది· అది కూడా తక్కువ రేటుకు వచ్చింది· అందువల్ల తిరస్కరించడం జరిగింది· మళ్ళీ 1996లో రెండే రెండు టెండర్స్ రావడం వల్ల వాటిని కార్పొరేషన్ బోర్డు తిరస్కరించింది· లీజుకు ఇవ్వడానికి అనంతపూర్ జిల్లా కలెక్టరు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు· పట్టు పరిశ్రమ శాఖ వారు ముందు చూపిన చొరవ, శ్రద్ధ తరువాత చూపలేదు· బెంగుళూరు కామత్ గ్రూప్ వారిని లీజుకి తీసుకోమని అడిగినా, వారు కూడా అంగీకరించలేదు· జి·ఓ·ఎంఎస·నెం· 58, తేదీ 8·7·97న కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది·

9·50 ఉ· | ఇది ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉంది· న్యాయశాఖ సలహాలు ఇచ్చిన వెంటనే హిందూపూర్ కాటేజీ లీజ్ విషయంలో ఏదైనా ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయం తీసుకొనుటకు సిద్ధంగా ఉంది· సుమారు రూ· 27·50 లక్షల వ్యయంతో నీటి సరఫరా పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా సదుపాయాలతో ఈ కాటేజీలు నిర్మించడం జరిగింది·

శ్రీ కె· రామకృష్ణ:– ఈ లేపాక్షిలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది ఉంది· కిర్ల శేషులు ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు హిందూపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన వాగ్దానం చేసి దాని డెవలప్‌మెంట్‌కు పూనుకోవడం జరిగింది· నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· దాదాపు రూ· 27 లక్షల ప్లెగా ఖర్చు పెట్టి ఇవి నిరుపయోగంగా ఉన్నాయి అంటే అవునండి అని చెబుతున్నారు· ఎందుకిలా జరిగింది? అవి ఎప్పటినుంచి నిరుపయోగంగా ఉన్నాయి? అదే విధంగా లేపాక్షికి ప్రతి ఏటా ఎంతమంది యాత్రికులు ముఖ్యంగా పర్యాటకులు వస్తున్నారు? దీనితోబాటు లేపాక్షికి దగ్గరలో ఉన్న పుట్టపర్తిలో లైట్ మ్యూజిక్‌కి సంబంధించి ప్రతిపాదనలు ఏమైనా టూరిజమ్ వారు చేశారా?

శ్రీ టి· సీతారాం:– గవర్నమెంట్ ఆఫ్ ఇండియా షేర్ కూడా ఇందులో ఉంది· కాబట్టి వారు డబ్బు శాంక్షన్ చేసిన తరువాత దానిని నిర్మించకపోతే మన స్టేట్ గవర్నమెంట్ ఇచ్చే భాగం కొడించి నిర్మించకపోతే ఆ ప్రాజెక్టు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంది· కాబట్టి అప్పట్లో హిందూపూర్ సెలక్టు చేశారు· అయితే ఆ సెలక్షన్ ఆఫ్ సైట్స్ విషయంలో కొంత జాగ్రత్త తీసుకోలేదు· ఒక విధంగా చెప్పాలంటే ఇది అక్కడ నిర్మించడం మూలంగా భవిష్యత్తులో మెయిన్‌టినెన్స్ ఏ విధంగా ఉంటుందన్న ఆలోచన చేయకుండా చేయడం జరిగింది· అప్పట్లో అది జరిగిన మాట వాస్తవం· దీనిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాను· లీజ్ పాలసీని గవర్నమెంట్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నది· లా డిపార్ట్‌మెంట్ దగ్గర ఉంది· అది వచ్చిన వెంటనే చర్య తీసుకుంటాము· లేపాక్షికి సంబంధించి ఇది హిందుపూర్‌కు 13 కి·మీ· దూరంలో కలదు· ఇది సుందరమైన పర్యాటక స్థలం· ఇక్కడ దేవాలయం ప్రకృతి సౌందర్యంలో విజయనగరం ప్రాచీన వైభవాన్ని తలపింపజేస్తుంది· రెండు డబుల్ బెడ్ రూమ్‌లను టూరిస్ట్ వారు గెస్ట్‌హౌస్‌గా అభయగృహ అన్న పేరుతో నిర్మించడం జరిగింది· ఒక వంటవాడు, స్వీపర్–కమ్–వాచ్‌మెన్, స్కావెంజర్ సిబ్బంది ఉన్నారు· 1994 సంవత్సరంలో జి·ఓ·ఎంఎస్·నెం· 31 ద్వారా పర్యాటక శాఖ 13·4·94 న లేపాక్షిని ఒక హెరిటేజ్ సెంటర్‌గా నోటిఫై చేయడం జరిగింది· అలాగే ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు ముందుకు వస్తే తిరిగి ప్రభుత్వం వారు జి·ఓ·ఎంఎస్·నెం· 32 పర్యాటక శాఖ 13·4·94న కొన్ని రాయితీలు అంటే విద్యుత్ రిబేట్, పెట్టుబడిలో సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది·

పుట్టపర్తి గురించి అడిగారు· గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అడిగారు· సూమోటోగా తీసుకోవడానికి వీలులేదు· సెంట్రల్ ట్రస్ట్ వారికి వ్యాశాము· వారు కూడా మనకు రిప్లయ్ వ్యాశారు· అది కూడా పరిశీలనలో ఉంది·

మిస్టర్ స్పీకర్:– దట్స్ ఆ సపరేట్ క్వశ్చన్·

శ్రీ బి·సి· గోవిందప్ప:– లేపాక్షి చాలా ప్రసిద్ధిగల ప్రదేశం· అక్కడ పర్యాటక కేంద్రం చాలా ముఖ్యమైనది· కేవలం అక్కడ రెండు గదులున్నాయి· అవి కూడా

సక్రమంగా లేవు· అదనంగా గదులు కేటాయించడానికి ఏర్పాటు ఉందా? ఉన్న గదుల్లో కూడా నీట్‌నెస్ లేదు· వాటర్ సమస్య చాలా ఉంది· మెయిన్‌టెనెన్స్ సరిగా చేయడానికి ప్రయత్నం చేస్తారా? అలాగే అడిషనల్‌గా గదులు నిర్మించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్· హరికృష్ణ (హిందుపూర్):– గతంలో స్వర్గీయ ఎన్·టి· రామారావుగారు లేపాక్షి విషయంలో రూ· 5 కోట్ల వ్యయంతో ఒక ప్రాజెక్టుని ఎ·వి·ఎస్·రెడ్డిగారి ద్వారా ప్రిపేర్ చేయడం జరిగింది· అలాగే పంచాయతిరాజ్ శాఖలో కాని, టూరిజమ్ శాఖలో కాని ఆ ప్లేల్ ఉన్నదా అని అడిగితే ఆ ప్రపోజల్ లేదని చెప్పడం జరిగింది· వారు అక్కడ ప్రజలకు వాగ్దానం చేయడం జరిగింది· ముఖ్యంగా ఒక ప్రాచీన కట్టడం అనండి, ప్రాచీన టూరిజమ్ స్పాట్ అనండి చాలా పెద్ద నంది ఈ ప్రపంచంలోనే చాలా పెద్దదిగా ప్రసిద్ధి గాంచినది అక్కడ ఉంది· ప్రైవేట్ వారు డెవలప్‌మెంట్ చేయాలంటే దానికన్నా ముందు ప్రభుత్వమే చొరవ తీసుకుని దానిని డెవలప్ చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను· ఎందకంటే స్వర్గీయ ఎన్·టి·ఆర్· ఆశయాలలో మన ప్రభుత్వం నడుస్తున్నది కాబట్టి ఈ గవర్న మెంట్ టేకప్ చేసి ఫినిష్ చేస్తే బాగుంటుంది· అక్కడి ప్రజలకు తెలియచేయాలని తెలియ చేస్తున్నాను· అలాగే పెమమర్రూరు మండలానికి చెందిన వీరాపురం గ్రామంలో చెరువు వుంది· విదేశీ పక్షులు వచ్చి నెల, మూడు నెలలు అక్కడ ఉండడం జరుగుతోంది· పుట్టపర్తికి దగ్గరగా ఉంది· బెంగుళూరుకు 100 కి·మీ· దూరంలో ఉంది· టూరిజమ్ డిపార్ట్‌మెంట్ దానిని కూడా టేకప్ చేసి డెవలప్ చేస్తే బాగుంటుంది· ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది· ప్రభుత్వం దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి· ఒకటి నేను మనవి చేస్తున్నాను· అక్కడి ప్రజలలో ఒక నమ్మకం ఎన్·టి· రామారావుగారు రూ· 5 కోట్లతో లేపాక్షికి ఒక ప్లేల్ తయారుచేశారని ప్రపోజల్స్ ఉన్నాయని ఉంది· అందువల్ల మేము ఆ ప్లేల్ లేదన్నా వారు నమ్మే పరిస్థితిలో లేరు· కాబట్టి ప్రభుత్వమే చొరవ తీసుకుని దానిని డెవలప్ చేయాలని కోరుతున్నాను·

శ్రీ డె·సి· దివాకరరెడ్డి:– లేపాక్షిలో ప్రభుత్వం కేటాయించిన వసతిగృహాలు ఉన్నా టూరిస్టులు అక్కడ ఉండడం లేదు· దానిని కారణం అక్కడి వాతావరణం సరిగా లేక పోవడం వల్ల వారు స్టే చేయడం లేదు· దీనికి ప్రభుత్వం కొద్దిగా కృషి చేయవలసిన అవసరం ఉంది· అవసరం అయితే ప్రభుత్వం కొంత నష్టపోయినా టూరిస్ట్ సెంటర్‌ని అభివృద్ధి చెయ వలసిన అవసరం ఉంది· అందువల్ల నేను మనవిచేసేది ఇది పుట్టపర్తికి దగ్గరగా ఉంది· పుట్టపర్తికి దేశవిదేశాలనుంచి చాలామంది వస్తున్నారు· అక్కడనుంచి ఒక రెగ్యులర్ బస్ అక్కడకు నడిపిస్తే బాగుంటుంది· ఆ పక్కనే కదిరి దగ్గర తమ్మమ్మ మర్రిమాను అని ఒక పెద్ద మర్రిమాను ఉంది· అది గిన్నిస్ బుక్‌లో పేరు గాంచింది· మర్రిమానును, లేపాక్షిని, పుట్టపర్తిని మూడిటిని కలిపి టూరిస్ట్ గ్రూప్‌గా పెట్టి ఒక రెగ్యులర్ బస్ నడిపిస్తే సరిపోతుంది· బెంగుళూరులో ఉన్న ప్రైవేట్ వారికి అప్పచెప్పినట్టయితే అభివృద్ధి చెందు తుంది· ప్రభుత్వం కేవలం అక్కడ అకామడేషన్ ఏర్పాటు చేసినంత మాత్రాన అభివృద్ధి చెందదు· దానిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ టి· అప్పల సూర్యనారాయణ:- లేపాక్షి అనే కాకుండా టూరిజమ్ వారు హోలీ సర్క్యూట్స్ అని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నారని తెలిసింది· బుద్ధిస్ట్ హెరిటేజ్ అంటే శాలిహుండం, దంతవరం కూడా ఇవన్ని ఉన్నాయి· ఆ బుద్ధిస్ట్ సర్క్యూట్స్‌లో కలపాలి·

Mr. Speaker:- That is a separate question.

శ్రీ టి· భద్రయ్య:- మీరు అంత స్ట్రిక్ట్‌గా ఉంటే ఎలా సర్? మా ప్రాబ్లమ్ కూడా ఉంది· మా జిల్లా మంత్రిగా ఉన్నారు కాబట్టి నాకు····

Mr. Speaker:- Already it is 10'0 clock. You can ask supplimentaries confining to Hindupur and Lepakshi.

శ్రీ టి· భద్రయ్య (పాలకొండ):- పర్యాటక కేంద్రం కోసం అడుగుతున్నాను· శ్రీకాకుళం జిల్లాలో వీర ఘట్టం మండలంలో నాగావళి, స్వర్ణముఖి, వేగావతి ఈ మూడు నదుల కలయిక జరుగుతోంది· భారతదేశంలో ఎక్కడైనా మూడు నదుల కలయిక జరుగుతోంది అంటే అది శ్రీకాకుళంలోనే జరుగుతోంది·

Mr. Speaker:- You raise a separate question, I will admit it.

(Interruptions)

Please confine to the main question. మినిస్టర్‌గారు అడగమన్నారా మిమ్మలను?

10·00 ఉ· శ్రీ తమ్మినేని సీతారాం:- అధ్యక్షా, హరికృష్ణగారు, దివాకరరెడ్డిగారు, గోవిందప్పగారు, అప్పల సూర్యనారాయణగారు లేపాక్షికి సంబంధించి కొన్ని ప్రశ్నలు అడిగారు· ఇప్పుడున్న రెండు రూమ్స్‌వల్ల ఎకామడేషన్ చాలని మాట వాస్తవం· స్వర్గీయ ఎన్·టి· రామారావుగారు ఎనౌన్స్ చేసిన దానికి సంబంధించి హెరిటేజ్ సెంటర్‌గా డిక్లేర్ చేయడం జరిగింది· దానికోసం ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు వస్తే వీయ్యవుక్కి రిబేట్, పెట్టుబడిలో సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్‌లో రాయితీ మొదలైన రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము· రూ· 5 కోట్ల ప్రాజెక్టు అని గౌరవ సభ్యులు ఏదయితే అన్నారో, ఆ విషయంలో మేము కూడా ఎంక్వయిరీ చేశాము· అది గవర్నమెంట్‌లో లేదు· గౌరవ సభ్యులు మాట్లాడుతూ గవర్నమెంట్ దీన్ని మరుగ్గా బోకప్ చేయాలని, వర్కవుట్ చేయాలనీ అన్నారు· గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు స్పెషల్ యాక్షన్ ప్లాన్ కొరకు రికమండ్ చేస్తాము· అక్కడినుండి వచ్చిన వెంటనే స్టేట్ గవర్నమెంట్ కూడా చేయడం కోసం కమిటెడ్‌గా ఉంది· డిస్ట్రిక్ట్‌వైజ్ బ్రేకప్స్ యిస్తున్నాము·

శ్రీ అప్పల సూర్యనారాయణగారు మాట్లాడుతూ హోలీ సర్‌క్యూట్స్, వైల్డ్ యానిమల్ శాంక్చురీస్, బర్డ్స్ శాంక్చురీస్, మొదలైన వాటి విషయం అడిగారు· అయా

జిల్లాల వారిని బ్యాక్‌గ్రౌండ్ అడిగాము· లేపాక్షిని మాస్టర్ ప్లాన్‌లో యిన్‌కార్పొరేట్ చేసి మేము డెవలప్ చేయడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాము అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· అరసవెల్లి, శ్రీకూర్మం, కళింగపట్నం, శాలిహుండం ప్రాంతాలను గురించి అడిగారు· వాటిని మాస్టర్ ప్లాన్‌లో యిన్‌కార్పొరేట్ చేశాము· భద్రయ్యగారు 'సంగం' గురించి అడిగారు· దంతవరపుకోట, పూర్వపు బుడ్డిస్ట్ యూనివర్సిటీగా మన దగ్గర సమాచారం ఉంది· దాని విషయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుదని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

ఖమ్మంజిల్లాలో తలిపేరు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులో అవినీతి చర్యలు

74–

*6888– శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి), శ్రీమతి వై· సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), ఎ·జె·వి·టి· మహేశ్వరరావు (అల్లవరం), జి· వీరశివారెడ్డి (కమలాపురం), కె· చిట్టినాయుడు (పాడేరు), చింతల రామచంద్రా రెడ్డి (వాయలపాడు), జి· విజయ రామారావు (గజ్వేల్):– పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లాలోని తలిపేరు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుకు చెందిన సత్యన్నారాయణపురం డివిజనల్ కాలువ పనులలో, రూ· 60 లక్షల నష్టానికి కారణమైన నాసిరకం కంకరను వినియోగించుటకు సంబంధించిన అవినీతి చర్యల గురించి ఫిర్యాదులేవైనా ప్రభుత్వానికి అందినవా;

(ఆ) 20 ఎం·ఎం· కంకర ధర క్యూబిక్ మీటర్ ఒక్కంటికి రూ· 600/– ఉండగా, క్యూబిక్ మీటర్ ధర రూ· 200/– ఉన్న 40 ఎం·ఎం· కంకరును కంట్రాక్టరు వినియోగించి క్యూబిక్ మీటర్ ఒక్కంటికి రూ· 400/– చొప్పున అదా చేసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుపై తీసుకొన్న చర్యఏమి?

భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) తలిపేరు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు ఆర్·ఎఫ్·ఎం·సి· నిర్వహణలో నాసిరకం మెటలు వినియోగించినట్లు ఆరోపణలు ప్రభుత్వానికి అందాయి·

(ఆ) కాదండీ· 40 ఎం·ఎం· మెటలు క్యూబిక్ మీటరు ధర రూ· 282·63 లు, 20 ఎం·ఎం· ధర రూ· 471·26 లు వుంది· 20 ఎం·ఎం·, 40 ఎం·ఎం· ధరలు మధ్య వ్యత్యాసం క్యూబికు మీరు ఒక్కంటికి రూ· 188·63 లు వరకు వున్నది·

(ఇ) ప్రభుత్వ ముఖ్య సాంకేతిక ఎగ్జామినరు వై· ఆరోపణల పై· విచారణ నిర్వహించి, ఆరోపణలు రుజువు కాలేదని అభిప్రాయం వెలిబుచ్చటం జరిగింది·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, తలిపేరు ప్రాజెక్టు విషయంలో అక్రమ పద్ధతులకు పాల్పడడంవల్ల లక్షలాది రూపాయలు తారుమారయినాయనీ పత్రికల్లో ప్రముఖంగా వార్తలు వచ్చాయి· కంప్లయింట్ అందిన మాట నిజమే అని అన్నారు· ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్‌తో విచారణ జరిపారు· కంప్లయింట్ ఎవరయితే యిచ్చారో, ఆ యిచ్చిన వారిని విచారణ సమయంలో విచారించారా? 20 ఎం·ఎం· మెటల్ వాడవలసిన చోట 40 ఎం·ఎం· మెటల్ వాడినట్లుగా స్పెసిఫికేషన్ ఆరోపణలు వున్నాయి· సంబంధిత అధికారులు, ఇంజనీర్లు ఆరోపణలు వచ్చినపుడు, శాసనసభలో మంత్రులు సమాధానాలు యివ్వడానికి ముందే వారి స్థాయిలో ప్రజల అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం వున్నది· ప్రముఖంగా వార్తలు వచ్చిన సందర్భంలో రియాక్ట్ కావలసిన బాధ్యత క్రింద స్థాయి అధికారులపై వున్నది· అధ్యక్షా, ఎవరయితే లిఖితపూర్వకమైన ఆరోపణ చేశారో, వారి స్టేట్‌మెంట్‌ను విచారణ సమయంలో రికార్డ్ చేశారా? విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్ సెల్ ద్వారా విచారణ చేయించారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ వారు పిరియాడికల్‌గా ఎగ్జామిన్ చేస్తారు· కంప్లయింట్ అందిన తరువాత, నిజామాబాదు ఎస్·ఇ·ని·, పంపించి చెక్ చేయించాము· సి·ఇ· కూడా ఎగ్జామిన్ చేశారు· ఆ రిపోర్టులు ప్రభుత్వానికి అందిన తరువాతనే చెబుతున్నాను·

ఏజెన్సీ ప్రాంతాలలో స్కూలు మున్నగు వాటిని అక్రమంగా రిడిస్ట్రిక్షన్ చేయుట

75–

*4931– సర్వశ్రీ డి·ఎల్· రవీంద్రారెడ్డి, జె·సి· దివాకరరెడ్డి, ఇ· ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), ఎం· శశిధరరెడ్డి (సనత్‌నగర్), కె· రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), డి· నాగేందర్:– పంచాయితీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలోగల కొన్ని గ్రామ పంచాయితీలు 1970 సంవత్సరపు 1వ చట్టంలోని నిర్దేశాలకు వ్యతిరేకంగా ఇళ్ల స్థలాల రిడిస్ట్రిక్షన్‌కు, ఆస్తుల బదలాయింపునకు, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసుకొనదలచిన చర్య ఏమి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 121వ విభాగం క్రింద, గ్రామ పంచాయతీలు, దరఖాస్తుదారుడు, తమ ఇళ్ల స్థలాలలో ఇళ్లను నిర్మించుకోవడానికి అనుమతిని మంజూరు చేస్తున్నాయి· గ్రామ పంచాయతీలు, ఇళ్ల స్థలాలు, ఆస్తుల బదలాయింపుకు

లేదా రిజిస్ట్రేషనుకు అనుమతిని మంజూరు చేయడం లేదు· విశాఖపట్నం జిల్లా, పెదలబూడు పంచాయతీ, యాజమాన్యత్వం లేని గిరిజనేతరులకు 40 గృహాల నిర్మాణం కోసం అనుమతిని మంజూరు చేసినట్లుగా తెలియవచ్చింది·

(ఆ) సంబంధిత కార్యనిర్వాహక అధికారిపై చర్య తీసుకోవడం జరుగుతున్నది·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, 40 ఇళ్లు కట్టుకోవడం కోసం నాన్ బెనిఫిట్స్‌కు పర్మిషన్ యిచ్చినట్లుగా చెబుతున్నారు· ఆ ఇళ్లను ఎ·పి· హౌసింగ్ కార్పొరేషన్ వారు కడుతున్నారా, లేక ఎవరైనా యితరులు కడుతున్నారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, 1995–96, 1996–97 మధ్యకాలంలో 40 గృహాలకు అనుమతి యిచ్చినట్లుగా తెలియవస్తోంది· పైనివేటు వ్యక్తులను గృహ నిర్మాణంకొరకు అనుమతి యివ్వడం జరిగింది· దానికి సంబంధించిన వివరాలను డి·పి·ఓ· తెలియచేశారు· సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైన చర్యలు తీసుకోవలసిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది·

మండల, జిల్లా స్థాయిలలో కార్యాలయ భవన సముదాయాల నిర్మాణం

76–

*641ఇ– సర్వశ్రీ సి· కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, డి· విజయ రామారావు, శ్రీమతి కె· ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి వసతి కల్పించడానికై మండల జిల్లా స్థాయిలలో కార్యాలయ భవన సముదాయములను ఒకేచోట నిర్మించుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) ఇప్పటికే నిర్మించిన అటువంటి సముదాయాల సంఖ్య ఎంత; క్రొత్తగా నిర్మించ దలచిన భవన సముదాయాలెన్ని వాటిని ఎక్కడ నిర్మిస్తారు; అందుకయ్యే వ్యయమెంత?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):– (అ) అవునండి·

(ఆ) కొంతమంది కలెక్టర్లనుండి అందిన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతున్నది·

శ్రీ సి· కృష్ణయాదవ్:– అధ్యక్షా, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో వున్న అన్ని ప్రభుత్వ శాఖలను ఒకే భవన సముదాయంలోకి తీసుకురావాలనే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం దగ్గర వుందా? ఎన్ని జిల్లాలనుండి ప్రపోజల్స్ వచ్చాయి? ఇప్పటికి ఏమైనా నిర్మాణాలు చేపట్టడం జరిగిందా? జరిగితే ఇప్పుడు ఏ స్థాయిలో వుంది? స్పెసిఫిక్ టైమ్ లిమిట్ ఏదయినా వుందా? ఎప్పటిలోగా చేపడతారు? డబ్బు ఎంత కేటాయించారు?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గరకు తీసుకువచ్చి ఒకే కాంప్లెక్స్‌లో పెట్టాలనే ఆలోచన, ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది· దానికి అనుగుణంగానే జిల్లా కలెక్టర్లందరినీ ప్రపోజల్స్ పంపవలసిందిగా అడగడం జరిగింది· ఇప్పుడున్న బిల్డింగ్స్ కాకుండా అదనంగా వసతి కావలసి వుందా? సరౌండింగ్స్‌లో మీ దగ్గర ఆఫీసులు కావాలంటే కొత్తగా కాంప్లెక్స్‌లు తీసుకోవడానికి అవకాశాలు వున్నాయా? పరిశీలించి ప్రపోజల్స్ పంపండి అని కోరాము· అన్ని జిల్లాలనుండి ప్రతిపాదనలు అందాయి· నిజామాబాదు, చిత్తూరు, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లా కలెక్టర్లకు పర్మిషన్ కూడా ఇవ్వడం జరిగింది· గౌరవ శాసనసభ్యులు ఎంత కేటాయింపు చేశారు అని అడిగారు· జిల్లాలలో ప్రభుత్వ భూములు వున్నాయి· వేస్ట్‌గా వున్న గవర్న మెంట్ ల్యాండ్స్‌ను సేల్ చేసి, వచ్చిన డబ్బుతో కన్‌స్ట్రక్షన్ వర్క్స్ చెపట్టవలసిందిగా చెప్పాము· దాని ప్రకారం ఐడెంటిఫికేషన్ చేయడం జరిగింది· దానికి అనుగుణంగా పర్మిషన్స్ యిచ్చాము· సేల్స్ కూడా యిప్పుడు జరుగుతున్నాయి· కన్‌స్ట్రక్షన్స్ చేపట్టడంకోసం ఒక ఆర్కిటెక్ట్‌ను నియమించాము· బెస్ట్ ఆర్కిటెక్ట్‌ను సెలెక్ట్ చేసి ఆయా ప్రాంతాలకు పంపించి భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో వుంచుకొని చక్కటి ఎకామొడేషన్ ఒకే దగ్గర ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో, ఆర్కిటెక్ట్‌ను సెలెక్ట్ చేసి పంపడం జరుగుతుంది· అతి త్వరలో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్ మొదలవుతాయి·

అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో స్టేషనరీ కొనుగోలులో అవకతవకలు

77–

*6256– సర్వశ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పడమర), వంకా సత్యనారాయణ (పెనుగొండ), పి· నాగేశ్వరరావు, సి· సారయ్య (పర్కాల్):– ఉన్నత విద్యా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో స్టేషనరీ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి, అవకతవకలు చోటు చేసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 'మెడ్‌ఇన్ జపాన్' స్టిక్కర్లను అతికించి నాసిరకపు స్టేషనరీని సరఫరా చేసిన విషయం, కల్పితమైన బిల్లులను తయారుచేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, బాధ్యులైన వ్యక్తులపై తీసుకొన్న చర్యలేమి?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కె·ఎం·సి· బాలయోగి):– (అ) లేదండీ·

(ఆ) లేదండీ·

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, అంబేద్కర్ యూనివర్సిటీలో స్పేషనరీ కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగినట్లు మంత్రిగారు ఒప్పుకోకపోయినా, బాహాటంగా పత్రికల్లో వచ్చింది· పత్రికల్లో వచ్చిన మాట వాస్తవమా, కాదా? నాణ్యత లేని స్పేషనరీ కొని ఎక్కువ రేటుకు బిల్లులు పెట్టిన విషయం వాస్తవమేనా? స్పేషనరీ కాగితాలే కాకుండా స్పేషనరీ ఐటమ్స్‌కు సంబంధించి యింపోర్టెడ్ అనే పేరుతో 'మేడ్ యిన్ జపాన్' అనే స్టిక్కర్స్ అంటించి ఎక్కువ డబ్బుకు కొనుగోలు చేసినట్లు చూపిన మాట వాస్తవమా? 'మేడ్ యిన్ జపాన్' అనే స్టిక్కర్లు మాత్రం హైదరాబాదులో తయారైన మాట వాస్తవం· ఈ రకమైన పద్ధతుల్లో విద్యార్థులకిచ్చే కరస్పాండెన్స్ నోట్స్, సర్టిఫికేట్స్ చాలా నాసి రకం పేపర్‌పైన యిస్తున్నందువల్ల వారు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన విషయం వాస్తవమా? ఏ రకమైన చర్యలు తీసుకుంటారు? ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా?

10·10 ఉ· | శ్రీ డి ఎం·సి· బాలయోగి:– స్పీకర్ సార్, మార్చి 10, 1997వ తేదిన న్యూస్ ఐటెమ్ వచ్చిన తరువాత నేను యూనివర్శిటీ నుండి రిపోర్టు అడగడం, వారు దానికి రిప్లయ్ ఇవ్వడం జరిగింది· ఏ రకమైన అక్రమాలు జరగలేదని రిపోర్టు ఇవ్వ బడింది రేట్ కాంట్రాక్టు సస్పెన్షన్ ద్వారానే, టెండర్స్ పిలిచి, పర్చేజ్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ యాక్సెప్ట్ చేసిన తరువాతే ఖరీదు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

రాష్ట్రంలో మినీ థర్మల్ విద్యుత్ కేంద్రాలు

78–

*4073– సర్వశ్రీ ఎన్· నర్సింహారెడ్డి (నల్గొండ), జె రంగారెడ్డి (మిర్యాల గూడ), ఎన్· రాఘవరెడ్డి, ఎస్· వెంకటవీరయ్య (పాల్వంచ), సిహెచ్· రాజిరెడ్డి (జనగామ), డి· రాజగోపాల్ (అచంట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రైవేట్ వ్యక్తులకు మంజూరు చేయబడిన మినీ థర్మల్ విద్యుత్ కేంద్రాల సంఖ్య ఎంత;

(ఆ) మినీ థర్మల్ విద్యుత్ కేంద్రాల మంజూరివల్ల ఉత్పాదనవ్యయం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలిద్వారా జరుగు ఉత్పాదన వ్యయం కన్నా ఎక్కువైన విషయం వాస్తవమేనా;

(ఇ) ఆ విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి నష్టపోయే మొత్తమెంత;

(ఈ) మినీ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యి సరఫరా చేయబడే విద్యుత్‌కు నిర్ణయించిన రేటు ఎంత; ఆ విద్యుత్‌ను ఎవరికి సరఫరా చేస్తారు?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో మినీ పవర్ ప్లాంట్లను నెలకొల్పడానికి 31 మంది డెవలపర్లకు ఆమోదాన్ని ఇచ్చింది·

(ఆ) లేదండీ· మిని పవర్ ప్లాంట్ల ఉత్పాదక వ్యయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ యొక్క ఉత్పాదక వ్యయంపై ఎటువంటి ప్రభావం చూపదు· అందుచేత, ఇది వారికి సంబంధించినది కాదు·

(ఇ) మరియు (ఈ) సమాధానం దృష్ట్యా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

(ఉ) మినీ పవర్ ప్లాంట్లు డెవలపర్లు, తమంత తామె విద్యుత్తు అమ్మకపు రేటును నిర్ణయించవలసి వుంటుంది· వారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ యొక్క హెచ్·టి· టారిఫ్ కంటే హెచ్చు రేటుకు పరిశ్రమలకు విద్యుత్తును సరఫరా చేయాల్సి వుంటుంది·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, 31 మంది డెవలపర్లకు ఎప్పుడు ఆమోదాన్ని ఇచ్చారు? ఈ 31 మంది డెవలపర్లు ఎక్కడెక్కడ పెడుతున్నారు· వీటిద్వారా ఎన్ని మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం కుదురింది? అది విధంగా ఉత్పత్తినీ ఎప్పటిలోగా వ్యారంభిస్తారు? ఈ నాలుగు అంశాలకు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి 31 మంది డెవలపర్ల అడ్రస్‌లతో సహా ఎక్కడెక్కడ పెడుతున్నది లిస్ట్‌ను గౌరవ సభ్యులకు పంపిస్తాను· అదే విధంగా జనవరి, 1999 కల్లా లింకేజ్ వచ్చిన పవర్ ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

ఎల్·బి·నగర్ మునిసిపాలిటీలో నీటిసరఫరా

79–

*4722(క్యూ)– శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ మహానగర నీటి సరఫరా మరియు మురుగు పారుదల మండలి, ఎల్·బి· నగర్ మునిసిపాలిటీ ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా చేయుటకు సదరు మునిసిపాలిటీతో ఒక ఒప్పందం కుదుర్చుకుని, ఎల్·బి· నగర్ మునిసిపాలిటీలోని గుడిసెవాసులకు నీటి సరఫరాను నిలిపి వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, తీసుకొన్న చర్యలేమి?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి· సత్యనారాయణమూర్తి):- (అ) ఎల్·బి· నగర్ మునిసిపాలిటీ నీటి సరఫరా వ్యవస్థను 1·11·1996 తేదీ నుండి హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి స్వాధీనం చేసుకుంది· నీటి సరఫరాను ఈ మండలియే నిర్వహిస్తువున్నది· ఎల్·బి· నగర్ మునిసిపాలిటీ ప్రాంతానికి చేసే నీటి సరఫరా ఎట్టి తగ్గింపు చేయలేదు· ఎల్·బి· నగర్ మునిసిపాలిటీ ఇదివరలో సరఫరా చేసిన అదే విధంగానే నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

మిస్టర్ స్పీకర్:- శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి····

(గౌరవ సభ్యులు సభలో లేనందున, అనుబంధ ప్రశ్నలు లేవు)

టి·టి·డి· బోర్డుచే విలువైన వస్తువుల సంరక్షణ

80-

*4566- శ్రీ జి· వీరశివారెడ్డి (కమలాపురం):- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మాయమైన ఆభరణాలు, విలువైన వస్తువులపై 'విజిలెన్సు కమీషన్' తన విచారణా నివేదికను సమర్పించిందా; అయినచో, విచారణలో తేలిన విషయాలేవి;

(ఆ) వాటిలో, రాబట్టిన విలువైన వస్తువుల సంఖ్య ఎంత; సదరు సంఘటనలో ప్రమేయమున్న అధికారులపై తీసుకొన్న చర్య ఏది;

(ఇ) టి-టి·డి·లో బంగారు పళ్ళెములు, సింహాసమునకు అమర్చిన కొన్ని విలువైన పట్టాలు మాయమైపోయిన విషయం వాస్తవమేనా;

(ఈ) విలువైన వస్తువుల జాబితాను టి·టి·డి· సక్రమంగా నిర్వహించుటలేదను విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) అయినచో, వాస్తవాలు తెలుసుకొనుటకై ఈ అంశంపై అవినీతి నిరోధక విభాగం (ఎ·సి·బి·) చే సమగ్ర విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారిచేస్తుందా?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ ఎస్· సత్యనారాయణరావు):- (అ) విజిలెన్స్ కమీషను అందజేసిన అట్టి విచారణ నివేదిక ఏదిలేదు·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఇ) సింహాసనానికి అమర్చిన బంగారుపేటు, విలువైన వజ్రాలు ఏవీ కనిపించ కుండా పోలేదు·

(ఈ) వెండి, బంగారం, వజ్రాలువంటి విలువైన ఆభరణాలు వాటి వివరణ, తూకం, విలువ మొదలైన పూర్తి వివరాలతో తిరువభరణం రిజిస్టరులో పొందుపరచడమయింది· తిరుమల, తిరుపతి దేవస్థానం పరిపాలన నియంత్రణ క్రింద ఉన్న అన్ని దేవాలయాలలో ఈ రిజిస్టరును నిర్వహించడం జరుగుతున్నది·

(ఉ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ జి· వీర శివారెడ్డి:– అధ్యక్ష, తిరుమల–తిరుపతి దేవస్థానాల్లో విలువైన వస్తువులు కొన్ని పోయాయని పేపర్లో వచ్చాయి· పరకామణిలో కూడ దొంగతనాలు జరిగాయని వచ్చాయి· ఈ విధంగా టి·టి·డి·లో ఇప్పటివరకు ఎన్ని దొంగతనాలు జరిగాయి· అందుకు సంబంధించిన ఉద్యోగస్తుల మీద ఏమి చర్య తీసుకొన్నారు· టి·టి·డి·లో ప్రతి రోజు ఏదో ఒకటి జరుగుతుండటం మనం చూస్తూనే ఉన్నాం· ఈ పవిత్రమైన ఆలయంలో దొంగతనాన్ని అరికట్టేందుకు, దేవాలయాలకు సంబంధించిన విలువైన వస్తువుల్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటున్నది?

శ్రీ ఎస్· సత్యనారాయణరావు:– అధ్యక్ష, పేపర్లో వచ్చిన మాట ఇజమే· దాని మీద జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫిసర్ బాలసుబ్రహ్మణ్యంను కమీషనర్‌గారు ఎంక్వయిరీ ఆఫిసర్‌గా అప్పాయింట్ చేయడం జరిగింది· వారు వెరిఫై చేసి వస్తువులు ఏమి పోలేదని, అట్లాగే ఉన్నాయని చెప్పడం జరిగింది· తరువాత, రెండు రిజిస్టర్స్ మెయిన్‌టేయిన్ చేయడం జరుగుతుంది· ఒకటి ఒరిజినల్, అది ఎ·ఇ·ఓ· దగ్గర వుంటే, డూప్లికేట్ రిజిస్టర్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ దగ్గర వుంటుంది· సంవత్సరానికి ఒకసారి ఆభరణాలన్ని తీసి, వెరిఫై చేసి, వాటిని తూకం వేసి, వివరాలను బోర్డుకు సమర్పించిన కన్‌ఫర్మ్ చేసి రిజిస్టర్‌లో నమోదు చేయడం జరుగుతుంది· అంతేకాకుండా పరకామణిలో అవకతవకలకు పాల్పడే వారిని సస్పెండ్ చేయడం, సర్వీస్‌నుండి రిమూవ్ చేయడం జరుగుతున్నది· కావాలంటే ఆ లెక్కలన్నీ మీ ముందు ఉంచుతాను·

స్వల్పవ్యవధి ప్రశ్న – వ్రాతపూర్వక సమాధానములు

7041–(ఎ) సర్వశ్రీ పి· కేశవ్, సి· కృష్ణయాదవ్:– రెవిన్యూ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదులోని బంజారా హోటల్‌కు ఆనుకొని వున్న చెరువును అక్రమంగా స్వాధీనం చేసుకుని, దాని చుట్టూ కంచెవేసి ప్రవేశమార్గం నిమిత్తం ఒక గేటును అమర్చిన మాట నిజమేనా;

(ఆ) సదరు చెరువు నుండి నీరు బయటకు వెళ్లే కాలువపై అక్రమ అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరుగుతున్న మాట కూడా నిజమేనా;

(ఇ) అయితే, దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

రెవిన్యూ శాఖమంత్రి (టి· దేవేందర్‌గౌడ్):– (అ) లేదండి·

(ఆ) అపార్ట్‌మెంట్ల నిర్మాణం 'నాలా' (కాలువ)కు ఆనుకొని జరుగుతున్నది· కాని 'నాలా' (కాలువ)పై మాత్రం కొనసాగటం లేదు·

(ఇ) హైదరాబాదు కలెక్టరునుండి భూమి హక్కుపై ఒక నివేదిక అందింది· దానిని పరిశీలించడం జరుగుతున్నది·

శ్రీ పి· కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం వింటూ ఉంటే, వారి యొక్క రిప్లయ్‌ను అక్షరాలోన్ ఇచ్చారు కాని, స్పిరిట్ ఆఫ్ ది క్వశ్చన్ అర్థం చేసుకొన్నట్లుగా లేదు· మొదటి ప్రశ్నకు, ఇల్లీగల్‌గా పొసెషన్ తీసుకొన్నారా అంటే లేదు అంటున్నారు· మరి, లీగల్‌గా తీసుకొన్నారా? చెరువు గట్టు మీద గేటు పెట్టిన మాట వాస్తవం· ఏ పరిస్థితుల్లో వారు ఆ భూమిని స్వాధీనం చేసుకొన్నారో వివరాలు ఇవ్వాలి· రెండవది, నాలాపై అపార్ట్‌మెంట్స్ కడుతున్నారా అంటే, నాలాపైన కాదు, నాలా ప్రక్కన కడుతున్నారని సమాధానం చెప్పారు· అయితే అది ప్రభుత్వ భూమి కాదా? అది ప్రభుత్వ భూమే అని మా నమ్మకం· దీని గురించి క్లియర్‌గా చెప్పాలి· ఈ అంశం మీద ఇప్పటికే ఒక ఎల్·ఎ· క్యూ పెండింగ్‌లో ఉంది గత 8 నెలలనుండి· దానిని ఎస్·ఎన్·క్యూ·గా మార్చడం జరిగింది· ఈ పాటికే నివేదిక తెప్పించుకొని చదివారు కాబట్టి, సమగ్రమైన రిప్లయ్ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, దీనిపైన కలెక్టరునుండి గవర్నమెంట్ నివేదిక తెప్పించుకున్నది· అప్పట్లో సర్వే సెటిల్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వాళ్లుచేసిన పొరపాటు మూలంగా ప్రయివేట్ ల్యాండ్‌గా మార్పు చేయడం జరిగింది· టి·ఎస్·ఓ· ప్రకారంగా ఆ విధంగా చెయడానికి వీల్లేదు· ఇది గవర్నమెంట్ ల్యాండే అని ఖచ్చితంగా నిర్ధారించగలిగాం· దానిపైన మేము ఇమ్మీడియెట్‌గా చర్య తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ పి· కేశవ్:– అధ్యక్షా, ఈ భూమి హైదరాబాద్ మధ్యలో వున్న ప్లేమ్ ల్యాండ్· ప్రభుత్వ భూమిని ప్రయివేట్ భూమిగా మార్చారని చెపుతున్నారు· ఈ భూమి గురించి ఒక

శాసనసభ్యుడు చెపితే గాని ప్రభుత్వ దృష్టికి రాలేదు· కాబట్టి ఈ భూమికి సంబంధించిన డిటేల్స్‌ను సభ ముందు పెడితే బాగుంటుంది· మంత్రిగారు చాలా క్లుప్తంగా చెపుతున్నారు·

శ్రీ సి· కృష్ణయాదవ్:– అధ్యక్షా, ఈ భూమి జంటనగరాల మధ్యలో ఉంది· ఇది ప్రభుత్వ స్థలం సార్· మీరు ఇంతవరకు అధికారుల మీద ఎందుకు చర్య తీసుకోలేదు? ఈ యొక్క చెరువును ఒకే పార్టీ వారికి ఎందుకు ఇచ్చారు? అదే విధంగా నాలాపై అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరుగుతున్నప్పటికీ, నాలా ప్రక్కన జరుగుతున్నదని చెప్పారు· ఇదేమీ జవాబు సార్· వాస్తవానికి నాలాకు ఫలానా దూరంలో అపార్ట్‌మెంట్స్ కట్టాలని రూల్స్ ఉంటాయి· దానికి వ్యతిరేకంగా పర్మిషన్ ఇచ్చిన అధికారుల మీద కూడ చర్య తీసుకోవాలి· కలెక్టరునుండి కూడ నివేదిక అందిందని చెపుతున్నారు· కాబట్టి ఎప్పటిలోగా ఆ చెరువును ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొంటారు? శాంక్షన్ చేసిన అధికారుల మీద ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ ఎం· కొదండరెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రశ్నయొక్క ప్రాధాన్యతను గుర్తించి తమరు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను·

బంజారా హోటల్‌కు సంబంధించి గతంలోనే 23·4·1991వ తేదిన హౌజ్ కమిటీ వేయడం, ఆ కమిటీ రిపోర్టును శాసనసభలో పెట్టడం జరిగింది· ఈ హౌజ్ కమిటీలో తమరు కూడా ఉన్నారు· నేను కూడా ఉన్నాను· బంజారా హోటల్ వారు ఏ విధంగా ప్రభుత్వ భూమిని, చెరువును తమ కబ్జాలో పెట్టుకొన్నారో చాలా వివరంగా ఆ రిపోర్టులో వ్రాయబడింది· అప్రోచ్ రోడ్డు క్రింద 2662 గజాలు, ట్యాంక్ బెడ్ ల్యాండ్ క్రింద 2887 గజాలు, బ్లై పుటింగ్ టగ్ క్రింద 1048 గజాలు, బ్యాక్ అండ్ ప్లాట్‌ఫార్మ్ క్రింద 2583 గజాలు ఈ విధంగా మొత్తం 9400 గజాలు వాళ్ల స్వాధీనంలో ప్రభుత్వ భూమి ఉందని తెలపడం జరిగింది· నేనో తమ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది హౌస్‌కమిటీ ఇచ్చిన రిపోర్టును మీరు అమలుచేస్తారా? 1991 లో హౌస్‌కమిటీ చాలా లోతుగా విచారణ చేసి ప్రభుత్వానికి సూచన చేసింది· దానిని మీరు అమలుచేస్తారా లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను· 10·20 ఉ·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, కొదండరెడ్డిగారు చెప్పినట్లు హౌస్‌కమిటి రిపోర్టు నేను చూస్తాను· ఈ క్వశ్చన్ వచ్చిన తరువాత నేను పూర్తి రికార్డులు అన్ని తెప్పించి చూశాను· 1994లో ఈ గవర్నమెంట్ ల్యాండ్‌ను ప్రైవేటు ల్యాండ్‌గా మార్చారు· భూమి సర్వే సెటిల్‌మెంట్ కమీషనర్‌గారు ఇచ్చిన ఆర్డర్సమేరకు దినిని టౌన్ సర్వే సెటిల్‌మెంట్ పరిధిలోకి తెచ్చి ప్రైవేటు ల్యాండ్‌గా డిక్లేర్ చేశారు· దాని తరువాత పర్మిషన్ తీసుకొన్నారు· ఇది తప్పు· ఇంకా లోతుగా రికార్డుకు వెళ్లలేదు· ఇది ఆ విధంగా చేయడానికి వీలులేదు కనుక ఖచ్చితంగా రీఓపెన్ చేస్తున్నాము· దీనిపై తప్పనిసరిగా చర్య తీసుకొని గవర్నమెంట్ ఇంటరెస్ట్‌ను ప్రొటెక్ట్ చేస్తాము· ఈ ల్యాండ్ గవర్నమెంట్ స్వాధీనం చేసుకోడానికి

చర్యలు తీసుకొంటాము. హౌస్ కమిటీ రిపోర్టు కూడా తెప్పించుకొని చూచి ఆ రిపోర్టులో ఉన్న అంశాలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, గతంలోనూ ఛోన్గర్ లీడర్‌గారు ఈ ఇస్యూపైన హౌస్ కమిటీ వేయించారు. మంత్రివర్యులు హౌస్ కమిటి రిపోర్టు చూడలేదు కాబట్టి చూడాలని కోరుతున్నాను మాస్టర్‌ప్లాన్‌లో అక్కడ రోడ్లు వెడల్పు చేసినట్లుగా కూడా ఉంది. కార్పొరేషన్ దీనికి పర్మిషన్ ఎట్లా ఇచ్చారు. దీనికి కలక్టరుగారు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇచ్చారా? ఇవ్వకపోతే కార్పొరేషన్ ఎట్లా పర్మిషన్ ఇచ్చారు? దీనికి బాధ్యులెవరు? నిన్న ముఖ్యమంత్రిగారు పర్యటన చేసినప్పుడు అక్కడ ఆగి చూచారు. నిన్ననే అడగడం జరిగింది. అధికారులు ఒప్పుకున్నారు. అక్కడ నాలాపైన బిల్డింగ్ కడుతున్నారు. అది ప్రభుత్వ భూమి అని ఖచ్చితంగా చెప్పమనండి. అక్కడ రోడ్ వైడెనింగ్ చేస్తున్నప్పుడు పర్మిషన్ ఎట్లా ఇచ్చారు? పర్మిషన్ ఇచ్చిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? సమాధానం చెప్పమనండి

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పిన హౌస్ కమిటీలో నేను కూడా సభ్యునిగా వున్నాను. దానిని మేము పర్సనల్‌గా పరిశీలించడం కూడా జరిగింది. బంజారా హిల్స్‌లోని చెరువు ప్రక్క స్థలం ప్రభుత్వ భూమి అని ఎం.ఆర్.ఓ. కూడా రిపోర్టు ఇచ్చారు. అక్కడ 9 వెల వదరపు గజాలు ఇల్లీగల్‌గా ఆక్రమించుకొన్నారు కాబట్టి దానిని స్వాధీనపరచుకోవాలని రికమండేషన్ చేయడం జరిగింది. దానిని చూడండి. హౌస్ కమిటీ క్లియర్‌గా గవర్నమెంట్ ల్యాండ్ అని చెప్పింది ట్యాంకు గవర్నమెంట్ ల్యాండ్ అంటే 'నో' అంటే ఎట్లాగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నా ల్యాండ్ గ్రాబర్స్ గానీ, రెవిన్యూ అధికియల్స్ గాని ఏ విధంగా కుమ్మక్కవుతారు అనేదానికి ఇది ఒక ఉదాహరణ. 1985 నుండి 1989 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నారు. అప్పుడు శ్రీనివాసులురెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు ఈ శాసనసభలో దాని గురించి సమాధానం చెప్పారు. చాలా స్పష్టంగా లెక్ కిరాయికి ఇచ్చాము ఎస్కోచ్‌మెంట్ ఉందని చెప్పారు. మళ్ళీ ఇప్పుడు మంత్రిగారు ఎస్యూరెన్స్ ఇస్తున్నారు. ప్రభుత్వాలు మారినా సమస్య అదే విధంగా ఉంది కనుక దానిని పరిష్కరించండి. ఇప్పుడు ఈ సమావేశాలు 29తో ముగుస్తాయి. 29 లోపల ఏదయినా నిర్ణయం తీసుకొని హౌస్ కమిట్టీ రిపోర్టు ఆమోదింపి ఇంతకుముందు వ్యాసిడింగ్స్ పరిగణనలోకి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:- There is a House Committee Report on the issue.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పర్మిషన్ ఎట్లా ఇచ్చారు చెప్పమనండి.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన దాంట్లో రెండు అంశాలు వున్నాయి· 1· బంజారాహిల్స్‌కు సంబంధించిన ల్యాండ్ అంశం· దాని ప్రక్కనే ఉన్న ల్యాండ్ అంశం· హోటల్‌కు సంబంధించిన ల్యాండ్ 1994లో రెగ్యులరైజ్ చేశారు· మిగిలిపోయిన ల్యాండ్ విషయంలో అధికారులు పొరబాటు చేశారు· ఆ డీటెయిల్స్‌కు వెళ్ళలేదు కనుక ఏ విధంగా చేశారు అనేది పరిశీలించి దానిపై ఒక నిర్ణయం తీసుకొని తగు చర్యలు తీసుకొంటాము· పొరబాటు చేసిన అధికారులపై ఖచ్చితంగా చర్యతీసుకొంటామని మీద్వారా హామీ ఇస్తున్నాను·

శ్రీ పి· కేశవ్:– మంత్రిగారు సమాధానం చెబుతూ అధికారుల మీద చర్యలు తీసుకొంటామని అన్నారు· ఇప్పుడు అక్కడ 5 అంతస్తుల భవనం లేస్తున్నది· మొట్టమొదట నిర్మాణం నీలుపుదల చేయాలి· హౌస్ కమిటీ సూచనలను వెంటనే అమలుచేసి, అవసరం అయితే సీనియర్ అధికారితో దర్యాప్తు సంఘం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను·

Mr. Speaker:- First you refer to the House Committee report and see whether this land comes under the purview of the House Committee or not.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– హౌస్ కమిటీ రిపోర్టు చూడాలి· అప్పటి రికార్డులు తెప్పించి చూచినప్పుడు అది పొరబాటు అని కన్విన్స్ అయ్యాను· ఫర్‌దర్ రికార్డులు తెప్పించుకొంటాను· ఇది ఖచ్చితంగా గవర్నమెంట్ ల్యాండు· ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఇవన్నీ పరిశీలించడం జరిగింది· దీనిని ఏ విధంగా మార్చారు, పర్మిషన్ ఎవరు ఇచ్చారు, ఎవరు బాధ్యులనేది పరిశీలించి ఖచ్చితంగా చర్య తీసుకొంటాను· హౌస్ కమిటీ రిపోర్టు హౌస్‌లో పెట్టడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు·

Mr. Speaker:- House Committee report was placed on the Table of the House. You get the report and verify whether this matter is within the purview of the Committee or not.

Sri T. Devender Goud:- I will verify.

క్వశ్చన్ అవర్

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రిగారి ఇంటికి సమీపాన ఉన్న రామానాయుడు స్టూడియో సమీపాన రాజ్యసభ సభ్యుడు మోహన్‌బాబుగారు, ఈ సభలో శాసనసభ్యుడు అయిన పరిటాల రవిగారు ప్రయాణిస్తున్న వాహనంపై బాంబుదాడి జరిగింది· జరిగి ఇప్పటికి 8 రోజులు అయింది· 19·11·97 న సంఘటన జరిగితే, 20·11·97 న మీ అనుమతితో మనం సభలో చర్చ చేశాము· ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశంగా, 24 గంటలు గడవకముందే కేసు పరిశీలిస్తానని,

తప్పకుండా నిందితులను పట్టుకుంటానన్ చెప్పడం జరిగింది· అనాటి చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులం ఖచ్చితంగా చెప్పాము· ఈ కుట్రలో భాగంగా పరిటాల రవిగారిని దృష్టిలో పెట్టుకొని చేశారా లేక పార్లమెంటు సభ్యులు మోహన్‌బాబుగారిని దృష్టిలో పెట్టుకొని చేశారా అనే రెండు కోణాలనుండి పరిశోధన చేస్తే దోషులను పట్టుకోవడం జరుగుతుందని చెప్పాము· ఇంతవరకు విచారణ ఏకపక్షంగా వెళ్లి విచారణ తప్పుదోవ పట్టించే విధంగా కొనసాగితే నిజమయిన దోషులను పట్టుకోలేరని అనాడె చెప్పాము· సంఘటన జరిగిన కొన్ని గంటలో, 11, 12 గంటలకు జరిగితే, ఒంటిగంటకు ముఖ్యమంత్రిగారు ఢిల్లీనుండి పరిటాల రవిని మట్టుపెట్టడానికే దాడిచేయడం జరిగిందని ఢిల్లీనుండి ప్రకటన చేశారు· ఇక్కడ పరిటాల రవిగారిని ముఖ్యమంత్రిగారు స్వయంగా హాస్పిటల్లో కలిసి చర్చించేవరకు పరిటాల రవి ఈ సంఘటనకు బాధ్యులు ఎవరు అనే విషయాన్ని ఎవరికి
10·30 ఉ· చెప్పలేదు· అంతవరకూ కేసును రిజిస్టర్ చేయడంగాని, పరిశోధన కొనసాగించడం కాని ఏమి జరగడం లేదు· ముఖ్యమయిన విషయం ఏమిటంటె, పరిటాల రవి సూచనలమేరకు మాజీ శాసనసభ్యుడు రమణారెడ్డిగారిని, సూర్యనారాయణరెడ్డిగారిని అనుమానిస్తున్నాము అని అన్నారు· రమణారెడ్డిగారు స్వయంగా పోలీసులకు లొంగిపోయారు· తాను నిర్దోషిని, తనకూ ఈ సంఘటనకు ఎటువంటి సంబంధం లెదని తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవడం జరిగింది· పోలీసు వారు రమణారెడ్డికి రక్షణ కల్పించడం జరిగింది· ఈ పరిస్థితిలో మోహన్‌బాబు తాను తెలుగుదేశం పార్టి అధ్యక్షులయిన చంద్రబాబునాయుడుతో విభేదించింది, ఏ పరిస్థితిలో చంద్రబాబునాయుడుగారు ఎన్·టి· రామారావుగారిని పదవీచ్యుతుణ్ణి చేయడానికి కుట్ర పన్నడం జరిగిందో, ఆ వాస్తవ విషయాలను ప్రజలకు చెబుతానని పత్రికా ముఖంగా ప్రకటన చేయడం·····

(అంతరాయం)

వారు స్వయంగా ముఖ్యమంత్రికి····

(అంతరాయం)

21·8·97న ముఖ్యమంత్రిగారికి మోహన్‌బాబుగారు ఒక లేఖ వ్రాయడం జరిగింది· ఈ రోజు నాకు రక్షణ లేకుండా ఉంది కాబట్టి రక్షణ కల్పించాలని ఒక పార్లమెంట్ సభ్యుడు వ్రాశారు· ఆ లేఖ 23·8·97న చేరడం జరిగింది· మూడు మాసాలు గడిచినప్పటికి మోహన్ బాబుగారికి ప్రభుత్వపరంగా ఎటువంటి రక్షణ కల్పించబడలేదు····

Mr. Speaker:- I want to take up drought. I can't allot the entire time for you. We have adjourned the listed business of the House and discussed this issue. You don't have any responsibility at all. On that day we have adjourned the entire listed business.

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- ఈ కుట్రలో చంద్రబాబునాయుడుగారికి కూడా భాగస్వామ్యానికి అవకాశం ఉంది కాబట్టి సి·బి·సి·ఐ·డి· విచారణ చేయించి····

Mr. Speaker:- There is a time limit. You are not understanding. I don't object him, but he has to maintain the time.

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అనాడు మోహన్‌బాబు ప్రకటన చేయలేదు· చేసినట్లయితే····

Mr. Speaker:- Please conclude. I can't allow more than five minutes. You have to complete within five minutes. Already four minutes are over. One minute is there. Let me take up discussion on drought today.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- వారు హోమ్‌శాఖ సెక్రటరీకి లేఖ వ్రాయడం జరిగింది· ఈ కుట్ర నన్ను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగిందని నేను అనుమానిస్తున్నాను కాబట్టి దయచేసి సి·బి·ఐ· ఎంక్వయిరీ జరిపించమని మోహన్‌బాబు పత్రికాముఖంగా విలేఖరుల ద్వారా ప్రజలకు చెప్పడమే కాకుండా హోమ్ శాఖ సెక్రటరీకి లేఖ వ్రాశారు· స్వయంగా 'హిందూ'లో "I was the target says Mohan Babu" ఈ విషయాన్ని పరిశీలించండి· పోలీసులకి సరెండర్ అయిన రమణారెడ్డి, బెంగుళూరులో నరసింహారెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణరెడ్డి బావ సరెండర్ అయిన తరువాత ఏ విధంగా పోలీసుల నుండి పారిపోగలిగారు· మళ్ళీ ఈ రోజు స్వయంగా నరసింహారెడ్డి పోలీసులకు సరెండర్ కావడం జరిగింది· వీరి పోలీసు యంత్రాంగం ఏమి చేస్తుందో చెప్పమనండి· ఎవరు దోషులో····

(అంతరాయం)

This is the statement made by Mohan Babu.

Mr. Speaker:- He has got his own forum. He can raise in Rajya Sabha. Now, anything from the Government?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- 30 మంది చనిపోయారు· సి·బి·ఐ· ఎంక్వయిరీకి ముఖ్య మంత్రి పట్టించుకోకుండా ఉన్నారు· ఇది ముఖ్యమయిన ఇష్యూ····

(అంతరాయం)

(కాంగ్రెస్ శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడినారు)

Mr. Speaker:- I am sorry. You have no responsibility at all. I cateorically told you that I will take up discussion on drought at 11.30 a.m. You have already taken five minutes. I can't give.

(Interruptions)

I have allotted five minutes to him and he has to complete within that. No, I don't permit. I will stick to my rule. Whatver he wanted to say, he should have said within five minutes. Please hear me. This is Zero Hour. Each Party will get five minutes. If you are able to complete within five minutes, I have no objection. If you go beyond five minutes, I can't permit. I will stick to my time.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- 30 మంది బలి అయ్యారు· ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు····

Mr. Speaker:- He started at 10.29. It is already 10.35. He has taken more than five minutes. Please resume your seat. Just two seconds. Please conclude. One day we have adjourned the entire business and discussd it. Do you want to kill the entire time today also?

(అంతరాయం)

శ్రీ బి· దీవన్‌రెడ్డి:- అధ్యక్షా, వాస్తవం పరిశీలించండి· ఎవరి మీద ఆరోపణలు చేయాలనే ఉద్దేశ్యం కాదు· వాస్తవ విషయాలు వెలికి రావాలి· ఆ ఉద్దేశ్యంతోనే సభా దృష్టికి తీసుకువస్తున్నాను· విచారణ సి·బి·సి·ఐ·డి·కి అప్పగించారు· సి·బి·సి·ఐ·డి· ఎంచతరకు విచారణ చేయగలుగుతుంది· కుట్రకి సంబంధించి బెంగుళూరులో దోషులను అనుమానిస్తున్నారు· ఆ దోషులు తిరువనంతపురంలో తలదాచుకున్నట్లు వీరు అనుమానిస్తున్నారు· సి·బి·సి·ఐ·డి·తో విచారణ చెయించడం సాధ్యం అవుతుందా ఆలోచించ మనండి· తమరికి తెలియనిది కాదు· ఇదే రాష్ట్ర రాజధానిలో రమణారెడ్డి తమ్ముడు ఓబుల్ రెడ్డి హత్య జరిగితె ఇంతవరకూ చేపట్టిన చర్య ఏమిటని అడుగుతున్నాను· తమరికి తెలియనిది కాదు· గద్దర్‌పై జరిపిన హత్యా ప్రయత్నం ఇంతవరకూ తెలియలేదు····

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:- ఈ సంఘటన మీద గతంలో చర్చించాము· అదే విధంగా శాసనసభలో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది·····

(అంతరాయం)

Mr. Speaker:- You go before the judicial inquiry.

(Interruptions)

I have permitted him to conclude. You have requested and I permitted him. Then I will take action. I can't spare today even one minute.

(Repeated interruptions from the Congress-I Members)

I am very sorry. Let the Minister for Legislative Affairs be present in the House. I have given you seven minutes. I can't spare. Minister for Home, do you want to say anything?

(Interruptions)

I am very clear. It is your fault. Please resume your seats. I have permitted to him for seven minutes and he has not completed.

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:- వారు మాట్లాడుతూ ఉంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది· ఈ కాంగ్రెస్ వారు···· వారు మాట్లాడారు, మాకు చెప్పే అవకాశం ఇవ్వాలి· ఈ సంఘటన మీద శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చాము· దాని మీద వారు అందరూ వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది·

(కాంగ్రెస్ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

ఏయి నోర్ముయి· దుర్మార్గులు మీరు· 100 సంవత్సరాల చరిత్రగల కాంగ్రెస్ పార్టీ వాంతకులు మీరు···· వాంతకులు···· సిగ్గులేదు మాట్లాడడానికి···· సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు····· మేము మాట్లాడే అవకాశం ఇవ్వండి· వాంతకులు···· ఇంకా ఎందుకు మాట్లాడుతున్నారు····

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ టి· దేవన్‌రెడ్డి, శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి, శ్రీ కె· ప్రతాపరెడ్డి, శ్రీ ఆర్· వెంకటరెడ్డి, శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి, శ్రీ కె· బాపిరాజు పోడియం వద్దకు చేరుకున్నారు)

Mr. Speaker:- I am sorry. I have stopped the mike. I have stopped the mike. I am sorry. Since it is very important, we

have suspended the other business and took up the issue. Please resume your seats. Please resume your seats.

(Interruption by the Members at the podium)

I am very sorry. I will stick to my time. I don't permit anything. I gave you five minutes. You did not complete it...

(Repeated interruptions)

If you don't bother about time, I have to bother. It is not your House. Please resume your seats. Then I have to take action. I don't spare any one. I don't spare today. I have to take up discussion on drought at 11.30 or 12.0' clock. Please resume your seats.

(Members persisted to disrupt the proceedings standing near the podium)

Because it is very important, we have suspended the business on that day and discussed at length this subject. This is not the way. Please resume your seats. During Zero Hour, you are entitled to raise the issue and you have raised it. Please resume your seats. If the Government wants to say anything, they will say. I will stick to my time. I have another two
10·40 | minutes, but he could not complete. I will take action.
ఉ· | Today I cannot spare any one.

(Interruptions)

O.K. you need not come to the House. Today I cannot spare any one - today let us decide.

Sri Gade Venkata Reddy:- Sir, let him complete and let him conclude Sir.

(All the Congress-I Members were at podium)

Mr. Speaker:- During Zero Hour he has taken the chance. You need not come here. Don't come. I am sorry. Then it is left '

to you. What is this? I have permitted him during Zero Hour and another two minutes he wanted. I have given. I am sorry I am repeating several times - let us take drought discussion today.

(Interruptions continued)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move under Rule 300 of the Business Procedure Rules of Andhra Pradesh Legislative Assembly that the following Members:

Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, K. Bapi Raju, T. Jeevan Reddy, K. Lakshminarayana, D. Nagender, S. Sambaiah, K. Yanadi Reddy, K.R. Suresh Reddy, E. Pratap Reddy, Gade Venkata Reddy and R. Venkata Reddy.

(Loud noices - Interruptions continued)

be suspended from the House for two days.

(Interruptions)

Mr. Speaker:- I will permit another two minutes. If you are not able to conclude I will stop. If you are able to complete, I have no objection. Let me go through the records. I did not hear what all he said. If you want to conclude I will give you another one minute. You conclude. I did not hear what he said and I will verify the records. If there is any unparliamentary I will withdraw. I will go through the records.

(Interruptions - Congress-I Members continued arguing with the Chair)

You cannot demand the time. One minute only I am allowing you. If you are unable to conclude, I will stop the mike.

(Interruptions)

I have to take all necessary precautions to run the House. I am very sorry. What do you want Mr. Vidhyadhara Rao?

Sri K. Vidyadhara Rao:- Sir, let it go on record. We have discussed in detail yesterday thoroughly for the whole day.

Mr. Speaker:- I will reply. Please take your seat.

(Sri D. Nagendra was interrupting)

Mr. Nagendra, don't waste time. We have discussed already.

Sri K. Vidyadhara Rao:- Sir, we have discussed this issue for the whole day. Inspite of this, they wanted still more time to talk - because of the trouble they are trying to stall the business of the House and the business of the Government. Sir, I want your ruling on this please.

(Interruptions continued)

నిన్న కూడా బిజినెస్ కంప్లీట్ చేయలేదు· బిల్స్ కూడా తీసుకోలేకపోయాము· పదే పదే వారు అదే విషయాలు చెపుతున్నారు కాబట్టి వారికి అవకాశం ఇవ్వకూడదు· మీరు రూలింగ్ ఇవ్వండి·

Mr. Speaker:- Yes - let us not go into this please. This is Zero Hour. A Member in the Zero Hour, whatever he wants he can just mention. If he raises several subjects in the Zero Hour, he should give different notices. For specific alleyations, specific notices should be given. Because this is Zero Hour every Member is entitled to raise whatever he feels. But he has to conclude within the time given to him by the Chair. I am saying this to everyone please.

(Still interruptions continued)

It is not good. You are not interested in general subjects. I have replied the Minister who raised the issue. Now I have permitted Mr. Jeevan Reddy. I replied on behalf of the House and when the Minister has raised something, I have replied him satisfactorily.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ స్థానాలకు వెళ్ళారు)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీరు ఇలా చెయడం న్యాయం కాదు· మంత్రులు లేస్తే వారికి మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు· మాకు ఇవ్వడం లేదు·

Mr. Speaker:- Yes - I will go through the records.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– సంఘటన జరిగి 8 రోజులైనది· ఈ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 24 గంటల్లో దోషులను నేరస్తులను పట్టుకొంటామని చెప్పారు· నేటికి 8 రోజులైనా ఒక్కర్ని పట్టుకోలేదు· ఇది కేవలం తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికే· మాధవరెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారో మీకు తెలియంది కాదు· నర్సింహారెడ్డి అనే ఆయన సరెండర్ అయినాడు· పారిపోయాడు· రమణారెడ్డి అన్న ఆయన సరెండర్ అయినాడు· ఈ కేసు విచారణ జరగాలంటే సి·బి·సి·ఐ·డి·తో సాధ్యం కాదు· మేము ఆరోజే చెప్పడం జరిగింది· ఇందులో ముఖ్యమంత్రి హస్తం ఉంది·

(అంతరాయం)

Mr. Speaker:- Please conclude. How can you make allegations without giving notice. No please - yesterday also I have observed.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, as it is, the Zero Hour mention is to bring the issues to the notice of the Government for action etc., Sir, here he is misusing his objectives to throw the House into pandemonium....

(Interruptions)

Still the investigation is there going on - and he is definitely trying to divert the findings of the investigation authorities. The Zero Hour's mention is to bring the objectives but Sir, it is not go to into the probe and not to say by the Congress-I, as to who are involved in the serious crime....

(Interruptions)

(శ్రీ టి· జీవన్‌రెడ్డి పోడియం దగ్గరకు వెళ్ళి మాట్లాడసాగారు)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఇది నేనంటున్నది కాదు సార్· మోహన్‌బాబు····

Mr. Speaker:- Mr. Jeevan Reddy, this is too bad. I will take action I have permitted you to conclude within two minutes but you have not concluded.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్ష, నేను ఇప్పటికి 10 పర్యాయాలు లేచి నిలబడ్డాను· వారికి సమాధానం అవసరం లేదా?

(అంతరాయం)

Mr. Speaker:- I have to give chance to every Member. You are not only the party in the House, to say in the Zero Hour. Other Members are also waiting to have their chance. How many times I have to permit you to conclude? How can you make allegations without giving notice? You do not know the procedure. You are not suppose to be here (at the podium) and you should understand the Zero Hour. That is why I told that I will review the position of the of the Zero Hour in future.

(Sri T. Jeevan Reddy continued interrupting the Chair waiting in the podium)

It is very bad - you must have some patience.... I gave him chanc to conclude. Do you think that he is only the Member in the House? I gave him permission. Still he is not able to conclude. Do you think that you are the only man in the House or only party in the House? This is very bad - I am very sorry. If you don't conclude it, it is very bad. Mr. Jeevan Reddy, you should utilise your time and you should also realise the time of the House. Don't make any allegations here without giving notice. You are all experienced people. You don't follow the procedure and rules.

(Interruptions by Sri Gade Venkat Reddy)

10·50 ఉ· What is this Mr. Venkat Reddygaru this is bad. I gave him time trice.

(Interruptions by Sri Gade Venkat Reddy)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్ష, నాకు అవకాశం యిచ్చారు·

Mr. Speaker:- What objection you have got? I have given time for thrice but he could not conclude. This is very bad. I am sorry. I am not going to give your time. You are all expeienced persons.

(శ్రీ టి· జీవన్‌రెడ్డి తిరిగి తమ స్థానానికి వెళ్ళారు)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ఏదీ అన్ పార్లమెంటరీ మాట్లాడటం లేదు. పబ్లిసిటీకి లొబడి మాట్లాడుతున్నాను. వ్యక్తిగతంగా ఎవరిపైనా ఆరోపణలు చేయడం లేదు. వాళ్ళు చెప్పినట్లుగా బాధితుడు పరిటాల రవీగారు చెప్పినదే, బాధితుడు మోహన్‌బాబుగారు యిచ్చిన ప్రకటనను మాత్రమే నేను మీ దృష్టికి తెస్తున్నాను.

Mr. Speaker:- He is Rajya Sabha Member. It should be raised in the Rajya Sabha. O.K.. It is left to your wisdom.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మోహన్‌బాబుగారు రాజ్యసభ సభ్యుడు అయినప్పటికి He is citizen of India and citizen of Andhra Pradesh. మోహన్ బాబుగారు హిందూలో యిచ్చిన దానిని గూర్చి ఇక్కడి చదువుతాను. "The C.B.C.I.D. would be under the control of the Chief Minister...."

మిస్టర్ స్పీకర్:- నేను ఫాలో అవుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. నేను నా పరిధిలొనె మాట్లాడుతున్నాను. పరిటాల రవిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌కు స్పందించి ఏ విధంగా విచారణ చెపట్టారో, అలా మోహన్‌బాబుగారి స్టేట్‌మెంట్‌ను ఎందుకు తీసుకొలేదు. మీరు తెడాలు ఎందుకు మూపిస్తున్నారు? మోహన్‌బాబుగారు యిచ్చిన న్యూస్‌పైన ఎందుకు విచారణ చెయడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు ఏదైతే ఇస్యూ రైజ్ చేశారో ఆ విషయంలో మేము స్టేట్‌మెంట్ కూడా యిచ్చాము. డిస్కషన్ చేశాము. ఆ కేసును సి.బి.సి.ఐ.డి.కి ట్రాన్స్‌ఫర్ చేశాము. అలాగే సంఘటన జరిగిన స్పాట్‌కు ముఖ్యమంత్రిగారు రావడం, తరువాత పెలుడులో గాయపడిన వారిని, రవిగారిని మరియు మోహన్‌బాబుగారిని వారు పరామర్శించడం జరిగిందని ఈ సందర్భంగా తమకు నేను తెలియచేస్తున్నాను.

ఆరోజు కూడా పరిటాల రవిగారు తమకు శత్రువులున్నారనీ, ఫలానావారిపై అనుమానం వుందనీ తెలిపారు. శ్రీ సూర్యనారాయణరెడ్డి, శ్రీ రమణారెడ్డిల పేర్లను వారు చెప్పారు. మేము అనాడే చెప్పాము. నిందితులు ఎవరు అయినప్పటికీ వారిని తప్పకుండా ఐడింటిఫై చేస్తామన్నాము. అందుకు తగు చర్యలు తీసుకుంటున్నాము కారు దొరికింది. నంబరు దొరికింది. కేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాము. ఇక్కడనుండి మన అధికారులను పంపాము, అక్కడ కర్ణాటక అధికారులు కూడా సహాయం చేస్తున్నారు. ఆకారు ఎవరిది? ఎవరికి విక్రయించారు? చివరికి అది ఎవరికి సంబంధించింది గుర్తించడం జరిగింది. అలాగే బాంబు పేలుడుకు సంబంధించి ఎక్విప్‌మెంట్ ఏదైతే వుందో అది సూర్య నారాయణరెడ్డిగారి యింటినుండి రికవర్ చేసుకోవడం జరిగింది. ఈరోజు అతినికి సంబం ధించిన వారినందరినీ గుర్తించెందుకు వారిని అరెస్టు చేసెందుకు ప్రయత్నాలు

జరుగుతున్నాయి· అయితే వారంతా వాస్తవానికి తప్పించుకుని తిరుగుతున్నారు· ఈ విషయాలన్నీ మీరు రోజూ పేపర్లలో చూస్తూనే వున్నారు· హైదరాబాదులో జరిగిన ఈ సంఘటనపట్ల చాలా విచారాన్ని ప్రకటిస్తోంది· ఆ సంఘటనలో అమాయకులైన 23 మంది చనిపోయారు· మోహన్‌బాబుగారు తమకు సెక్యూరిటీ అవసరమని అడిగారు· అది వాస్తవం· నేను వారిని ఎక్స్ కేటగిరీ క్రింద గుర్తించి వారికి గన్‌మెన్స్‌ను పొయ్నెడ్ చేయడం జరిగింది· అలాగే ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఆయన సెక్యూరిటీని కావాలంటే, దానిని కూడా యివ్వడం జరిగింది· అందుకుగాను ఆయా రాష్ట్రాల వారికి ఇన్ఫర్మేషన్ కూడా పంపడం జరిగింది· ఏది ఏమైనప్పటికీ ఈ సంఘటనలో అమాయకులైన వ్యక్తులు బలై పోయారు·

జీవన్‌రెడ్డిగారి మాటల విధానాన్ని బట్టి ఈ సంఘటనలో కాంగ్రెస్ పార్టీవారికి సంబంధం వుందని స్పష్టంగా తెలుస్తున్నది· ఆ విషయాన్ని గుర్తించకుండా వుండెందుకు గాను దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కాంగ్రెస్ పార్టీవారు మాట్లాడుతున్నారు· తమ స్వార్థం కోసం వాళ్ళు హైదరాబాదు నగరంలో మతకలహాలను సృష్టించారు· 320 మంది అమాయకులను బలిగొన్నారు· అలాగే ఈనాడు 23 మందిని బలిగొన్నారు· మరి అలాంటి వారు సిగ్గుతో తలవంచుకోవలసింది పోయి, సిగ్గులేక యింకా మాట్లాడుతున్నారు·

(శ్రీ టి· జీవన్‌రెడ్డి, శ్రీ కె· బాపిరాజు పోడియం వద్దకు వెళ్ళారు)

(అంతరాయం)

Mr. Speaker:- I have not given him mike. I stopped the mike and the mike is under my control. I am following it. Whenever you are deviating I am disconnecting the control.

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- వారు యిప్పటివరకూ ఒక్క దోషినీ కూడా పట్టుకోలేదు·

(అంతరాయం)

Mr. Speaker:- I have stopped him already. You do not know. I stopped whenever deviation arises for counter allegations, my hands stopped him. I called H. Appaiah Dora. If you deviate, I will stop.

(పోడియం వద్దకు వెళ్ళిన సభ్యులు తిరిగి
తమ స్థానాలకు వెళ్ళారు)

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను డీవియేట్ కావడం లేదు· జీవన్‌రెడ్డి క్లెయిమ్ చేశారు· ముఖ్యమంత్రిగారి పేరు తీయడం, ఈ ప్రభుత్వంపైన బురద జల్లాలనుకోవడం కోసం వాళ్లు చేస్తున్నారు· మోహన్‌బాబు రాజ్యసభ సభ్యుడు· అతను సెక్యూరిటీ కావాలన్నారు· ఇచ్చాము· అలాగే సి·బి·సి·ఐ·డి·కి కేసును అప్పగించడం జరిగింది· సూర్యనారాయణరెడ్డికి సంబంధించిన ఇంట్లోనే ఆధారాలు దొరికాయి· అతను కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడు· అతను కాంగ్రెసు వారిదగ్గరే వున్నారు· ఆయనను సరెండర్ చేస్తే మేము 5 లక్షల రూపాయలు యిస్తామని కూడా ప్రకటించాము· అపార్టీ వారు విషయాన్ని డైవర్ట్ చేసే నిమిత్తం యిలా జీరో అవర్‌లో క్లెయిమ్ చేసి, ఒక పథకం ప్రకారం మాట్లాడటం న్యాయం కాదు· సమంజసం కాదు· కాంగ్రెసు పార్టీలోనే నిందితులను పెట్టుకుని డైవర్ట్ చేయడం కోసం ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు· మేము దోషులను తప్పకుండా పట్టుకుంటాము· ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన వారిని ఐడెంటిఫై చేశాము· కావాలంటే 5 లక్షల రూపాయలు బహుమతిగా ప్రకటించబడిన నిందితుని పట్టించి మాకు యిచ్చి 5 లక్షల రూపాయలను మీరే తీసుకోండి· స్వార్థం కోసం అమాయకులను పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ వారు తలవంచుకోవలసిందిపోయి, ఈ విధంగా తలెత్తుకుని మాట్లాడుతున్నారు·

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో అయన మాట్లాడారు· మంత్రి రిప్లయ్ యిచ్చారు· ఇది డిస్కషన్ కాదు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీరు కాంగ్రెస్ పార్టీ వారిమీద చెపుతున్నారు· సి·బి·ఐ· ఎంక్వయిరీ రిపోర్టు బయటకు రానీయండి· నిజాలు బయటకు రానీయండి·

Mr. Speaker:- I do not permit you. I am very. This is not the way. Half an hour they have taken from the Zero Hour. This is Zero Hour and you cannot demand everything and you cannot expect every answer. This is not good. At 11.30 a.m., I want to take up discussion about drought please.

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఇప్పటికి వారం రోజులు గడచినప్పటికీ, ఒక్క దోషిని కూడా అరెస్టు చేయలేదు· రాష్ట్ర ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం మాస్తున్నది· సంఘటనపై ఏమి విచారణ చేశారు? దోషులు ఎవరు అన్నది తెలియచేయాలి?

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇది ప్రధానమైన సమస్య అయినప్పటికీ కూడా····

(Interruptions by Congress-I Members)

Mr. Speaker:- Zero Hour is not meant for you only. I am sorry. Half an hour you have taken. It is not your property. I am very sorry. I cannot permit. Whatever you want to do, you do.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఏ పార్టీ అయినా [illegible] చెప్పండి. ఒక రోజు అంతా దీని గురించి చర్చ జరగాలని [illegible] కేటాయించిన విషయం కాదు. ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తర్వాత ఇవ్వాలి అయితే అవసరం కూడా ఉంది. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ సక్రమంగా జరగాలన్నా ఇన్ని రాజకీయ వార్తలు ఆగాలంటే ఇన్వెస్టిగేషన్ చేసే పోలీసులుపట్ల ఎవరికీ ఉన్నది. కేవలం రెండు రోజులే మిగిలి ఉన్నాయి సెషన్ కాబట్టి. నోరులు దీనిని లేవనెత్తే దానికి అభ్యంతరం చెప్పడం లేదు. కాని ముఖ్యమంత్రిగారు జుడిషియల్ ఎంక్వైరీకి ఆర్డరు వేశారు. మోహన్‌బాబుగారు సి.బి.ఐ.తో ఇన్వెస్టిగేషన్ చేయించాలి అన్నారు. అనాడు వారితో కలసి ఉన్న పరిటాల రవిగారు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ఇన్వెస్టిగేషన్‌తో సంతృప్తి ప్రకటించినట్లు వార్త చూశాను. అందులో ఇద్దరూ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేశారు. దీని మీద హోం మంత్రిగారు వివరణ ఇవ్వాలి. జరిగినటువంటి దుస్సంఘటనలో ఎంతో మంది చనిపోవడం, ఎంతోమందికి గాయాలు కావడం, శరీరాలు ముక్కలు కావడం....

Mr. Speaker:- You are doing the same thing. Let us take a decision.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వివిధ రాజకీయాలు ఏ పార్టీ అయినా సమంజసం కాదు. చాలా అసహ్యకరంగా ఉంటుంది. సి.బి.సి.ఐ.డి. మీద నమ్మకం లేదు అంటున్నారు. నాకు అర్థం కావలసింది ఒకటి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో సి.బి.సి.ఐ.డి. ఉన్నది, దానిమీద నమ్మకం లేదు అన్నారు. సి.బి.ఐ. ఎవరి పరిధిలో ఉంది? తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ కనుసన్నులలో ఉన్న ఫ్రంటు ప్రభుత్వం ఆధీనంలో ఉంది.

Mr. Speaker:- You tell me how to run the House?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, జుడిషియల్ ఎంక్వైరీ ఒక సీలింగ్ జడ్జి చేత చేయించండి. జుడిషియల్ ఎంక్వైరీని ముందకు తీసుకువోండి. బాధితులకు ఎక్స్ గ్రేషియా కానీయండి, కుటుంబాలకు హోం మంత్రిగారే వారికి ఫేవర్‌గా ఒక ప్రకటన చేయమనండి. ఈ చర్చను ఇంతటితో ముగించాలని కోరుకొంటున్నాను.

(Interruptions)

Mr. Speaker:- I am very sorry. As long as you are standing, I don't permit you. I will listen to you if you resume your

seats. Let us save the time. Why don't you bother about the other issues?

శ్రీ సిపాచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, మోహన్‌బాబుగారు ఎవరు పేరు చెప్పలేదు·

మిస్టర్ స్పీకర్:– ఈ హౌస్‌ను ఎట్లా రన్ చేసుకోవాలో చెప్పండి·

శ్రీ సిపాచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, అనవసరంగా ఈ సమస్యను తీసుకొని తర్జన భర్జనలు జరగడం సర్వనది కాదు· ఇంతటితో మీరు ఆపండి·

శ్రీ పి· రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, సభలో సభ్యులు తాము అనుకొన్నది ముఖ్యమైనది అని భావించినటువంటి విషయం ప్రస్తావించవచ్చు· తమరు అనుమతి ఇచ్చారు· క్వశ్చన్ అవర్లో కావలసినంత సమయం తీసుకొని వాళ్లు చెప్పారు· చెప్పిన తరువాత కూడా కంటిన్యూ చేయడం సక్రమంగా ఉండదు· అన్నీ పక్షాలకు సంబంధించి నటువంటి ప్రాముఖ్యమైన విషయాలు చెప్పడానికి సభ్యులు రెడీగా ఉన్నారు· వాళ్లకి అవకాశం కల్పించవలసిన అవసరం ఉన్నది· ఈ సమస్యను ఇంతటితో ముగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):– అధ్యక్షా, ఈ ఇస్యూ తీవ్రంగా వున్నది· ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఉంది· నిన్న కేవలం రెండు నిముషాలు మిమ్మలను రిక్వెస్టు చేస్తూ వుంటే సస్పెండు చేశారు· అది నిజంగా అసెంబ్లీలోనే దురదృష్టకరమైన విషయం· ఎన్·టి·ఆర్· భార్యగా ఒక ఫ్లోర్ లీడరుగా వుంటే రెండు నిముషాల వ్యవధిలోనే నన్ను సస్పెండు చేశారు ఇది ప్రజలందరూ గమనించారు· అది కక్ష సాధింపు చర్య· ఈరోజు ఒక ఇస్యూమీద గంటల గంటల సేపు వాగ్వివాదాలు జరుగుతున్నాయి· ఎవరూ కూడా సమయాన్ని వృధా చేయాలని అనుకోరు· వచ్చిన ఇస్యూ సీరియస్‌నెస్‌ను బట్టి ప్రభుత్వం స్పందించాలని కోరడం కోసమే మీ మీద ప్రజర్ తీసుకురావడం జరిగింది· తప్ప వేరే కాదు· ప్రధానంగా ఇద్దరు వ్యక్తుల మీదనే టార్గెట్ చేయబడింది అటు మోహన్‌బాబు ఇటు పరిటాల రవి, ఇద్దరూ వున్న కారు మీద టార్గెట్ చేయబడిన విషయం అందరికీ తెలిసింది· అందులో బాధితులైన ఇద్దరు వ్యక్తులలో ఒకరు సి·బి·సి·ఐ·డి· మీద నమ్మకం లేదని చెబుతున్నారు· ప్రభుత్వం సిన్సియర్‌గా దోషులను పట్టుకోవడం కోసం····

మిస్టర్ స్పీకర్:– మన హౌస్ ఇప్పుడు ఏమీ చేయాలో చెప్పండి?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిన్సియర్‌గా జరిగిన సంఘటనకు కారకులైనటువంటి వ్యక్తులను శిక్షించాలి· అనుకొన్నప్పుడు వాళ్లు కోరినట్టుగా సి·బి·ఐ· ఎంక్వైరీ వేస్తే నష్టం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– దీన మీద ఒక రోజు అంతా చర్చ చేశారు· మీరు డిమాండు చేశారు· ప్రభుత్వం వారు సమాధానం ఇచ్చారు· మళ్ళీ ప్రతిరోజు ఇది ఒకటే అంటే మిగతా ఇస్యూస్ మనకు లేవా? మీకు డౌట్ అక్కర లేదు· బ్యాక్‌వర్డ్ ఏరియాల విషయం అక్కర లేదా?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఇంకా సమయం మూడు రోజులే ఉన్నది· అనేక విషయాలు చర్చించవలసిన అవసరం ఉన్నది· ప్రభుత్వంకు చిత్తశుద్ధితో సి·బి·ఐ· ఎంక్వైరీ వేయమని చెప్పండి·

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, the issue is very simple. This House has to run and discharge its responsibility to the people. If every one feels that he has the right to disrupt this House, right to filibuster and right to hold the people's problems to ransom, it is not good. Today is the 9th day. We are all collectively responsible to the people. If any Member is suspended from the service of the House, it is not with pleasure. It is not a pleasure to suspend a co-Member. If it has to be done, it will be done. The only thing is, to run the House all the Members have to cooperate. We are requesting all the Members persistently to cooperate. You have also requested the Members numerous times not to invade your podium. They are still doing it. This is an unfortunate situation. As far as we are concerned, it is not a pleasure to suspend any Member, but if it is necessary, we will not hesitate to do our duty. We have to run this House properly. We have to reflect the people's opinions here. We have to find solutions to the problems.

శ్రీ ఆర్· వందగ్గిశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, జీరో అవర్ అనేది మన రూల్స్‌లో ఎక్కడా లేదు· అది కన్వీనిషన్· దానిమీద మనం మరోసారి పునరాలోచన చేయవలసిన అవసరం ఉంది· సహేతుకంగా కూడా లేదు· ఈ హౌస్‌లో లిమిటెడ్ ప్రకారం ఈరోజు 216 మంది సభ్యులం మేము ఉన్నాము· 26 మంది సభ్యులుంటే 10 నిముషాలు తీసుకొంటే ఆ రేషియో ప్రకారం మేము సుమారు 10 మందిని ఎకామిడేట్ చేయాలి· ఇక్కడ ఉండే వారికి జీరో అవర్ రావడం లేదు· ఛైర్ నుంచి మీరు చెప్పారు·, It is the look out of the Chief Whip. How can I accommodate 216 people? ఒక పార్టీలో 20 మంది ఉంటే 10 నిముషాలు తీసుకొనే దానికి అరగంట చర్చ పెడితే జీరో అవర్ కన్వెన్షన్ మిస్ యూజ్ చేస్తున్నారు· You must also protect me. I have to protect the Treasury Benches also. 216 సభ్యులలో కనీసం 10 మందికైనా జీరో అవర్లో అత్యవసర విషయాలు రైజ్ చేయడానికి మీరు అవకాశం ఇవ్వాలి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఒక్కరు ఉన్నా పార్టీయే 10 మంది వున్నా పార్టీయే·

Mr. Speaker:- I will review what has to be done in the next session about Zero Hour. Please resume your seat.

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, నేను ఒప్పుకొంటున్నాను· ఒక్కరు వున్నా పార్టీయే కాని ఇతరుల హక్కులను హరించకూడదు· మీరు ఒకరు, ఇద్దరు ఉండేటట్లు మేము చూస్తాము· మిమ్ములను పెరగనీయం· ఆ జాగ్రత్తలు మేము తీసుకొంటాము· 216 మంది నియోజకవర్గాలలో కూడా అత్యవసర సమస్యలు వుంటాయి· సభ దృష్టికి తీసుకురావాలి· ల్యాప్ టెలికాస్ట్ ఉన్నది· అందరూ కూడా నియోజకవర్గాలకు వొయిన తరువాత ఏమి చెప్పుకొంటారు? ఎంతసేపు ఇద్దరు, ముగ్గురు జీరో అవర్‌ను ఫ్రిస్‌యూజ్ చేస్తున్నారు· ఆ కెమేరాల అన్నీ వాళ్ల మీద ఉంటున్నాయి· We are also answerable to our people. You have to protect our rights also.

Sri M. Kodanda Reddy:- Sir, one appeal.

Mr. Speaker:- It is already 11.10. What is your appeal?

11·10 ఉ· | శ్రీ ఎమ్· కోదండరెడ్డి:– మా అప్పీల్ ఏమంటే ఆనాడు బాంబు సంఘటన జరిగిన తరువాత సుదీర్ఘ చర్చ జరిగింది· ఒక్కసారి రికార్డులు చూడండి·

Mr. Speaker:- Don't go into the subject. I don't allow.

శ్రీ ఎమ్· కోదండరెడ్డి.– రికార్డులు ఒక్కసారి తీసి చూడండి, కారకులు ఎవర్నైనా నిర్ధాక్షిణ్యంగా చర్య తీసుకోమన్నాము· మా అభ్యర్థన ఒక్కటే·

మిస్టర్ స్పీకర్:– ఆ రోజు డిస్కషన్ ఇప్పుడు ఎందుకు?

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:– ఫ్లోం మినిస్టర్‌గారు మాపై ఆరోపణ చేశారు, దానికి మేము అప్పీలు చేసుకుంటున్నాము, తమరు దయచేసి వినండి· మేము మోహన్‌బాబుగారితో కూడా స్టేట్‌మెంట్ తీసుకోమని అడిగాము· స్టేట్‌మెంట్ తీసుకోలేదనే మాటే ఆరోజు అన్నాము·

Mr. Speaker:- You are entitled to raise the issue during Zero Hour and you have raised it. Leave it there.

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:– ఆరోజు అన్ని ప్రతిపక్ష పార్టీలు హోం మినిస్టర్‌గారిని రాజీనామా చేయమని డిమాండ్ చేశాయి· ఇప్పటికి నాలుగు రోజులు గడిచాయి· వారు దానికి సమాధానం చెప్పకుండా సభను తప్పుదోవ పట్టించారు·

Mr. Speaker:- How can you demand during Zero Hour. Now Mr. Abbaiah. Let us go ahead. I don't allow any one. I don't permit even for one minute.

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:- మాపై ఆరోపణలు చేస్తే, మమ్మల్ని నిందిస్తే····

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, సబ్‌మిట్ ఇస్తాను·

మిస్టర్ స్పీకర్:- నో, ప్లీజ్ మీరు కూర్చోండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, గతంలో ఈ ఇస్యూ మీద చర్చించిన తరువాత జుడీషియల్ ఎంక్వయిరీ వేయటం జరిగింది· సి·బి·సి·ఐ·డి· వారి విచారణ ద్వారా రోజూ ఎటువంటి ఇంప్రూవ్‌మెంట్ జరుగుతున్నాయో తెలుస్తూనే ఉంది· నిందులను పట్టుకోవడానికి ప్రభుత్వం చేయవలసిన కృషి చేస్తోంది· అనవసరంగా ఏదో మాట్లాడి టాపిక్ డైవర్ట్ చేయాలని అనుకుంటున్నారు· హోం మినిస్టర్ రాజీనామా అంటే నేను రాజీనామా చేస్తే ఈ సీట్లో మీరు వచ్చి కూర్చునేది లేదు· నేను రాజీనామా చేయటానికి రాలేదు· శాంతిభద్రతలు కాపాడే విషయంలో నావల్ల తప్పు జరిగితే రాజీనామా చేస్తానుగాని లేదంటే రాజీనామా చేసే ప్రశ్న లేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి సర్·

Mr. Speaker:- Please cooperate with the Chair. This is not at all good. Let us go to the next subject. I don't allow you to discuss the subject. You tell me how to run the House.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కరువు విషయం డిస్కస్ చేయాలని మేము మా పార్టీ తరపున కోరటం జరిగింది· సబ్జక్ట్‌లు ఎక్కువ వున్నాయి· సమయం తక్కువగా ఉంది· క్వశ్చన్ అవర్, జీరో అవర్, 3౦4 అయ్యేసరికి టైమ్ అయిపోతుంది· కరవన్నా, వరదన్నా ఎప్పుడు చర్చించుకుంటాము, మనమంతా భద్రంగా ఉన్నపుడే· ఇక్కడ ప్రజలకు రక్షణ లేదు, ఈ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జనాల ప్రాణానికి రక్షణ లేదు· కరువుకన్నా భద్రత ముఖ్యం·

Mr. Speaker:- You are always safe here. There is no danger to you. No danger to the House. We are all safe. Now Mr. Abbaiah. You don't have any perspective.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is nothing but tedious repetition. If they don't cooperate, you make take action

Mr. Speaker:- What can I do? Leaders have to oblige the Chair.

(అంతరాయం)

Please resume your seats. From tomorrow onwards, you can speak so many things outside the House after the House is adjourned.

శ్రీ వి· అబ్బయ్య (ఎల్లందు):- ఖమ్మం జిల్లా ఎల్లందు మండలంలో నెలలో పడ్డిన వరదల వల్ల 20, 21 చెరువుల గట్లు తెగిపోవటం జరిగింది, రోడ్లు కూడా చాలా మటుకు తెగిపోయాయి, గ్రామాలలో వరి పంటలకు కూడా భారీ నష్టం జరిగింది· కాని నప్పటికీ ఇంతవరకు అధికారులు ఆ గ్రామాలను సందర్శించలేదు· మేము దరఖాస్తులు కూడా పెట్టుకున్నాము, ఎం·ఆర్·ఓ·గాని, ఇతర అధికారులుగాని పట్టించుకోవటం లేదు· పాకాల చెరువు అలుగు, బయ్యారం చెరువు అలుగు, మోకాలు వాగు మొదల్నెనవి ఉధృతంగా ప్రవహించాయి· అందులో సుమారు 8 మంది పనిపోయారు, ఆస్తి నష్టం విపరీతంగా జరిగింది· అక్కడ ఉన్న చెరువులవల్ల జగన్నాధ చెరువు, వజ్జవారి కుంట, తాళ్ల చెరువు, ఎల్లాపురం గుట్ట, లింగన్న గుట్ట, పాపయ్య గుట్ట, మాజిక్యాపురం, పాత చెరువు, పోలారం, కొమరారం వంటి పలు ప్రదేశాలలో విపరీతమైన పంట నష్టం జరిగింది· వెంకటాపురం గ్రామంలోకి వాగు రావటంవల్ల ఆ ఊరు ముంపుకు గుర్నెనది, ఇళ్లు కూడా కూలిపోవడం జరిగింది· ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పనిపోయిన కుటుంబాలకు, నష్టపడిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి· అంతేగాక తక్షణయే గండ్లుపడిన చెరువులను, రోడ్లను కూడా బాగుచేయమని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియచేసిన విషయాన్ని విన్నాను, నేను వెంటనే జిల్లా కలెక్టర్‌నుండి రిపోర్ట్ తెప్పించుకుంటాను· చెరువులు తెగిపోయాయని అంటున్నారు, ఈ విషయాన్ని మైనర్ ఇరిగేషన్ మిషన్ డైరక్టర్‌కి తీసుకు పోతాను· రిపోర్ట్ రాగానే నష్టపరిహారం విషయం కూడా పరిశీలిస్తాను·

శ్రీ జులకంటి రంగారెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లా తిరుమలగిరిలో కల్తీ ఉప్మా తిని ముగ్గురు పనిపోయారు· లారీ డ్రైవర్ ఖలీల్, క్లీనర్ రమేష్, వెంకట్రాది అనే 12 సంవత్సరాల పిల్లవాడు పనిపోవటం జరిగింది· వీరితోపాటు మరికొంత మంది అనారోగ్యానికి గుర్నె హైదరాబాదులోని హాస్పటల్స్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు· వీరందరూ తిరుమలగిరిలోని ఉన్నటువంటి సంతోష్ కిరాణా స్టోర్‌లో ఈ ఉప్మా రవ్వను కొమక్కువి వండుకొని తినటం వల్ల పనిపోవటం జరిగింది· ఈ ఉప్మా రవ్వ చాలా ఓల్డ్ స్టాక్, అది పాయిజన్ అయిపోయింది· కొట్టువారు దానినే అమ్మటం వల్ల అది తిని వీరు పనిపోయారు· పనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి· సంతోష్ కిరాణా స్టోర్స్ యజమానిని చట్ట పరంగా శిక్షించాలి, ట్రీట్‌మెంట్ భరాయించలేని వారికి కూడా తగినంత సహకారం అందించాలి· ఇటువంటి అనేక కేసులు ప్రభుత్వంలో పెండింగ్‌లో వున్నాయి, చాలా కేసులు ఈ సంవత్సరంలో వచ్చాయి· ముఖ్యమంత్రిగారు పనుల మీద ఢిల్లీ – హైదరాబాదు

తిరుగుతున్నారు· కనుక రెవిన్యూ మినిస్టర్‌గారో, ఫైనాన్స్ మినిస్టర్‌గారో ఈ విషయంలో బాధ్యత తీసుకొని వెంటనే చనిపోయినవారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి, లేదంటే వారికి చాలా అన్యాయం జరిగిపోతుంది దయచేసి ఇటువంటి వాటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఎక్స్‌గ్రేషియా అందేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

11·20 ఉ· | డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఆ విషయం పేపర్లలో చూసిన వెంటనే అధికారులను ఆదేశించడం జరిగింది· సీనియర్ అధికారులు వెళ్ళి విచారించి ఏ నోట్‌లో ఉప్మా తీసుకున్నారో వారి మీద వెంటనే యాక్షన్ తీసుకోవడం జరిగింది· కల్తీ పదార్థాలు తిన్న వారికి వెంటనే తగిన వైద్య సౌకర్యాలు అందించేలా తగిన ఏర్పాట్లు చేస్తాము·

శ్రీ జులకంటి రంగారెడ్డి:– చాలా మంది అమాయకులు చనిపోయారు· వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదు సార్·

డాక్టర్ ఎన్· జనార్ధనరెడ్డి:– ఆ విషయాన్ని పరిశీలిస్తాము

శ్రీ జులకంటి రంగారెడ్డి:– ఎక్స్‌గ్రేషియా విషయం రెవిన్యూ మినిస్టర్‌గారిని చెప్పమనండి సార్· చాల కుటుంబాలు నాశనమయ్యాయి·

మిస్టర్ స్పీకర్:– రెవిన్యూ మినిస్టర్‌గారు ఏమైనా చెబుతారా?

శ్రీ జులకంటి రంగారెడ్డి:– లాకప్ డెత్‌ల వల్ల, కల్తీ కల్లు త్రాగడం వల్ల, కల్తీ పదార్థాలు తినడం వల్ల చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు· వారి భార్యా పిల్లలు రోడ్డున పడుతున్నారు·

శ్రీ బి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, హెల్త్ మినిస్టర్‌గారు చెప్పేశారు· సాధారణంగా అటువంటి సందర్భంలో సోషల్ సెక్యూరిటీ స్కీముల క్రింద జిల్లా కలెక్టర్లు ఎక్స్‌గ్రేషియా ఇస్తారు· ఎక్స్‌ట్రార్డినరీ కేసులలో తప్ప ప్రతీ దానిలో ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి లేదు జిల్లా కలెక్టర్‌కు చెప్పి స్థానికంగా ఏదైనా ఏర్పాటు చేయమని చెబుతాను·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం 1976లో వచ్చింది· ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తరువాత కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో వున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక చట్టాలను రూపొందించుకున్నాయి· తమిళనాడు కాని కొన్ని ఇతర రాష్ట్రాలు గాని ఆ విధంగా చట్టాలను చేసుకున్నాయి కాని మనం కేంద్రంలోని చట్టాన్ని యధాతథంగా అమలుపరుస్తున్నాము· దీనివల్ల హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్ లాంటి చోట్ల ఎన్నో సమస్యలు వచ్చాయి ఆయా జిల్లాల సమస్యల· గురించి పోకుండా రంగారెడ్డి జిల్లాకు సంబంధించి నే

ప్రస్తావిస్తాను· 1976లో ఈ చట్టం వచ్చిన తరువాత పట్టణాలలోని భూములను అర్బన్ అగ్లామరేషన్, పెరిఫెరియల్ అని రెండు రకాలుగా వర్గీకరించారు· గుట్టలబేగంపేటను మాదాపూర్ పంచాయతి క్రింద పెరిఫెరియల్‌గా చేస్తూ జీ·ఓ· 733 ద్వారా ఆ భూములకు ఎగ్జెంప్షన్ ఇచ్చారు· అక్కడ అగ్రికల్చర్ ల్యాండ్‌ను నాన్–అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చుకొని చిన్నచిన్న ఇళ్లు కట్టుకున్నారు· ప్రభుత్వం ఈ మధ్యనే జీ·ఓ· 733 క్రింద తీసుకున్న ఎగ్జెంప్షన్ చెల్లదని నోటిఫికేషన్ ఇచ్చింది· దీనివల్ల ఎన్నో చిక్కు సమస్యలు వచ్చాయి· నిన్న శాసనసభలో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది· ఇందులో ఎంతోమంది వ్యక్తులు ఇన్‌వాల్వ్ అయ్యారని చర్చల సందర్భంగా మాట్లాడారు· అవులు పోట్లాడుకుంటుంటే లేగ దూడలకు కాళ్లు విరిగినట్లు ఇళ్ల నిర్మాణం చేసుకున్న చిన్నచిన్న కుటుంబాల వారు, కొంతమంది జడ్జిలు కూడా బాధపడుతున్నారు· ఈ గుట్టలబేగంపేట, మాదాపూర్, ఫతేనగర్, మూసాపేట్‌లలో ఒక భాగంగా ఉంటే 1978లో గుట్టలబేగంపేట, మాదాపూర్‌లను కలిపి మాదాపూర్ గ్రామ పంచాయతీగా నోటిఫికేషన్ నెం· ఇ1/3102/78 తేదీ 16·10·1978 ద్వారా డిక్లేర్ చేశారు· అప్పటినుండి ఇది పెరిఫెరియల్ క్రిందకు వచ్చింది· అప్పట్లో శ్రీమతి లీలాకుమారి అనే ఆమె ప్రభుత్వానికి ఒక క్లారిఫికేషన్ కూడా అడిగింది· ప్రభుత్వం తమ రెవిన్యూ శాఖ మెమోరాండం నెం· 139040/యు·సి·/స్కాక్·1(2)/88–4 తేదీ 18·4·1989 ద్వారా ఆమెకు అది అర్బన్ అగ్లామరేషన్ క్రిందికి రాదని, జీ·ఓ· 733 వర్తింస్తుందని, ఆ మేరకు ఎగ్జెంప్షన్ తీసుకోవచ్చని, ఇళ్లు కట్టుకోవచ్చని క్లారిఫికేషన్ ఇచ్చింది· ఆ క్లారిఫికేషన్ ఆధారంగా వందలాది మంది ఇళ్లు కట్టుకున్నారు· ఇది చాలా తీవ్రమైన సమస్య· అధ్యక్షా, మీ అధ్యక్షతన ఒక కమిటీని వేయండి· అన్యాయం చేసిన వారిని శిక్షించండి· ఇళ్ల నిర్మాణం చేసుకున్న చిన్న చిన్న కుటుంబాల జీవితాలను రక్షించండి· ఒక వారం రోజుల లోపల తగిన చర్య తీసుకోండి· అలాగే మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని తీసివేసింది· మన ప్రభుత్వం కూడా దీనిని సవరించి కొత్త చట్టాన్ని తీసుకురావలసిన అవసరముంది· మాదాపూర్‌లో ఇళ్లు నిర్మాణం చేసుకుని, రిజిస్టర్ చేసుకుని, పన్నులు కట్టే వారందరినీ వెంటనే లీగలైజ్ చేసే అవకాశం గురించి సభకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాదాపూర్ గ్రామపంచాయతికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు· అధ్యక్షా, వారు చెప్పినట్లు 18·4·1989న అది కోర్ ఏరియాలోకి రాదని క్లారిఫికేషన్ ఇచ్చిన మాట వాస్తవం· అయితే ఈ మధ్య కాలంలో అధికారులు తనిఖీ చేసి అది కోర్ ఏరియాలోకి వస్తుందని, అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం ఆ ఏరియాకు వర్తిస్తుందని, 1989లో ప్రభుత్వమిచ్చిన క్లారిఫికేషన్‌ను పున: పరిశీలించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని అర్బన్ సీలింగ్ పరిధిలోకి వస్తుందని ప్రభుత్వపరంగా ఆదేశాలిచ్చాము· ఆ మధ్య కాలంలో జరిగిన వ్యవహారాల గురించి ఏమి చేయాలనే అంశం గురించి ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు· జరిగిన వొరపాటును సరిదిద్ది దానిని కోర్ ఏరియాగా ప్రకటించడం జరిగింది· కొత్త అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం గురించి ప్రస్తావించారు· ఆ అంశాన్ని పరిశీలిస్తాము· ఆ విషయమ్మీ తగినవిధంగా త్వరలోనే చర్య తీసుకుంటాము·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, పొరపాటు జరిగిందంటున్నారు· ఆ పొరపాటు వల్ల వేలాదిమంది ఇబ్బంది పడుతున్నారు· దానిమీద త్వరగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి· అధ్యక్షా, పొరపాటు చేసిన విషయాన్ని మీరు యిపుడు గ్రహించారు· గతంలో చేసిన పొరపాటుకు రెట్రోస్పెక్టివ్ అన్యాయాన్ని అనుభవించాలంటే సర్వనది కాదు· యిపుడు ప్రభుత్వానికి అవకాశం వున్నది, సీలింగ్ చట్టాన్ని యిపుడు కేంద్రం రద్దుచేసోంది· అశోక్‌గజపతిరాజుగారూ, దిన్ని యింత యీజీగా తీసుకొని వేలాది మందిని యిబ్బందిపాలు చేస్తే ఎలా సార్? వారికి ఉపశమనం కలిగించాలి· మీరే ఒక కమిటీని నియామకం చేయండి, కమిటీని నియామకం చేసి మీరే దీన్ని పరిష్కారం చేయండి·

11·30 ఉ·

Mr. Speaker:– Anything from the Government? Demand cannot be made during Zero Hour.

Sri Ch. Vidyasagar Rao:– I request the Hon'ble Minister for Revenue to give an assurance, Sir.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– గౌరవ సభ్యులు ఎవరు వచ్చినా ఈ విషయంపై నా ఛేంబర్‌లో మీటింగ్ పెట్టడానికి నాకెటువంటి అభ్యంతరం లేదు· 1989లో పొరపాటు చేశారు, అది మా దృష్టికి వచ్చిన తర్వాత ఏవిధంగా ఊరుకుంటాం? అపుడు యిచ్చిన క్లారిఫికేషన్ రాంగని చెప్పాం, తప్పకుండా మీటింగ్ పెడుదాం· I will call for a meeting.

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– యింతలో అక్కడ వేలాదిమంది యిళ్ళు కడుతున్నారు· వాళ్ళ సంగతి చూడండి·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ఇది మున్సిపల్‌శాఖ మంత్రిగారు వింటే బాగుంటుంది· ఆంధ్రప్రదేశ్‌లో, ప్రత్యేకంగా ఈ హైదరాబాదు సిటీలో యిల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయడానికి గవర్నమెంట్ ఒక ప్రకటన యిచ్చింది· దాన్ని గురించి లాస్ట్ ఎనిమిది నెలలనుంచి కొన్ని కోట్ల రూపాయలు కలెక్ట్ చేసారు· దీనికి సంబంధించి సిటీ ఎం·ఎల్·ఏ·లతో ఒక మీటింగ్ కూడా పెట్టారు· అందులో మేము సలహాలు, సూచనలు కూడా యివ్వడం జరిగింది· వంద గజాల లోపు నిర్మాణాలుంటే, వాటిని రెగ్యులరైజ్ చేయడానికి ఫీజు తీసుకోమని ప్రభుత్వం వారు చెప్పడం జరిగింది· అయితే వాటికి కూడా పైసలు తీసుకున్నారు· అటువంటి వాటికి డబ్బులు తీసుకోకుండా రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది· దీనికి సంబంధించి ఒక పాలసీ చేసి, 100 గజాలలోపు వున్న అనధికార నిర్మాణాలను, ఫీజు లేకుండా రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

అదే విధంగా ప్రభుత్వం వారు యిచ్చిన టైము బార్ అవుతోంది· కాబట్టి మళ్ళీ టైమును ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్‌గారు కొన్ని విషయాలు చెప్పారు· 100 గజాలలోపు వున్న అనధికారం నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయడానికి 40 శాతం దాకా ఫీజును కలెక్ట్ చేశాం· ఈ సిటీలో ప్రత్యేకంగా కలెక్ట్ చేశాం· గౌరవ సభ్యులు యిచ్చినటువంటి అమూల్యమయిన సలహాలను పరిశీలించడం జరుగుతుంది· అంతేకాకుండా బిల్డింగ్ రూల్స్‌ను మళ్ళీ ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి ఉత్తర్వులు త్వరలో యివ్వడం జరుగుతుందని కూడా గౌరవ సభ్యులకు మీద్వారా తెలియ చేస్తున్నాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– 100 గజాలలోపు వున్న వాటికి ఫీజు వసూలు చేయమని గవర్నమెంట్ డిక్లేర్ చేయాలి సార్· యిపుడు వాటికి కూడా డబ్బులు తీసుకుంటున్నారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మూడు నెలల వరకు వాయిదా వేయమనండి సార్· అవసరమయితే ఒక సమావేశాన్ని పెట్టమనండి·

Mr. Speaker:– He said that he would examine it. You cannot demand during Zero Hour. How can you repeat? How can you demand during Zero Hour? When you are interested in your subject I am not interested in the agenda?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– 100 గజాలలోపు వుంటే ఫీజు తీసుకోమని యింతకు ముందు వాళ్ళు చెప్పారు· మళ్ళీ యిపుడు వసూలు చేస్తున్నారు· ఆ విధంగా వసూలు చేయమని డిక్లేర్ చేయమనండి· సిటీ ఎం·ఎల్·ఏ·లతో మళ్ళీ మీటింగ్ పెట్టమనండి·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– 100 గజాలలోపు వున్న నిర్మాణాలు గవర్నమెంట్ ప్లానును అప్రోచ్ కాకుండా సెల్ఫ్ యిట్ వే కన్‌స్ట్రక్షన్స్ చేశారు· అవి కూడా ప్రొసిజర్ ప్రకారం కట్టాలి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ముఖ్యంగా వైఎస్ఆర్ జిల్లా, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కడ వీలువైన భూమి వుంటే అక్కడ అధికారుల అండదండలతో, గుండె బలంతో, కండబలంతో, ముఖ్యంగా ప్రభుత్వంలోని కొంతమంది వ్యక్తులు ఈ వీలువైన భూములన్నింటినీ కబ్జా చేయడం, అతి తక్కువ రేటుకు అమ్మడం ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతోంది· ఈ విషయం అనేక విధాలుగా ఈ అసెంబ్లీలో చర్చకు వచ్చింది· యిటీవల ఒక సంఘటన జరిగింది· రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రాహింపట్నంలో వున్నటువంటి సర్వే నెం· 410 లో 9 ఎకరాల 30 గుంటల భూమి వుంది· (ఇది సలీం అలీఖాన్‌కు చెందినది)· యితను చనిపోయాడు, ఒక పెద్ద నవాబు, గతంలో ఎన్ని వేల ఎకరాల భూమి

వుండేదో లెక్కలేని పరిస్థితి ఉంది· ఆ భూమి చాలా వరకు ప్రభుత్వ అధీనంలో ఉంది· సీలింగ్ క్రింద వచ్చింది· అయితే యిటీవల కొంత భూమి ఆయన కొడుకుల పేర ట్రాన్స్‌ఫర్ అయింది· 9 ఎకరాల 30 గుంటలు చాలా విలువైన భూమి· అది కావాలని వాళ్ళు అప్లికేషన్ పెట్టుకుంటే సంబంధిత ఆర్డీవో వారిని పేద వాళ్ళుగా గుర్తించి ఆ భూమిని వారి పేరు మీద పట్టా చేయడం జరిగింది· ఆ యిద్దరిలో ఒక వ్యక్తికి శంకరంపల్లిలో 15 ఎకరాలు, మరొక వ్యక్తికి ఇబ్రాహింపట్నంలో 900 ఎకరాల భూమి ఉంది· ఆ యిద్దరిని పేద వాళ్ళుగా గుర్తించి, సదరు ఆర్డీవో ఆ భూమికి సంబంధించి పట్టాదారు సర్టిఫికేట్ పొందేందుకు రూ· 250 లు ఫీజు చెల్లించమని వారిని కోరడం జరిగింది· దీనికి సంబంధించిన పేపర్లు నా దగ్గరున్నాయి, వాటిని మీకు పంపిస్తున్నాను· (సంబంధిత పత్రాలను సభాపతికి పంపించడం జరిగింది)· 18·12·96 నాడు ఫీజు చెల్లించమని ఆదేశాలు ఆర్డీవో యివ్వడం జరిగింది· ఆ ఆదేశాలను అమలుపరుస్తూ, 10·1·97 నాడు తూప్రు విభాగపు రెవెన్యూ పట్టా సర్టిఫికేట్ నెం· జె/2214/95/18·12·96 ను జారీ చేయడం జరిగింది· నాటి ఆర్·ఓ·ఆర్· నెం· 230/96 ఆదేశాలు ధృవీకరిస్తూ, రూ· 250 ఫీజు కట్టించుకొని, రెవిన్యూ అధికారిగారు సదరు సర్దార్ మహమ్మద్‌ఖాన్, అదే విధంగా అలీఖాన్ మురాద్‌ఖాన్ యొక్క పేర్లను గ్రామ రికార్డులలో నమోదు చేయడానికి గ్రామాధికారిని కోరడం జరిగింది· ఆ కార్యక్రమంతో పూర్తి అయింది·

410 సర్వే నెంబర్‌లో వున్న భూమి చాలా విలువైనది· రెవెన్యూ పట్టాపాసు పుస్తకం, సర్టిఫికేట్ కూడా యివ్వడం జరిగింది· దయచేసి ఏమీ అనుకోకూడదు, దీని వెనుక రెవిన్యూ శాఖ మంత్రిగారి బంధువుల ఇన్వాల్వ్‌మెంట్ పూర్తిగా వుండడం వల్ల, ఈ భూమిని వారికి పూర్తిగా సొంతం చేయడం జరిగింది· ఇది ప్రభుత్వం భూమి, చాలా విలువైనది, రెవిన్యూ మినిస్టర్‌గారి బంధువుల ప్రమేయం ఎక్కువగా వుండడంవల్ల, వారికి తక్కువ ధరకు యిచ్చిన విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నదో తెలియదు· ఈ విధంగా ప్రభుత్వం విలువైన భూములను, వున్న వాళ్ళను పేదవాళ్ళుగా గుర్తించి, వారికి యినాముగా యిస్తోందా? ఈ విధంగా భూములను ధనికులపరం చేస్తున్న విషయం మీద ప్రభుత్వం కరెక్ట్ సమాధానం యివ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది·

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇబ్రాహింపట్నంలోని సర్వే నెం· 410 గురించి చెప్పారు· వాళ్ళ బంధువులో, మా బంధువులో నాకు తెలియదు· దీనికి
11·40 | సంబంధించిన రికార్డు, సమాచారం సాయంత్రం లోపల తీసుకువస్తాను·
ఉ· | దీనికి సంబంధించిన రికార్డు, ఇన్ఫర్మేషన్ అంతా సాయంకాలం లోపల తీసుకొస్తాను· అధికారులెవరైనా పొరపాటు చేసి ఉంటే ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుంటానని మీకు తెలియచేస్తున్నాను· అప్పుడు వారు మీ బంధువులో, మా బంధువులో ఎవరు, ఏమి చేశారో తెలుస్తుంది· మేము దాని మీద ఫర్మ్ యాక్షన్ తీసుకుంటాము· మీరు చెప్పినట్లుగా ఎక్కడైనా, ఏ అధికారి అయినా పొరపాటు చేసి ఉంటే

ఆ అధికారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది· మేము వచ్చిన తరువాత ఒక్క పొరపాటు జరిగినట్లుగా ప్రూవ్ చేయగలిగితే we will take firm action against them. ఎన్నో విషయాలలో అనవసరమైన ఆరోపణలు చేయడం, ఎవరో గాలి వార్తలు తీసుకువచ్చి నోరున్నదని, అవకాశం ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం కాదు· ఏదైనా చిన్న విషయమైనా నా దృష్టికి వస్తే ఫర్మ్‌గా ఎంక్వైరీ చేయించి యాక్షన్ తీసుకుంటున్నాను· మీ లెక్క పొరపాట్లు చేసే ఖర్మ నాకు పట్టలేదు· We will intimate by evening itself. We will take action if it is a fact.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈవినింగు రిపోర్టు పెడతామన్నారు·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– మంత్రిగారికి ఆవేశం ఎందుకు? మినిస్టర్‌గారిని అనలేదు····

శ్రీమతి ఇ· సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో, కూచినపూడి నియోజకవర్గంలో నిజాంపట్నం మండలంలో పాలరేవు అనే బ్రిడ్జి నిర్మాణము చేయడం జరిగింది· 1983–84 లో పాలరేవు వంతెన నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నిధుల నుండి····

(అంతరాయం)

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– ఆమె అలీఖాన్ గురించి, ఖరీమ్‌ఖాన్ గురించి చెబుతున్నారు· వారు నాకు ఎలా బంధువులు అవుతారో నాకు అర్థం కావడం లేదు· అనవసరంగా ఏదో తెలియకుండా, తెలిసీ తెలియనీ విషయాలు చెప్పడం, బురద చల్లడం అనే పద్ధతి మంచిది కాదు· దిస్ యీజ్ టూమచ్·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, వాళ్ళ బంధువులు అన్నామా? నన్ను చెప్పనివ్వండి····· నన్ను కూడ క్లియర్‌గా చెప్పనివ్వండి· క్లారిఫై చేసుకోనివ్వండి· తప్పు ఏమిటి?····

(అంతరాయం)

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో కూచినపూడి నియోజక వర్గంలో నిజాంపట్నం, దిండి సమీపంలో·····

(అంతరాయం)

మాకు రాక రాక అవకాశం వచ్చింది· అందరికి సమయం రావాలి· అందరం చెప్పాలనుకుంటున్నాము· నన్ను కూడా చెప్పనివ్వండి· ఎవర్నైనా తోటి వారు మాట్లాడేటప్పుడు వారు కూర్చోవాలని మనవిచేస్తున్నాను· మీ ముందుకు తీసుకురావలసిన విషయాలు,

అవసరాలు ఎన్నో వున్నాయి· అందరు అన్నీ చెప్పాలంటే అందరికి అవకాశాలు రావాలి· ప్రతి ఒక్కరూ మాకు రావాలంటే మాకు అంటే అందరికి అయ్యే పని కాదు· అధ్యక్షా, కూచిన పూడిలో నిజాంపట్నం సమీపంలో 1983-84 లో పాలరేవు వంతెన కట్టడానికి ప్రపంచ బ్యాంకు నిధులనుండి కాని, ఫిషరీస్ నుండి కాని, అంటే మత్స్యకారుల అభివృద్ధి సంస్థ నిధులనుండి కాని మొత్తం 32·5 లక్షల రూపాయలతో దీని నిర్మాణము చెపట్టడం జరిగింది· 1986 లో దీని నిర్మాణం ఆగిపోవడం జరిగింది· 1988లో క్యాన్సిల్ చేయడం, అనాడు పాలడుగు సుబ్బారావు అనే కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లడం జరిగింది· కోర్టులో వెకేట్ చేశారు· అప్పటినుంచి ఇప్పటివరకు ఈ బ్రిడ్జి ఆగిపోవడం జరిగింది· ఈ బ్రిడ్జిని ఆర్· అండ్ బి· వారు టేకప్ చేశారు· 1983లో 3·49 కిలోమీటర్ల దగ్గర రేపల్లె మెయిన్ డ్రెయిన్ దగ్గర ఈ నిర్మాణం జరిగింది· అప్పటినుంచి ఇప్పటివరకు ఆగిపోయే ఉంది· ఈ బ్రిడ్జి గురించి మంత్రిగారిని కూడా అడిగాను· ఈ ఫైలు గురించి సెక్రటేరియట్‌కు తీరిగితే ఆ ఫైలును ఫిషరీస్ వారు ఆర్· అండ్ బి· దగ్గర ఉందని, ఆర్· అండ్ బి· వారు ఫిషరీస్ దగ్గర ఉందని తిప్పడం జరిగింది· ఆ విధంగా జాప్యం జరిగింది· రాష్ట్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో, అనేక గ్రామాలలో····

(అంతరాయం)

పాలరేవు వంతెన నిర్మాణం పరిష్కారం చేయాలని మీద్వారా అడుగుతున్నాను· 95 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి పంపడం జరిగింది· ఈ అంచనాలను సంపూర్ణంగా దానికి జి·ఓ· ఇచ్చి, టెక్నికల్ శాంక్షన్ తొందరగా ఇవ్వాలని, ఇప్పించవలసిందిగా కోరుతున్నాను· తొందరగా నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను· నన్ను చెప్పనివ్వండి· నాకు సమయము ఇవ్వకపోతే ఊరుకొను· ఈ రోజు మండల హెడ్‌క్వార్టర్‌లో····

(అంతరాయం)

మహిళలకు సమయం ఎందుకు ఇవ్వరో నాకు తెలియడం లేదు· మహిళల మీద దయాదాక్షిణ్యం లేనట్లుగా ఉంది· సుమారు 24 పంచాయతీలకు ఈ బ్రిడ్జి అవసరం ఉన్నది····

(అంతరాయం)

టెండర్లు పిలిపించవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:- పాలరేవు వంతెన విషయమ్మె ఆమె నా దగ్గరకు చాలా సార్లు వచ్చి కలిశారు· ఆ విషయమ్మె మాట్లాడాము· దానిలో ఆర్· అండ్ బి· వారు 50 శాతం, ఫిషరీస్ వారు 50 శాతంతో చేయవలసి ఉంది· కాని ఫిషరీస్ వారి దగ్గర డబ్బులు లేవు కాబట్టి ఆర్· అండ్ బి· ద్వారా టేకప్ చేయించి వంతెనను పూర్తి చేయిస్తామని గౌరవ సభ్యులకు చెబుతున్నాను· ఎస్టిమేట్స్ స్కాయి అయినాయి· టెండర్లు పిలిపించి, అడ్మిని స్ట్రేషన్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్ వచ్చిన తరువాత వంతెన నిర్మాణం పని చేయిస్తాము·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– పది సంవత్సరాలనుంచి ఆగిపోయింది·

శ్రీ పి· శ్రీనివాసరెడ్డి:– దయచేసి మాట్లాడడానికి మాకు కూడా సమయం ఇవ్వండి· మాకు సమస్యలుంటాయి· మా నియోజకవర్గంలో వారు ఏమి చేశారని అడిగితే ఏమి చెప్పాలి సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శ్రీనివాసులరెడ్డిగారు ఇది టీరో అవర్· తరువాత····

(అంతరాయం)

శ్రీ పి· శ్రీనివాసరెడ్డి:– క్వశ్చన్ అవర్‌లో మా పేర్లే రావు? ఏమి చేయాలి?····

(అంతరాయం)

ఈరోజు రైతులకు ప్రధాన సమస్య ఇది· షుగర్‌కేన్ క్రషింగ్ సీజన్ 1997–98 ప్రారంభించబడింది· 1997–98వ సంవత్సరానికి సంబంధించిన చెరకు పండించిన రైతులకు మద్ధతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించవలసి ఉంది· సీజన్ మొదలైంది కాబట్టి దయచేసి చెరకుకు మద్ధతు ధర ప్రకటించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రివర్యులు గారిని కోరుతున్నాను· అదే విధంగా గత సంవత్సరం చెరకు సరఫరా చేసిన రైతులకు బిల్లులను ఒకేసారి పేమెంటు చేయకుండా కనీసం 5, 6 సార్లు పేమెంట్ చేయడం జరిగింది· రైతులను చాలా ఇబ్బందికి గురి చేయడం జరిగింది· అది కూడా ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రిగారు చొరవ తీసుకోవడంవల్ల జరిగింది· అదే విధంగా ఇబ్బంది కలుగకుండా ఉండడానికి ఈ సంవత్సరము చెరకు సరఫరా చేసిన రైతులకు ఒకేసారి పేమెంట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను·

11·50 ఉ· శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిగారికి మనవి చేసేది ఏమిటంటే రేపు 29వ తేదీన సాయంత్రం షుగర్ కేన్ గ్రోయర్స్ ఎసోసియేషన్స్‌తో, సంబంధిత అధికారులతో కేన్ ప్రైస్ ఫిక్సేషన్ విషయంలో సంప్రదించడం జరుగుతోంది· అదే విధంగా సౌత్ ఇండియన్ షుగర్ కేన్ మిల్స్ వారి ఎసోసియేషన్‌తో కూడా 29వ తారీఖున సమావేశం జరపవలసి వుండింది· కాని వారు వారం రోజుల గడువు అడిగారు· కనుక వారిని కూడా సంప్రదించాక ముఖ్యమంత్రిగారితో సంప్రదించి రేట్స్ ఎనౌన్స్ చేయడం జరుగుతుంది· అదే విధంగా పేమెంట్స్ గురించి అడిగారు· వారికి కూడా తెలుసు, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల ఫైనాన్షియల్ పొజిషన్ ఏ విధంగా వుందో తెలుసు· అయినా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వర్కింగ్ కేపిటల్ విషయంలో ఎస్యూరెన్స్ ఇచ్చి రైతులు సప్లయి చేసిన 15 రోజులకల్లా టన్నుకు 550 రూపాయల నుంచి 600 రూపాయల దాకా ముందు పేమెంట్ చేసి, తరువాత రికవరీని బట్టి పేమెంట్ చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ ఇ· దయాకర్‌రావు (వర్ధన్నపేట):– అధ్యక్షా, నా వర్ధన్నపేట నియోజకవర్గంలో వంచనగిరి అనే గ్రామం ఉంది· అక్కడ వున్న కొండ మురళి అనే వ్యక్తి 7 మర్డర్స్

చేయడం జరిగింది· అయినప్పటికీ ప్రభుత్వం గానీ, పోలీసులు గానీ అతనిపై ఏవిధమైన యాక్షన్ తీసుకోలేకపోయినందుకు ఈ సందర్భంగా నేను నిరసన వ్యక్తం చేస్తున్నాను· 1987 లో అతనిని టాడా క్రింద బుక్ చేయడం జరిగింది, 1989 లో దొంగసారా కేసులో బుక్ చేయడం జరిగింది· శ్రీదేవి టాకీస్ దగ్గర ఒక మర్డర్ చేయడం జరిగింది· అక్రమంగా ఆయుధాలు సప్లయి చేస్తుంటే అతన్ని అరెస్టు చేసి కేసు బుక్ చేయడం జరిగింది· గతంలో శాయంపేట సర్పంచుగా పనిచేసిన వ్యక్తిని ఆయన హత్య చేయడం జరిగింది· దాడి శ్రీనివాస్ అనే సర్పంచ్ తమ్ముడిని కూడా అతను చంపివేయడం జరిగింది· అతన్ని మరో 5 కేసుల్లో టాడా క్రింద బుక్ చేయడం జరిగింది· మొన్న శాయంపేట సర్పంచ్, యువకుడు, పెదవాడు, ఎం·ఎ·ఎల్·ఎల్·బి· చదివిన వ్యక్తి అయిన 30 సంవత్సరాల యువకుడు బస్సులో పోతుంటే అతి దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపి వేయడం జరిగింది· అతనికి పోలీసు వారు గన్‌మెన్‌లకు కూడా ఇచ్చారు· మొన్ననే అతనికి కాంగ్రెస్ పార్టీ వారు జీల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది, అతన్ని ఊరేగించడం కూడా జరిగింది· ఆయన కోర్టుకు వెళ్లి గన్‌మెన్‌లను తెచ్చుకొన్నారు· ఆయన ఇలా మర్డర్స్ చేసినా గన్‌మెన్‌లను విత్‌డ్రా చేసుకొనేందుకు పోలీసులుగాని, ప్రభుత్వంగాని చర్య తీసుకోలేదు· అతనే ఏడు మందిని చంపినా పోలీసులు ఏమీ చర్య తీసుకోకపోవడంతో నా నియోజకవర్గంలో ఘోరమైన పరిస్థితి ఉంది· అందువల్ల పార్టీ కార్యకర్తలంతా నిరసన తెలిపి రాజీనామా చేయడం జరిగింది· అతను ఒక పెద వ్యక్తిని చంపినందుకు 10 వేల మంది నిరసన ప్రదర్శన చేశారని నిన్న జీల్లా పేపర్లో హెడ్‌లైన్స్‌లో వచ్చింది····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డిగారు చెప్పిన విషయం నిన్ననే నా దృష్టికి వచ్చింది· నేను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్య తీసుకొంటాను· గన్‌మెన్ విషయం అడిగారు· కొండ మరళిలాగ కొందరు హత్యలు చేసే వారు, హత్యలతో సంబంధం వున్నవారు అయితేనేమి, గూండాలు అయితేనేమి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని గన్‌మెన్లను కంటిన్యూ చేయించుకోవడం జరుగుతోంది· అలాంటి వారిని ఐడెంటిఫై చేసి గన్‌మెన్లను ఉపసంహరించుకొనేందుకు మేము కోర్టులను కూడా ఆశ్రయించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను· లేకుంటే అలాంటి వారికి గన్‌మెన్లు వుంటే ఇంకా ధైర్యంగా ఇలాంటి పనులు చేసే అవకాశం ఉంది, ఇలాంటివి పునరావృతం అయ్యే అవకాశం ఉంది· కాబట్టి అలాంటి వారిని ఐడెంటిఫై చేసి కోర్టునుంచి ఆదేశాలు తీసుకొని తప్పకుండా గన్‌మెన్లను విత్‌డ్రా చేసుకోవడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను·····

శ్రీ ఇ· దయాకర్‌రావు:– అధ్యక్షా, 7 మర్డర్లు చేసిన వ్యక్తిపై ఇంతవరకూ ఎందుకు చర్య తీసుకోలేదు·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయనను (హోం మంత్రిగారిని) అడగండి····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అని దయాకర్ రావుగారు చెపుతున్నారు, అంటే కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అది· ఏది ఏమైనా గతంలో కూడా కోర్టు దృష్టికి తీసుకువెళ్లాం, సంబంధిత గన్‌మెన్లను కూడాసస్పెండ్ చేశాం· ఇలాంటి వారు ఇంకొందరు వున్నారు, గన్‌మెన్లను అడ్డం పెట్టుకొని భేస్తున్నారు· తప్పకుండా తగు చర్య తీసుకొంటాం· కోర్టు పర్మిషన్ తీసుకొని తప్పకుండా విత్‌డ్రా చేస్తాం·

శ్రీ ఇ· దయాకర్‌రావు:– ఇప్పటికే గన్‌మెన్ వున్నారు అధ్యక్షా···· ఏడుగురిని హత్య చేశారు, ఇంతవరకూ యాక్షన్ లేదు····

మిస్టర్ డెప్యూటి స్పీకర్:– నన్ను ఏం చేయమంటారు? వాటీజ్ దిస్? హోం మినిస్టరుగారూ, వాటీజ్ దిస్?····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– దయాకర్‌రావుగారు చెప్పింది వాస్తవమే· గతంలో అలా జరిగింది· కోర్టు ఆర్డరుమీద గన్‌మెన్‌ను ఇచ్చాం· దయాకర్‌రావుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, అక్కడి లోకల్ పోలీసులు సరిగా చేయడం లేదంటే కేసును కూడా సి·బి·సి·ఐ·డి·కి ట్రాన్స్‌ఫర్ చేస్తాను, గన్‌మెన్‌ను విత్‌డ్రా చేసుకొనేందుకు తగు చర్య తీసుకొంటాను····

శ్రీ ఎ· వెంకట సత్యనారాయణ (పాలకొల్):– అధ్యక్షా, ఈ మధ్యనే రైస్ మిల్లర్స్ అంతా స్ట్రయిక్ చేయడం జరుగుతోంది· అందువల్ల గత 10 రోజులుగా మిల్లులవారు రైతుల దగ్గరనుంచి ధాన్యం కొనుగోలు చేయడాన్ని ఆపివేయడం జరిగింది· సమస్య పరిష్కారానికి ఒక సబ్–కమిటీని వేశారు, అయినా వారి సమస్య పరిష్కారం కాని మూలంగా మిల్లులు పనిచేయడం లేదు, ఎగుమతులు, దిగుమతులు అన్నీ ఆగిపోయాయి· రెండు రోజులుగా వర్షాలు పడడంవల్ల రైతుల దగ్గర వున్న ధాన్యం తడిసిపోయి ఎవరూ కొనే పరిస్థితి లేదు· మిల్లులు పనిచేయని కారణంగా వాటిలో పని చేసే కార్మికులు, అదే విధంగా కార్మికులు కూడా ఉపవాసం ఉండే పరిస్థితులు ఉన్నాయి· అందువల్ల నేను కోరేది ఈ సబ్–కమిటీ వారు వెంటనే కలుగచేసుకొని మిల్లర్సును పిలిపించి, అవసరమైతే ముఖ్య మంత్రిగారు వారితో మాట్లాడితే సమస్య పరిష్కారమౌతుందని నేను అనుకొంటున్నాను· ఎందుకంటే సబ్–కమిటీ మూడుసార్లు కూర్చున్నా అంగీకారం కుదరలేదు· ఇదీ రైతు సమస్య, అసలే ఈ సంవత్సరం సరైన నీరు అందని కారణంగా పంటలు దెబ్బతినడం, పైగా సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం జరిగింది· ఇక తడిసిపోయిన ధాన్యాన్ని ఎవరూ కొనే పరిస్థితి లేదు· ఇలాంటి పరిస్థితిలో రెండో పంట వేసుకోలేకుండా వున్నారు· అందు వల్ల కార్మికులను ఆదుకొనేందుకు, రైతులను ఆదుకొనేందుకు ముఖ్యమంత్రిగారు మిల్లర్స్‌కు కబురుచేసి మాట్లాడవలసిందిగా మీద్వారా కోరుతున్నాను·

డాక్టర్ ఎన్· జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, కేబినెట్ సబ్‌కమిటీని వేయడం జరిగింది· అతి త్వరలో రెండు, మూడు మీటింగ్స్‌లో నిర్ణయం తీసుకొంటాము, వెంటనే చర్యతీసుకొంటాము·

శ్రీ ఎ· వెంకట సత్యనారాయణ:– మూడుసార్లు సమావేశమైనా చర్య తీసుకోలేదు····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, రైస్ మిల్లర్స్ స్ట్రయిక్ జేస్తున్నారు, ధాన్యం కొనుగోలు చేయడం లేదు అంటున్నారు· దానిపై సి·ఎం·గారు కేబినెట్ సబ్–కమిటీని వేశారు· అందులో నేను, శివ ప్రసాద్‌గారు, బాలయోగిగారు ఉన్నారు· మేము మొన్న వారితో డిస్కస్ చేయడం జరిగింది· వారితోనూ, సంబంధిత అధికారులతోనూ మాట్లాడి ఒకటి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కారం చేస్తాం·

శ్రీ కె· జానకిరాం (నరసాపురం):– అధ్యక్షా, మా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్లూరు, నర్సాపురం మీదుగా నల్లి క్రీక్ అనే డ్రెయిన్ ప్రవహిస్తోంది· సుమారు 15 కిలోమీటర్ల వొడవు వుండే దీనికి ఆనుకొని అనేక ఫిషర్‌మెన్ విలేజెస్ ఉన్నాయి· అందులో చేపలు పట్టుకొని ఇంచుమించు 5 వేల మంది ఫిషర్‌మెన్ జీవితం గడిపేవారు· అయితే గత నవంబరు నెలలో వచ్చిన తుఫాను కారణంగా సముద్రం పొంగి ఈ క్రీక్ పూర్తిగా కప్పుకు పోవడం జరిగింది· ఫలితంగా అక్కడి ఫిషర్‌మెన్‌కు జీవనోపాధి లేకుండా పోయింది· కాబట్టి వెంటనే ఈ క్రీక్‌ను త్రవ్వించాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను·

12·00 మ·· | శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– మంచిది అధ్యక్షా, పరిశీలించి తగిన చర్య తీసుకుంటాం·

శ్రీ పైచ· అప్పయ్యదొర (పెక్కలి):– అధ్యక్షా, డ్రగ్ కంట్రోల్ ఆర్డర్, 1977కు సంబంధించిన వ్యవహారము ఇది· ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బెల్లం ఉత్పత్తిలో దేశంలో ప్రధాన స్థానం వహించింది· నిడదవోలు, తణుకు, పిత్తూరు, కామారెడ్డి, నిజామాబాదు కేంద్రాలలో యీ వ్యాపారం ఎక్కువగా వున్నది· అనకాపల్లిలో బెల్లం ఉత్పత్తి ఎక్కువగా వుంది· దీనినుంచి ప్రభుత్వానికి కూడా మంచి రెవిన్యూ వస్తున్నది· ప్రభుత్వమే మార్కెటింగు కమిటీ ఆర్డర్ ద్వారా వేలం వేసి, అక్కడ బయర్స్ కొనుక్కుని, 15 – 25 రోజులు నిల్వ ఉంచిన తరువాత రైల్వే వ్యాగన్ల ద్వారా మరియు వివిధ ట్రాన్స్‌పోర్టింగు అరేంజ్‌మెంట్స్ ట్రక్కుల ద్వారా సరఫరా చేసి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు· కాని, యీ కంట్రోల్ ఆర్డర్‌లో 250 క్వింటాళ్లు, 10 రోజులు మాత్రమే నిల్వ ఉంచడానికి నిర్దేశించడం చేత వ్యాగన్లకు అవసరమైన బెల్లాన్ని సేకరించడం కూడా చాలా కష్టం· ఈ విధంగా 10 రోజులు నిర్దేశించబడినందుకు మరియు 250 క్వింటాళ్లు పరిమితి కావడం ఒకవైపు, రెండవ వైపున ఉత్పత్తి చేయడానికి అవసరమైన వ్యవసాయ కార్మికులు అంతా కూడా యీ వ్యాపారంలో నష్టపోతున్నారు· ఇది నవంబరు నెలలో (సీజన్) ప్రారంభమవుతోంది· ఏప్రిల్, మే వరకు యీ సీజన్ వుంటుంది· ఈ కాలంలో సుమారు నెల రోజులు గొడౌనులో నిల్వ వుంచితే తప్ప యిది ఎగుమతి చేయడానికి అవకాశం లేదు· ఇప్పుడు, బెల్లం వండిన వారందరిని షుగర్‌కేన్ అధికారులు బెల్లం ఉత్పత్తి చేయడానికి వీలులేదని నిర్దేశిస్తున్నది· ఆ కారణం చేత రాష్ట్రంలో వేలాదిమంది నష్టపోతున్నారు· ఈ నష్టాన్ని భర్తిచేయాలంటే, యీ కంట్రోల్ ఆర్డరును రద్దుచేయాలి· ఇది సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన ఆర్డర్· మన రాష్ట్రంనుంచి·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి·····

శ్రీ పెచ్· అప్పయ్యదొర:– నేను ఈ అసెంబ్లీ సమావేశంలో మొత్తం సమయంలో కేవలం 8 నిముషాలు మాత్రమే తీసుకుంటున్నాను·

(అధికార పార్టినుంచి ఒక గౌరవ సభ్యుడు అభ్యంతరం తెలిపారు)

కొందరు కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్స్ వున్నారు· ఆయన మమ్మల్ని సస్పెండు చేస్తారు· కామ్‌గా వుండి అడిగిన వారికి సమయం ఇవ్వరు – గోల చేసి, గెంతులు వేసేవారికి, పోడియం దగ్గరికి వెళ్లి వారిని సస్పెండు చేయరు· అందుకు సవోర్ట్ ఇచ్చిన చాలా మంది పెద్దలు శాసనసభ్యులు వున్నారు అధ్యక్షా· మమ్మల్ని క్షమాపణ కోరమన్నారు· ఏ తప్పు చేయలేదు ఎట్లా క్షమాపణ కోరతారు? అర్థం కావడం లేదు· పత్రికలో చూసి ఆశ్చర్య పోయాను· ఈ విధంగా కామెంట్ చేయడం చాలా దారుణమైన విషయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను· కాబట్టి·····

శ్రీ పి· రామయ్య:– నేను ఏమీ కామెంటు చేయలేదు·

శ్రీ పెచ్· అప్పయ్య దొర:– కొంతమంది పోడియం దగ్గరికి వెళ్లడానికి చాలా ప్రయత్నం చేస్తారని పేపరులో వచ్చింది· లేనిచో ఖండించండి?

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– పోడయం దగ్గరికి పోవద్దని చెప్పుతాము· కాని ఖండించం·

శ్రీ పెచ్· అప్పయ్యదొర:– రైతులను, రైతు కూలీలు, బెల్లం ఉత్పత్తిదారులు, కమిషన్ ఏజెంట్స్ అందరూ ప్రభుత్వం ఆదేశం కోసం ఎదురు చూస్తున్నారు· మొత్తం రాష్ట్రంలో ఆందోళనా కార్యక్రమం జరుగుతోందని మీకు మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– నిన్ననే విశాఖపట్నం శాసనసభ్యులు, బండారు సత్యనారాయణ మూర్తి, దాడి వీరభద్రయ్య, స్థానిక ఎం·పి· అయన్నపాత్రుడుగారలు ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లడం జరిగింది· ముఖ్యమంత్రిగారు స్పష్టంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది· అదే సమయంలో అనకాపల్లి జాగరి అసోసియేషన్ ప్రతినిధులు కూడా వచ్చి నన్ను కలవడం జరిగింది· ముఖ్యమంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది· ఇప్పటికి కేంద్రంలో ఫుడ్ మినిస్టర్‌గారికి లెటర్ వ్రాయడం జరిగింది· 1977 ఫుడ్ కంట్రోల్ ఏక్టు మన రాష్ట్రానికి హాని చేస్తున్నది అని వారికి వ్రాయడం జరిగింది· 10 – రోజులు సీలువ వుంచడం, 250 క్వింటాళ్ల పరిమితి నిబంధన అనేది వున్నది· సవరించక పోతే రైతులు విపరీతంగా నష్టపోతారు· కాబట్టి, విరమించుకోవాలని కోరము· గతంలో 1995 లో విరమించారు· 1997 లో ప్రారంభించారు· ఇది సర్కులర్ కాదని, విరమించు కోవాలని ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి వ్రాయడం జరిగిందని మీద్వారా గౌరవ

సభ్యులకు మనవిచేస్తున్నాను· త్వరలో ముఖ్యమంత్రిగారే స్వయంగా దినిమీద స్పష్టమైన ప్రకటన చేయబోతున్నారని యీ సభాముఖంగా తెలియచేస్తున్నాను·

శ్రీ గడ్డె రామ్మోహన్ (గన్నవరం):– దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో విజయవాడలో మెడికల్ యూనివర్సిటీని పెట్టడం జరిగింది· అక్కడ 40 మంది ఎన్·ఎం·ఆర్·లను అప్పాయింటు చేశారు· చాలా దురదృష్టకరం· ఎన్·ఎం·ఆర్·లలో కొందరు ఇంజనీరు, మెడికల్ స్టెన్సిస్ ఆర్ట్స్ గ్రాడ్యుయేట్ వున్నారు· టైపిస్టులు, ఫైనోలు కూడా అనేకమంది వున్నారు· వారికి గవర్నమెంటునుంచి బడ్జెట్ వచ్చినా పర్మనెంటు చేయడం లేదు· అవన్ని కూడా శాంక్షన్డ్ పోస్టులు· టీతాలు సరిగా యివ్వడం లేదు· దానితో వాహనాలు కొనుగోలు చేస్తున్నారు· వివిధ యూనివర్సిటీల్లో ఎన్·ఎం·ఆర్·లుగా పనిచేస్తున్న వారికి రూ· 82 దినసరి వేతనంగా యిస్తుంటే, యీ యూనివర్సిటీలో కేవలం రూ· 36/– మాత్రమే ఇస్తున్నారు· అంతేకాకుండా యీ మధ్య కాలంలో 36 పోస్టులలో బయటినుంచి రిక్రూట్‌మెంటు చేయడం జరిగింది· వారిని పర్మనెంటు చెయకుండా వుండడం చాలా దారుణమైన విషయం· రూ· 36 దినసరి వేతనం అంటే చాలా సిగ్గుచేటు; మన రాష్ట్రానికే సిగ్గుచేటు· పర్మనెంటు అయినా చేయండి? లేదా వేతనాలు అయినా పెంచండి? వారు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు· వారి కుటుంబాన్ని పోషించుకోలేకుండా వున్నారు·

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పినది నోటు చేసుకున్నాను· యూనివర్సిటి అధికారులతో, ఎంప్లాయీస్ యూనియన్‌తో కూడా మీటింగు పెట్టి ఆ సమస్యను పరిష్కారం చెయడానికి ప్రయత్నం చేస్తాను·

12·10 మ·

శ్రీ డి· నాగేందర్:– మా నియోజకవర్గంలో అనిసుడ్ గుర్బా అనే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ఫన్స్ ఉంది· దానికి గతంలో నిజాం ట్రస్ట్ ద్వారా కొన్ని ఫండ్స్ వచ్చేవి· రాష్ట్ర ప్రభుత్వం తరపున కొంత ఎయిడ్ ఇచ్చేవారు· తెలుగుదేశం పార్టి వచ్చిన తరువాత ఇవ్వడం లేదు· సిన్న 26·11·97వ తేదీన 34 మంది బాలబాలికలు 7 నుండి 12 సంవత్సరాల వయసు వారు ఫుడ్ పాయిజన్ వల్ల హాస్పటల్‌లో వున్నారు· ప్రభుత్వంనుంచి ఏ మాత్రం స్పందన లేకుండా, అధికారులు కాని ప్రభుత్వం తరపున కాని ఎవరూ అక్కడకు వొలేదు· నేను హాస్పటల్‌కు, ఆ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లాను· సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు ప్రతి విషయంలోనూ మాట్లాడుతుంటారు· వారికి ఒక రిప్రజంటేషన్ పంపుతున్నాను· వెంటనే చర్య తీసుకుని, వారికి కావలసిన ఫెసిలిటీస్ ఇవ్వాలి· ప్రత్యేకంగా సోషల్ వెల్‌ఫేర్ అధికారులు హాస్పటల్‌లో ఉన్నవారికి మెడికల్ ఎయిడ్ ఇచ్చి, కావలసి ట్రీట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను· వెంటనే దీని మీద స్పందించాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను·

(గౌరవ ఉప సభాపతికి పిటీషన్ పంపడం జరిగింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను పంపుతాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· నాగేందర్:– ఎవరూ నోట్ చేసుకోలేదు· ఏమిటిది? యాక్షన్ తీసుకోమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను లెటర్ ఫ్రాసి పంపుతాను·

శ్రీ కె· రామకృష్ణ:– అధ్యక్షా, ఇది మేజర్ ఇర్రిగేషన్ శాఖ మంత్రిగారికి సంబంధించినది· ఈ నెల 19వ తేదీన ఫ్రొద్దరాబాదులో కారు బాంబు పేలుడునుంచి నగర వాసులు తేరుకోకముందే, కర్నూలు జిల్లాకు చెందిన ఒక ముఠా నాయకుడు ఇక్కడ అసెంబ్లీ జరుగుతున్న సందర్భంలోనే, ఎస్·ఆర్·బి·సి· కార్యాలయంలో జరుగుతున్న టెండర్స్ విషయంలో ప్రభుత్వ ఆదాయం రూ· 10 కోట్లు గండి కొట్టబోతున్నారు· ముఖ్యంగా రూ· 67·50 కోట్ల విలువ గల అవుట్ రిజర్వాయర్ పనులు· ఆ ప్రాంతంలో గత అనేక సంవత్సరాలుగా ఒక నాబోరియస్ ఫ్యాక్షనిస్ట్‌గా రాజ్యం చేస్తున్న చల్లా రామకృష్ణారెడ్డి రాజ్‌భవన్ రోడ్డులోని ఒక అపార్ట్‌మెంట్‌లో కూర్చుని షెడ్యూల్ ఫార్మ్స్ తీసుకుని, ఈ రోజు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టబోతున్నారు· ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను· రూ· 67·50 కోట్లకు ఈ టెండర్స్‌లో పోటీ జరిగితే, 20 శాతం తక్కువ టెండర్ వేసే అవకాశం ఉంది· ఎవరూ కూడా పోటీకి రాకుండా 32 మంది షెడ్యూల్ ఫార్మ్స్ తీసుకుంటే, తానే వాటిని లాక్కుని, తన ఇంట్లో కూర్చుని, నడుపుతున్నారు· ప్రభుత్వం ఒక ప్రకటన మాత్రం జారీచేసింది· అడ్వర్టయిజ్‌మెంట్ రూపంలో ముఖ్య ప్రకటనగా ఇస్తూ, ముందుగా వెచ్చరిక చేశారు· ఎస్·ఆర్·బి·సి· అవుట్ రిజర్వాయర్ కాంప్లెక్స్ బిడ్స్ 27·11·97 మధ్యాహ్నం గం· 3·00 లోపల సమర్పించడంలో ఆటంకం కల్పిస్తూ, ఎవరయినా భయపెడితే, చీఫ్ ఇంజనీర్ లేదా డెప్యూటీ చీఫ్ ఇంజనీర్, నీలం సంజీవరెడ్డి ప్రాజెక్ట్, గగన్ విహార్‌కు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు· ఇది ఫోన్‌లో అయ్యేది కాదు· క్రింద ఎస్·ఇ·పేరు ఇచ్చారు· ఇది ప్రకటనల ద్వారా జరిగేది కాదు· వెంటనే ఇక్కడనుంచి స్పందించాలి· వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి· ఈ రోజు మధ్యాహ్నం గం· 3·00 లోగా టెండర్ బాంబ్ పేలే ప్రమాదం ఉంది· తగిన చర్యలు తీసుకోవాలి·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, దురదృష్టం· రాయలసీమలో ఎం·ఎల్·ఏ·లు అందరూ ఆలోచించాలని, ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని గౌరవ సభ ద్వారా ప్రతి ఒక్కరికీ మనవిచేస్తున్నాను· అభివృద్ధి లేదని, నిర్లక్ష్యం కాబడిందని, ఆ ప్రాంతం కరువు కాటకాలకు గురి అయిందని ఎన్నోసార్లు ఈ సభలో అనేక మంది, అనేక రకాలుగా వాపోతే, ఈ ప్రభుత్వం ఆ ప్రాంతానికి న్యాయం చెయ్యాలని, అప్పు చేసి అయినా సరే అక్కడ నీరు ఇవ్వాలని, కొన్ని వేల కోట్ల రూపాయలు నీటిపారుదల ప్రాజెక్టుల మీద పెడుతుంటే, ఆ ప్రాంతంలో అనుకున్న ప్రకారం ఆ పనులు జరిగే కార్యక్రమం పూర్తి చేసుకోవలసిన బాధ్యత మనందరం కూడా తీసుకోకపోతే, మళ్లీ ఆ ప్రాంతానికి అన్యాయం చేసిన వారం అవుతాము· ప్రభుత్వపరంగా టెండర్ బాక్స్‌లను

ఎస్·ఇ· ఆఫీసులో, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆఫీసులో పెట్టాము· సి·ఇ· ఆఫీసులో కూడా పెట్టాము· డి·సి·పి· మోహన్‌రెడ్డి వద్ద 200 మంది పోలీసుల పహారాతో పెట్టాము· ఏవయినా అవాంఛనీయ పరిస్థితులు వచ్చినా, స్పాట్ అండ్ షూట్ ఆర్డర్స్ ఇవ్వాలని ఆదేశించాము· ఫోన్ నెంబర్స్ ఇచ్చాము· ఇద్దరంది జరుగుతుందంటే ఇమీడియెట్‌గా యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు· ఇన్ని జాగ్రత్తలు తీసుకున్న తరువాత, ఎక్కడ జరుగుతుందో అని ఊహించి, ప్రకటనలు ఇచ్చాము· ఇంకా ఏదయినా పద్ధతిలో జరిగితే, ఇంకా టైము రెండు, మూడు గంటలు ఉంది కనుక ఈ లోగా అవాంతర చర్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాము· ఏదయినా ఉంటే ఏ కాంట్రాక్టర్‌తో అయినా చెప్పిస్తే, వెంటనే టెండర్స్ క్యాన్సిల్ చెయ్యడానికి కూడా వెనుకంజ వెయ్యము· కాకపోతే పనులు ఆలస్యం అవుతాయి· ఇంకా నిర్లక్ష్యం అయ్యే పరిస్థితి ఉంది· దానిని కూడా ప్రజా ప్రతినిధులు గమనించాలని కోరుతున్నాను·

(సి·పి·ఐ·, సి·పి·ఎం·, బి·జె·పి· పార్టీలకు చెందిన
గౌరవ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎం·ఎ· గఫూర్:– గవర్నమెంట్‌ను పి·డి· యాక్ట్ క్రింద అరెస్టు చెయ్యమనండి· మమ్మల్ని అనడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

మైక్ కట్ చేశారు· మైక్ ఇవ్వండి· ఇది రాయలసీమ ఎం·ఎల్·ఏల సమస్య కాదు· గవర్నమెంట్ ముఠా నాయకులకు లొంగిపోయింది· ముఠా నాయకులు కొల్లగొడుతున్నారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మాఫియా గ్యాంగులు ఉన్నాయి····

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పింది వాస్తవం· కొందరు నాయకులు – ఏ పార్టీ వారయినా కావచ్చు, బెదిరిస్తూ ఇది చేస్తున్నారు· వాస్తవం· కనుక ఒక కంప్లయింట్ ఇస్తే, ఎంత పెద్ద నాయకుడయినా, చట్టపరంగా తప్పకుండా చర్యతీసుకుంటాము· పునరావృతం కాకుండా చూస్తాము· కంప్లయింట్ కాంట్రాక్టర్‌నుంచి కాని, వారికి తెలిసిన సమాచారం కనుక వారెవరయినా కానీ ఇస్తే, తప్పకుండా చర్య తీసుకుంటాము·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్షా·····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– పి·డి· యాక్ట్ క్రింద అరెస్టు చెయ్యమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంప్లయింట్ ఏది?

శ్రీ ఎం·ఎ· గఫూర్:– పేపర్లో వచ్చింది· చదవమని చెప్పండి· ఇదంతా హోం మినిస్టర్‌గారికి తెలీదా? చెప్పమనండి· కంప్లయింట్ అని కాదు· అది గవర్నమెంట్ బాధ్యత పి·డి· యాక్ట్ క్రింద అరెస్టు చెయ్యాలి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– కంప్లయింట్ ఇస్తే వారు ఎక్కడ వున్నా ఒక గంటలోగా పట్టుకుంటాము·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– ఎవరు ఇవ్వాలి కంప్లయింట్? పత్రికలలో వచ్చినా, కంప్లయింట్ ఇవ్వమంటారు· సిగ్గు లేదు మీ గవర్నమెంట్‌కు· ఇంతకంటే సిగ్గు లేదు·

శ్రీ సివాచ్· వితల్‌రెడ్డి:– అధ్యక్షా, 32 మందికి టెండర్ షెడ్యూల్స్ ఇస్తే ఒక్కరే టెండర్ వేస్తే, దాని అర్థం ఏమిటి? శాబొటేజ్ చేస్తున్నట్లు కాదా? పెండింగ్ పెట్టండి· ప్రకటించండి· విచారణ చేసిన తరువాత ప్రకటించండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇస్తామన్నారు· ఇవ్వండి· ఒక సజెషన్ ఇస్తాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమిటి? చెప్పండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– తమకు తెలియనది కాదు· రాయలసీమలో ప్రాజెక్టులు, రోడ్లు, రైల్వే పనుల విషయంలో జరిగేది తెలియనిది కాదు· టెండర్ బాక్స్‌లను రక్షిస్తామని హోం మంత్రిగారు అంటున్నారు· హైదరాబాదులో డి·సి·పి· వద్ద బాక్స్‌లకు కాపలా కాస్తున్నామని అంటున్నారు· అయినప్పటికీ కూడా ఎవరైతే నిజమైన కాంట్రాక్టర్స్ ఉన్నారో, వారిని టెండర్ బాక్స్‌లలో వెయ్యనివ్వకుండా అడ్డం పడుతున్నారు· మాఫియా గాంగు ఉంది· కిడ్‌నాప్ చేస్తున్నారు, బెదిరిస్తున్నారు· ధైర్యం చేసి, మా వంటి వారు సపోర్ట్ చేస్తే టెండర్ వేస్తున్నారు· తీరా అక్కడకు పోయిన తరువాత పనులకు వెళ్లనివ్వకుండా, బ్లాక్‌మెయిల్ చేస్తూ, కొట్టి పంపుతారు· కంప్లయింట్స్ ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదు· ఎవరిది బాధ్యత? రాష్ట్ర సంపద, జాతీయ సంపద దోచుకుంటున్నారు· పనులు జరగనివ్వడం లేదు· మనకు ఎంత అన్యాయం జరుగుతోంది? ఎక్కడ కూడా
12·20 | పనులు జరగనివ్వకుండా ఈ గుండాలంతా కూడా అన్‌ఎంప్లాయ్‌మెంట్‌గా ఉంటూ
మ· | తుపాకులతో దౌర్జన్యం చేస్తుంటే పోలీసు ఏమి చేస్తున్నది? వారికి ఎందుకు రక్షణ కల్పిస్తున్నారు· వారిపైన ఎందుకు చర్య తీసుకోరు? అలా జరగకుండా చర్య తీసుకోమనండి·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– మాకు అవకాశం ఇవ్వండి సార్·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ వద్దు కూర్చోండి· గఫూర్‌గారూ, అవసరం లేదు కూర్చోండి· మినిస్టర్‌గారు బాగా క్లియర్‌గా చెప్పారు· అంతకన్నా ఏమి చెప్పాలి?

(అంతరాయం)

شری چی ودیاساگر راؤ:– متعلقہ وزیر ایل اے کو بات کرنے کا موقع نہیں دے رہے ہیں۔ کیا ہم ایم ایل اے ہیں یا نہیں۔ آپ ہمیں بات کہنے کا موقع نہیں دے رہے ہیں۔ ہم ایم ایل اے بنکر کیا فائدہ۔ اگر عوام کی خدمت نہیں کر سکتے تو یہاں پر رکن اسمبلی منتخب ہو کر آنے کا کیا مقصد ہے۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– చర్య తీసుకోమనండి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక అవసరం లేదు· కూర్చోండి· కంప్లయింట్ ఇవ్వమన్నారు కదా? ఇవ్వండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఇరిగేషన్ మినిస్టర్‌గారు చెప్పారు· నేను కూడా చెప్పాను· సర్, మీరు కర్నూలు జిల్లా నివాసి· ఏమి జరుగుతుందో మీకు తెలుసు· ఎవర్నైనా టెండర్స్ వేసినప్పుడైతే ఎలా బెదిరిస్తున్నారో తెలుసు· బాల్‌రెడ్డిగారు చెప్పారు· టెండర్ షెడ్యూల్ తీసుకున్న తరువాత టెండర్ కూడా పని చేయకుండా అవన్ని జరుగుతున్నాయి కాని ఒక్కరు కూడా పిటిషన్ ఇవ్వడం కాని కంప్లయింట్ ఇవ్వడం కాని చేయడం లేదు· దీనిమీద కంప్లయింట్ ఇవ్వండి· చర్యతీసుకోము అని మేము అనడం లేదు· మీరు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వరు· మాకు ఇవ్వరు· అక్కడ జరిగేవన్ని రాయలసీమ ఎం·ఎల్·ఏ·లకు తెలుసు· మీకు తెలుసు· ప్రభుత్వ నొమ్మును కొల్లగొడుతున్న సంగతి తెలుసు·

(శ్రీ ఎం·ఎ· గఫూర్, శ్రీ పి· రామస్వామి మాకు చెప్పడానికి అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పవలసిన అవసరం లేదు· నేను ఎవరికీ ఇవ్వడం లేదు· బాగానే డిస్కషన్ చెశారు· రత్నకుమారిగారు మీరు మాట్లాడండి·

(డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి, శ్రీ ఎన్· వరదరాజులరెడ్డి, శ్రీ శిఖామణి తమకు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)

(అంతరాయం)

ప్లీజ్ మీరందరూ కూర్చోండి· మీరు మాట్లాడండమ్మా·

శ్రీమతి వి· రత్నకుమారి (విజయవాడ-తూర్పు):– సర్· ఇది హోంశాఖామంత్రి గారికి సంబంధించిన విషయం·

(అంతరాయం)

హౌస్ ఆర్డర్‌లో లేదు సార్· అంతమంది అరుస్తుంటే నేను ఏమి మాట్లాడమ? ఆడపిల్లను మాట్లాడుతుంటే ఎక్కడ వినిపిస్తుంది?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శిఖామణిగారు, వరదరాజులురెడ్డిగారు షీట్ టేక్ యువర్ సీట్స్·

శ్రీమతి వి· రత్నకుమారి:– అధ్యక్షా, ఇది హోంశాఖామాత్యుల వారికి సంబంధించి ఉంది· విజయవాడలో కొత్తూరు తాడేపల్లిలో 1994లో సత్తు లక్ష్మి అనే మహిళ కనపడడం లేదని ఒక కేసు రిజిస్టర్ అయింది· అప్పటికి ఆ అమ్మాయిని రేప్ చేసి చంపేశారని ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీస్ యాజిటేషన్ చేయడం జరిగింది· ఒక సంవత్సరం తరువాత అక్కడ రామచంద్రరావు అనే ఒక రైతు పొలం బావిలో ఒక స్కెలిటన్ కనిపించింది· సత్తు లక్ష్మి వీర, బాకెట్ ఎక్కడైతే దొరికాయో పోలీసు వారికి అదే బావిలో స్కెలిటెన్ దొరికింది· అప్పటికి పోలీసులు బావిలోకి దిగి చూసినా కూడా అందులో ఏమీ కనపడలేదన్నారు· ఒక సంవత్సరం తరువాత అదే బావిలో స్కెలిటెన్ దొరికిన తరువాత రేప్ అండ్ మర్డర్ అని క్రింద రిజిస్టర్ చేశారు· ఆ స్కెలిటన్ సూపర్ ఇంపోజిషన్ రిపోర్టు కోసం పంపించడం జరిగింది· వనియర్ బ్యాక్ ఆగస్టులో సూపర్ ఇంపోజిషన్ రిపోర్టు కూడా స్కెలిటన్ సత్తు లక్ష్మిదేనని కూడా ఇవ్వడం జరిగింది· కాని ఈ రిపోర్టు సీల్డ్ కవర్‌లో వచ్చింది· విజయవాడ పోలీసు హయ్యర్ ఆఫీసర్స్‌కి పోలీస్ కమీషనరేట్‌లో మాత్రమే ఈ రిపోర్టు అందింది· ఆగస్టులో వచ్చిన దానిని ఇంతవరకు బయటపెట్టలేదు· ఇంకో ఆఫీసర్‌కి ఈ విషయం తెలిసిందని అతనిని హెరాస్ చేయడం జరుగుతోంది· ఒక మహిళకు జరిగిన దానిని విజయవాడ పోలీసుకి తెలిసినప్పుడు చర్య తీసుకోరు కాని అమాయక ప్రజలను తీసుకు వెళ్ళి పోలీసు స్టేషన్‌లో పెట్టి మీరు ఆ పార్టీలో తిరుగుతున్నారు ఇక్కడ తిరుగుతున్నారని రాజకీయ నాయకులు చెప్పే మాటలు విని ఎటువంటి కేసులతో సంబంధం లేని యువతను తీసుకు వెళ్ళి రౌడీషీట్స్ ఓపెన్ చెస్తున్నారు· ఇది ఫ్రేమ్డ్ కేస్, ఎవరు ముద్దాయిలో తెలిసినా కూడా, ఆగస్టులో వచ్చిన రిపోర్టు ఇప్పటివరకు బయట పెట్టలేదు· నాకు ఉన్న పరిధిలో నేను ఎంక్వయిరీ చేస్తుంటే హయ్యర్ ఆఫీసర్స్‌కి రూ· 12 లక్షలు మేము ఇచ్చాము కాబట్టి మాకేమీ కాదనీ మమ్ములనేమీ చేయలేరని స్థానికంగా దీనితో సంబంధం ఉన్న వ్యక్తులు చెప్పడం జరుగుతోంది· కాబట్టి ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుందా అని ఆ అమ్మాయి తల్లిదండ్రులు గొడవ చేయడం జరుగుతోంది· హోం మంత్రిగారిని కోరేది ఆల్రెడీ దీనిలో కాంప్లికేషన్స్ ఉన్నాయి కాబట్టి దీనిని సి·బి·సి·ఐ·డి·తో దర్యాప్తు చేయిస్తారా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఎఫ్·ఎస్·ఎల్· రిపోర్టు గురించి వారన్నారు· ఆ రిపోర్టు సీల్డ్ కవర్‌లో వచ్చినా ఇంకో కాపీ కావాలంటే దొరుకుతుంది· అది సీక్రెట్ ఉండదు· గత సంవత్సరం జరిగిన సంఘటన అంటున్నారు· దీనికి సి·బి·సి·ఐ·డి·కి ఇచ్చే దాని కంటే దీనిపైన సేటిల్‌మెంట్ ఇవ్వమంటే ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని ఇస్తాను· అవసరం అయితే చర్య తీసుకుంటానని తెలియచేస్తున్నాను·

ఆర్డీల సమర్పణ

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పిటిషన్స్ ఇవ్వండి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– సర్, ఇది స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన విషయం· ఉర్దూ మీడియంకు సంబంధించిన టీచర్ పోస్టులు భర్తీ చేయడం గూర్చి· ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· ఉపాధ్యాయులకు రిజర్వ్‌డ్ క్యాటగిరి ఉంది· దానిలో ప్రభుత్వం రిజర్వ్‌డ్ క్యాటగిరీలో అభ్యర్థులు లభ్యం కాకపోతే నాన్ రిజర్వ్‌డ్ క్యాండిడేట్స్‌ని అంటే జనరల్ క్యాటగిరీలోనుంచి ఫిలప్ చేయాలని స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్యూ చేసిన తరువాత కూడా భర్తీ చేయడం లేదు· కరీంనగర్ జిల్లాలో ఉర్దూ టీచర్ పోస్టులు ఖాళీలున్నాయి· క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నా కూడా నోటిఫైడ్ డేట్ కాకుండా ఇంటర్వ్యూ డేట్ వరకు ఏవయితే ఖాళీలున్నాయో ఆ పోస్టులు భర్తీ చేయాలని చెప్పి ఉత్తర్వులు జారీచేయడం జరిగింది· ఆ ఉత్తర్వులు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుతూ ఆ పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను·

(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతిగారికి అందజేయడమైనది)

12·30 మ· | శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని గార్ల మండలం, మర్రిగూడెం గ్రామంలో నివసించే భూక్యా శంకర్ అనే వ్యక్తి లంబాడీ, ఎస్·టి· వ్యక్తి· మిర్చికి గిట్టుబాటు ధర రానందున నిరాశతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు· ఈ యిస్యూను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాము· అయినప్పటికీ ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయలేదు· లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి పంపడం జరిగింది)

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి:– అధ్యక్షా, హైదరాబాదు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిని తొలగించే సందర్భంగా మురికివాడలలో నివశించేవారి ఇళ్లను బుల్‌డోజర్స్‌తో కూలగొట్టారు· మురికి కాల్వల ప్రక్కన గత 40 సంవత్సరాలుగా నివశిస్తున్న పేదల ఇళ్లు కూలగొట్టారు· వారు నిరాశ్రయులయ్యారు· వారు రాత్రింబవళ్లు తిండి, నిద్ర లేకుండా అక్కడే పడి వుంటున్నారు· ఏదో భూకంపం వచ్చినట్లుగా, ఎటు వంటి హెచ్చరిక లేకుండా నిర్దాక్షిణ్యంగా కూలగొట్టారు· వారికి ఎక్స్‌గ్రేషియా యిప్పించండి· వారికి ఎక్కడయినా ఇళ్లు కేటాయించండి·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి పంపడం జరిగింది)

శ్రీ డి· వినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఇది ఎక్సయిజ్ శాఖామంత్రిగారికి సంబంధించిన అంశం· 19·9·97 తేదీ నాడు కరీంనగర్ జిల్లాలోని 1100 గ్రామాల నుండి సుమారు 50 వేల మంది కార్మికులు, తమ సమస్యలను ప్రభుత్వం కన్సిడర్ చేసినప్పటికీ గ్రామాల్లో జరుగుతున్నటువంటి అరాచకాలను, అక్రమాలను పురష్కరించుకొని ఒక ఊరేగింపుగా వచ్చి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం పంపారు· అందులో వున్న ప్రత్యేక సమస్య ఏమంటే తాటిచెట్టు మొదలకు రూ· 18, ఈతచెట్టు మొదలుకు రూ· 15 యిస్తున్నందున రూ· 60 నుండి రూ· 100 దాకా యివ్వవలసిందిగా చెట్ల యజమానులు కోరుతున్నారు· ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి· కాళ్ళు, చేతులు విరిగి బాధపడుతున్నవారు, చనిపోయిన వారు అంతా కలిపి 400 మంది వున్నారు· వీరందరికీ ఎక్స్‌గ్రేషియా యిప్పించవలసిన అవసరం ఎంతయినా వుంది·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, విజయవాడ నగరంలోని సిరుపేద భూ ఆక్రమణ దారులు పెట్టుకున్న పిటిషన్ యిది· విరిమీద భూకబ్జా కేసులను పెట్టారు· ఇటువంటి భూ ఆక్రమణదారుల్నెన యితరులకు పట్టాలు యిచ్చారు, కాని వీరికి మాత్రం పట్టాలు యివ్వ లేదు· అనేకమంది పెన్న కేసులు కొట్టివేయబడినాయి· ఈ పిటిషన్‌ను తమ ద్వారా ప్రభుత్వానికి పంపుతున్నాను·

(పిటిషన్ మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, జనగామ నియోజకవర్గంలోని రఘునాధపల్లి మండలం సిడిగొండ, వి·ఎ·ఓ·, లింగాల రుక్మారెడ్డి 10వ తరగతి చదవకుండానే నకిలీ సర్టిఫికేట్‌తో ఉద్యోగం చేస్తున్నాడు· అతనికి యిప్పుడు 70 సంతవ్సరాలు· ఇతర అధికార్లతో, పెరవీకార్లతో కుమ్మక్కయి దొంగ సర్టిఫికేట్‌తో పని చేయడం వల్ల నష్టం జరుగుతోంది· ప్రజలు ఉన్నతాధికార్లకు, జిల్లా కలెక్టరకు విజ్ఞప్తి చేసినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు· ఈ సర్టిఫికేట్ విషయంలో విచారణ చేయించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ పిటిషన్‌తో సంబంధం వున్న రెవిన్యూ మంత్రిగారు సభలో లేరు· తమరు పిటిషన్స్ కమిటీ ఛైర్మన్ కనుక న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను· ఆంధ్ర రాష్ట్రంలో 'పిట్టల వాళ్లు' అని పిలవబడే వారు వున్నారు· వారిని, ఆడువారిని 'పార్ధి' అని, మగవారిని 'పార్ధిన్' అని పిలుస్తారు· మగవారికి బీ·సి·లుగా ఆడవారికి ఎస్·సి·లుగా గుర్తింపు యిచ్చారు· వీరు చెట్ల, గుట్టలు తిరిగి వళ్ల అమ్ముకుంటూ రోడ్లపెన్న బ్రతికేవారు· వీరిలో ఆడవారు ఎస్·సి·, మగవారు బీ·సి·

ఎలా అవుతారు? పి· ముత్తుస్వామి కమీషన్ రిపోర్టులో వీరికి 'ఎస్·సి·'లుగా గుర్తింపు యివ్వాలని సూచించడం జరిగింది· మన ఆంధ్ర రాష్ట్రంలో వీరికి ఆరకంగా గుర్తింపు లేదు· వాక్కు లేదు· వీరిలో కొంతమంది ఎస్·సి·లుగా ఉద్యోగాల్లో వున్నారు· మేరు బి·సి·లు కనుక మేమ్మె వర్యతేసుకుంటాము అని ప్రభుత్వం వీరిని ఉద్యోగాలనుండి తొలగించడం జరుగుతోంది· వీరు గత పది, యిరవై సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తూ వుంటే ప్రభుత్వం ఎందుకు హఠాత్తుగా కళ్ళు తెరిచిందో అర్థం కావడం లేదు· మగ వారిని కూడా ఎస్·సి·లుగా గుర్తించవలసిందిగా కోరుతూ మీద్వారా పిటిషన్ పంపుతున్నాను· వీరికి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను· గత దశాబ్ది కాలంగా నేను ఈ రకంగా కోరుతున్నాను· ఈసారి అయినా న్యాయం చేకూర్చే విషయంలో హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను· వీరిని ఉద్యోగాలనుండి తొలగించకుండా వుండేందుకు స్పష్టమైన హామీని కోరుతున్నాను·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందచేయడం జరిగింది)

శ్రీ కె· బొడ్డి (భద్రాచలం):– అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నియోజక వర్గంలో గల 11 గ్రామాల విద్యుదీకరణకు సంబంధించిన అంశం యిది· ఆ గ్రామాల పేర్లు, కొండెపల్లి, గట్టుగూడెం, పండువారి గూడెం, లక్ష్మీపురం, కన్నాయి గూడెం, మాపిళ్ళ గూడెం, సూరకుంట, కుంజవారి గూడెం, ములకనపల్లి, బంగారుగూడెం, మల్లవాయి·

పైన పెర్కొనబడిన గ్రామాలలో విద్యుదీకరణ కాలేదు· ఇల్లాంటి గ్రామాలు యింకా చాలా వున్నాయి· చెర్ల మండలంలోని పంచాయతీ గ్రామానికి కూడా కరెంట్ లేదు·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందచేయడం జరిగింది)

శ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం):– అధ్యక్షా, పాల్వంచలోని ఎ·పి· స్టీల్స్ కార్మికులను గురించి వార్త కూడా వచ్చింది సెప్టెంబర్ 6వ తేదీనాడు 'ఎ·పి· స్టీల్స్ కార్మికుల ఆకలి కేకలు' అనే పేరుతో· నేను మూడవసారి హౌస్‌లో ఈ విషయం గురించి ప్రస్తావిస్తున్నాను· ఎ·పి· స్టీల్స్‌ను మూసివేసి రెండు సంవత్సరాలు అయింది· వీరికి పది మాసాలుగా జీతాలు యివ్వవలసివున్నది· ఒక్కొక్క కార్మికునికి రూ· 50,000/– చొప్పున యివ్వాలి· ఇప్పటికే 14 మంది చనిపోయారు· చాలామంది కార్మికులు బజారునపడ్డారు· 464 మంది కార్మికులు యిబ్బందులపాలయినారు· ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు, వారి దృష్టికి తేసుకురాగా వారు వెంటనే స్పందించి జీతాలు యిప్పిస్తామని వాగ్దానం చేశారు· కానీ యిప్పటివరకు ఎటువంటి చర్యలు తేసుకోలేదు· వెంటనే తగు చర్యలు తేసుకొని కార్మికులకు జీతాలు యిప్పించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· రామచంద్రారెడ్డి (తాళ్లరేవు):– అధ్యక్షా, ఇది చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు నియోజకవర్గానికి సంబంధించిన ఇస్యూ· కంభం వారిపల్లె మండలంలోని

జిల్లెళ్లమంద అనే గ్రామంలో రెండు వేలమంది గిరిజనులు వున్నారు· అక్కడ వున్నట్టి 'పింఛా' నదిపైన వంతెన లేదు· వారు మండల కేంద్రానికి, లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 15 కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తోంది· వారికి ఎంతో ఇబ్బందిగా వుంది· 'పింఛా' నదిపైన వంతెన నిర్మించవలసిందిగా కోరుతూ పిటిషన్ యిచ్చారు· తగు చర్యలు తీసుకొవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

Sri T.D. Nagaraja Reddy (Nallamada):- Sir, I received representations from my Constituency people to the effect that Kadiri is the nearest town to Nallamada. The bridge on the road Nallamada-Kadiri has been damaged last year during the rainy season. So far no steps have been taken by the Department concerned to re-construct the bridge. Our area is backward one. Nobody is caring baout it. I am therefore sending this petition.

శ్రీ ఎంసురాజన్ (సత్యవేడు):- అధ్యక్షా, చిత్తూరు జిల్లా, సత్యవేడు నియోజక వర్గంలో నాగలాపురం, పీఛాపూర్ అనే రెండు మండలాలు వున్నాయి· రెండు మండలాలకు కలిపి ఒకే కాడ్‌వే ఉంది· దాని కొరకు 1985 లో రూ· 18 లక్షలు మంజూరు చెశారు· పని మంజూరు అయింది తప్ప మొదలు కాలేదు· త్వరగా పూర్తి చేయవలసిందిగా పంచాయతిరాజ్ శాఖామంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను·

(పిటిషన్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

12·40 మ· శ్రీమతి ఇ· సీతారామమ్మ:- అధ్యక్షా, ఇది ఒక విచిత్రమైన పిటీషన్, దీనిని చూస్తూ ఉంటే ఈనేళ మహిళలకు సరైన న్యాయం జరుగుతున్నదా అని అనిపిస్తున్నది·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు లెటర్ వ్రాసి పంపించండి····

శ్రీమతి ఇ· సీతారామమ్మ:- అధ్యక్షా, ఈ రోజు పేపర్‌లో వచ్చింది···· మహిళలకు శిక్షణ ఇస్తున్న తరగతులలో ఒక పోలీసు ఆఫీసర్ కూర్చొని మాట్లాడుతుంటే, సభ్య సమాజం తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది· ఇందులో మండవ వెంకటెశ్వర రావు, ఎం·ఎల్·ఏ· గారు కూడ కూర్చొన్నట్టు ఉంది···· ఈ కాగితాన్ని తమరికి పంపిస్తున్నాను·

(సంబంధిత న్యూస్ పేపర్ కటింగ్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేయబడింది)

సభాసమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers are deemed to have been laid on the table of the House.

A copy of the 20th Annual Report together with the Audit Report of the A.P. Industrial Infrastructure Corporation Limited, Hyderabad for the year 1992-93 and the comments of the Comptroller and Auditor General of India in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

కమిటీ నివేదికల సమర్పణ
ప్రభుత్వరంగ సంస్థల కమిటీ నివేదిక

Mr. Deputy Speaker:- Copies of the Reports of the Committee on Public Undertakings are deemed to have been presented.

Sri T. Bhadrayya:- Sir, I beg to present a copy in each of the following Reports of the Committee on Public Undertakings:

(1) "Fourth Report on the Audit paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1992 (Commercial) and Action taken Notes on the recommendations contained in the 24th Report of IX Legislative Assembly on the Andhra Pradesh State Electricity Board."

(2) "Fifth Report on the Audit paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the years 1989-90, 1990-91 and 1991-92 (Commercial) and Action taken Notes on the recommendations contained in the 12th, 13th and 14th Reports of IX Legislative Assembly on the Andhra Pradesh State Road Transport Corporation."

ప్రభుత్వ ప్రతిపాదన

1963, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు చట్టం షెడ్యూలులో "మాక్సీకాబ్". అను కొత్త కేటగిరీని చేర్చుటను గూర్చి

Mr. Deputy Speaker:- The Government Motion is deemed to have been moved.

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move:

"That the draft admendment to insert a new category "MAXI CAB" in the First Schedule to the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) as sub-item (vii) in item 4 as proposed in exercise of the powers conferred by sub-section (1) of Section 17 is hereby laid before the Andhra Pradesh Legislative Assembly for approval as required under sub-section (2) of Section 17 of the said Act."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the draft amendment to insert a new category "MAXI CAB" in the First Schedule to the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) as sub-item (vii) in item 4 as proposed in exercise of the powers conferred by sub-section (1) of Section 17 is hereby laid before the Andhra Pradesh Legislative Assembly for approval as required under sub-section (2) of Section 17 of the said Act."

(Pause)

Motion was adopted.

ప్రభుత్వ బిల్లులు

(1) 1997, ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాకవర్గాల కమీషన్ బిల్లు

Sri Basheeruddin Babu Khan (Deputising the Chief Minister):- Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Minorities Commission Bill, 1997."

Mr. Deputy Speaker:- Motion moved.

The questin is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Minorities Commission Bill, 1997.

(Pause)

Motion was adopted and the Bill was introduced.

(2) 1997, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలు పాల్గొను) బిల్లు

Sri K.E. Prabhakar Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) Bill, 1997."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community participation) Bill, 1997."

(Pause)

Motion was adopted and the Bill was introduced.

రూలు – 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము

"అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసుల అత్యాచారాలను గూర్చి"

శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్, ముసునూరు గురించి వారం రోజులనుండి పోస్ట్ పోన్ అవుతూ ఉన్నది·

శ్రీ పి· పురుషోత్తమరావు:- అదిలాబాద్ జిల్లాలో గత మూడు, నాలుగు మాసాల నుండి గిరిజనులపై పోలీసులయొక్క అత్యాచారాలు, హత్యల గురించి ఈ నోటీసు ఇవ్వడం జరిగింది· అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో ఈరోజు పరిస్థితి ఎలా ఉందంటే, గిరిజన యువకులు, పోలీసుల యొక్క అత్యాచారాలకు, చిత్రహింసలకు భయపడి గ్రామాలకు గ్రామాలన్ విడిచిపెట్టి అరణ్యాలను పట్టి పరిస్థితి ఈ రోజు కల్పించబడిందని మీకు తెలియ చేస్తున్నాను·····

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– సార్ కరువు సమస్య తీసుకోండి·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది ఒక్కటి అయిపోనీయండి·

శ్రీ పి· పురుషోత్తమరావు:– అయితే మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో మర్డర్స్ కేసు విషయంలో పోలీసులకు బుక్ చేసినట్లు, ఎస్·సి·, ఎస్·టి· అట్రాసిటీస్ క్రింద కేసులు బుక్ చేసినట్లు చెప్పారు· వారు ఏదయితే ఇచ్చారో అది కేవలం కంటితుడుపుగానే ఉంది· పెద్ద పోలీసు అధికారులను వదిలివేసి, పోలీసు కానిస్టేబుల్స్, హోమ్‌గార్డ్స్ మీద కేసులు బుక్ చేసి, గిరిజనులకు న్యాయం చేయడం లేదు అని మీద్వారా మంత్రిగారికి తెలియచేసుకొంటున్నాను·

ముఖ్యంగా బోధ్ మండలం, గొల్లాపూర్ గ్రామంలో భారతి భాయి అనే గిరిజన గోండు మహిళ పొలం పనులకొరకు పొతుండగా పోలీసులు ఆమెను పట్టుకొని, నక్సలైట్ల గాలింపు చర్యల పేరుతో ఆమెను పట్టుకొని నీవు నక్సలైట్స్‌కు భోజనం తీసుకొని వెళ్తున్నావు అని చెప్పి ఆమెను నానా విధాలుగా కొట్టారు· ఆమెను పోలీసులు విడిచిపెట్టకుండా ఉంటే, నేను పిల్ల తల్లిని, నా పిల్ల ఆకలితో అలమటిస్తున్నది నేను నా పిల్లకు పాలు ఇచ్చి వస్తాను అన్నా విడిచిపెట్టకుండా, అసలు నీవు పిల్ల తల్లివేనా, నీ దగ్గర పాలు ఉన్నాయా అని ఆమె స్థనాలను ముట్టి పాలు పిండటం జరిగింది· ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసుల మీద చర్య తీసుకోవాలని అదిలాబాద్ జిల్లాకలెక్టరుకు ప్రజలు మెమోరాండం ఇవ్వడం జరిగింది· అయితే సంబంధిత సబ్–ఇన్‌స్పెక్టర్‌ను, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను వదిలిపెట్టి, హోమ్‌గార్డ్‌ను, కానిస్టేబుల్స్ మీద చర్య తీసుకొని, బాధితురాలికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది·

అదే విధంగా జాదవ్ రవి అనే గిరిజన యువకుడు, 21 సంవత్సరాల వయస్సు ఉన్నవాడు లంబాడి యువకుడు నేషనల్ హైవే మీద పంట అరపెట్టుకుంటూ ఉండగా, సి·ఐ· రామిరెడ్డి వచ్చి హైవే మీద అరపెడుతున్నందుకు తీవ్రంగా కొడితే ఆ అబ్బాయి అన్ది స్పాట్ చనిపోవడం జరిగింది· ఇందులో కూడా సి·ఐ· మీద చర్య తీసుకోకుండా ఒక కానిస్టేబుల్ మీద 302 కేసు బుక్ చేశారు·

అదే విధంగా బోధ్ మండలం కోల్లాపూర్ గ్రామంలో లక్ష్మి, రాజు అనే అక్క, తమ్ముడు రాత్రి పూట వెళ్తుతుండగా ఎన్‌కౌంటర్ పేరుతో వీరిని హత్య చేయడం జరిగింది· అదే విధంగా తిర్యాన్ మండలంలో అనేక మంది గిరిజనులను అక్కడి సి·ఐ· తీసుకొనిపోయి, నెలల తరబడి ఉంచుకొని, చిత్రహింసలు పెడుతున్నాడు· ఈ విధంగా దాదాపు 6 మాసాల్లో 10, 15 మంది యువకులు చిత్రహింసలకు గురి కావడం, మహిళలను అవమానపరిచి ఆరుగురిని కొట్టి చంపడం, ఎన్‌కౌంటర్ పేరు మీద అనేక మంది అమాయక గిరిజనులను చంపడం చేస్తున్నారు· అధ్యక్షా, మా జిల్లా యొక్క పరిస్థితి మీకు తెలుసు· ఈనాడు

రూల్ – 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసుల అత్యాచారాలను గూర్చి."

గిరిజనులు, గోండులు, లంబాడీలు అందరూ కలిసి గ్రామాల్లో ఉండే పరిస్థితి లేదు. భారతీభాయి కేసు విషయంలో పోలీసు కానిస్టేబుల్స్ మీద కేసు బుక్ చేశారు. అందులో ఒక ఎస్.టి. కానిస్టేబుల్ ఉన్నందున అతని మీద కేసు బుక్ చేయడమయింది. సి.ఐ., ఎస్.ఐ.లు బాధ్యతవహించకుండా, క్రింద స్థాయి పోలీసు కానిస్టేబుల్స్ మీద కేసులు పెడుతున్నారు. మా జిల్లాలో ఎవరూ కూడా పొలాలకు పోయే పరిస్థితి లేదు. అడవులకు పోయే పరిస్థితి లేదు. గ్రామాల్లో ఉండే పరిస్థితి లేదు. తీవ్రవాదుల పేరిట కాకుండా, అనేక సందర్భాల్లో గ్రామాలకు గ్రామాల మీద దాడి చేస్తూ అమాయక ప్రజలను చంపుతున్నారు. అప్పుడు ఎప్పుడో రజాకార్ల గురించి విన్నాం కాని ఈ రోజు మా అదిలాబాద్ జిల్లాలో ఆ రజాకర్ల పరిపాలనే కొనసాగుతున్నది. నేను మీ ద్వారా మనవిచేసేదేమిటంటే, ఏదయితే మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారో, అది కేవలం పోలీసు డిపార్ట్‌మెంట్‌ను సేవ్ చేసేందుకే అన్నట్లుగా ఉంది. పోలీసు డిపార్ట్‌మెంట్‌కు అనుకూలంగా ఉంది. ఏదో ప్రజలకు, కుక్కకి ముక్క వేసినట్లుగా లక్ష రూపాయలు ఇచ్చాం, అట్రాసిటీస్ క్రింద కేసులు బుక్ చేశామని చెప్పి స్టేట్‌మెంట్ ఇవ్వడం సమంజసంగా లేదు. ఇప్పుడు చెప్పిన సంఘటనల అన్నిటి మీద మీరు హైకోర్టు జడ్జి చేత విచారణ జరిపించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, బోథ్ ఏరియా ఇంద్రవెల్లి, తిర్యాన్‌లకు చెందిన ఎస్.ఐ., సి.ఐ.ల మీద 302 కేసు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీస్ యాక్ట్ క్రింద అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (అసిఫాబాద్):– అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో గత మూడు, నాలుగు నెలలనుండి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా ఒక ప్రత్యేకమైనటువంటి పరిస్థితి నెలకొని ఉంది. అదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మునుపెన్నడు లేని విధంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి మా జిల్లాలో కొన్ని ప్రాంతాలలో రెండు ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ఒకటి తెలుగుదేశం పార్టీ నిర్వహించే ప్రభుత్వం, మరొకటి నక్సలైట్లు జరిపే ప్రభుత్వం. ఇద్దరి దగ్గర తుపాకులున్నాయి. పోలీసుల దగ్గర, నక్సలైట్ల దగ్గర ఉన్నాయి. ఈ రెండు తుపాకుల మధ్య అక్కడి ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం లేదు, పౌర హక్కులు లేవు. అటువంటి పరిస్థితులలో ప్రజల జీవన మనుగడకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొని ఉంది. చాలా హృదయవిదారకమైన ఘటనలు పోలీసు పెట్రోలింగ్ పేరుతో అనేక గ్రామాల్లో జరుగుతున్నాయి. నిజంగానే ఏదైన నేరాలతో సంబంధం ఉన్న వారిని పట్టుకొనేందుకు గ్రామాలకు వెళ్లి పట్టుకొని, వారి మీద చర్య తీసుకొంటే, అందులో మేమెవరం పట్టించుకొని ఉండేవాళ్లమే

12.50 మ.

కాదు. కానీ పోలీసు పెట్రోలింగ్ పేరుతో వాళ్లు దారులలో నిలబడ్డవాళ్లను కనిపించిన వాళ్లను నిలబెట్టి సంబంధం లేని వ్యక్తులను నానారకాల చిత్ర హింసలు చేయడంవలన ఈ ప్రభుత్వానికి అపవాదు, నష్టం జరుగుతోంది. రక్షకులుగా వుండవలసిన పోలీసు వ్యవస్థ భక్షకులుగా మారిందనే పేరు వస్తున్నది. పోలీసు వ్యవస్థకు నష్టం కలిగించే చర్యలు కొద్దిమంది పోలీసులలో ఉండే దుర్మార్గులు చేయడం వలన

కలుగుతోంది. పోలీసులలో మంచివాళ్ళు ఉన్నారు, చెడ్డవాళ్ళు ఉన్నారు. చెడ్డవాళ్ళు చేసే చర్యల వలన వ్యవస్థకు నష్టం కలుగుతున్న పరిస్థితి ఉంది. ఇది మన భారతదేశం స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న సందర్భం. ఆగస్టు మాసంలో రాష్ట్ర గిరిజన శాఖమంత్రిగారి నియోజకవర్గంలో అదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈ సంఘటన అక్కడి పౌరుల, ప్రజల గుండెలలో ప్రభావం కలిగించే సంఘటన. ఒక స్త్రీని దారిలో దొరకబట్టుకొని అసభ్యకరమయిన పదజాలం వాడి తనకు నక్సల్స్‌ట్ల ఆచూకీ తెలియదు అంటే వినిపించుకోకుండా పెట్టారని స్థలంలో చేతులు పెట్టి పాలుపిండి సభ్యసమాజం తలవంచుకొనే పద్ధతిలో, నీచమయిన పద్ధతిలో చేసిన దుర్మార్గకరమయిన చర్య సామాన్యమయినది కాదు. దీనిని ఒక లక్ష రూపాయలు వెలకట్టి ఇచ్చి ఈ సమస్య మీద చేతులు దులుపుకుందామనుకొంటే సాధ్యం కాదు. ఇది సర్దేసేది కాదు. స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న ఈ సందర్భంలో స్త్రీలపట్ల ఈ రకమయిన పద్ధతి జరగడం క్షమించరాని నేరం. క్రింద వాళ్ళ మీద పాలిష్‌గా మేనేజ్ చేయడం కాదు. ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేశారు. తప్పు అని నిర్ధారణ అయింది. లక్ష రూపాయలతో తేల్చివేయడం కాదు. మానవతా దృక్పథంతో పరిశీలించాలి. లంబాడి యువకుడిని చంపివేయడం జరిగింది. అనేక మంది యువకులు మాయం అవుతున్నారు. అక్కడ పౌర హక్కులు లేవు, దుర్మార్గకరమయిన పరిస్థితి వచ్చింది. ఈ రెండు రకమయిన తుపాకులే ఈ పనిచేస్తున్నది. ప్రజాస్వామ్య హక్కులకు ఈ విధంగా భంగం వాటిల్లుతున్న దానిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఈ పరిస్థితి ఉంటే మొన్న 24వ తేదీన పారిశ్రామిక పట్టణం శ్రీరాంపూర్‌లో ప్రజలకోసం, కార్మికుల కోసం పనిచేసే కార్యాలయం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని తగులపెట్టారు. అది కంట్రోల్ రూంకు చాలా దగ్గరలో ఉన్న స్థలం. అక్కడ కార్మికులు వందాలతో ఏర్పాటుచేసుకొన్న ఆస్థి దగ్ధం అయింది. కార్మికులకు సంబంధించిన ఎగ్రిమెంట్ కాగితాలు నాశనం అయినాయి. 1 లక్ష 50 వేల ఆస్థులు దగ్ధం కావడం జరిగింది. ఈరోజు తుపాకులు శాసించే పద్ధతిలో, పౌర హక్కులు లేని పద్ధతిలో సంఘాలు పెట్టుకోడానికి, న్యాయం మాట్లాడడానికి స్వేచ్ఛలేని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులలో తీవ్రవాదులు చేసే చర్యలు అంత సమంజసంగా లేవు. ఈ విషయం మీద విచారణ జరిపి నష్టానికి సంబంధించిన విషయాలు, నేరం చేసినవారిమీద చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనపై జుడిషియల్ ఎంక్వయిరీ జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నాకంటే ముందు గౌరవ సభ్యులు పురుషోత్తమ రావు, మల్లేష్‌గారు మాట్లాడడం జరిగింది. ఈ 304 విషయంలో, చాలా బాధాకరమయిన విషయం. చాలా విచారకరమయిన విషయం. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏవిధంగా దిగజారిపోతున్నాయో అర్థం అవుతుంది. రోజూ పేపర్ చూడగానే 1, 2 లాకప్ డెత్‌లు, మానభంగాలు, బాంబుబ్లాస్ట్‌లు పోలీసు వాళ్ళపైన బాంబు బ్లాస్ట్‌లు వంటి సంఘటనలు జరుగుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రికి, ఈ రాష్ట్ర హోంమినిస్టరుకు

వీమ కుట్టినట్లుగా కూడా లెదని మీ దృష్టికి తెస్తున్నాను· ఈ విషయంలో పట్టించుకొనే నాధుడె లేడని మీముందు మనవిచేస్తున్నాను· ఈ భారతీభాయి అనే గిరిజన మహిళ దారిని వెళుతుంటే అమెను పోలీసువాళ్లు మందలించి నీకు నక్సల్స్తో ఏమన్నా తెలుసా అని అడగడం జరిగింది· ఆమె తెలియదు అన్నా వినకుండా ఏ విధంగా హింస చేశారో వాకంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు· అవన్నీ రిపీట్ చేయడం బాగుండదు· చాలా బాధకరంగా ఈ విధంగా జరిగితే ఎవరు చెశారు అనే ఎంక్వయిరీ చేయకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అలవాటు ఐపోయింది· సంఘటన జరగగానే 1 లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఎనౌన్స్ చేయడం కారణం ఎవరో ముఖ్యమంత్రిగారు, లెకపోతె హోం మంత్రిగారు ఎనౌన్స్ చెయడం, సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ వేస్తున్నామని చెప్పి చేతులు కడుక్కోవడం జరుగుతోంది తప్ప ఏ విధంగానూ సమస్యను పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యం లేదు·. ఈ గవర్నమెంట్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న ప్రభుత్వంలో, మాధవరెడ్డి హోంమంత్రిగా వున్న ఈ ప్రభుత్వంలో రోజూలాకపోతే, మానభంగాలు తప్ప పేపర్లో కనిపించే వార్తలు ఏమీ వుండవని మనవిచేస్తున్నాను· రాష్ట్రంలో జీల్లాలవారీగా పేపర్ చూస్తె ఈ ప్రభుత్వం ఎటువంటి చర్య తిసుకోలేని పరిస్థితిలో ఉందని మనవి చేస్తున్నాను·

6·8·97న ఈ సంఘటన జరిగినప్పుడు 142, 148, 323, 354 సెక్షన్లు క్రింద నేరం నెం· 5595గా కెసు పోలిసు సిబ్బంది మీద నమోదు చెశారని చెప్పారు· ఈ రెండు కేసుల మీద కరీంనగర్ డి·ఐ·జి·పి· విచారణ చేస్తున్నారు· హోంగార్డును, కానిస్టేబుల్ను సస్పెండ్ చేశారని చెప్పారు· రెండవ సంఘటనలో లాల్సింగ్గారి క్వెత్రంలో పనిచెస్తున్న జాదవ్ రవి జాతీయ రహదారి మీద పంట ఆరబెడితే 14·9·96న పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ రామిరెడ్డి రోడ్డుపైన పంట ఎందుకు ఆరబెట్టారని కొడితే అతను వణిపోవడం జరిగింది· అక్కడ ఒక కానిస్టేబుల్ను సస్పెండ్ చేయడం జరిగింది· నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే న్యాయ విచారణ జరిపి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలి· కానీ ఒక లక్ష ఎక్స్గ్రేషియా ఇవ్వడం చేతులు కడుక్కోవడం మీపని ఐపోయింది ఇది పొరబాటు అని మనవిచేస్తున్నాను· బీహార్ రాష్ట్రం తరువాత లాకప్ డెత్లలో మన రాష్ట్రమే రెండవ స్థానంలో ఉందని ఈ మధ్య పేపర్లో వచ్చింది· తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజన మహిళలకు, మహిళకు రక్షణ కల్పించే విషయంలో పూర్తిగా విఫలం అయిందని మనవి చేస్తున్నాను· మహిళలకే కాక సామాన్య ప్రజానీకానికి కూడా ఎక్కడకు వెళ్లినా రక్షణ లేదు· టెండర్లకు సంబంధించి 10 కోట్ల రూపాయలకు డాక్యుమెంట్లు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులు రామకృష్ణగారు ఇప్పుడే చెప్పడం జరిగింది టెండర్ల వద్ద కూడా శాంతిభద్రతలు లేవు· మహిళలు రోడ్డు మీద వెళుతుంటే వారికి రక్షణ లేదు· సామాన్య ప్రజానీకం ఫీలం షూటింగ్ చూడడానికి వెళితే బాంబుబ్లాస్టులు· ట్రైన్ ఎక్కటోయినా రక్షణ ఉండదు· ముఖ్యమంత్రి ఇంటిపక్కనే శాంతిభద్రతలు లేనప్పుడు రాష్ట్రంలో ఏ విధంగా శాంతిభద్రతలు కాపాడతారో ఆలోచించమని మీద్వారా మనవి చేస్తున్నాను· బస్సు లూటీలు జరుగుతున్నాయి, కార్లు లూటీ జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి

చేమకుట్టినట్లు కూడా లేదని మనవిచేస్తున్నాను. గతంలో చిన్న పొరబాటు జరిగి ఏమన్నా సంతకాలలో పొరబాటు జరిగినా మంత్రిని రాజీనామా చేయమని చెబితే వారు మర్యాదపూర్వకంగా చేసే వారు గానీ ఈరోజు ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు ప్రజలు ఛీ ఛీ అన్నా రాజీనామా చేయకుండా సిగ్గులేకుండా అధికారంలో కొనసాగుతున్నారని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ప్రజలను రక్షించడంలో, మహిళలను రక్షించడంలో, గిరిజనులను రక్షించడానికి మాత్రమే కాక గిరిజన సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం చిన్న మాపు చూస్తున్నదని చెప్పడం జరిగింది. ఇదే నెల 4 వ తేదీ నాడు పొలవరం వద్ద మరుగొబ్బులలో పార్వతమ్మ అనే గిరిజన మహిళను పోలీసులు కాల్చివంపడం జరిగింది.

1.00 మ. | ఆ విషయం తమ దృష్టికి తీసుకురావడం జరిగింది.

(అంతరాయం)

304 అంటారు. మేము ప్రజా సమస్యల గురించి చెబితే, తమరు కరువు, కరువుగురించి మాట్లాడాలని అంటారు. సమయాన్ని వ్యాలాంగ్ చేస్తూ, వారు మాట్లాడారు. కాంగ్రెస్ వారు ఏమయినా ప్రజా సమస్యలు చెబితే వారు అభ్యంతరం తెలుపుతారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలలో వెనుకబడింది. దినిమీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే న్యాయ విచారణ జరిపించమనండి. ఇకముందు లాకప్‌డెత్‌లు, మానభంగాలు, మహిళలపై హింసాత్మక చర్యలు జరగకుండా ఉండేందుకు ఎటువంటి చర్యలు గైకొనాలో ఆలోచించి చేయమనండి. వారికి మెజారిటీ ఉందని, అడిగే దిక్కులేదని ఇష్టం వచ్చినట్లు చేద్దామంటే రోజులు దగ్గరపడ్డాయి. ప్రజలు బుద్ధి చెబుతారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రోజులు దగ్గర పడ్డాయి కాబట్టి కేంద్రంలోను, రాష్ట్రంలోను ఛీ ఛీ కొట్టి వారిని అక్కడ కూర్చొబెట్టడం జరిగింది. రోజులు ఎవరికి దగ్గర పడ్డాయో చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దీని మీద కాన్‌స్టెబుల్‌ని సస్పెండ్ చేయడం కాదు. న్యాయ విచారణ జరిపించాలి. బాధ్యులయిన అధికారులు కొందరు ఉన్నారు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలి. చనిపోయినవారికి ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు పెట్టడం జరిగింది. అది రూ. 5,00,000/– లకు పెంచవలసిందిగా కోరుతున్నాను. కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భృతి కల్పించాలి. మంత్రిగారు రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా శ్రద్ధవహించాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది రెండు సంఘటనలు జరిగినట్లు నివేదించడమైనది. ఈ సంఘటనలలో పోలీసు సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించడం జరిగింది.

రూల్ – 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకు వచ్చిన విషయము : "అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసుల అత్యాచారాలను గూర్చి."

6.8.1997వ తేదీన కొందరు పోలీసులు గొల్లాపూర్ గ్రామం ప్రాంతంలో నక్సల్లెట్ల కదలికపై విచారణ జరుపుతూ ఉండగా గోండు మహిళ శ్రీమతి భారతి బాయిని చూసి నక్సల్లెట్ల కదలికపై ఆమెను విచారించడం జరిగింది. తనకు ఏమీ తెలియదని తాను ఇంటికి వెళ్ళమన్నానని సమాధానం ఇచ్చింది. అందులో వున్న ఒక పోలీసు తన ఆయుధం మడమతో ఆమెను కొట్టి అవమానించాడు. ఆమె గ్రామంలోకి వెళ్ళి గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేసింది. వారు బోత్ ఎం.ఆర్.ఓ.కు బోత్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ.కు ఫిర్యాదు చేశారు. ఎస్.సి., ఎస్.టి., (అత్యాచారాల నిరోధక) చట్టంలోని 3వ సెక్షను, ఐ.పి.సి. 149 తోపాటు 148, 323, 354, సెక్షన్ల క్రింద నేరం నెం. 55/97గా పోలీసు సిబ్బందిపై ఒక కేసును రిజిస్టరు చేయడం జరిగింది. పోలీసు సిబ్బంది పై రెండు కేసులను నమోదు చేయడం జరిగింది. కరీంనగర్ రేంజ్ పోలీసు డెప్యూటీ ఇన్స్పెక్టర్ జనరలు విచారణ నిర్వహించారు. హోంగార్డున, ఆర్.ఐ., సి. కృష్ణారెడ్డి, పోలీసు కానిస్టేబుళ్ళు డేవిడ్, ఖయ్యూం, సస్పెండు చేసి ప్రేమ్‌సింగ్ బీర్‌షాలను జ్యుడిషియల్ కస్టడీకి పంపడం జరిగింది. కేసు సి.ఐ.డి. దర్యాప్తులో ఉంది. బాధితురాలికి రూ. 1.00 లక్ష మొత్తాన్ని ఎక్స్ గ్రేషియాగా చెల్లించడం జరిగింది.

రాథోడ్ లాల్‌సింగ్‌కు చెందిన క్షేత్రంలో పనిచేసె జాదవ్ రవి ఇతనే అతను మినప పంటను జాతీయ రహదారిపై ఆరబెడుతూ వుండగా 14.9.97 తేదీన బోత్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. రామిరెడ్డి చూసి ఎందుకు ఆ విధంగా ఆరపెడుతున్నావు అని అడగడం జరిగింది. రోడ్డుపై ఆరబెట్టడం వల్ల సాధారణంగా తీవ్ర ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రశ్నించిన మీదట రాథోడ్ లాల్‌సింగ్, జాదవ్ రవి, ఇచ్చోడ పోలీసు స్టేషన్ పరిధిలోని దేవులనాయక్ తాండా నివాసులు పారిపోయారు. ఎల్. చౌదరి పి.సి. 1317 సి.ఐ. గన్‌మెన్ ఆర్. నన్ను పి.సి. 1776, జాదవ్ రవిని తరుముకుంటూ వెళ్ళి పీకపట్టుకొని కొట్టడం జరిగింది. జాదవ్ రవికి మైకం కమ్మి రెండు గంటల తరువాత మరణించాడు. ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఐ.పి.సి. 302 సెక్షన్ క్రింద కేసు రిజిస్టరు చేయడం జరిగింది. ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను అరెస్టుచేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపడం జరిగింది. పామరేడి షాకువల్ల ఊపిరి ఆడక మరణించాడని డాక్టర్లు శవపరీక్షలో అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత సి.బి.సి.ఐ.డి., దర్యాప్తును చేపట్టింది. మృతుడి తల్లి దండ్రులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరిగింది.

ఈ రకమైన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యతీసుకోవలసిందిగా పోలీసు సూపరింటెండెంట్లు అందరికి ఆదేశాలు జారీచేయడం జరిగింది.

గౌరవ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. క్లైబల్స్ గురించి మాట్లాడారు. ఈ విషయంలో ఒక ఆర్.బి.సి. డ్రైవర్ రేప్ చేయడం వల్ల సెక్షన్ 376 క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు అయిన తరువాత 'మంకు, ఇస్సారి, లమ్మ' అనే

ముగ్గురు ట్రైబల్స్ ఆ కేసును విత్‌డ్రా చేసుకోవలసిందిగా బలవంతం చేసిన సందర్భంలో వారి మీద కూడా కేసు నమోదు చేసి వారిపై కూడా చర్య తీసుకోవడం జరుగుతోంది· సింగరేణి కాలరీస్ కార్యాలయం ధ్వంసం చేశారని మల్లేష్‌గారు చెప్పారు· ఆ విషయంలో విచారించి 16 మందిని అరెస్ట్ చేయడం జరిగింది· జరిగింది చాలా బాధాకరమయిన సంఘటన· అందుకు మేము బాధపడుతున్నాము· ప్రభుత్వపరంగా సంబంధిత అధికారులుగానీ, సిబ్బంది గానీ చెడు పనులు చేయడం వల్ల ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుందని మాకూ తెలుసు· ఇటువంటి సంఘటనలు ఎవరికి పునరావృత్తం కాకూడదు· దోషులపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది· ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు ఇచ్చారు, అది సరిపోతుందా అని ప్రశ్నించారు· జరిగిన అవమానానికి మనం ఎంత డబ్బు ఇచ్చినా దానిని వెలకట్టలేము· అయినా సంబంధిత వారిపై చర్య తీసుకున్నాము· ఎక్స్‌గ్రేషియా ఎంతో కొంత ఆ బీద కుటుంబానికి ఆదుకోవడానికి ఉంటుంది· ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు గైకొంటాము·

శ్రీ ఎం· నర్సింహులు:– అధ్యక్షా, జరిగిన సంఘటన ఎంత తీవ్రం అయ్యిందో అందరికి తెలుసు· అసలు సంఘటన ఎందుకు జరిగింది, ఎలా జరిగింది, అన్నీ బాధ్యతలో మాడాలి· బాధ్యతపై ఇంతవరకూ చర్య గైకొనలేదు· కేవలం కానిస్టేబుల్స్ మీద చర్య తీసుకొని ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుంటే సరి అయ్యింది కాదు· జరిగిన సంఘటన మీద అనేక మంది మాట్లాడారు· పురుషోత్తమరావుగారు తెలిపారు· గిరిజనులమీద జరిగిన సంఘటనలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· డిమాండ్ చేస్తున్నాను· ఇలా అయితే ప్రభుత్వ చిత్తశుద్ధి బయట పడుతుంది· తద్వారా గిరిజనులకు, పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది· ఈ ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు కొరవడినాయి· అట్టడుగు, పేద వర్గాలను పోలీసులచేత అణిచివేయడం-జరుగుతోంది· దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను·

1·10 మ· శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– గిరిజనులపై అత్యాచారాలు జరిగినాయి· హోంశాఖ మంత్రిగారే బాధపడుతున్నామని చెప్పారు· ఈ ప్రభుత్వం పేద ప్రజానీకానికి, బడుగువర్గాలకు రక్షణ కల్పించాలి· సంఘవిద్రోహులు హరిజన, గిరిజనులపై అత్యాచారాలు చేస్తున్నారు· పోలీసులు వీరిని పట్టుకొని శిక్షించాలి· కానీ పోలీసులే రక్షక భటులుగా ఉండి భక్షక భటులుగా తయారౌతున్నారు· పోలీసులే దౌర్జన్యాలు చేస్తే ఇక వారిని రక్షించేదెవరు? నేషనల్ హ్యాపేల పైన బస్సు దోపిడీలు చేస్తున్న వారిని, టీవత్తం సృష్టిస్తున్న వారిని పట్టుకోవడం లేదు· అరెస్టు చేయడం లేదు· పేద వారు గిరిజనులపై వారు నేషనల్ హ్యాపే మీద ధాన్యం ఎండబెట్టుకొంటే వారిపైన దౌర్జన్యం చేసి ఒక దొంగని పట్టుకొనే విధంగా అతనిని తరిమి కొట్టి కాల్చి చంపారు· పోలీసులు ఎంత దుస్సాహసం చేశారో స్పష్టంగా తెలుస్తోంది· మొన్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక గిరిజన మహిళను కాల్చి చంపారు· భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చేయాలంటే మీరు దీని విషయమై

జుడిషియల్ యింక్వయిరీ వేయాలి· మా పార్టీ తరఫున జుడిషియల్ యింక్వయిరీ వేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను మొదటే చెప్పాను· అక్కడ జరిగిన విషయంలో మాకు బాధ ఉంది· విచారం కూడా వ్యక్తం చేశాము· ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి డి·ఐ·జి·ని అక్కడకు పంపి యింక్వయిరీ చేయించడం జరిగింది· వాస్తవాలు బయటకు వచ్చాయి· నిందితులను వదిలిపెట్టేది లేదు· సస్పెండ్ చేశాము· కేసుని రిజిస్టర్ చేసి జుడీషియల్ కస్టడీకి పంపించాము· సి·బి·సి·ఐ·డి· చే యింక్వయిరీ చేసి ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందో వారిపైన తప్పకుండా చర్యలు తీసుకొంటాము· అని చెప్పాను· ఎవరిని వదిలి పెట్టము· జుడీషియల్ యింక్వయిరీ వేస్తే ఇంతకంటే ఎక్కువ న్యాయం జరుగుతుందని అనుకోవడం లేదు· తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొన్నాము· సీనియర్ అధికారులను అక్కడికి పంపించడం జరిగిందని తెలియచేస్తున్నాను·

Mr. Deputy Speaker:- Second and third matters under Rule 304 are postponed to tomorrow. Now discussion on drought.

(Interruptions by Sarvasri P. Purushothama Rao, Y. Kista Reddy and M. Narsimhulu)

Don't waste the time.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– కరువు విషయమై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను·

(అంతరాయం)

(సభ్యులు శ్రీ వై· కిష్టారెడ్డి, ఎం· నర్సింహులు మరియు పి· పురుషోత్తమరావులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఒక సబ్మిషన్ సార్· ఈ మిగిలిన 304 లను రేపు మొదట వచ్చేటట్లు చూడండి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రేపు సెంబరు వన్‌గా పెడతాను·

(అంతరాయం)

శ్రీ పి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, అధ్యక్షా, అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్····

(అంతరాయం)

శ్రీ పి· అశోకగజపతిరాజు:– సస్పెండ్ చేసేద్దాం· Under Rule 300 of the Rules of Procedure, I beg to move:

"That Sarvasri P. Purushothama Rao, Y. Kistareddy and M. Narsimhulu be suspended from the service of the House for two days."

Mr. Deputy Speaker:– I request you. Once again I request you.

(Sarvasri P. Purushothama Rao, Y. Kistareddy and M. Narsimhulu squatted near the podium)

I request you once again.

శ్రీ పి· అశోకగజపతిరాజు:– సస్పెండెడ్ అని తమరు డిక్లేర్ చేసి Ask them to withdraw from the House.

(సభలోకి మార్షల్స్ వచ్చారు)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– మమల్ని మాట్లాడనివ్వరా, గొంతులు నొక్కేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమి చేయమంటారు? నేను వారందరిని రిక్వెస్ట్ చేశాను·

(అంతరాయం)

శ్రీ ఎం· నర్సింహులు:– ఇది అన్యాయం·

(అంతరాయం)

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– సభని నడిపే పద్ధతి ఇదేనా? ఇదేనా సభని నడిపించే విధానం·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను వారందరినే కూర్చోమని ఆల్‌రెడీ రిక్వెస్ట్ చేశాను· మీరు కూర్చోండి·

(గందరగోళం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు అడగకుండా అలా····

Mr. Deputy Speaker:- I have requested them already.

Sri P. Ashok Gajapathi Raju:- I have moved a resolution to suspend them from the service of the House for two days.

Sri P. Ramaswamy:- Is the Minister not feeling ashamed of it?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు ఆల్‌రెడీ మూవ్ చేశారు· నేను వారికి అప్పీల్ చేశాను· మీరు కూర్చోండి· డ్రాట్‌పై మాట్లాడండి·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇది మంచి పద్ధతి కాదు· ఇది సీరియస్ ఇష్యూ· మేమందరం కలిస్తే మీరు సభని నడిపించగలుగుతారా? ఇది పద్ధతి కాదు·

(అంతరాయం)

1·20 ము· మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటికి కూడా నేను చెపుతున్నాను· Mr. Narasimhulu and Mr. Purushotham Rao, you please take your seats. It is left to the Government. Please take your seats.

(ఈ దశలో సర్వశ్రీ పి· రామస్వామి, డి·ఎస్· రెడ్యానాయక్, పి· జనార్ధన్‌రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్ళి గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారితో వాగ్వివాదానికి దిగారు· వై· కృష్ణారెడ్డి, ఎం· నర్సింహులు, పి· పురుషోత్తమరావులు గౌరవ సభాపతి పోడియం వద్దగల మెట్లపై నిలబడియుంది వున్నారు)

మీ మీ స్థానాలలోకి వెళ్ళి కూర్చోండి· How can I control the House?

శ్రీ పి· రామస్వామి (మహరాజ్‌గంజ్):– మహిళలపై జరిగిన అత్యాచారాల గూర్చి వారు యిక్కడ అడుగుతున్నారు· ప్రజా సమస్యలను చెప్పుకునే వీలుకూడా మీరు యివ్వరా? నిజంగా యిది సిగ్గుపడవలసిన విషయం·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, first of all, the House is not in order. When it is not in order I have moved a resolution for suspending three Members from the service of the House for two days for gross misbehaviour. You have passed it. Therefore, they have to withdraw from the House. If they do not withdraw from the House you can request them. If they do not withdraw from the House you see that the resolution is implemented. The House is not in order. This is my point.

(At this juncture Sarvasri Y. Kista Reddy, P. Purushotham Rao, M. Narasimhulu continued to sit on the steps near the Podium)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

శ్రీ పి. రామస్వామి:- 304 క్రింద నోటీసు ఇచ్చి, సింపుల్ క్వశ్చన్ అడిగాము. దానికి ప్రభుత్వం ఏమీ సమాధానం చెప్పకుండా ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుపడవలసిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను అప్పీలు చేశాను. నాలుగుసార్లు చెప్పాను.

శ్రీ పి. రామస్వామి:- వాళ్లు ఎంక్వయిరీ గూర్చి అడిగారు తప్ప ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏమీ వ్యవహరించారు? సమస్యలకు సంబంధించి యిక్కడ అడిగే అధికారం మాకు లేదా? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వేద ప్రజానీకానికి అన్యాయం జరుగుతూ వుంటే ఏమీ పట్టించుకోకుండా, సభ్యులు అడిగితే యిలా సస్పెండు చేయమని ఆర్డరు యివ్వడం అన్యాయం.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులందరూ ప్రభుత్వ చర్యకు నిరసనగా తమ తమ స్థానాలలో నిలుచుని సభకు అంతరాయం కల్పించారు)

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు ఎలా డిస్మెడ్ చేస్తారు?

శ్రీ పి. రామస్వామి:- అత్యాచారాలు పోలీసులు చేయడం కాదు. ఇక్కడ హౌస్‌లో ఎం.ఎల్.ఏ.ల మీద చేస్తున్నారు. వారు సింపుల్ క్వశ్చన్ అడిగితే జవాబు యివ్వకుండా ఇలా సస్పెండు చేయడానికి ఎంతైనా సిగ్గుపడాలి. మీకు మానవత్వం లేదు.

రూల్ – 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకు వచ్చిన విషయము : "అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసుల అత్యాచారాలను గూర్చి."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాళ్ళు అడిగారు.

(అంతరాయం)

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– మన శాసనసభ్యులకు నిబంధనలు కొన్ని వున్నాయి. అవి నాకు తెలుసు. కానీ నేను తమకు ఒక విషయం మనవిచేస్తాను. Threatening and always thinking of suspending Members is unfortunate on the part of the Government. The second aspect is.... ఈ సందర్భంగా గిరిజనులకు ఆంధ్రప్రదేశ్‌లో, అదిలాబాద్‌లో గిరిజన మహిళలకు సంబంధించిన సమస్య ఇది. ఇది అతి సున్నితమైన సమస్య. ఆ మహిళలకు అక్కడ అన్యాయం జరిగింది. న్యాయం జరిగేలా మాడమని శాసనసభ్యులు అడిగితే ప్రభుత్వం దానిని కన్సిడర్ చేయకుండా, కూర్చోండి లేకపోతే సస్పెండు చేస్తామని అంటూ, సభను మిస్‌గైడ్ చేశారు. వారిని సస్పెండు చేస్తున్నారు. తొందరపడి మాట్లాడటం అశోక గజపతిరాజుగారికి మంచిది కాదని తెలియచేస్తున్నాను. అలా చేయడం వారికి తగింది కాదని మనవిచేస్తున్నాను. It is a sensitive issue where Government will get bad name. You appoint judicial enquiry as requestede by the Members. There is nothing wrong and there is no prestige involved on the part of the Government. అందువల్ల ఈ విధంగా చేయడం మంచిది కాదని, ఈ సస్పెండు చేయడం ప్రభుత్వ కీర్తిని దెబ్బతీసేదిగా వుందని తెలియచెస్తున్నాను. It will get bad name for the Government. I request the Government to think all the aspects. Let them think and revoke the suspension. ఎవరినైతే సస్పెండు చేశారో వారిని, అంటే సస్పెంక్షన్ మూవ్‌చేసి వుంటే దానిని రివోక్ చేయాలని తమద్వారా కోరుతున్నాను. Let the Government react in a positive way.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాళ్ళను వారి వారి స్థానాలలో కూర్చోమనండి.

*Sri Gade Venkata Reddy:- We have no objection provided the Government responds in a positive way. I appeal to them also. Is the Government prepared to properly respond for their desire? Their request or demand is a genuine one. I request the Government to positively respond and revoke the suspension. Then we will ask them also to sit in their seats. I reqeust the Government to consider our request. We also

*An asterisk before the name indicates cofirmation by the Member.

appeal to the Members. We appeal to the Government to come-forward and respond properly.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మీ ద్వారా అశోక గజపతిగారికి నేను ఒక విజ్ఞప్తి చేసుకుంటున్నాను· ఇది సెన్సిటివ్ ఇష్యూ· మీరు దీనికి ప్రయారిటీ యిచ్చారు· ఈవేళకు పోస్టు చేయడం జరిగింది· దురదృష్టవశాత్తు కొన్ని ఘటనలు జరిగాయి· మంత్రిగారు ఏదో ప్రవేశపెట్టారు· సస్పెంక్షన్ అన్నారు· నేను మీ ద్వారా మంత్రిగారికి చెప్పేదేమంటే, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ· Please consider to revoke the suspension order. I request the Hon'ble Minister for Home to order for judicial enquiry. There is nothing wrong. Afterall, certain facts will come out of the judicial enquiry. వీళ్ళు,

1·30 మ·

కోరడం అనేటటువంటిది అత్యంత న్యాయం అయినది· దానికి కన్సేడ్ చేసి ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఈ హౌస్‌ను అర్ధరోజు పెడదాము· బయటకు రాంగ్ సిగ్నల్స్ వెళ్ళవమ్మ· ఈ హౌస్‌ని డిజీఅర్డర్ క్రియేట్ చేయడానికి మేము రెడీగా లేము· నేను మెంబర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను· I only appeal through you. This appeal must be considered. ఇది సెన్సిటివ్ ఇష్యూ అందులో బ్యాక్‌వర్డ్ ఎరియా అదిలాబాదు జిల్లా నుంచి నిన్న కావాలని చేసింది వాళ్ళు· అందులో గిరిజన ప్రాంతానికి సంబంధించిన సెన్సిటివ్ ఇష్యూ· కాబట్టి ప్రభుత్వానికి రీకన్సిడర్ చేయమని, ముందు సస్పెషన్ రిటీక్ చేయమనండి, ఆ తరువాత వాళ్ళు సీట్లలో వచ్చి కూర్చొంటారు అండీ· You please consider this.

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, నిన్న పురుషోత్తమరావు, కిష్టారెడ్డిగారు అక్కడ కూర్చొన్నారు· అందరం కూడా అపీలు చేశాము రేపు 304 లో చర్చిస్తామని చెప్పాము· అంతకుముందే మావి రెండు ఉన్నాయి· వాళ్ళ ఆవేదన చూసిన తరువాత వాళ్ళకి ముందు ఇచ్చినా కూడా మేము అడగలేదు· కేసు పూర్వపరాలు ఏమైనా ఉండి ఉండవమ్మ· గిరిజన మహిళపైన జరిగింది· మనందరం కూడా ఆందోళన చెందుతున్నటువంటి విషయం· వారికి సహాయపడటం లాంటివి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవాలి· అసలు నిజంగా కల్ప్రిట్స్ ఎవరు అన్నిది కూడా తేల్చుకోవలసిన అవసరం ఉంది· వాళ్ళు న్యాయ విచారణ జరపమన్నారు· దానికి అంత ప్రాధాన్యత లేదని అనుకోవడం అవి అన్నీ కూడా ప్రభుత్వపరంగా మంచిది కాదు· అనుమానం వచ్చిన తరువాత న్యాయ విచారణ జరిపితే ఏదో ఒకటి చెబుతారు· వాళ్ళు పట్టుపట్టినప్పుడు దానిని మనం వ్యతిరేకించడం అనేది కూడా భావ్యంగా లేదు· అందువల్ల ఆవేదనతో వాళ్ళు వచ్చి కూర్చొన్నారు· వెంటనే వారి సస్పెన్షన్ ప్రతిపాదన చేశారు, ఆమోదించారు· I also appeal to the Hon'ble Minister for Legislative Affairs to revoke the suspension. న్యాయ విచారణకు ఆర్డరు చేస్తే మంచిది· వాళ్ళు వచ్చి వాళ్ళ స్థానాలలో కూర్చొంటారు·

రూల్ – 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకు వచ్చిన విషయము : "అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసుల అత్యాచారాలను గూర్చి."

శ్రీ సిపాష్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, శాసన సభ్యులను సస్పెండు చేయాలని అశోకగజపతిరాజుగారు కోరడం, మార్షల్స్ను పిలిచి వాళ్లను గెంటివేసే ప్రయత్నం చేయడం ఆషామాషీగా ఒకవైపు నవ్వుతూ సభ్యులను గెంటివేసే ప్రయత్నం చేయడం జరిగింది. అశోక గజపతిరాజుగారు ప్రభుత్వం తరఫున శాసనసభను నడిపించాలి అనుకొంటే న్యాయబద్ధంగా ప్రజలకోసం జుడీషియల్ ఎంక్వైరీ ఒకవైపు డిమాండు చేస్తూవుంటే వేయలా, వద్దా? అసలు ఎందుకు వద్దు అనే వివరణ హోంమంత్రిగారి దగ్గరనుంచి రాకముందే మార్షల్స్ చేత ఈ శాసనసభ్యులను బయటకు గెంటివేసి శాసనసభను నడిపించుకొందామని ఆలోచన ఉంటే నేను మీకు మనవిచేస్తున్నాను. మేము అందరం ఒక్కటి అయితే ఒక్క క్షణం కూడా మీరు శాసనసభను నడిపించలేరని మనవిచేస్తున్నాను. It is impossible. (అధికారం పక్షంనుంచి అబ్బా అనే మాట అనడం) అబ్బా అనండి ఏమైనా నడుపుకొని చూడండి.... We will see.

(At this juncture the House witnessed emotions from both the Treasury and Opposition Benches)

(అంతరాయం)

ఇదే విధంగా సభ్యులను గెంటివేసే ప్రయత్నం చేస్తే ప్రజలు మీ స్థానాలునుంచి గెంటివేస్తారు.

(అంతరాయం)

ఇందులో రెండు సంఘటనలు ఉన్నాయి. మాధవరెడ్డిగారు దీనియొక్క సాంద్రతను అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఒక సంఘటనలో మహిళను అవమానపరచడం. ఎస్.సి., ఎస్.టి. ప్రివెన్షన్, ఎట్రాసిటీస్ మీద పోలీసుల మీదనే కేసులు బుక్ చేయబడ్డాయి. సి.ఐ., సి.ఐ. గన్‌మెన్, ఇతర కానిస్టేబుల్స్ చేయిచేసుకొన్నందున చంపబడితే 302 పోలీసు మీద బుక్ చేయబడింది. వీళ్లందరికీ రిప్రజెంట్ చేసేది హోం మంత్రిగారు. ఇందులో ఖచ్చితంగా పోలీసులు హత్యకు కాని అట్రాసిటీస్‌కు కాని పాలుపడ్డారు కాబట్టి దీని పుట్టుపూర్వోత్తరాలు ఆలోచించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటే కొన్ని సూచనలు రావలసినటువంటి అవసరం ఉంటుంది. జడ్జిని నియామకం చేసి జుడిషియల్ ఎంక్వైరీ చేస్తే ప్రభుత్వానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. చాలామంది జడ్జిలు అందుబాటులో ఉన్నారు. ఒక్క 10, 12 రోజులు స్పేర్ చేస్తే అదిలాబాదు జిల్లాలో జరిగిన సంఘటనపై జుడీషియల్ ఎంక్వైరీ అవుతుంది. ఒక మహిళ చనిపోయినప్పుడు ఒక ధర నిర్ణయిస్తున్నారు. మానభంగానికి ఒక ధర నిర్ణయిస్తున్నారు. ఒక మహిళ స్తనంనుంచి పాలు పిండితే ఒక ధర నిర్ణయిస్తారు. ఇది ప్రభుత్వానికి అవమానకరం కాదా అని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ధరలు నిర్ణయం చేసేముందు జుడీషియల్ ఎంక్వైరీ వేయండి. పోలీసు వాళ్లలో కూడా పరివర్తన ఏ విధంగా ఉండాలి? ఇటువంటి కేసులు ట్రాకిల్ చేయాల్సినటువంటి వాటి విషయంలో సూచనలు కూడా మీకు వస్తాయి. కాబట్టి ప్రభుత్వం

జుడిషియల్ ఎంక్వైరీకి ఒప్పుకోవాలి. తోటి సభ్యులకు కూడ మనవిచేస్తున్నాను. హోం మంత్రిగారు జవాబు ఇస్తారు కాబట్టి తమ తమ స్థానాలలో వచ్చి కూర్చోండి అని నేను కోరుతున్నాను. హోం మంత్రిగారు ఏమీ జవాబు ఇవ్వకపోతే మేము అందరం కలసి కట్టుగా ఖచ్చితంగా ప్రభుత్వం మీద, ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురాక తప్పదు. ఈ సభ ఒక్క క్షణం కూడా ముందుకు కొనసాగాల్సిన అవసరం లేదు. నేను హోం మంత్రిగారికి, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరుగుతున్నటువంటి సంఘటనలు హోం మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. యువ మంత్రి తథా పోలీసు అన్నట్టు ఎక్కువగా మహిళల మీద, బలహీనవర్గాల మీద జరిగినటువంటి సంఘటన, దాని తీవ్రతను బట్టి యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వానికి నష్టం ఏమి ఉంది? మహిళలను అవమానం చేసే విధంగా గతంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. అక్కడ పార్వతి, ఇక్కడ భారతి, మరొక పార్వతి మరొక మహిళ, మహిళలకు అన్యాయం జరుగుతూ వుంటే ఈ ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోలేక పోతున్నది? వారికి లిస్టు వచ్చిందో రాలేదో కాని నాకు తెలియదు. ఈ సంవత్సరం జరిగిన సంఘటనలు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అపేలు చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, 602 మంది హత్య కావింపబడ్డారు. 1260 మంది మీద అత్యాచారాలు చేయబడ్డాయి. ఇంతవరకు ప్రభుత్వం దోషులను శిక్షించ లేదు. ఇటీవల జరిగినటువంటి గిరిజన మహిళను అవమానం చేసిన సంఘటన మీద నిన్న సభలో అందరం కూడా అడగడం జరిగింది. మీరు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దాని మీద చర్చకు ఫ్లోర్ లీడర్స్ అందరికి అవకాశం ఇవ్వకుండా నిరంకుశంగా, ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా వాళ్ళు దించివేసి అధికారంలోకి వచ్చారో ఈ రోజు శాసనసభలో గొంతునొక్కడం, జరిగిన అవకతవకలు అన్యాయాలను చెపితే సభ్యులను సస్పెండు చేసి ఆదుకోంటామంటే ప్రజలు క్షమించరని సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఇప్పుడు జుడీషియల్ ఎంక్వైరీ వేయడానికి ప్రభుత్వానికి నష్టం ఏమిటి? జరుగుతున్నటువంటి దారుణమైన సంఘటనలు అన్నీ కూడా పోలీసులదే ఎక్కువగా ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటున్నది. దానికి బాధ్యత తీసుకోవలసిన అవసరం హోం మంత్రిగారికి లేదా? అందులో మహిళల మీద జరుగుతున్నటువంటి విషయం మీద వాళ్ళు స్పందించవలసిన అవసరం ఉన్నది. వెంటనే సస్పెన్షన్ రిటీక్ చేయమని చెప్పి కోరుతున్నాను.

1·40 మ· శ్రీ పి· అశోక గజపతిరాజు:– ఈరోజు కొంచెం వివిత్రమైన ప్రవర్తన మాకు ఇక్కడ కనిపించింది· మొదట 304 తీసుకున్నారు· షెడ్యూల్‌లో 304 కు కేటాయించిన టైమ్ కంటే ఎక్కువ టైమ్ ఇప్పుడు కేటాయించారు, ఖర్చు కూడా అయినది· గౌరవ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు హోం శాఖ మంత్రి రిప్లై ఇచ్చారు· రెడ్యానాయక్ తమరి పిలుపు మేరకు లేచి 9 రోజులు అయినప్పటికీ కరవు గురించి చర్చించలేదు, కరవు కరవైంది అన్నారు· ఆయన ప్రారంభించగానే ముగ్గురు శాసనసభ్యులు తమ పోడియం ఎక్కిపోయి స్పీకర్‌గారి పైన దాడి చేశారు· ఇది నిజమైన ప్రజాస్వామ్యమా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– దాడి ఏమిటి సార్?

శ్రీ ఎమ్· నర్సింహులు (ఆలేరు):– మేము దాడి చేయలేదు, ఇది అన్యాయం సర్·

(స్పీకర్ పోడియం వద్ద కూర్చున్న శ్రీ ఎమ్· నర్సింహులు, శ్రీ వై· కిష్టారెడ్డి, శ్రీ పి· పురుషోత్తమరావులు స్పీకర్‌పై తాము దాడిచేయలేదంటూ వెలోకి వచ్చి శ్రీ పి· అశోక గజపతిరాజు వ్యాఖ్యలకు తమ నిరసనను వ్యక్తంచేశారు)

(కొద్ది సమయం తరువాత శ్రీ ఎం· నర్సింహులు, శ్రీ వై· కిష్టారెడ్డి, శ్రీ పి· పురుషోత్తమరావులు మరల స్పీకర్ పోడియం వద్ద దైఠాయించారు)

శ్రీ పి· అశోక గజపతిరాజు:– నేను రీజల్యూషన్‌ను మూవ్ చేశాను· ప్రభుత్వం తరపున నేనే సస్పెండ్ ప్రతిపాదనను పెట్టాను· నేను శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగా ఆ ప్రతిపాదన పెట్టానుగాని, అశోక గజపతిరాజుగా గాని లేక ఒక వ్యక్తిగా గాని కాదు·

Sri Ch. Vidyasagar Rao:- At the same time, you are a citizen and you are also a human being.

Sri P. Ashok Gajapathi Raju:- I am proud to be an Indian Citizen. I am also a human being. ఈ సభను ఇట్లా నడుపుతున్నందుకు బయట జనమందరూ ఛీ ఛీ అని మా ముఖంపైన ఉమ్ముతున్నారు· కరవును తొమ్మిది రోజులనుండి చర్చించలేకపోయాము, ఇది శాసనసభా? నేను శాసనసభా వ్యవహారాల శాఖ [illegible] తలదించుకుంటున్నాను· ఈరోజు జరిగిన ఇంకో బాధాకరమైన విషయం ఏమంటే గౌరవంగా సస్పెన్షన్ తీర్మానం అయిన తరువాత సస్పెండ్ అయినవారు ఎ· ఎనుండి వెతీడ్రా అవ్వమంటే అవ్వాలి· వేను మార్షల్స్‌ను సమన్ చేయను, మీరు మార్షల్స్‌ను సమన్ చేయాలి·

(అంతరాయం)

ఏదో మీరు యు.పి. అసెంబ్లీని నడుపుతున్నారు. దీనిని కూడా మీరు యు.పి. అసెంబ్లీగా తయారు చేయాలంటే కుదరదు. As a citizen of democratic country, I feel extremely pained. They have demanded for judicial enquiry. I do not go into the merits and demerits of it. The Minister for Home will look into it and answer for it. But we are sitting in the Assembly? Are we living in a civilised society?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పోలీసుల మీద కేసులు బుక్ అయితే వారు జైళ్లలో ఉన్నారు. ఎవరు జంటిల్‌మెన్? నాగరిక సమాజమంటే ఏమిటో మంత్రిగారు చెప్పాలి. నాగరికులైన పోలీసులు జైళ్లలో ఉన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఫ్లోర్ లీడర్స్‌తో సహా అందరు సభ్యులు సస్పెన్షన్ రివోక్ చేయమని అప్పీల్ చేశారు. కనుక మీరు దయచేసి సస్పెన్షన్ రివోక్ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- The House is not in order. The only thing, I can pray to you is to ask those gentlemen to withdraw from the podium. If they are not gentlemen then I have nothing to add.

(Interruptions)

People are watching, they will judge you, me and every body for want we are. వారు స్పీకర్‌గారి పోడియం ఎక్కితే ఎట్లా? హౌస్‌ను డెమొక్రటిక్‌గా నడపాలి. ఈ హౌస్‌ను ఎలా నడపాలి అయా పార్టీల ఫ్లోర్ లీడర్స్ చెబితే ఆ ప్రకారం డెమొక్రటిక్‌గా నడుపుదాము. హౌస్‌ను నడపటానికి మేము సిద్ధము, అయితే ముందు వారిని సలహాలు అడుగుదాము, అప్పుడే వేను ఒక నిర్ణయానికి వస్తాను, లేదంటే ఇదంతా ఒక తమాషా, నవ్వులాట క్రింద తయారవుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు, శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు రెండు రోజులవుతున్నా కరవు మీద డిస్కషన్ జరగనీయటంలేదంటూ మాపైన, ప్రతిపక్షాలపైన అభాండాలు వేస్తున్నారు. క్వశ్చన్ అవర్ లేక జీరో అవర్ రికార్డులు తీసి మాస్తే మీకే అర్థమౌతుంది, మేము తెచ్చిన సమస్యలన్నీ ప్రజా సమస్యలు, మేము చేసేది పబ్లిసిటీ కావాలని కాదు. మీరేమీ చేసినా టి.వి. ఉంది, ప్రజలు అందరూ చూస్తున్నారు. దాని రిజల్ట్స్ ఏవో కొద్ది రోజులలో రాబోతున్నాయి. ముఖ్యంగా అశోక గజపతిరాజుగారికి సలహా ఏమంటే మీరు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారు, మీరు

సరిగ్గా ప్రవర్తించినట్లయితే హౌస్ బాగా నడుస్తుంది· మీరు శాసనసభా వివాదాల శాఖా మంత్రిగా ప్రవర్తిస్తున్నారు కాబట్టి ఇంత వివాదం జరుగుతోందని మనవిచేస్తున్నాను, మీరు బాధపడవచ్చు· ఇప్పుడు రెండు కేసులు ఉన్నాయి· ఒకదాంట్లో గిరిజన మంత్రిగారికి అవమానం జరిగింది· రెండోది పోలవరం మండలం మునుపోగుల గ్రామంలో పార్వతి అనే అమ్మాయిని పోలీసులు ష్టెరింగ్ ద్వారా చంపివేశారు, దీనిని ప్రభుత్వం కూడా ఒప్పుకోవటం జరిగింది· పోలీసులపై కేసులు కూడా పెట్టారు· కావున మంత్రులు ఇస్యూను సరైన విధంగా అర్థంచెసుకొని సరైన సమాధానం ఇస్తే బాగుంటుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కార్యక్రమాలు ఏ విధంగా నడపాలో చెప్పండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మేము అడిగిన ప్రశ్నలకు మంత్రులు సరైన జవాబులు ఇవ్వాలి· ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించినట్లయితే ప్రజాసమస్యలను ప్రతిబింబించవచ్చును· దానిని సక్రమంగా అర్థం చేసుకొని ప్రభుత్వం న్యాయమైన నిర్ణయాలు తేసుకుంటే హౌస్‌ను స్మూత్‌గా నడపించవచ్చును·

శ్రీ సివెచ్· వితల్‌రెడ్డి:– సస్పెన్షన్ రివోక్ చేయమని అప్పీలు చేస్తున్నాను· సభా కార్యక్రమాల గురించి మా అభిప్రాయం పూర్వమే చెప్పాము· ఎవర్నైనా పోడియం వద్దకు పోవలసిన అవసరం లేదు, తమ డిమాండ్ ఇక్కడనుండే తెలియచేయవచ్చు· మా పార్టీ వారందరం అదే అనుసరిస్తున్నాము· రెచ్చగొట్టే విధానం అవసరం లేదు· ఇక్కడ సమస్య ఏమంటె గిరిజన స్త్రీ మీద అత్యాచారం జరిగింది, పోలీసువారు చేశారు· దీనిని రెచ్చగొట్టే విధంగా చేయకూడదు, అందరూ ఈ ఇస్యూను చర్చించారు· ప్రత్యేకించి హోంమంత్రిగారిని కోరేది ఏమంటే జుడిషియల్ ఎంక్వయిరీ కొరకు ఆర్డర్ వేయమంటున్నాము, ఎందుకంటే పోలీసు వాళ్ళు గిరిజన స్త్రీపై అత్యాచారం చెశారు, కాబట్టి దీనిని విచారించాలి· ఇది అడిగినందుకు మీరు ఈ విధంగా చేయడం (సస్పెండ్ చేయడం) మంచిది కాదు· వారు పోడియం మీదకు పోనే లేదు, ఇక్కడే నిలబడ్డారు, ఇక్కడే మధ్యలో నిలబడ్డారు, దానిపైన మంత్రిగారు తొందరపడి సస్పెన్షన్ మూవ్ చెశారు·

1·50 మ· | శ్రీ పి· రామయ్య:– గౌరవ మంత్రిగారు సభా ఎలా నడపాలని మమ్మల్ని సలహా అడుగుతున్నారు· ప్రొసీడింగ్స్ ఉన్నాయి· వాటిని చూస్తే తెలుస్తుంది· మేము ఎప్పుడు కూడా స్పీకర్‌గారి పోడియం దగ్గరకు వెళ్లకూడదనే అభిప్రాయంతో ఉన్నాము· ఇది చాలా సున్నితమైన సమస్య· అందరూ ఆలోచించవలసిన సమస్య· గిరిజన మహిళల మీద పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషంగా కనపడుతున్నది· సక్రమంగా విచారణ జరగలేదు· ప్రభుత్వం దీనిని ఆలోచించవలసిన అవసరమున్నది· గిరిజన మహిళలపైన జరిగిన దారుణంపై అందరం ఆవేదన వెందవలసిన అవసరముంది· ఈ విషయమై న్యాయ విచారణ జరిపిస్తే నిజానిజాలు బయటకి [illegible] విధంగా చేయడం వల్ల గిరిజనులలో

నమ్మకం ఏర్పడే అవకాశముంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు వెనకకు పోతుందో తెలియడం లేదు. ఈ విషయంలో న్యాయ విచారణకు ఆదేశించాలని హోం మినిస్టర్‌గారికి విజ్ఞప్తి చేస్తూ ఇటువంటి పరిస్థితులలో సభను ప్రశాంత వాతావరణంలో నడపడానికి దోహద పడాలని కోరుతున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, గౌరవ అశోక గజపతిరాజుగారు సలహాలు అడిగారు. మేమిచ్చే సలహాలు స్వీకరిస్తే అభ్యంతరం లేదు. కాని వారు బాధపడ్డట్లుగా సభలో అన్‌సివిల్డ్ ఇన్సిడెంట్ ఏదీ జరగలేదు. అలా నేను అనుకోవడం లేదు. అప్రజాస్వామిక, అనాగరిక చర్యలు ఎవరూ చేయలేదు. దీనిని చూసి తలవంచుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు చెప్పారు We are going to give suggestions to him. తలవంచుకోవలసిన పరిస్థితి ఏమీ లేదు. వివిధ రాష్ట్ర శాసనసభలలో చూస్తున్నాము. కాని ఇప్పుడు ప్రభుత్వం తలవంచుకోవలసిన పరిస్థితి కలిగింది. పోలీసులు చాలా దారుణంగా ప్రవర్తించారు. ఇదీ అన్‌సివిల్డ్. పోలీసుల ఈ అనాగరిక చర్యలకు సస్పెన్షన్ చేస్తామని కాకుండా హోం మినిస్టర్‌గారు స్పందించాలి. దీనిమీద రిక్వెర్డ్ జడ్జి కాని, సిట్టింగ్ జడ్జి చేత కాని జుడీషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఏమిటిది? లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు సస్పెన్షన్ మోషన్ మూవ్ చేశారు. వారిని సస్పెండ్ చేసిన తరువాత తమరు మార్షల్స్‌ను పిలిచారు. ఇందులో తప్పేమిటి? ఒక గౌరవ ఫ్లోర్ లీడర్ తాము లేకుండా సభ జరగదని చెబుతున్నారు. అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్. ఒక వ్యక్తి లేకుండా సభ నడవలేని నీస్సహాయ స్థితిలో వున్నామా? తమరు పై నుండి సభను నడిపించాలి. క్రింద నుండి నడిపిస్తున్నారు. మా అందరి ఎమేజ్‌ను సభ ఇమేజ్‌ను కాపాడవలసిన అవసరముంది.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు. I am not going into those issues. The matters under rule 304 is one angle and running of this House is another angle. ఎవర్నైనా స్పీకర్ పోడియం దగ్గరకు పోతే, ఏద్నైనా చాడి చేయాలనుకుంటే that is not acceptable democratic norms. మీ పార్టీలు ఎక్కడ అధికారంలో ఉన్నాయో అక్కడ అడగండి. I have no objection in revoking suspension but I will have to resort to it if they do it again. ఒక ప్రతినిధిగా 19 సంవత్సరాలు పని చేసే అవకాశం నాకు కలిగింది. ఈ 19 సంవత్సరాలలో నేను ఎక్కడా చూడలేదు. స్పీకర్‌గారు మార్షల్స్‌ను రప్పించినప్పుడు ఆ మార్షల్స్‌ను ఫిజికల్‌గా ముట్టుకోవడం చాలా విపిత్రంగా ఉంది. కొత్త కొత్త విషయాలు, విచిత్రమైన విషయాలు చూస్తున్నాము. ప్రజలు గౌరవ సభ్యులపైన దుర్మతితోసే పరిస్థితులు వస్తున్నాయి. నేను ఒకటి స్పష్టం చేయదలచుకున్నాను. ఎవర్నైనా, ఎంత పెద్ద మనిషి అయినా స్పీకర్ పోడియం పైకి పోతే ఖచ్చితంగా

సస్పెండ్ చేస్తామని, నాకు అందులో మొహమాటం లేదని తెలియచేస్తున్నాను· దయచెసి ఆ పని చేయకండి·

రెండవది సస్పెన్షన్‌ను రివోక్ చేయమని అడిగారు· All people living in democracy will feel bad about it, Sir. దీనిని కూడా తమరు దయచేసి అంగీకరించాలి· ఈ విధంగా జరిగితే మన రాష్ట్రం కూడా ఉత్తరప్రదేశ్ అవుతుంది· అలా అయితే మనం చాలా బాధపడతాము· I do not mind revoking suspension on them, provided, they stick to their seats.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, under proviso to sub-rule (2) of Rule 300 of the Rules of Procedure, I beg to move:

"That the suspension of the following Members be revoked with immediate effect:

1. Sri P. Purushotham Rao
2. Sri Y. Kista Reddy
3. Sri M. Narasimhulu

Mr. Deputy Speaker:- Motion moved. Now, the question is:

"That the suspension of the following Members be revoked with immediate effect:

1. Sri P. Purushotham Rao
2. Sri Y. Kista Reddy
3. Sri M. Narasimhulu

(Pause)

The motion was adopted and the suspension on the above Members was revoked.

(Then Sri P. Purushotham Rao, Sri Y. Kista Reddy and Sri M. Narsimhulu resumed their seats)

(ఫ్లోర్ లీడర్లందరూ తమ స్థానాలనుండి లేచి హోం మినిస్టర్‌గారు న్యాయ విచారణకు ఆదేశించాలని పట్టుబట్టసాగారు)

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, ఇంతమంది ఫోర్జరీ లీడర్లు జుడీషియల్ ఎంక్వయిరీ చేయించమని అడుగుతూంటే హోం మినిస్టర్‌గారు ఏమీ చెప్పదేమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ఈ రెండు సంఘటనల్లో పోలీసు సిబ్బంది పొరపాటు ఉంది. వారి మీద కేసులు బుక్ చేసి, జుడీషియల్ కస్టడీకి పంపించారు. దానిని సి.బి.సి.ఐ.డి.కి. అప్పగించాము. వారి మీద శిక్ష పడేలా చూస్తాము. పోలీసులు పొరపాటు చేశారని ఒప్పుకుంటున్నాము. వారి మీద తప్పకుండా చర్య తీసుకుంటాము. ఇటువంటివి పునరావృతం కాకుండా చూస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పోలీసు వారి మీద మళ్ళీ పోలీసుల విచారణ ఎంత వరకు సమంజసం? రిటైర్డ్ జడ్జితో విచారణ చేయించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– జుడీషియల్ ఎంక్వయిరీ చేయించమనండి సార్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– జుడీషియల్ ఎంక్వయిరీ ద్వారా మాత్రమె న్యాయం జరుగుతుందని, సి.ఐ.డి. విచారణలో న్యాయం జరగదని మీరు అనుమానపడనక్కర లేదు. సి.బి.సి.ఐ.డి. ద్వారా కూడా న్యాయం జరుగుతుంది. ఈ నమ్మకాన్ని ప్రభుత్వం తరఫున మీకు కల్పిస్తున్నాను.

(అంతరాయం)

2.00 మ. శ్రీ పి. రామస్వామి:– యిందులో పోలీసోళ్ళ ఇన్వాల్వ్‌మెంట్ వుంది కాబట్టి సి.బి.సి.ఐ.డి. తో కాదు, జుడీషియల్ ఎంక్వైరీ వెయండి. మేము అడుగుతున్నాం, మంత్రిగారు స్పందించాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– పొరపాటు జరిగిందని చెబుతున్నాం కదా! తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, దయచేసి కరవు మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– జుడీషియల్ ఎంక్వైరీ వేయమని చెప్పండి సార్. మంత్రి నగేష్‌గారి నియోజకవర్గంలో జరిగింది, ఆయన్ను రియాక్ట్ అవ్వమని చెప్పండి.

శ్రీ పి. రామస్వామి:– జుడీషియల్ ఎంక్వైరీ వేస్తే ప్రభుత్వానికి ఏమయినా నష్టమా? ఏదయినా చెడ్డపేరు వస్తుందా గవర్నమెంట్‌కు. ఎందుకు ఒప్పుకోవడం లేదు సార్?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను ముందే చెప్పాను పొరపాటు జరిగిందని· యిక్కడ పోలీసులకు ఒక చట్టం, ప్రజలకు మరొక చట్టం లేదు· అందరికీ ఒకే చట్టం· ఎఫ్·ఐ·ఆర్· ఫైల్ అయింది, కేసు కూడా బుక్ చేయడం జరిగింది· సి·బి·సి·ఐ·డి·చే విచారణ జరిపిస్తామని చెప్పాను కదా· ప్రభుత్వాన్ని నమ్మండి· జుడీషియల్ ఎంక్వైరీ అవసరం లేదు· సి·బి·సి·ఐ·డి· ద్వారా ఎంక్వైరీ చేయించి న్యాయం జరిపిస్తాం అని చెబుతున్నాను· దోషులకు శిక్ష పడేలా చేస్తామని చెబుతున్నాం కదా సార్· ·

(అంతరాయం)

శ్రీ పి· రామస్వామి:– జీల్లా జడ్జిచే ఎంక్వైరీ చేయించమనండి సార్·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– 10 రోజులలోపు రిట్టైర్డ్ జడ్జిచే ఎంక్వైరీ చేయించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పమనండి·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, జీల్లా జడ్జిచే విచారణ జరిపించమనండి·

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 4.00 p.m. today i.e. 27.11.1997.

(The House then adjourned at 2.02 p.m. to meet again at 4.00 p.m. on the same day)

(శాసనసభ తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు సమావేశమైనది· మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాపతి రూలింగ్

"వాయిదా తీర్మానముల అనుమతి గురించి"

Mr. Speaker:- I have to give one ruling. At the commencement of the sitting of the House on 26th November, 1997 the Chair while rejecting the adjournment motion started mentioning the gist of the motion relating to quashing of the G.O., pertaining to land in Road No. 3 of Banjara Hills, Sri P. Janardhan Reddy requested to read the entire text of the motion. I rejected his plea as it was not the convention to read the whole text of the motion when it was rejected. Whereupon Sri Gade Venkata Reddy while drawing my attention

to the second proviso to rule 67 of the Rules of Procedure wanted the ruling to be given on the issue. Incidentally Sri R. Chandrasekhar Reddy, Government Chief Whip also wanted a ruling on the point whether all the signitories to the motion are required to be present in the House when the same is taken up for consideration in the House.

No motion for adjournment of the House can be made without the consent of the Speaker. Even if the Speaker gives his consent it is no guarantee that the motion can be discussed in the House without the leave being obtained therefor supported by not less than 1/10 of the total membership of the Assembly. Under the rules there is no obligation for the Speaker to read out the whole text of the rejected motion. However, the second proviso to Rule 67 vests a discretion in the Speaker whether ot not to read the rejected notice of motion. No Member can fall upon this rule and compel the Speaker to read out the text of the entire motion, when consent was refused or held to be not in order. However, since the commencement of the Tenth Assembly I made it a point to announce the names of Members who tabled the adjournment motion together with a gist thereof at the beginning of the sitting to assuage the sentiments of the Members in focussing public issues. Under this process no Member has a right to demand the Speaker to read out the entire text of the motion. According to clause (iii) of rule 65 dealing with restrictions and the right to make adjournment motion it is specifically provided that the motion shall be restricted to a matter of recent occurrence. Demanding the resignation of the Chief Minister under any stretch of imagination relates to a matter of recent occurrence. Further, as per clause (viii) of the said rule no motion shall raise any question which under the Constitution or the rules can only be raised on a distinct motion by a notice given in writing to the Secretary. Therefore, the portion relating to demanding resignation of Chief Minister was withheld.

Coming to the point raised by Sri R. Chandrasekhar Reddy the making of a motion for adjournment of the business of the Assembly is subject to other provisions of the rules. According to rule 259 every notice requires by these rules shall be given in writing addressed to the Secretary and signed by the Member giving notice. Therefore, the Rules of Procedure does not envisage tabling of notices signed by more than one Member. If a notice is signed by more than one Member it shall be treated to have been given by the first signatory only and when such Member is available in the House there is no need for the rest to be present. In the instand case since there is nothing expected to be done by the Members tabling the motion when the Chair was reading the rejected motion, there is no need for all the signatories of the motion to be present in the House.

సభా కార్యక్రమము

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, డ్రాఫ్ సార్, డ్రాఫ్ చర్చకు తీసుకొండి.

Mr. Speaker:- In today's evening session I will exclusively take up the Government Bills. The discussion on drought will be taken up tomorrow, if possible, otherwise, I will take it up day after tomorrow.

శ్రీ కనుమూరి బాపిరాజు:- తమరు చెప్పింది అర్థం కాలేదు.

మిస్టర్ స్పీకర్:- రేపు తీసుకుంటాము, లేదా ఎల్లుండి తీసుకుంటాము. క్వశ్చన్ అవర్, జీరో అవర్ లేదు, ఏమీ లేదు. డ్రాఫ్ తీసుకుంటాము.

ప్రభుత్వ బిల్లులు

(1) 1997, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (రెండవ సవరణ) బిల్లు

Dr. K. Siva Prasada Rao:- Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayatiraj (Second Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

శ్రీ కనుమూరి బాపిరాజు:- అధ్యక్షా, అశోక గజపతిరాజుగారు ఇప్పుడు నవ్వుతూ వున్నారు. అలా కంటిన్యూగా ఉండమని నా కోరిక.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, రాజ్యాంగములో మొమ్మిదవ భాగం పంచాయతీలకు సంబంధించింది.

Mr. Speaker:- Just a minute.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, రాజ్యాంగంలో మొమ్మిదవ భాగము పంచాయతీలకు సంబంధించింది. 1992లో రాజ్యాంగములో 73, 74 సవరణల ద్వారా విస్తృతమైన మార్పులు చేయడం జరిగింది. దీనివల్ల స్థానిక సంస్థల్లో, పంచాయతీరాజ్ సంస్థల్లో స్వరూప స్వభావాలు, పని విధానంలో సమూలమైన మార్పులు వచ్చాయి. 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి 1994లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ యాక్ట్ ను తీసుకు రావడం జరిగింది. దానికనుగుణంగా 1995 మొదటి భాగంలో ఈ రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరపడం జరిగింది. అన్ని ప్రాంతాలలో ఎన్నికలు జరిగినప్పటికి, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రెండు జిల్లా పరిషత్‌లకు, 47 మండల పరిషత్తులకు, 47 జెడ్.పి.సి.లకు, 486 ఎమ్.పి.టి.సి.లకు 1208 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుప బడలేదు. కారణం ఏమిటంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఎం. 1 ప్రకారం ఈ ఆక్టు ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించదు కాబట్టి అక్కడ ఎన్నికలు జరపడానికి వీలులెదని కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల అక్కడ ఎన్నికలు జరపబడలేదు. హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ మీద సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్లడం జరిగింది. అక్కడ ఇంతవరకూ జడ్జిమెంట్ వెలువడలేదు. కాని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఎం. 4 (బి) ప్రకారం Parliament may ensure elections to scheduled areas by law. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆక్టు 40 ఆఫ్ 1996 ను తీసుకురావడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే విధంగా దానిని తీసుకురావడం జరిగింది. దాని తరువాత రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్-కమిటీని ఏర్పాటుచేయడం, ఆక్టు 40 ఆఫ్ 1996 గురించి చర్చించి మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అధికారాలు, హక్కులు ఇచ్చే విషయంలో కాని, అదే విధంగా ఆర్థిక పరిపుష్టిని చేకూర్చే విషయంలోగాని, ఎన్నికలు జరపబడని ప్రాంతాలలో ఎన్నికలు జరపడానికి ఈ మార్పులు ఉపయోగపడతాయని చెప్పే విధానంలో కేబినెట్ సబ్-కమిటీ సిఫారసులు చేయడం జరిగింది. కేబినెట్ సబ్-కమిటీ రికమండేషన్స్‌ను బట్టి ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈ బిల్లులో 9 సెక్షన్స్ ఉన్నాయి. బిల్లును గౌరవ సభ్యుల చర్చ, ఆమోదాలకోసం సభముందు ఉంచడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాలలోని సంస్థలకు అధికారాన్ని దాఖలుపరిచే విధంగా, అదే విధంగా ఇందులో ఎన్నికల విధానం నిర్వచించబడిందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

4.10 సా.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఈ బిల్లు అత్యంత ప్రాధాన్యత గల బిల్లు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని గ్రామ పంచాయతీలకు, మండల ప్రాదేశిక నియోజకవర్గాలకు

మండల ప్రజాపరిషత్‌లకు, జిల్లా ప్రజా పరిషత్‌లకు మూడు సంవత్సరాల్నైనా ఎన్నికలు జరపబడలేదు· 1994 లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్ట సవరణను ప్రశ్నిస్తూ కొంత మంది హైకోర్టుకు వెళ్లడం జరిగింది· 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి పంచాయతీ రాజ్ బిల్లును తీసుకువచ్చారు· అప్పుడు ఆ బిల్లులో ఏజెన్సీ ఏరియాలను కూడా చేర్చడం వల్ల, దానిని హైకోర్టు తప్పుపట్టడం వల్ల ఎన్నికలు జరిగిన చోట్ల రిజల్ట్‌ను డిక్లేర్ చేయ వద్దని, వేరే చోట్ల ఎన్నికలు జరపవద్దని ఆదేశించడంవల్ల ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని మంత్రిగారు చెప్పారు· ఈ కారణంగా మూడు సంవత్సరాలనుంచి అక్కడ స్థానిక సంస్థలలో ఎన్నికైనా ప్రజా ప్రతినిధులు లేకుండా పోవడం జరిగింది· దీనివల్ల అడ్మినిస్ట్రేషన్‌లో చాలా అవతవకలు జరిగే అవకాశం ఏర్పడింది· ఈ పరిస్థితులలో బిల్లును తేసుకు రావలసిన అవసరం ఏర్పడింది కాబట్టి మంత్రిగారు ఈ బిల్లును తెచ్చినట్టు కనపడుతోంది· ముఖ్యంగా అక్కడ ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సంబంధించి కౌంటింగ్ అయినా డిక్లేర్ చేయకుండా, అదే విధంగా మిగతా చోట్ల జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాలకు, ఎం·పి·టి·సి· లకు ఎన్నికలు జరగకుండా వున్నాయి· ఎన్నికలు జరిగిన చోట్ల ఈ చట్టం త్వరగా వస్తే రిజల్ట్‌ను డిక్లేర్ అయి ప్రజా ప్రతినిధులుగా తాము కార్యక్రమాలు చేసే అవకాశం వస్తుందని వారు ఎదురుచూస్తున్నారు· ఈ విషయంలో ప్రభుత్వం చాలా అలస్యం చేసింది, ఇదివరకే తొందరగా పర్‌స్యూ చేసి ఈ బిల్లును తేసుకురావలసి వుండింది· ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వేసి పర్‌స్యూ చేయకపోవడం వల్ల ఇంత ఆలస్యం అయిందని నేను భావిస్తున్నాను· సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ రిజల్ట్ రాలేదు, ఆక్ట్ 40 ఆఫ్ 1996ను తేవడం వల్ల ఈ బిల్లును తెచ్చారు· ఈ బిల్లు తేవడం వల్ల ప్రజా స్వామ్యయుతంగా గిరిజనులు ఎన్నికై స్థానిక సంస్థలలో వుండి ఆ ప్రాంత పరిపాలనను చేసుకొనే అవకాశం కలిగింది· అయితే ఇందులోని క్లాజ్ 242 – ఇ లో "మండల పరిషత్తులో ప్రాతినిధ్యము లేనట్టి అనుసూచిత జనజాతులకు చెందిన వ్యక్తులను ప్రభుత్వము నామనిర్దేశము చేయవచ్చును" అన్నారు· అదే విధంగా "అట్టి నామనిర్దేశము ఆ మండల పరిషత్తులో ఎన్నుకొనబడు మొత్తము సభ్యులలో పదవ వంతుకు మించరాదు" అన్నారు· అంటె పదవ వంతు సభ్యులను నామినేట్ చేస్తామంటున్నారు· ఎన్నికలు జరపకుండా ఇలా నామినేట్ చేయడం ప్రజాస్వామ్యానికి భంగం కలిగే అవకాశం వుంటుంది· వారిని ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది కాబట్టి అలా నామినేట్ చేయబడే వ్యక్తులు ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరించవలసి వుంటుంది· నామినేషన్ పద్ధతివల్ల ప్రజలలో బలం కలిగి ఎన్నిక కాగలిగే వ్యక్తులకు అన్యాయం జరిగే అవకాశం వుంది· ఎందువల్ల 'నామినేషన్' అనే పదం తీసివేసి 'ఎలక్టెడ్' అని చేరిస్తే బాగుంటుంది, ప్రజాస్వామ్యయుతంగా వుంటుందని మంత్రిగారికి తెలియచేస్తున్నాను· ప్రభుత్వం ఆమాదిరిగా మార్పు చేయాలి· ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరపాలన్నప్పుడు ఎన్నికలే జరపాలి· నామినేషన్ అనేది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు, దానివల్ల ప్రజలలో బలం వున్నవారికి అవకాశం లేకుండా పోతుంది· అందువల్ల మండల ప్రజాపరిషత్‌కు సంబంధించిగానీ, జిల్లా ప్రజా పరిషత్‌కు సంబంధించిగానీ నామినేషన్ అనేది లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను· అదే విధంగా 242–జి లో "అనుసూచిత ప్రాంతములలో చిన్నతరహా నీటి నికాయముల ప్రణాళిక మరియు నిర్వహణలను

విహితపరచబడునట్టి రీతిలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు లేక సందర్భాను సారము జిల్లా పరిషత్తులకు అప్పగించవలెను" అన్నారు. అందుకు కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందా లేక గ్రామ పంచాయతీ వారు సమకూర్చుకోవలసి వుంటుందా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అస్తలు ఏజెన్సీ ఏరియాలలో ఇళ్ల పన్ను కట్టాలంటేనే కష్టం, అక్కడ బీద ట్రయిబల్స్ వుంటారు. అందువల్ల రెండు, మూడు రూపాయలకు మించి పన్ను విధించడానికి అవకాశం ఉండదు. పంచాయతీలకు వేరే ఆదాయం వుండదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వమే అందుకు కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే అందించే విధంగా సవరణ చేయాలి. అదే విధంగా 242-పెచ్ (1) లో అనుసూచిత ప్రాంతములలోని చిన్నతరహా ఖనిజములకొరకు ఖనిజాన్వేషణ లైసెన్సు లేక గని త్రవ్వకపు లీజును మంజూరు చేయుటకు ముందు విహితపరచబడునట్టి రీతిలో చేయబడిన గ్రామపంచాయతీ సిఫారసులను పరిశీలనలోనికి తీసుకొనవలెను" అన్నారు. బాగానే ఉంది. కాని గ్యాన్టెట్స్ మీదగానీ, ఖనిజాలమీద గానీ కొంతవరకైనా పన్ను వేసే అధికారంగానీ, రుసుము వసూలుచేసే అధికారం గానీ గ్రామ పంచాయతీలకు ఇస్తే దానివల్ల పంచాయతీల ఆదాయం కొంత పెరిగే అవకాశం ఉంటుంది. అక్కడ వుండే వారంతా గిరిజనులు కాబట్టి అలాంటి అవకాశం ఇచ్చే అంశాన్ని ఈ బిల్లులో చేరిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అట్లాగే 242-సి లో "అనుసూచిత ప్రాంతములలోని భూమి అన్యాక్రాంతమును నివారించుట మరియు అనుసూచిత జనజాతి యొక్క ఏదేని భూమి శాసన విరుద్ధముగా అన్యాక్రాంతము చేయబడినయెడల దానిని తిరిగి అప్పగించుట" అన్నారు. అన్యాక్రాంతమైన భూమిని తిరిగి అప్పగించుట అనే బదులు "ఎవరైనా భూములు కొనుగోలు చేసినా, మార్పిడి చేసిన గ్రామ పంచాయతీ ముందు అనుమతితో చేయాలని లేక రిజిస్టర్ చేసుకొంటేనే చెల్లుబాటు అవుతుంది" అని చట్టానికి సవరణ చేస్తే బాగుంటుంది. దీనివల్ల భూమి అన్యాక్రాంతం కాకుండా అరికట్టే అవకాశం వుంటుంది. దీనిని కూడా ప్రభుత్వం పరిశీలించాలని మనవిచేస్తూ ఈ బిల్లును వెంటనే అమలులోకి తెచ్చి ఆ ప్రాంతాలలోని ప్రజలు వెంటనే లోకల్ బాడీస్‌లోకి వచ్చే విధంగా ఎన్నికలు జరిపించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన స్పీకర్‌గారిని ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, అనేక కారణాల వల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఎన్నికలు జరిగి కూడా ఫలితాలు ప్రకటించకుండా వున్న సందర్భంలో, ఎన్నికలు జరగవలసిన చోట్ల ఎన్నికలు జరగకుండా వున్న పరిస్థితులలో గతంలో చెప్పిన ప్రకారం ఎన్నికలు జరిపిస్తామని ఇటీవలే మంత్రిగారు వాగ్దానం చేశారు కాబట్టి ఆ ప్రకారం ఈ బిల్లును తెచ్చారు. దీనిని మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాం. కాని ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుచేయాలి. సుప్రీం కోర్టు ప్రకటింపబడకుండా పెండింగులో ఉంది, ఆ తీర్పు ప్రభావం దీనిమీద పడకుండా కావలసిన చర్యలన్నీ తీసుకోవలసిన అవసరం వుంది. ఎన్నికలు జరిగినా రిజల్ట్స్ ప్రకటించకుండా వున్నారు. అయితే ఆ తీర్పు ప్రకటించిన తరువాత వారి

పదవీ కాలం 5 సంవత్సరాలపాటు వుండాలా లేక ఎన్నికలు జరిగినప్పటినుంచి వుండాలా అనేది ఆలోచించాలి· అదే విధంగా అసలు ఎప్పుడు ఎన్నికలు జరిపినా ఒకెసారి సమానంగా నిర్వహించే పరిస్థితి వుండాలి, తేడాలు రాని విధంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది· ఇకపోతే ఇందులో నామినేషన్ పద్ధతి అన్నారు, నామినేషన్ అనేది వుండకూడదు· ఎన్నికలు జరపడం సముచితం అని ఈ సందర్భంగా నా అభిప్రాయంగా, మా పార్టీ అభిప్రాయంగా వ్యక్తం చేస్తున్నాను· ఇకపోతే ఏజెన్సీ ప్రాంతాలు చాలా వెనకబడి వున్నాయి కాబట్టి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీలకు సంపూర్ణమైన అధికారాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను· అదే విధంగా వెనుకబడి వున్న అలాంటి ప్రాంతాలను త్వరితంగా అభివృద్ధి చేయడానికి కావలసిన పరిపుష్టానికి ఇచ్చే పద్ధతులలో వాటికి కావలసిన ఆదాయ వనరులు, అదే విధంగా ఇతర వనరులు అధికంగా సమకూరేట్టు ఆలోచించవలసిన అవసరం వుందని అభిప్రాయపడుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లు రావలసిన అవసరం ఉంది, దీనిని నేను బలపరుస్తున్నాను· కాని అదే సందర్భంలో రేపు హైదరాబాద్ సుప్రీం కోర్టు తీర్పు దీనికి అన్వయించవలసివస్తే అప్పుడు ఏం చేస్తారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది· మనం ఎన్నికల్ని ప్రకటిద్దామా లేక సుప్రీం కోర్టు తీర్పు వచ్చెవరకు ఆగుదామా అనేది మంత్రిగారు చెప్పాలి· ఇకపోతే నామినేషన్ పద్ధతి గురించి ఇందులో చెప్పారు, అది మంచిదే· ఎందుకంటే గిరిజనులలో అనేక గ్రూపులు ఉన్నాయి, కోయ, చెంచు, గోండు అని అనేక కులాలవారు వున్నారు కాబట్టి ఒకచోట ఒకరు ఎన్నిక కావచ్చు, మరొకరు ఎన్నిక కాక పోవచ్చు, అలాంటి పరిస్థితులలో వారి ప్రాతినిధ్యంకొరకు నామినేషన్ పద్ధతి పెట్టారు కాబట్టి అలా వుండడం తప్పు కాదు· ఇక అప్పుల మీద నియంత్రణ అన్నారు, వారికి వుండే అప్పులు ఏమిటి? అసలు అప్పులు ఇచ్చే దానిమీద వీరి నియంత్రణ ఎట్లా వుంటుందో అర్థం కావడం లేదు· అప్పు ఇచ్చేది బ్యాంకులు లేదా ఏదైనా ఆర్థిక సహాయం సంస్థలు· అలాంటప్పుడు వారి మీద వీరికి ఎలా నియంత్రణ వుంటుందో మంత్రిగారు వివరించాలి· మిగతావన్నీ బాగానే ఉన్నాయి· ఏమైనా నా మనవి ఒక్కటే· అదేమిటంటే అనుసూచిత జాతులు గానీ లేక ఏ వర్గాల ప్రజలు వున్నప్పటికీ పంచాయతీ బోర్డు అనేది గ్రామ రాజ్యంగా వుండాలి· పంచాయతీలకు వుండవలసిన అధికారాలు వాటికి తప్పనిసరిగా వుండాలి· గ్రామ స్థాయిలో ప్రభుత్వం చేసే ప్రతి ఖర్చు దానిద్వారానే చేయాలి· ఎందుకంటే వారి అవసరాలేమిటో వారికే తెలుస్తుంది కాని వేరే వారికి తెలుస్తుంది అనుకోవడం కరెక్ట్ కాదు· అక్కడి అవసరాలేమిటో గ్రామ సభలో చర్చించడం మంచిది· ఎందుకంటే అక్కడ చర్చిస్తే జనం అందరి ఆమోదం లభిస్తుంది· పూర్వం పెద్దలు గ్రామ రాజ్యం వుండాలనే ఉద్దేశంతోనే గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేశారు కాబట్టి మనం దానిని సజీవంగా ఉండేలా చూడాలి, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరపాలి· అదే సమయంలో వారియొక్క అధికారాలలో ప్రభుత్వం ఏవిధమైన జోక్యం చేసుకోకూడదు· వారు తప్పు చేసినప్పుడు శిక్షించే అధికారం మీకు ఉంది· అయితే ఇక్కడినుంచి వారిని శిక్షించకుండా జిల్లా స్థాయిలో ఇద్దరు, ముగ్గురు అధికారులతో ఒక సబ్–కమిటీని తప్పుచేస్తే విచారణ చేసి విచారణ చేసి సరిపోసే

విధంగా వుండాలి. ఎందుకంటే అనుసూచిత జాతులు వున్నప్పుడు వట్టం తెలిసో, తెలియకో తప్పు చేసే అవకాశం వుంటుంది కాబట్టి ఒకటి, రెండుసార్లు తప్పుచేసినా సవరించుకొనే అవకాశం వారికి ఇచ్చే విధంగా వుంటే ఉపయోగం. అంతేకాక వారిని ఆర్థికంగా కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఐ.టి.డి.ఎ. ఖర్చుపెట్టే డబ్బు కూడా వారిద్వారా పెడితే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. అలా చేస్తే సత్ఫలితాలు రావడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని సూచిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ... మాకు అవకాశం ఇవ్వండి ...

శ్రీ టి. భద్రయ్య:– అధ్యక్షా, ...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– భద్రయ్యా, భద్రంగా వుండు, చాలా భద్రంగా వుంటే మంచిది, భవిష్యత్తు బాగా వుంటుంది.

(నవ్వులు)

అధ్యక్షా, భారత రాజ్యాంగానికి జరిగిన సవరణను అనుసరించి ఎన్నికల నిర్వహణకు మనం చట్టాన్ని తెచ్చాం. అయితే మనం చట్టాన్ని తెచ్చినప్పుడు షెడ్యూల్ ప్రాంతాలవారు కొందరు దానిని అపుచేయడానికి కారణం ఏమిటనేది ఇక ముందు కూడా మనం చూసుకోవలసిన అవసరం ఉంది. 242–డిలో ప్రతి గ్రామపంచాయతీ మరియు మండల పరిషత్తులలోని అనుసూచిత ప్రాంతములలోని ఆ స్థానముల ప్రత్యేకపు గ్రామ పంచాయతీ లేక సందర్భాను సారము మండల పరిషత్తులోని జనాభా యొక్క దామాషా ననుసరించి వుండవలెను. అయితే అనుసూచిత జన జాతుల కొరకు వేయి స్థానముల ప్రత్యేకింపు మొత్తము స్థానముల సంఖ్యలో తక్కువ వుండరాదు అన్నారు. ఇలాంటి నిబంధనలను సక్రమంగా అనుసరిస్తే ఎవరూ కోర్టుకు పోరన్న నమ్మకం ఉంటుంది. అయితే అక్కడి జనాభా దామాషా ప్రకారం లేకపోవడం వల్ల కోర్టుకు పోతున్నట్టు కనిపిస్తున్నది. అందువల్ల ఇలాంటి తప్పులు జరగకుండా 1991 సెన్సెస్‌ను అనుసరించి వేస్తామంటే బాగుండేది. ఆ రకంగా వేయవచ్చు. వారు హక్కులు కోల్పోతున్నారన్న భావంతో కోర్టుకు వెళ్లడం జరుగుతోంది. ఏది ఏమైనా ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం, మనకు నివేదికను ఇవ్వడం జరిగింది. ఇక అసలు ఈ సంస్థలు ప్రజాస్వామ్యయుతంగా వుండాలంటే నామినేషన్ పద్ధతి మంచిది కాదని నేను భావిస్తున్నాను. ఈ బిల్లును గతంలోనే తేవలసి వుండింది. షెడ్యూల్ ఏరియాలో ఎన్నికలు జరపాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేకపోవడం వల్లే ఈ బిల్లును తేవడంలో జాప్యం జరిగిందని మా పార్టీ భావిస్తున్నది. ఈ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు, కాని ఇందులో నామినేషన్ పద్ధతి ఏదైతే పెట్టారో దానిని మాత్రం మేము వ్యతిరేకిస్తున్నాం. వెంటనే చట్టాన్ని చేసి ఎన్నికలు జరిపించాలి. ఇక సుప్రీం కోర్టులో పెండింగులో వున్న కేసు విషయంలో ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌తో సంప్రదించి త్వరలో తీర్పు వచ్చేటు చూడాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

4·30 సా· | శ్రీ కె· అప్పల సూర్యనారాయణ:– అధ్యక్షా, 73, 74 అమెండ్‌మెంట్ తీసుకు వచ్చి, లోకల్ బాడీస్‌ను స్ట్రెంగ్థెన్ చేయ్యాలని అనుకున్నాము· కాన్‌స్టిట్యూషనల్ ఎంటిటీ రావడం జరిగింది· 73వ సవరణలో షెడ్యూల్ ఏరియాలను పార్లమెంట్ చేసిన ఎన్‌యాక్ట్‌మెంట్‌లో అక్కడ కవర్ చెయ్యకపోవడం వల్ల మనం ఎన్‌యాక్ట్‌మెంట్‌లో పెట్టుకున్నప్పటికీ, హ్యాకోర్టులో, అప్పీలులో కూడా దెబ్బతిన్నాము· ఇప్పుడు ఇది సుప్రీం కోర్టులో ఉంది· నేను చాలా వరకూ జీ·వోలు ఎన్‌యాక్ట్‌మెంట్స్ చూస్తున్నాను· ప్యూరోక్రసీని కోరుతున్నాను· ఏదయినా ఒక ఎన్‌యాక్ట్‌మెంట్ చేసేటప్పుడు, దానికి జ్యూరిస్‌డిక్షన్ ఉందా, లేదా అన్నది చూడవలసిన అవసరం ఉంది· కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ పార్లమెంట్‌లో తెచ్చేటప్పుడు విత్ ఇన్ ది పర్వ్యూ ఉందా లేదా అనేది చూడ వలసిన అసవరం ఉంది· అదే విధంగా మన గవర్నమెంట్ జీ·వో·లు ఇష్యూ చేస్తుంది అవి కూడా విత్ ఇన్ ది అర్బన్ ఆఫ్ ఎన్‌యాక్ట్‌మెంట్ కాకుండా జీ·వో·లు ఇష్యూలు చెయ్యడం వల్ల స్ట్రిక్ అవుతున్నాయి· ప్రత్యేకంగా శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది· చాలా సంతోషం· డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ ఇచ్చాము· ఈ షెడ్యూల్ ఏరియాస్‌లో ట్రయిబల్స్‌కి సంబంధించిన అనేక రకాల సదుపాయాలు చేసుకోలేకపోయాము· ఈ రోజున పార్లమెంట్‌లో సూమోటోగా ఈ అమెండ్‌మెంట్ తెచ్చి, ప్రెసిడెన్షియల్ కన్‌సెంట్ తీసుకున్నారు, చాలా సంతోషం· వెనువెంటనే మంత్రిగారు క్యాబినెట్ సబ్‌కమిటీ వేసి, పార్లమెంట్‌లో జరిగిన అమెండ్‌మెంట్స్‌కు అనుగుణంగా రిపోర్టు తెప్పించడం, ఆ తరువాత ఈ యొక్క షెడ్యూల్ ఏరియాస్‌కు సంబంధించి అనేక రకాల హక్కులు ఇవ్వడం చాలా సంతోషం· సుప్రీం కోర్టులో ఇది పెండింగ్‌లో ఉంది· హ్యాకోర్టు స్ట్రిక్ చేసింది కనుక, అప్పీల్ చేస్తున్నాము కనుకమళ్ళీ అమెండ్‌మెంట్ చేస్తున్నాము కనుక, సుప్రీంకోర్టుకి వెళ్ళి ఫర్దర్‌గా కంటెస్ట్ చెయ్యవలసిన అవసరం లేదనే వర్యలు తీసుకోవచ్చేమో? ఎందుకంటే ఇది చాలా చక్కటి అమెండ్‌మెంట్? వారికి గల ట్రెడిషినల్ హక్కులు కాపాడడానికి, ఇది చాలా చక్కటి సవరణగా తీసుకువచ్చారు మన మంత్రిగారు· ముఖ్యంగా ల్యాండ్ ఎక్విడేషన్ గురించి అనేక సంవత్సరాలలో మా డీల్ల ప్లానింగ్ బోర్డులో డిస్కస్ చేశాము· సాధారణంగా ఈ ప్రాజెక్ట్స కోసం ట్రయిబల్స్ తాలూకు ల్యాండ్ తీసుకుంటున్నాము· ట్రయిబల్ మండలాలలో వాటి తాలూకు రెజల్యూషన్ తీసుకుని, వారి హక్కులను పరిరక్షిస్తూ, ఫర్దర్‌గా కావలసిన ఎన్‌యాక్ట్‌మెంట్స్, డెవలప్‌మెంట్ ఆఫ్ యాక్టివిటీస్, ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లా, రీహాబిలిటేషన్, హ్యాబిటేషన్ విషయంలో చాలా రకాల్నెన కంట్రోల్ సెస్ – వారికి కూడా డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ ఇస్తూ, ట్రయిబల్స్‌కు కూడా గౌరవం ఇవ్వడం చాలా సంతోష దాయకం· ల్యాండ్ ఎక్విడేషన్ విషయంలో మేము చాలాసార్లు రెయిడ్ చేశాము· డిస్కస్ చేశాము· ఇది చాలా మంచి చర్య అని మనవిచేస్తున్నాను· నామినేట్ అయిన వారు ఎక్స అఫిషియో క్రింద ఉంటారా, వారికి ఓటు హక్కు ఉంటుందా అవేది చెబితే మంచిది· దీనిని ఎవరూ అవోడ్ చేసే అవసరం లేదు· ట్రయిబల్స్‌కి ఉపయోగించే చక్కటి ఎన్‌యాక్ట్‌మెంట్, చక్కటి అమెండ్‌మెంట్ తెచ్చినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు,

శ్రీ కె· రాములు (ఇబ్రహింపట్నం):– అధ్యక్షా, పంచాయతీరాజ్ సవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ ప్రభుత్వానికి

ప్రజాస్వామ్యం మీద ఎంత నమ్మకం, ఎంత గౌరవం ఉందనేది దీని ద్వారా తెలుస్తోంది. గత మూడు సంవత్సరాల నుంచీ ఏజెన్సీ ప్రాంతాలలో గల గరిజనులకు స్థానిక సంస్థల ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో వారు పరిపాలన చేసుకోడానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఈ మూడు సంవత్సరాలలో ఎంతో మంది మధ్యవర్తులు, అధికారులు వారికి సక్రమంగా సహకరించకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడింది. ఈ సవరణ ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో గల బడుగు, బలహీనవర్గాలకు, ప్రజాస్వామ్యం మీద ఎంతో విశ్వాసం ఉన్న ఈ తరుణంలో ఈ బిల్లు ద్వారా చాలా కావలసిన అధికారాలు ఇచ్చారు. మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఎవరయితే ఎన్నికల ద్వారా ఎన్నిక అవలేకపోతున్నారో – ఆ రకమైన జాతుల వారిని నామినేట్ చేసే పద్ధతి ఈ బిల్లు ద్వారా పెట్టడం చాలా సౌకర్యంగా ఉంది. ఎందుకంటే వారు నిరక్షరాస్యులు. ఆర్థికంగా అభివృద్ధి లేని వారు, సమాజానికి దూరంగా గల వారు. ఇటువంటి వారిని నామినేట్ చెయ్యడం చాలా అవసరం. నామినేట్ చెయ్యడం బాగా ఉండదు అని రెడ్యానాయక్‌గారు అన్నారు. ఇది సరైనది కాదు. చదువురాని వారిని నామినేట్ చెయ్యడం అవసరం అని గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు కూడా ఛైర్మన్ పదవుల ఎన్నిక సమయంలో ఇద్దరు మహిళా శాసనసభ్యులను నామినేట్ చేశారు. సమాజానికి ఎంతో దూరంగా గల షెడ్యూల్ కులాల వారిని నామినేట్ చెయ్యడం ఎంతో సమంజసం. ఇది సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. ఈ బిల్లు సుప్రీంకోర్టులో వ్యతిరేకంగా ఏమయినా తీర్పు చెబితే, అప్పుడు దానిని కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ బిల్లు ప్రవేశ పెట్టినందుకు మరొకసారి ఆమోదం తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ డి. శివరాం (కందుకూరు):– అధ్యక్షా, 73వ అమెండ్‌మెంట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన సవరణ బిల్లును నేను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. 1994లో తీసుకువచ్చిన సవరణ సరైన అవగాహన లేకుండా ఉంది. అనాడు పార్లమెంట్‌లో కానీ, ఇప్పుడున్న కేంద్రప్రభుత్వంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు పూర్తిగా అవగాహన లేకుండా కొన్ని కొన్ని పొరపాట్లు చేసినందువల్ల జరిగిన పొరపాటు ఇది. ఈనాడు ఈ తెలుగుదేశం పార్టీ అధికారానికి వచ్చిన తరువాత ప్రభుత్వానికి ఉన్నాభిత్తశుద్ధి వల్లనే ఎలక్షన్స్ జరపడం జరిగింది. ఇందాక నోరులు ఒకరు అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, నామినేషన్ పెట్టారు అన్నారు. 5 సంవత్సరాల పాటు ఒక్క ఎలక్షన్ కూడా జరపకుండా అన్నీ నామినేషన్ మీదనే చేసి, అస్తవ్యస్తం చేసిన వారే, ఎదుటి వారిని వేలెత్తి చూపే సాహసం చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

సభే వారి అభిప్రాయం వారిది. నా అభిప్రాయం నాది. 1996 డిసెంబరులో సెంట్రల్ గవర్నమెంట్ పార్లమెంట్‌లో ఎన్‌యాక్ట్‌మెంట్ తెచ్చి, ప్రెసిడెంట్ కన్‌సెంట్ తెచ్చిన తరువాత, ఈ తెలుగుదేశం ప్రభుత్వం తగు సవరణ చేయడం విషయంలో ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందించవలసిన విషయం. అందరికీ తెలుసు. జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి అని కొత్తగా చేసి, ఎంతో కన్‌ఫ్యూజన్ చేశారు రాజీవ్‌గాంధీ ప్రభుత్వంలో, వాటిని పూర్తిగా అవగాహన

చేసుకోవలసిన అవసరం ఉంది· రోజూ చూస్తున్నాము· ప్రతివారూ ఏదో ఒక ఆందోళన చేస్తున్నారు· మా అధికారాలు ఏమిటి, ఏం రెస్పాన్సిబిలిటీస్ ఉన్నాయి, అని ఆందోళన చేస్తున్నారు· ఏదో ఒకటి చెయ్యాలని అనాటి ప్రభుత్వం తొందరపాటుగా, అవగాహన లేకుండా చేసిన ఫలితాన్ని బేర్ చేస్తున్నాము· దీనిని కరెక్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది· ఈ అమెండ్‌మెంట్ పి·వి· నరసింహారావుగారు కానీ అంతకు ముందు కానీ ఎవరయినా సరే – వారు చేసింది కరెక్ట్ చేసుకోవాలి· ఈ సవరణ తెచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ కె· బాపిరాజు:– అభినందన సభ అయిపోయింది·

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు (ఎల్లవరం):– అధ్యక్షా, ఏజెన్సీ ఏరియాలకు ఎన్నికలు జరపక, గ్రామపంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులలో అభివృద్ధి కుంటుపడిన పరిస్థితిలో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగితే, స్థానిక స్వపరిపాలన కుంటుపడకుండా ఉంటుందని, ఈ రోజు పంచాయతీరాజ్ చట్టాన్ని ప్రవేశపెట్టారు· 96వ సంవత్సరంలో 40వ కెంద్ర చట్టం నిబంధనలకు అనుగుణంగా దీనిని ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను· కేంద్రంలో భూర్యా కమిటీ రిపోర్టుకు అనుగుణంగా గ్రామ పంచాయతీలలో స్వపరిపాలన ఉండాలనే భావంతో దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాల కోసం గ్రామ ప్లానిడెంట్‌కు అధికారాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు· కొన్ని అనుమానాలు ఉన్నాయి·

4·40 సా· ఇందులో 2వ పాయింట్‌లో మూడవ అంశంలో ప్లానిడెంటునీ అలాగే మండల ప్లానిడెంటుని గిరిజనులకే కేటాయించడం చాలా సంతోషం· కాని వీరు గతంలోవలె ప్రజలతో ఎన్నుకోబడతారా లేకపోతే వార్డ్ మెంబర్స్ లేక ఎమ్·పి·టి·సి· సభ్యులతో ఎన్నుకోబడతారా? దానిని వివరించాలి· ఇదివరకైతే డైరెక్టుగా ప్రజలతో ఎన్నుకోబడేవారు· ఇప్పుడు అదేవిధంగా ప్రవేశపెడుతున్నారో, లేదో చెప్పాలి· 242–ఇలో నామినేషన్ వేసేది మండల పరిషత్తులో అని చెప్పారు· పరిషత్తులో కాక రీప్రజెంటేషన్ పద్ధతిలో జడ్·పి·లో నామినేషన్ చేయమని నేను తమరి ద్వారా కోరుతున్నాను·

242–ఎఫ్‌లో అభివృద్ధి ప్లాజెక్ట్‌ుల నిమిత్తము అనుసూచిత ప్రాంతములలో భూమిని ఆర్జించుటకు ముందు మరియు అనుసూచిత ప్రాంతములలో అట్టి ప్లాజెక్ట్‌ుల వలన ఖాళీ చేయించిన వ్యక్తులకు స్థిరనివాసము లేక పునరావాసము కల్పించుటకు ముందు మండల పరిషత్తును సంప్రదించవలెను అన్నారు· ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతంలో భూమి వివాదాలున్నాయి· మండల పరిషత్తులకు అధికారం లేదు· అది రెవిన్యూ డిపార్ట్‌మెంటుకే ఉంది పునరావాసము కల్పించడానికి కాని లేదా ఖాళీ చేసి పంపించడానికి కాని ఒక్క రెవిన్యూ డిపార్ట్‌మెంటుకు తప్ప మండల పరిషత్తులకు అధికారం లేదు· కాబట్టి రెవిన్యూ వారిని

సంప్రదించవలెను అని సూచిస్తేనే మంచిదని నా అభిప్రాయం. ఇంతే కాకుండా ప్లాటెక్టు నిర్మాణం ఎస్.టి.లకే ఇస్తారా? లేక నాన్ టెక్నికల్స్ ఎస్.సి., బి.సి. లకు ఓ.సి. లకు కూడా అవకాశం కల్పిస్తారా? ఎందుకంటే చట్టపరంగా ఏజెన్సీ ప్రాంతంలో భూ వివాదాలు ఉన్నాయి. పట్టా డిస్ప్యూట్స్ అడ్డు వస్తున్నాయి. ఒక వేళ ప్లాటెక్టు నిర్మాణం చేపట్టేటప్పుడు ఎవరికి కేటాయిస్తారో స్పెసిఫిక్‌గా తెలియజేయాలని కోరుతున్నాను.

242-బి.లో నీటి వనరులు అన్నీ గ్రామ పంచాయతీలకు అన్నారు. అంటే ఎన్ని ఎకరాలు ఆయకట్టు ఉన్న గ్రామ పంచాయతీలకు, ఎన్ని ఎకరాలు ఆయకట్టు ఉన్న మండల పరిషత్తులకు, ఎన్ని ఎకరాలు ఆయకట్టు ఉన్న జడ్.పి. లకు అన్నది వివరంగా చెప్పాలి. అన్ని కలిపి చెప్పడంలో కన్‌ఫ్యూజన్‌గా ఉంటుంది ఆలోచించి పూర్తి వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

242-హెచ్. లో అనుసూచిత ప్రాంతములలోని చిన్న తరహా ఖనిజముల కొరకు ఖనిజాన్వేషణ లైసెన్సు లేక గని తాత్కాలిక లీజును మంజూరు చేయుటకు ముందు విహిత పరచబడునట్టి రీతిలో చేయబడిన గ్రామ పంచాయతీ సిఫారసులను పరిశీలనలోనికి తీసుకొన వలెను అన్నారు. కాని నేను ఏమంటున్నానంటే ఇక్కడ పట్టా భూములున్నాయి. బేదా రిజర్వ్డ్ ఫారెస్టు, అన్ రిజర్వ్డ్ ఫారెస్ట్ ప్రొటెక్టెడ్ ఫారెస్టు ఉన్నవి ఉన్నాయి. 1980 ఫారెస్టు యాక్ట్ ప్రకారంగా రిజర్వ్ ఫారెస్టులో నరకడాలు కాని అమ్మకాలు కాని చేయడానికి వీలు లేదు. 1971 ప్రొటెక్టెడ్ యాక్ట్ ప్రకారం చేయడానికి వీలు లేదు. కాబట్టి మీరు లైసెన్సులు గ్రామ పంచాయతీల ద్వారా ఏ విధంగా ఇస్తారు? ప్రొటెక్టెడ్ ఫారెస్టులో కాని, అన్ రిజర్వ్డ్ ఫారెస్టులో కాని మీరు గ్రామ పంచాయతీలకు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తారా? బేదా పట్టా భూములున్న వాటికి కల్పిస్తారా? క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

242- (1) (బి) లో చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్యం హక్కు అన్నారు. ఇప్పటికే అటవీ శాఖ వారికి, గిరిజన సహకార సంస్థ వారికి చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై అధికారం ఉంది. మళ్లీ గ్రామ పంచాయతీలను చొప్పించడం ఎందుకు? అది ఏ విధంగా ఇన్‌కార్పొరేట్ చేస్తారు? దానిలో వివరణ ఇవ్వాలి. అటవీ శాఖ వారికి ఒక పక్క అవకాశాలున్నాయి. చట్ట ప్రకారం. గిరిజన కార్పొరేషన్ వారికి అవకాశాలున్నాయి. లైసెన్సు విధానంలో అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి అమ్మడానికి చట్టప్రకారంగా అవకాశాలున్నాయి మళ్లీ గ్రామ పంచాయతీలను ఇప్పుడు పెడితే వారు ఏ విధంగా చేయగలుగుతారు. అది కూడా స్పష్టంగా చెప్పవలసినదిగా కోరుతున్నాను.

అధ్యక్ష పదవి రిజర్వ్ చేశారు. ఉపాధ్యక్ష పదవి ఎవరికి కేటాయిస్తున్నారో వివరంగా చెప్పాలి. ఇదివరకు ఎజెన్సీ ప్రాంతాలలో సంతలకు వేలం పాటలు లేవు. ఇతర ఆదాయాలు లేవు. అందువల్ల కనీసం కరెంటు బిల్లు కొనుగోలు చేసుకునే పరిస్థితిలో లేవు. గిరిజన పంచాయతీలు ఆర్థిక వనరులు సమీకరించుకోవడానికి గ్రామ కంఠంలోని చెట్లు, బండరు

భూములలోని చెట్లు గవర్నమెంటు యొక్క నేటివనరుల చెట్లు ఇవన్నీ కూడా గ్రామ పంచాయతీలే వేలం వేసి ఆర్థిక వనరులు సమీకరించుకోవాలని గతంలో జీ·ఓ· ఉంది· కాని దానిని అమలు చేయడం లేదు· అవి వేలం పాట పెట్టుకుని వనరులు సమీకరించుకుంటే గ్రామాలు పరిపుష్టిగా ఉండేవి· ఆ జీ·ఓ·ను ఇంప్లిమెంట్ చేయడం లేదు· దానిని ఇంప్లిమెంట్ చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను·

గ్రామ పంచాయతీలలో ప్రెసిడెంట్ లేని చోట ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఉన్నచోట మేజర్ పంచాయతీలు, మధ్యతరహా పంచాయతీలు, జె·ఆర్·వై· నిధులు ఖర్చు చేయడానికి తీవ్రమైన అభ్యంతరాలున్నాయి· ప్రెసిడెంట్ లేక ఎలక్టెడ్ బాడీ లేకపోతే అభ్యంతరాలున్నాయి దీనిని గురించి ఈస్ట్ గోదావరి కలక్టరుగారు గవర్నమెంట్‌కి ఒక లెటర్ వ్రాశారు· ఏమీ చేస్తారో కాని ఇంతవరకూ సమాధానం చెప్పలేదు· డబ్బులు వస్తున్నాయి కాని ఖర్చు మాత్రం పెట్టడం లేదు· దీనిని కూడా పరిష్కారం చేసి ఆ డబ్బు ఖర్చు చేయడానికి అవకాశం కల్పించమని కోరుతున్నాను· ఈ బిల్లును సమర్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, షెడ్యూల్డ్ ఏరియాలో ఎన్నికలు నిర్వహించుకోవడానికి ఈ రోజు పార్లమెంటు చేసిన చట్టం ప్రకారం మనం ఈ బిల్లు రూపొందించుకోవడం జరిగింది· భూరియా కమిటీ రిపోర్టు ప్రకారం గిరిజన ప్రాంతాలలో స్వయం పరిపాలనా విధానం కల్పించాలని ఆ కమిటీ యొక్క ఉద్దేశ్యం· రాను రాను గిరిజన ప్రాంతాలలో స్వయం పరిపాలన పీడీవి పెద్ద రాష్ట్ర ప్రభుత్వం కాని, లోకల్ బాడీస్ కాని వాటి మీద అజమాయిషీ చేయడం ఎక్కువగా జరుగుతున్న పరిస్థితిలో ఉన్నాయి·

అనేక గిరిజన ప్రాంతాలకు సంబంధించి చట్టాలు పార్లమెంట్ చేసినా సుప్రీంకోర్టులో ఉన్న వాటికి ఇంతవరకూ జడ్జిమెంట్ రాలేదు· ఇప్పటికి కూడా కొన్ని గ్రామాలలో 80, 90 శాతం గిరిజనులున్నా షెడ్యూల్డ్ ఏరియాలుగా ప్రకటించబడలేదు· మంత్రిగారు వీటి గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు· కొన్ని ప్రాంతాలలో ఒక శాతం ఉన్నా నూటికి నూరు శాతం ఇతరులున్నా గిరిజనులు లేని గ్రామాలను నోటిఫైడ్ ప్రాంతంగా చేసుకున్నాము· ఇంతకుముందు ఆ పంచాయతీలన్నీ కూడా ఈ చట్టం ఉన్నా కూడా వేరే క్యాస్ట్ వారికి సర్పంచులుగా ఇచ్చారు· వేరే వారు ఎం·పి·టి·సి·లు కావడం జరిగింది· ఇవ్వాళ్టికి కూడా కొన్ని ప్రాంతాలలో ఒక వ్యక్తి కూడా గిరిజనుడు లేకపోయినా ఆ గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాగా ఉన్నాయి· దానిని ఏ విధంగా చేస్తాము? ఏ విధంగా అక్కడ ఎన్నికలు జరిపిస్తాము? నూటికి నూరు శాతం మెజ్యుకోదగ్గది తప్పకుండా షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే కేటాయించాలని కోరడం జరిగింది· చాలా సంతోషం· అది మొదటి నుంచి ఉన్నా కూడా మధ్యలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యంతో షెడ్యూల్డ్ ఏరియాలో కూడా కొంతమంది ఎస్·పి·, టి·సి·లు వేరే క్యాస్ట్ వారు సర్పంచులుగా కావడం జరిగింది· దానిని క్లారిఫై చేయాలి· అదే విధంగా నిధుల విషయంలో

ఖనిజాల మీద, దాని మీద, దీని మీద అని కాకుండా ఇవ్వాళ ఐ·టి·డి·ఎలు పెడుతున్నాము· ఆ డబ్బంతా ఐ·టి·డి·ఎ· లకు ఇస్తున్నాము· ఐ·టి·డి·ఎ· నిధులు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి· ఇవన్నీ మధ్యలో అవసరం లేదు· స్వయం పరిపాలన అన్నప్పుడు మండల్స్‌కు కాని జడ్·పి· లకు గాని వెళ్లి అడుక్కునే అవసరం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు డైరెక్టుగా గ్రామ పంచాయతీలకు పంపిస్తే వారే చేసుకుంటారు· అన్ని వారికే అధికారాలు ఇవ్వాలి· లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం తన చేతులలోకి తీసుకునే పరిస్థితి ఉంది కాబట్టి తప్పకుండా వారే సంపాదించుకునే హక్కు ఉండాలి· ఖనిజాలు కాని, వేరే కార్యక్రమాలు కాని అటవీ సంపద కాని వారే తీసుకునే పరిస్థితి ఉండాలి·

ముఖ్యంగా ఈ బిల్లులో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ రాలేదు· మంత్రిగారు సబ్ కమిటీ వేశారు· మీరు కూడా ఆలోచన చేయండి· ఇప్పటికే వారిని ఇబ్బందిలో పెట్టాము· 3 సంవత్సరాలే ఉంది· ఇప్పుడే చెప్పినట్లుగా 2 సంవత్సరాలుగా ఎం·పి·టి·సి·లు, జడ్·పి·టి·సి·లు వార్ధందరూ కూడా ఎప్పుడైతే రిజర్వ్ అని డిక్లేర్ చేసినా కూడా అప్పటి నుంచి ఇప్పటి వరకూ చేసినా కాల పరిమితి ఎక్కువ లేదు· రెండు సంవత్సరాలకే ఎలక్షన్లు వస్తాయి· మళ్లీ ఎలక్షనంటే మూడు సంవత్సరాలే పదవి ఉంటుంది· దాని గురించి ఏమి ఆలోచన చేశారు?

ముఖ్యంగా స్వయం పరిపాలన విషయంలో అన్నిటిని కలిపి ఒక్కటే పెట్టేసి వాటి అన్నిటి మీద సంప్రదిస్తాము అనకుండా అధికారం ఇస్తామని కాకుండా భూరియా కమిటీ రిపోర్టు ప్రకారం అన్ని హక్కులు వారికే ఇవ్వాలని కోరుతున్నాను· ఉద్దేశ్యం మంచిదే కాని దీనిలో కొన్ని లొసుగులున్నాయి· అవన్నీ దృష్టిలో పెట్టుకుని చేయండి· నామినేటెడ్ పోస్టుల విషయంలో కొంత మంది అనుమానాలు వ్యక్తం చేశారు· దాని విషయంలో కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను· భూరియా కమిటీ రిపోర్టు ఆవరణలో పెట్టారా, లేదా? సబ్ కమిటీ ముందు ఈ భూరియా కమిటీ రిపోర్టుకు అనుగుణంగా చేశారా, లేదా? అది వేరేవోళ్లే ఎన్ని చట్టాలు చేసిన ఫలితం ఉండదు· ఆ నివేదికను అమలు చేయవలసిన బాధ్యత తమరి పైన ఉందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం·టి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా, 1995 మార్చిలో ఎం·పి·టి·సి· ఎన్నికలు జరిగాయి· అనుసూచిత ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించినా వాటి ఫలితాలు ప్రకటించ కూడదని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన దాని మేరకు ఆనాడు వాటిని ఆపేశారు· నేటికీ ఈ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఎన్నికలు జరిగి 3 సంవత్సరాలయినప్పటికీ కాలయాపన జరిగినప్పటికీ ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే వాటి కాలపరిమితి ఉన్నప్పటికీ అనుసూచిత ప్రాంతాలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ఎన్నికలు కూడా ఈనాటికి ప్రకటించలేని పరిస్థితిలో ఉంది· ఇంత కాలం జరిగినందున ఈ చట్టాన్ని తీసుకురావడానికి మంత్రివర్యులు ఉప సంఘం నియమించి అన్ని విధాలుగా ఎక్సర్‌సైజ్ చేసి ఈ చట్టం తీసుకు వచ్చారు· అనుసూచిత ప్రాంతాలలో గతంలో ఎన్నికలు జరిగి, కౌంట్ చేసినా,

గెలిచారని తెలిసినా వాటిని అపేశారు· మంత్రివర్యులు అన్సూర్ చెసెటప్పుడు గతంలో గెలిచిన
4·50 | వారిని గెలిచినట్లుగా ప్రకటిస్తారా? మీరు ప్రవెశపెట్టిన బిల్లు ద్వారా, కొత్త
సా· | చట్టం ప్రకారం అనుసూచిత ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వం మరలా నొటి ఫికెషన్ యిస్యూ చెసి-మరలా ఎన్నికలను నిర్వహిస్తారా? ఆ అంశం ఎక్కడా బిల్లులో చెప్ప బడలెదు· మంత్రివర్యులు తమ సమాధానంలో చెప్పవలసిందిగా కొరుతున్నాను· గెలిచిన ప్రజాప్రతినిధులు ఎవరైనా వుంటె గెలిచినట్లుగా ప్రకటించాలని, అది ప్రజాస్వామ్యయుతంగా వుంటుందని మనవిచేస్తున్నాను· 1994లొ ప్రవెశపెట్టిన చట్టానికి అనుగుణంగా ఈ బిల్లును తీసుకువస్తున్నట్లుగా చెప్పారు· పేజీ నెం· 16 లో 242 పైచే (1) లో 'అనుసూచిత' ప్రాంతాలలోని చిన్నతరహా ఖనిజములకొరకు ఖనిజాన్వెషణ లైసెన్స్ లెక గని త్రవ్వకపు లీజును మంజూరు చెయుటకు గ్రామ పంచాయితీ సిఫారసులను పరిశీలనలోనికి తీసుకొన వలెను' అని పేర్కొన్నారు· గిరిజనులను గురించి చాలామంది మాట్లాడుతూ వుంటారు· 170వ అధికరణం అంటారు· కానీ నిజంగా ఏమి చెశారు? ఖనిజాలను త్రవ్వి తీయడానికి ప్రైవెటు వారికి లీజుకు యిచ్చే విధంగా, టెండర్ పెట్టి డబ్బు వున్న వాడికి యివ్వడానికి మాత్రమే ఈ క్లాజును ఇక్కడ పొందుపరచారు· ఐ·టి·డి·ఎ· ఏరియాలో, షెడ్యూల్డ్ ఏరియాలో 170వ అధికరణం ప్రకారం గిరిజనేతలకు దీనిపైన హక్కు లెనప్పుడు ఈయొక్క ఖనిజాలను త్రవ్వి తీసె అధికారం గిరిజనెతరులకు వేలం ద్వారా యిస్తె గిరిజనులకు అన్యాయం జరుగుతుంది· మీరు 'లీజును' అన్న దగ్గర 'గిరిజనులకు మంజూరు చెయుటకు' అనే పదం పెడితె సంతొషించే వాడిని· కాని ఆ పదం చేర్చలెదు· గిరిజనెతరులకు ఐ·టి·డి·ఎ· ఏరియాలో అప్పచెప్పడం కోసం ఈ క్లాజును పెట్టారు·

డాక్టర్ కొడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామంది ఈ యొక్క బిల్లుపైన చర్చించి సూచనలు చెశారు· వారికి ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలను తెలియచేస్తున్నాను· భూరియా కమీసన్, అదే విధంగా శ్రీ డి·ఎ· శర్మ సిఫార్సుల మేరకు 1985 లొ సెంట్రల్ గవర్నమెంట్ యాక్టును తీసుకురావడం జరిగింది· గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఎన్నికలు కానియండి, అభివృద్ధి కార్యక్రమాలు అమలు కానియండి, అలశ్యంగా జరుగుతోందని అన్నారు· అధ్యక్షా, నేను తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను· డిసెంబర్ 23, 1996 సంవత్సరంలో యాక్ట్ అమలుకు రాగానె రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దానిపైన కేబినెట్ సబ్ కమిటిని ఏర్పాటు చెయడం అనెక దఫాలుగా అధికారులతో సమావెశాలు ఏర్పాటు చెయడమె కాకుండా కెంద్ర ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారి అధ్యక్షతన జరిగిన సమవెశానికి నేను, గిరిజన శాఖ మంత్రివర్యులు హాజరు కావడం జరిగింది· రాష్ట్ర ప్రభుత్వ సమస్యలను గురించి అక్కడ స్పష్టం చెయడం జరిగిందని మనవిచెస్తున్నాను· ఎంత తక్కువ కాలంలో యాక్టు తీసుకురావడానికి వీలవుతుందో అంత తక్కువ కాలంలో తీసుకురావడం కోసం ప్రయత్నం చెశామని మనవిచెస్తున్నాను· ఈ యాక్టు అమ్లొవ్ అయిన తరువాత, సుప్రింకోర్టులో వున్న కేసు విషయంలో, కెంద్ర ప్రభుత్వం యాక్టు తెచ్చెవరకు ఎన్నికలను నిర్వహించకూడదని చెప్పారు· సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ వచ్చె పక్షకంలో

కేసు విషయంలో యిబ్బంది వుండదని నేను బావిస్తున్నాను కేస్ విత్‌డ్రా కాగానే ఎన్నికలకు పోతాము. ఏజన్సీ ఏరియాలో ఎన్నికయిన ప్రజాప్రతినిధుల ద్వారా పరిపాలన సాగిస్తాము ఈనాడు కొన్ని జెడ్‌పిటిసిలకు ఎన్నికలు జరిగి ఎనౌన్స్ కాలేదు. యంపిటిసి ఎన్నికల రిజల్ట్స్ కూడా ఎనౌన్స్ చేయబడలేదు. జిల్లా ప్రజాపరిషత్తులకు, మండల ప్రజాపరిషత్తులకు ఈ యాక్ట్ ప్రకారం కొత్తగా ఎన్నికలు జరగవలసిన అవసరం వుంది. అంతేకాకుండా ఎన్నికలు జరిగి వ్యవస్థలు ఏర్పాటు కాలేదు కాబట్టి ఎన్నికలు జరిగిన తరువాత వాటి కాలపరిమితి 5 సంవత్సరాలు వుంటుంది. రాబోయే రెండు సంవత్సరాలకు వ్యవధి పరిమితం కాదని మనవిచేస్తున్నాను. థార్డ్ తీసుకోలేదు కదా. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలో కొన్ని తెగలు అత్యంత మైనారిటీస్‌గా వుండి, వారి ప్రాధాన్యత ప్రాతినిధ్యం లేని పరిస్థితిలో పది శాతం, కెంద్రప్రభుత్వ యాక్ట్‌లోని గ్రేడ్ లెన్స్ ప్రకారం ప్రభుత్వం నామినేషన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ రకంగా నామినేట్ చెయబడిన సభ్యులు అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర విషయాలకు సంబంధించి ఓటింగ్ హక్కు కలిగి వుంటారు. ఎన్నికలకు సంబంధించి, విశ్వాసతీర్మానం, అవిశ్వాస తీర్మానం పెట్టడానికి మాత్రం ఓటు హక్కు వుండదు. అంతేకాకుండా షెడ్యూల్డ్ ఏరియాలలో ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధుల విషయంలో, ముఖ్యంగా గ్రామసభలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడం జరిగింది. గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యతా క్రమం నిర్ణయించడం, కార్యక్రమాలను చేపట్టడం, జమా ఖర్చుల సమీక్ష, యివన్నీ గ్రామసభ ఆధ్వర్యంలో జరుగుతాయని [illegible]స్తున్నాను. మనీ లెండింగ్‌లో గిరిజనులు పెట్టుబడిదారుల దోపిడీకి గురియగుచున్నారని రాఘవరెడ్డిగారు అన్నారు. దాన్ని అరికట్టడం కోసం గ్రామ సర్పంచులకు స్పష్టమైన హక్కులను కల్పించడం జరిగింది. మైనర్ వాటర్ బాడీస్ గురించి కూడా చెప్పారు. ఒక గ్రామ పంచాయతీ పరిధిలో మైనర్ యిరిగేషన్ సోర్స్ వుంటే, వాటర్ బాడీస్ వుంటే ఆ గ్రామ పంచాయతీ హక్కులను కలిగి వుంటుంది. రెండు, మూడు గ్రామ పంచాయతీల పరిధిలో ఈ యొక్క మైనర్ యిరిగేషన్ సోర్సెస్, మైనర్ వాటర్ బాడీస్ వుంటే మండల పరిధిలోకి వస్తాయి. ఈ వాటర్ సోర్సెస్ ద్వారా వచ్చే ఆదాయం, చేపల పెంపకం ద్వారా వచ్చే ఆదాం గ్రామపంచాయతీలకు గానీ, మండలాలకు గానీ వస్తాయి. నిర్వహణ వ్యయం అనేది పెద్ద సమస్యగా వుండకపోవచ్చు. నిర్వహణకు సంబంధించిన సమస్య వుంటే గ్రామపంచాయతీ నిధులు, ఐటిడిఎ నిధులు, ప్రభుత్వ మైనర్ యిరిగేషన్ నిధుల నుండి ఖర్చు చేయడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

సభ ఆమోదం తెలిపిన తరువాత వీల్లైనంతత్వరలో షెడ్యూల్డ్ ఏరియాలలో ఎలక్షన్స్ నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:– ఇదివరకు జరిగిన ఎలక్షన్స్ లెక్కలోకి రావా? కోర్టు అది చెల్లుతాయని తీర్పు యిస్తే ఏమి చేస్తారు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, 40వ యాక్ట్ వచ్చిన తరువాత దానిప్రకారం ఎన్నికలు జరుపలేదు· గతంలో జరిగినవి, ఫలితాలు ప్రకటించనివి చెల్లవు అని మనవిచేస్తున్నాను·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– ఎన్నికలకు ఎంత ఖర్చవుతుందనేది ఆర్థిక వివరణ వుండాలి కదా·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– ఎన్నికలను ఎన్నికల కమీషన్ నిర్వహిస్తుంది· అదే విధంగా ల్యాండ్ ఎలియెనేషన్ విషయంలో, అక్రమ ట్రాన్సాక్షన్స్ జరుగుతే తిరిగి తీసుకునే హక్కును గ్రామపంచాయతీలకు కల్పించడం జరిగింది· ఉపాధ్యక్ష పదవికి రిజర్వేషన్ వుండదు· మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను· శీవరామ్‌గారు మాట్లాడుతూ జడ్‌పిటిసి, యంపిటిసి వ్యవస్థలో కన్‌ఫ్యూజన్, క్లాష్ వుందని అన్నారు· వారితో ఏకీభవిస్తున్నాను· దాన్ని సెట్‌రైట్ చేయడమా లేక యింతకు ముందున్న వ్యవస్థ బాగుందా అనేది పున:పరిశీలన చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను·

ఫారెస్ట్ ప్రొడ్యూస్ విషయం కొందరు గౌరవసభ్యులు చెప్పారు· గ్రామ పరిధిలోని అటవీ సంపదను అనుభవించడానికి తప్ప డిఫారెస్ట్రేషన్ చేయడానికి, చెట్లు కొట్టడానికి వీలు లేదు· ఎఫారెస్ట్రేషన్ అనేది పార్ట్ ఆఫ్ గ్రామపంచాయత్స్· ఫలితాన్ని అనుభవించడానికి మాత్రమే హక్కు వుంటుందని మనవిచేస్తున్నాను· చర్చలో పాలుపంచుకొని సలహాలిచ్చినందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

5·00 సా· శ్రీ డి·ఎస్· రెడ్డినాయక్:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఏజెన్సీ ఏరియాలకు సంబంధించిన అమెండ్‌మెంట్ ఇది· కాబట్టి ఎం·పి·టి·సి·, జెడ్·పి·టి·సి· మెంబర్లు, సర్పంచులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు అంతా గిరిజనులే ఎన్నికకాబడుతారు· అయితే వాళ్లంతా అత్యంత వెనుకబడిన వాళ్లు, కూలీకి వెళ్లితే కాని రోజు గడవని వాళ్లు కాబట్టి వారికి ఏడైన ఆనరోరియం ఇచ్చే విధంగా చట్టంలో పొందుపరిస్తే బాగుంటుంది·

శ్రీ ఎం·బి· చౌహాన్:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు వివరణ ఇస్తూ, ఈ చట్టం ద్వారా కొత్తగా ఎన్నికలు జరిపితేనే దానిని పరిగణనలోకి తీసుకొంటామంటున్నారు· మరి, ఆల్‌రెడీ ఎన్నికయిన వారి ఫలితాలను ఆపివెయమంటే, ఆపివేశారు· ఇప్పుడు మళ్లీ ఎన్నికలు పెడితే, అందులో గెలిచిన వారినే గుర్తిస్తామని అంటున్నారు· ఇదేమీ అన్యాయం సార్· మూడు సంవత్సరాల క్రితం ఎన్నికయి, రేపో, మాపో ఫలితాలు ప్రకటిస్తారు అని ఎదురు చూస్తున్న వాళ్ల నోట్లో మట్టి కొట్టినట్లైగా· ఆల్‌రెడీ ఎన్నికయిన వారిని ఎన్నికయినట్లుగా ప్రకటించండి· తరువాత చిన్న ఖనిజాలకు మీరు వేలం వేస్తామన్నారు· షెడ్యూల్ ఏరియాల్లో వేలం వేసే పద్ధతి మానేసి, "గిరిజనులకు" అనే పదాన్ని చేరిస్తే బాగుంటుంది· అదే విధంగా

రెడ్డానాయక్‌గారు చెప్పినట్లుగా వారికి ఆనరోరియం ప్రకటించాలి· దయచేసి ఈ అంశాలకు సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్ష, ఈ యాక్ట్ ప్రకారం మరల కొత్త ఎన్నికలు జరుపుతామంటున్నారు· ఇదివరకే ఎన్నికలు జరిగి ఉండి, కోర్టు తీర్పు ప్రకారం చేసినట్లయితే మన అమెండ్‌మెంట్ యాక్ట్ వీలుగా ఉండేది· కాని మీరు అలా మార్పు చేయలేదు· నా రిక్వెస్ట్ ఏమిటంటే "ఇదివరకే ఎన్నికలు జరిగి ఉంటే" అనే పదాల్ని యాడ్ చేసినట్లయితే ఈ ప్రాబ్లమ్ ఉండదు· ఒకవేళ అది సాధ్యం కాదనుకొంటే, మీరు స్పెసిఫిక్‌గా ఈ యాక్ట్ పాస్ అవుతుంది కాబట్టి, ఎన్ని నెలల్లో ఎన్నికలు జరుపుతారో ఈ హౌజ్‌కు అస్యూరెన్స్ ఇవ్వాలి· అదేవిధంగా ఏజెన్సీ ఏరియాల్లోని గిరిజనులకు మీరు న్యాయం చేయాలనుకొంటే, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలనుకొంటే, గ్రామ సర్పంచులకు అధికారులు కల్పించాలని కోరుతున్నాను·

శ్రీ పి· సింగన్న దొర (పోలవరం):– అధ్యక్ష, దాదాపు మూడు సంవత్సరాలు తరువాత షెడ్యూల్ ఏరియాల్లో ఎన్నికలు జరిపించుట గురించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఈ బిల్ తీసుకొని వచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను· అయితే ఇందులో కొన్ని అనుమానాలున్నాయి· సెక్షన్ 242 ఐ, 1(డి)లో "ఏ పేరుతో పిలువబడి నప్పటికిని గ్రామ మార్కెట్ల నిర్వహణ" అన్నారు· అయితే దానికి నిధులు కేటాయిస్తున్నట్లుగా ఎక్కడా ఏమీ లేదు· అదేవిధంగా ఈవేళ గ్రామ సభ యొక్క సభ్యులకు మండల ప్రజా పరిషత్‌లో ప్రాతినిధ్యం కల్పించారు· కాని జిల్లా పరిషత్‌లో ఎక్కడా ప్రాతినిధ్యం లేదు· అదేవిధంగా ఏజెన్సీ ఏరియాల్లో ఏ డెవలప్‌మెంట్ కార్యక్రమం చేపట్టినా, అది ఎక్కువగా ఐ·టి·డి·ఎ· ద్వారా జరుగుతుంది కాబట్టి, ఐ·టి·డి·ఎ·లో కూడ వీళ్లకు ప్రాతినిధ్యం ఉన్నట్లుగా లేదు· వీటి గురించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు సమాధానం చెప్పాలి· అదేవిధంగా ఏ రంగాలకు నిధులు కేటాయించింది ఇందులో తెలుపలేదు· పోతే, సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందంటున్నారు· ఒకవేళ ఈ బిల్లుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చినట్లయితే ఈ బిల్లు వల్ల ఉపయోగం ఏమిటి? ఇప్పటికే మూడు సంవత్సరాల క్రితం జి·పి·టి·సి·, ఎం·పి·టి·సి·· మెంబర్లుగా ఎన్నికయి ఉన్నారు· కోర్టు తీర్పును బట్టి వారిని ఏ రకంగా పరిగణిస్తారో సమాధానం చెప్పాలని కోరుతూ, ఈ బిల్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్ష, గతంలో 1995లో జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికలు 1994, ఎ·పి· పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం జరిగాయి· ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే విధంగా ప్రత్యేకంగా చట్టాన్ని తీసుకొనిరావలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది· దాని ప్రకారం ఈ అమెండ్‌మెంట్ తీసుకొని రావడం జరిగింది· అయితే గతంలో జరిగిన ఎన్నికలు చెల్లవని హైకోర్టు తీర్పు ఇచ్చింది· దానిని అపీల్ చేశాం· జడ్జిమెంట్ రిజర్వు అయి ఉంది· కాబట్టి అల్‌రెడీ ఎన్నికయిన జెడ్·పి·టి·సి·, ఎం·పి·టి·సి· సభ్యుల ఫలితాల సంగతి ఏమిటి అన్నది సుప్రీంకోర్టు జడ్జిమెంట్ బట్టి,

అక్కడ నుండి వచ్చే క్లారిఫికేషన్స్ బట్టి డిస్టెడ్ అవుతుంది· ఇప్పుడు నేను చెప్పింది కేవలం నా భావం మాత్రమే· సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కు లోబడి నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను· అయితే ప్రత్యేక చట్టాన్ని తీసుకొనిరావలసిందిగా కేంద్ర ప్రభుత్వం చెప్పింది కాబట్టి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చునని భావిస్తున్నాను· చౌహాన్‌గారు మాట్లాడుతూ మైనర్ మినరల్స్ గురించి చెప్పారు· ఈ విషయంలో గ్రామ సభకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది· అదేవిధంగా సింగన్నదొర, రెడ్యానాయక్‌గారు, అనరోరియం గురించి చెప్పారు· అది కూడ ఈ బిల్‌లో పొందుపరచడం జరిగింది· తరువాత ఏదైన ఇబ్బంది ఏర్పడినా, అవసరం కల్గినా, మార్పు గాని తీసుకొనిరావాలన్నా, రూల్స్‌లో తీసుకొనిరావచ్చు· రూల్స్‌ను కూడ సభ్యుల ఆమోదం కొరకు సభ ముందు పెట్టడం జరుగుతుంది· మీ అందరి ఆమోదం పొందిన తరువాతే వాటిని ఆమోదించడం జరుగుతుందీ· పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ, ఏదైన ఏజెన్సీ ప్రాంతంలో కానీ, ఒక నివేశన ప్రాంతంలో కాని, ఒక గ్రామంలో కాని ఎస్·టి· సభ్యులు భేకపోయినట్లయిన ఎన్నిక ఎట్లా జరుపుతారు అని అడిగారు· అటువంటి గ్రామాల్ని డీ-నోటిఫై చేయడానికి ప్రభుత్వం క్లారిఫికేషన్‌కి వ్రాసి, తెప్పించి, దాని ప్రకారం చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తూ, ఈ బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

Dr. Kodela Siva Prasada Rao:- Sir, I beg to move:

"That in Clause 2 for 'after sub-section (2)' substitute 'in Section 1 after sub-section (2)'."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in Clause 2 for 'after sub-section (2)' substitute 'in Section 1 after sub-section (2)'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 3

Dr. Kodela Siva Prasada Rao:- Sir, I beg to move:

"That in Clause 3 in Marginal Heading for 'Part IV-A' substitute 'New Part-VI-A'."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in Clause 2 in Marginal Heading for 'Part IV-A' substitute 'New Part-VI-A'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill."

(Pause).

The motion was adopted and Clause 3, as amended, was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. Kodela Siva Prasada Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

చట్టబద్ధ తీర్మానం

"1997, సెప్టెంబరు 27వ తేదీన గవర్నరు జారీ చేసిన 1997, ఆంధ్రప్రదేశ్ రోడ్ల అభివృద్ధి సంస్థ ఆర్డినెన్స్‌ను నిరాకరిస్తూ"

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Road Development Corporation Ordinance, 1997 (A.P. Ordinance No.14 of 1997) promulgated by Governor on 27th September, 1997."

Mr. Deputy Speaker:- Statutory Resolution moved.

Sri P. Ashok Gajpathi Raju:- Sir, along with the Statutory Resolution the Bill has to be moved.

Sri S.V. Subba Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Road Development Corporation Bill, 1997 be taken into consideration.

Mr. Deputy Speaker:- Motion moved.

5.10 ప్రా. శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు రాష్ట్రంలో వున్న రోడ్లను డెవలప్ చేయడానికి ఉద్దేశింపబడింది. మీకు తెలుసు. ఎప్పుడో 1956 లో కేవలం 24 వేల 500 వాహనాలు మాత్రమే వెళ్లే విధంగా ఉన్న రోడ్లమీద ఈరోజు 24 లక్షల 68 వేల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. వాహనాలు నూరుకి నూరు శాతం పెరిగాయి. రోడ్ల అభివృద్ధి విషయం చూచినపుడు కేవలం 8 శాతం మాత్రమే వుంది. పెరుగుతున్న వాహనాలు, ట్రాఫిక్‌కు అనుకూలంగా రోడ్లను అభివృద్ధి చేస్తే తప్ప రాష్ట్ర అభివృద్ధి జరగదు. మీకు తెలుసు 'రోడ్స్ విల్ స్పీక్ ద సివిలిజేషన్ ఆఫ్ ద స్టేట్'. ఏ రాష్ట్రమయినా రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు అభివృద్ధి అవుతాయి. ఎకనామిక్‌గా డెవలప్ అవుతారు. రైతులకు వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేదానికి అవకాశం ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో వున్న నిధులతో రోడ్లు డెవలప్ చేయడం కష్టతరం కనుక రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కొన్ని నిధులు సేకరించి రాష్ట్రంలో వున్న రోడ్లను ట్రాఫిక్‌కు అనుకూలంగా డెవలప్ చెయడానికి ఈ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేయడం జరుగుతోంది. రాష్ట్రం మొత్తం మీద పంచాయతీలలో రూరల్ రోడ్లు 1 లక్ష 70 వేల కిలోమీటర్ల రోడ్లు ఉంది. 44 వేల కిలోమీటర్లు ఆర్. అండ్ బి. వారిది. దీనిని మన బడ్జెట్ 360 కోట్లు, నాన్ ప్లాన్‌లో ఉన్న 11 కోట్ల ద్వారా ఈ రోడ్లను అభివృద్ధి చేయడం అసాధ్యం కనుక రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దాని ద్వారా డబ్బు సేకరించి అవుట్‌స్టాండ్ ఇన్వెస్ట్‌మెంట్లను కూడా ఆహ్వానించి రాష్ట్రంలోని రోడ్లను ఇంటర్నేషనల్ స్థాయికి అభివృద్ధి చెయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశాము. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఏ విధంగా బాండ్లు కలక్ట్ చేశామో అదే విధంగా రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేయడం జరిగింది. దీనిద్వారా 500 కోట్ల రూపాయలు వస్తే దానిద్వారా 55 వేల 406 కిలోమీటర్ల రోడ్లు డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. మొత్తం రాష్ట్రంలో వున్న 44 వేల కిలోమీటర్ల రోడ్లలో 15 వెల కిలో మీటర్లను ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్ది రాష్ట్రానికి మంచిపేరు తెవాలనీ, రాష్ట్రంలో వున్న రోడ్లను డెవలప్ చెయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. ఆ ఉద్దేశ్యంతో ఈనాడు వరల్డ్ బ్యాంక్ నుండి 1724 కోట్ల రూపాయలు రోడ్ డెవలప్‌మెంట్‌కు,

200 కోట్లు స్పెక్లోన్ అథారిటీ నుండి తీసుకొన్నాము· రీ-స్ట్రక్చరింగ్ క్రింద 280 కోట్లు, ఎ·బి·బి· నుండి 318 కొట్లు, తీసుకొని దీనితో విజయవాడ-ఏలూరు రోడ్‌ను డెవలప్ చేయడానికి అవుట్‌స్టెడ్ ఇన్వెస్టర్స్‌ను ఇన్‌వెస్ట్ చేస్తున్నాము· ప్రతి సంవత్సరం Every year the cost of construction is going up by 15%. ఈ కార్పొరేషన్ ద్వారా 13·75 ఇంటరెస్ట్‌తో ఎమౌంట్ కలక్ట్ చేసి రోడ్లు డెవలప్ చేస్తాము· This is is wise investment అని గౌరవ సభ్యులకు మనవిచేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, సహృదయంతో ఈ బిల్లును ఆమోదిస్తారని ప్రవేశపెట్టాను· దయచేసి స్టాట్యుటరి రిజల్యూషన్ పిక్‌డ్రా చేసుకోవాలని మిద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- అధ్యక్షా, పూర్వం రోడ్లు ఈ పరిస్థితిలో వుండెవి కావు· వర్ష కాలం వచ్చిన తరువాత, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ దుస్థితి వచ్చిందని మనవిచేస్తున్నాను· ప్రభుత్వం ఒకవైపు ఉన్న కార్పొరేషన్లను····

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:- వారి ప్రభుత్వం ఉన్నప్పుడు రోడ్లకు ఎంత కెటాయించారో, మేము ఎంత కెటాయించామో మీరు రికార్డులు చూడండి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- ప్రభుత్వం ఒకవైపు కార్పొరేషన్లను మూసివేస్తున్నారు ఏమి లాభకరంగా లేదనే మాట చెబుతూ మరి ఈ రోజు ఈ ప్రభుత్వానికి - ఇనాడు బుద్ధుడికి బొధివృక్షం క్రింద జ్ఞానోదయం అయితే ఈ ప్రభుత్వానికి ఢిల్లీలో జ్ఞానోదయం అయి ఈ కార్పరేషన్ పెదుతున్నారో ఏమో అర్థం కావడం లేదు· ఒకవైపు రోడ్లు పాడయిపోయాయి· ట్రాఫిక్ పెరిగిపోయింది ఇంటర్నేషనల్ స్థాయికి డెవలప్ చేయలంటే డబ్బు కావాలని అంటున్నారు· ఈ ప్రభుత్వం గతంలో కూడా చెప్పింది, రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రభుత్వానికి భారం అయింది· మద్యనిషేధం భారం అయింది· వీటిని తిసివేయలేము కనుక 5 వేల కోట్ల రూపాయలు పన్నులు వేశారు· ఇది ఏమయింది మంగళగిరి పానకాల స్వామి మాదిరిగా వుంది· ఎంత డబ్బు వచ్చినా ఎక్కడకు మాయం అవుతుందో ఎవరికి అర్థం కావడం లేదు· కొత్తగా 5 వేల కొట్ల రూపాయల పన్నులు వేశారు· డబ్బు లేదు కాబట్టి రోడ్లు సరిగా లేవు కార్పొరేషన్ పెట్టి డబ్బు తెవాలని అంటున్నారు· ఉద్దేశ్యం మంచిదె కావచ్చు· ఇరిగేషన్ కార్పొరేషన్ పెట్టి 500 కోట్లు తెచ్చారు ఏమి చేశారు? దానిని ఈ ప్రభుత్వం ఓవర్‌డ్రాఫ్టులకు జమచేశారు· ఒకవైపు అప్పు తెచ్చారు మరొకవైపు ఇంకొకరికి కట్టారు· ఇటువంటి ప్రభుత్వం కార్పొరేషన్ పెడితె ఏమవుతుంది అని అడుగుతున్నాను· ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని

5·20 సా· పనులు చేసిందో ఒకనారి గుర్తు తెచ్చుకోవాలి· రోడ్ల పైన తిరిగె వాహనాలకు గాను టాక్స్ ఆ రోడ్డుకోసం కట్టడం జరుగుతోంది· అది మూడు మాసాలు అవుతోంది· రోడ్ టాక్స్ పెంచారు· రూ· 500 కోట్ల ఆదాయం వస్తే, దానిని ప్రక్కన పెట్టి డబ్బు లేదని చెప్పె మాట వాస్తవం కాదు· అది వసూలు చేస్తున్నారు· దాని మీద ఖర్చు పెడితె డెవలప్‌మెంట్ కనబడుతుంది· ఈ విధంగా కార్పొరేషన్ క్రియేట్ చేసి డబ్బు

సంపాదించి రోడ్లు తయారుచేయాలనే పద్ధతి సరయినది కాదు. ఉన్న డిపార్ట్‌మెంట్స్ నిర్వీర్యం చేస్తున్నారు. ఇదంతా తమ పార్టీలవరకు, కార్యకర్తలవరకు, ఎం.ఎల్.ఏ.ల వరకు ఏదయినా ఒక అవకాశం చూపించాలని, పునరావాసం కల్పించాలనే ఉద్దేశ్యంతో క్రియేట్ చేసిందని తమద్వారా మనవిచేస్తున్నాను. దీనిలో చాలా క్లియర్‌గా మెనెజింగ్ డైరెక్టర్ ఒక ఐ.ఏ.ఎస్. అధికారిని పెట్టడానికి అవకాశం ఉన్నట్లు క్రియేట్ చేశారు. ఇంజనీర్-ఇన్-చీఫ్, రోడ్స్, బిల్డింగ్స్ వారిని ఎం.డి.గా పెట్టవచ్చు. లేదా ఐ.ఏ.ఎస్. అధికారిని పెట్టవచ్చని అన్నారు. ఇది కేవలం పేపర్ల మీద జరిగే కార్యక్రమంకాదు. ఈ రాష్ట్రంలో ఏమూల ఏ రోడ్డు ఉంది, ఏ రకంగా ఉంది, వాటి పరిస్థితి ఏమిటనేది క్షుణ్ణంగా తెలిసిన వారు ఇంజనీర్-ఇన్-చీఫ్. కాని ఎక్కడో ఉండి 6 మాసాలకు ఒక డిపార్ట్‌మెంట్ మారే ఐ.ఏ.ఎస్. అధికారికి ఈ అధికారం కట్టబెడితే ఎలా ఉంటుంది? ఈ డిపార్ట్‌మెంట్‌లో కొన్ని వేల మంది ఇంజనీర్లు ఉన్నారు. ఎవరు ఎలా పనిచేస్తున్నారు, ఎవరికి ఎందులో పరిజ్ఞానం ఉంది అనేది ఆలోచించి వారి సర్వీసులను వినియోగించుకోవలసిన అవసరం ఉంది. ఎం.డి.కి అది తెలియాలి. ఐ.ఏ.ఎస్. అధికారికి అది తెలియదు. నిర్వీర్యం అవుతుంది. ఉన్న డిపార్ట్‌మెంట్ ఒకవైపు ఉంటుంది. కార్పొరేషన్ ఒకవైపు ఉంటుంది. జోడు గుర్రాలపైన సవారి చేసే ప్రభుత్వమా? ఇది ఎలా జరుగుతుందో అర్థం కావడం లేదు. తెల్ల అప్పులు తెస్తారు. అవి తీర్చడానికి టోల్ టాక్స్ పెడతారు. ఒకవైపు వాహనాల మీద టాక్స్ వసూలు చేస్తున్నారు. రెండవ వైపు తారు వేసుకున్న రోడ్ల రిపేరు చేస్తూనే రోడ్డుపై నడిచే మనిషికి కూడా పన్ను వసూలు చేసే పరిస్థితి ఉంది. పూర్వం బొరంగజేబు పరిపాలన గుర్తుకు వస్తోంది. బొరంగజేబు ఏమి పన్నులు వేయాలో తెలియక జుట్టు పన్ను వసూలు చేశారు. ఈ ప్రభుత్వ పరిస్థితి అలాగే ఉంది. ఈనాడు రోడ్డు మీద నడుస్తున్నా టోల్‌గేట్ టాక్స్ వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎన్నో అవకతవకలున్నాయి. దీనిని వాడావిడిగా చేయవలసిన అవసరం ఏమిటి? ప్రతిపక్ష పార్టీ నాయకులతో కలిసి మాట్లాడకూడదా? ఏదో వాడావిడిగా వారి కార్యక్రమం వారికి అనుకూలంగా ఉండేటట్లు, డిపార్ట్‌మెంట్‌ని నిర్వీర్యం చేసి ఎవరో ఒక ఎం.డి. చేతిలో పెట్టి ఆయన తన ఇష్టం వచ్చిన వారికి నామినేషన్ ఇవ్వడానికి రోడ్లు వేయడానికి అవకాశం ఉంది. అలా దుర్వినియోగం అవుతుంది. ఇంతకుముందు కార్పొరేషన్స్‌లో జరిగిన సంగతి మనకు తెలుసు. ఇరిగేషన్ కార్పొరేషన్ చూసినట్లయితే ఈనాడు అక్కడ వందలాది ఉద్యోగస్తులు పని లేకుండా జీతాలు తీసుకుంటున్నారు. ఆ కోవకు ఈ కార్పొరేషన్ చెందరాదు. ఆ విధంగా ఈ కార్పొరేషన్‌ను చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఈనాడు అంతో ఇంతో పని చేసే డిపార్ట్‌మెంట్ ఆర్. అండ్ బి. వారి పని కళ్లకు కనబడేటట్లు ఉంటుంది. ఆ డిపార్ట్‌మెంట్‌ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం చూస్తోందా? దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించి క్షుణ్ణంగా పరిశీలించి తరువాత చేస్తేనే బాగుంటుంది. కాబట్టి దీనిని మేము తిరస్కరిస్తున్నాము. కాబట్టి సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు ప్రధానమయినది. కొంచెం విస్తృతంగా చర్చించి సముచితమయిన నిర్ణయాలు తీసుకోవలసిన

అవసరం ఉందని భావిస్తున్నాను· ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కొత్తగా ఏర్పాటు చేసే దానిలో ఇంతకుముందు ఉన్న పరిస్థితికన్నా పెరుగుతున్న జనాభా, అవసరాలు, వాహనాలు అన్ని దృష్టిలో పెట్టుకొని కేవలc ఆర్· అండ్ బి· డిపార్ట్‌మెంట్ కాకుండా ఒక ప్రత్యేకమయిన కార్పొరేషన్ ద్వారా ఇది చేపబడితే బాగుంటుందనేది ప్రధానమయిన లక్ష్యం· దీనికి సంబంధించినంతవరకూ ఈ కార్పొరేషన్ పరిస్థితి ఏ విధంగా ఉందనేది చూడాలి· ఈ రాష్ట్రంలో ఇప్పటికి కార్పొరేషన్స్ దివాళాతో ఉన్నవి, అవిగాక నీరుపయోగంగా ఉన్నవి వాటితో పోల్చుకొనే పరిస్థితి కాకుండా ఈ కార్పొరేషన్ అవసరమా అని మేము అభిప్రాయ పడుతున్నాము· ఇందులోని నిబంధనలను కొన్ని ఆలోచించి తగిన మార్పులు చేయవలసిన అవసరం ఉంది· మన రాష్ట్రంలో ఉన్న రోడ్లు 2,75,000 కి·మీ· ఆర్· అండ్ బి· క్రిందకు వున్నాయి· స్టేట్ హైవేగా, డిస్ట్రిక్ట్ హైవేగా ఉన్న ఈ రోడ్లు నూటికి 80 శాతం ప్రధానమయిన రహదారులు మినహా వేషనల్ హైవేస్ కాకుండా ఇతర స్టేట్ హైవేస్‌లో మిగిలిన రోడ్లు అన్ని కూడా శోచ్యాన్న పరిస్థితిలో ఉన్నాయి· కనీసం నడవడానికి ఇబ్బందిగా ఉన్న పరిస్థితులు ఉన్నాయి· ట్రాఫిక్ అవరోధాలు కల్పిస్తున్న పరిస్థితులు ఉన్నాయి· గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం ఎలా చేసినా, మిగిలిన దక్షిణ భారతదేశంలోని రహదారులతో పోల్చేస్తే గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం తగు రీతిలో రోడ్ల అభివృద్ధికోసం చర్యలు తీసుకోలేదని చెప్పడం స్పష్టం· ఏది ఏమయినప్పటికి ప్రపంచ బ్యాంక్, నాబార్డ్, ఏ·డి·బి· మొదలైన వారి సహాయంతో చేసే పనుల గురించి మాట్లాడాలి· ఈ సంస్థల సహాయం లేనిదే జరగదు· ఇది వాస్తవం· ఇదే సమయంలో వారు పెట్టిన కండీషన్స్ ప్రకారంగా రోడ్లపై ప్రైవేట్ వ్యక్తులకు ఎక్కడపడితే అక్కడ టోల్‌గేట్ టాక్స్ పేరుతో ఇబ్బంది పెట్టే పరిస్థితులు కాకుండా మార్గదర్శకంగా సూత్రాలు చేయవలసిన అవసరం ఉంది· ఈ టోల్‌గేట్ టాక్సునీ దౌర్జన్యంతో వసూలుచేస్తున్న పరిస్థితి ఉంది· ఇది ఇబ్బంది కరమయిన పరిస్థితి· రోడ్ల అభివృద్ధికిగాను క్వాలిటీ కంట్రోల్ ప్రధానమయినది· అనేక ప్రాంతాలలో మూసినట్లయితే, దీనికి సంబంధించి కనీస ప్రమాణాలు పాటించని పరిస్థితి ఉంది· వీటన్నింటికి కట్టుదిట్టమయిన పరిస్థితులు కల్పించవలసిన అవసరం ఉంది· కార్పొరేషన్‌ని ఏర్పాటు చేస్తామన్నారు· అందులో అనధికార సభ్యులు అని అన్నారు· కేవలం రాజకీయంగా కాక, దీనిమీద అవగాహన, అంటే టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారయితే దానివల్ల ఉపయోగం ఉంటుంది· కాలపరిమితి ఒక సంవత్సరం మాత్రమే అని అన్నారు సంవత్సరంలో 4 మాసాలకు ఒకసారి సమావేశం అన్నారు· కేవలం కార్పొరేషన్ రెండు సంవత్సరాలకు పెడితే, దాని కాలపరిమితి సరిపోతుంది· కనీసం ఇంకో రెండు సంవత్సరాలయినా కాలపరిమితి ఉండాలని తమద్వారా మనవిచేస్తున్నాను· ఈ రోడ్లకి సంబంధించి నంతవరకూ నాబార్డ్ నిధులు మన రాష్ట్ర ప్రభుత్వానికి వివక్షతతో కేటాయింపులు జరుగుతున్నాయి· ప్రతిపక్ష పార్టీలు, ఇతరులకు, సంబంధించిన రోడ్లు దయనీయంగా ఉన్నాయి అని చెప్పినా వాటికి ఇవ్వరు· వాటికి కేటాయింపు చేయకుండా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు ఈ నాబార్డ్ నిధులు వినియోగస్తున్నారు· ఈ వివక్షత రూపు

5 30 సా· మాపాలి· రోడ్స్ ప్లానింగ్ చేసే విషయంలో జిల్లాలకు, గ్రామాలకు ఒక వ్యత్యాసం ఉండాలి అవసరమైన చోట అవసరం లేని చోట ఒకే రకమైన విధానం

కాకుండా తర, తమ స్థాయిలో పేదవారిని తీసే సందర్భం మంచిది కాదు. వారికి ఇళ్లు ఇస్తామన్నదే కాకుండా వారి ఉపాధికి ఉపయోగపడే పద్ధతిలో, వారికి నష్టం కలుగకుండా చేయాల్సిన పద్ధతి ఉండాలని మనవిచేస్తున్నాను. ఈ రోడ్లకి సంబంధించినంతవరకు ప్రధానమైన రహదార్లకు, డివైడర్స్‌ని ఏర్పాటు చేయడంవల్ల ప్రమాదాలను అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు రోడ్స్ డెవలప్‌మెంట్‌కి కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసే ఆలోచన బాగుంది. ప్రభుత్వం యొక్క అటెంబీ కూడా మంచి అటెంమెట్ అని అభిప్రాయపడుతున్నాను. తొందరపడి చేసే కంటే సమగ్రమైన స్టడీ చేసి ఇంకా దీనిపైన పరిపుష్టి కలిగించడానికి, చర్చలు జరపడానికి గాను సెలక్ట్ కమిటీకి పంపిస్తే అందరూ చర్చిస్తే బాగుంటుంది. పరిపుష్టి చేయడానికి సమర్థవంతమైన పద్ధతిలో అమలుపరచడానికి అవకాశం ఉంటుంది. ఈ బిల్లుని సెలెక్ట్ కమిటీకి నివేదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఏదైనా బిల్లు కానీ, చట్టం కానీ వివిధవర్గాల ప్రయోజనాల గురించి చేస్తారు. ఈ బిల్లు అనేక వర్గాల ప్రజలపైన భారం మోపే విధంగా ఉంది. ఇంత పన్నులు వేసే ముందు, ఇటువంటి కార్పొరేషన్ ఏర్పాటుచేసే ముందు శాసనసభ ముందు పెట్టి అన్ని పక్షాల నాయకులతో చర్చించి చేయాల్సి ఉండేది. ఇంత ఆదరాబాదరాగా చేయాల్సిన అవసరం లేదు. అర్జెన్సీ ఇచ్చాము కాబట్టి బిల్లు పెట్టి ఆమోదం తెలపండని మంత్రిగారు పెట్టారు. ఇది సరైన ప్రక్రియ కాదు. ఈనాడు, ఈ బిల్లు వల్ల ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంట్‌లో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెడతామని చెప్పారు. ప్రపంచ బ్యాంకు, ఎ.డి.బి. తదితరాల వద్దకు అప్పులకు వెళుతున్నాం కాబట్టి, నిధులు సెకరించాలి కాబట్టి, వనరులు సేకరించుకోవాలని కాబట్టి, రోడ్స్ వెడల్పు పెరిగింది కాబట్టి దీనిని ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. ఇప్పటికే టోల్‌గేట్స్ పెట్టి అనేక విధాలుగా అన్ని వర్గాల వారిని ఇబ్బందులు పెట్టి పరిస్థితులతో చెస్తున్నారు. ప్రభుత్వం ద్వంద్వ వైఖరితో ఉంది. కార్పొరేషన్‌కి నష్టాలు వస్తున్నాయి అన్న నెపంతో వెండప్ చెస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు మాట్లాడినా 'how to save money', how to save economy' అంటుంటారు. మరి ఒక ప్రక్క కార్పొరేషన్స్‌ని రద్దుచేస్తూ, మరో ప్రక్క మరో కార్పొరేషన్‌ని పెట్టడం ద్వంద్వ వైఖరి కాకపోతే మరేమిటని అడుగుతున్నాను. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రజలపై పన్నులు వేసే విధం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అన్నది రోడ్ల అభివృద్ధికి కాదు. ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు, నాబార్డ్ తదితరాలు పెట్టే షరతులకు తలవొగ్గి, వాటికి లోబడి చేస్తున్నారని నేను స్పష్టంగా చెపుతున్నాను. శ్రీ పి.వి. నర్సింహారావుగారు నూతన ఆర్థిక విధానాన్ని ప్రారంభించినప్పుడు, శ్రీ చంద్రబాబునాయుడుగారు అదే ఫాలో అవుతున్నారు. ప్రయివేట్ వ్యక్తులను అలా చేస్తూ, ప్రయివేట్మైజేషన్ అంటే 'how to get money, how to get profit' అన్నది ఆలోచిస్తున్నారు. ప్రయివేటు సెక్టార్ అంటే తక్కువ డబ్బుతో ఎక్కువ లాభాలు సంపాదించడం. పబ్లిక్ సెక్టర్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా వర్కులు తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో ఆనాడు నెహ్రూగారు పెట్టారు. పబ్లిక్ సెక్టార్‌ని విచ్ఛిన్నం చేసే విధంగా ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా మల్టీ నేషనల్ కంపెనీలకు,

సామ్రాజ్యవాద దేశాలకు అధికారం ఇచ్చే విధంగా కనిపిస్తోంది· పన్నులు ఎట్లా వేయాలా అని ఆలోచిస్తున్నారు· పన్నులు వేయడానికి ప్రత్యామ్నాయం· మేము శాసనసభలో చెప్పాము· పన్నులు భారం మోసే వారిపైన మాత్రమే వేయండి· బీద వారిపైన వేయకండి· పన్నులు మోసే వారిపైన వేయడానికి మీకు ధైర్యం లేదు· బీద వర్గాలపై పడేట్లు మీరు చేస్తున్నారు· రోడ్లు ప్రయివేటు వారికి అప్పచెప్పేటట్లు చేస్తున్నారు· కార్పొరేషన్ ఏమిటంటే శ్రీ దివాకర్‌రెడ్డి చెప్పినట్లు నడిచే వాడిపైన పన్ను, రోడ్డుపైన అడుగుపెడితే పన్ను అనే విధంగా రాబోయే కాలం వస్తుంది· ఇది ప్రమాకరమైనది· ఇది ప్రజా వ్యతిరేక బిల్లు· అందరికీ ఇబ్బంది కలిగించే బిల్లు· దీనిని తొందరపడి తయారుచేయాల్సిన అవసరం లేదు· సెలక్ట్ కమిటీకి పంపించండి· ఉపసంహరించుకొంటే మరీ మంచిది· దీనిని వ్యతిరేకిస్తున్నాము· ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రం అన్నిషిధాల అభివృద్ధి చెందాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యంని ఆర్· అండ్ బి· మంత్రిగారు చెప్పారు· గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతులకు ఈ రోడ్ల వల్ల అధిక లాభాలు ఉంటాయని, ప్రయాణ సౌకర్యాలు లభ్యమౌతాయనీ, రోడ్ల బాగుంటేనే అభివృద్ధి జరుగుతుందని కూడా ఆయన చెప్పారు·· కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యకాలంలో కార్పొరేషన్ల వల్ల ప్రభుత్వానికి చాలా నష్టం వస్తోందని, దివాళా తీస్తున్నాయనీ, వీటిని ఏ రకంగానైనా మూసివేయాలనీ నిర్ణయం తీసుకొన్నారు· కొన్ని కార్పొరేషన్లని ఇప్పటికే మూసివేయడం జరిగింది· కొన్ని కార్పొరేషన్లు మూసేసినప్పటికీ వారు కోర్టుకి వెళ్లి వాక్కులను సంపాదించి పని చేయకుండానే జీతాలు పుచ్చుకొంటున్నారు· కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ విషయానికొస్తే···· ప్రభుత్వ బిల్డింగులు, బ్రిడ్జస్, డ్యామ్స్ తదితరాలు కట్టాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేశారు· తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీ ఎన్·టి· రామారావుగారు ఈ కార్పొరేషన్‌ని రద్దు చేయడం జరిగింది· సిబ్బంది కోర్టుకి వెళ్లారు· ఈనాడు వారు ఉద్యోగం చేయకపోయినా జీతభత్యాలు ఇస్తున్నాము· రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ ఉన్నా క్రొత్తగా కార్పొరేషన్ ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు· బహుశా ఆ ఆలోచన ఎందుకు వచ్చిందంటే మీరు ప్రపంచ బ్యాంకు, నాబార్డ్‌నుంచి అప్పులు తీసుకోవాలంటే బోర్డ్, కార్పొరేషనో ఉంటే డబ్బు సులభంగా దొరుకగలదని అర్థమౌతోంది· ఎందుకంటే కూడా నేను చెపుతాను· హైదరాబాద్ కార్పొరేషన్‌లో సివరేజ్ వర్క్స్ చూసే శాఖ ఉండేది· కానీ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కి సివరేజ్ వర్క్స్‌ని కలిపితే బోర్డు ఏర్పడుతుంది· బోర్డు ఏర్పడితే కానీ ప్రపంచ బ్యాంకు అప్పు ఇవ్వదన్న ఉద్దేశ్యంతో అనాడు మమ్మల్ని మభ్య పెట్టి బోర్డుగా చేశారు· త్వాగునీటి ఎద్దడి శాశ్వతంగా నిర్మూలిస్తామని చెప్పి వెయ్యి కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు ఇస్తుందని ఈ సివరేజ్ బోర్డుని వాటర్ వర్క్స్‌తో కలిపారు· అది 1986 లో చేశారు· నేటికి 11 సంవత్సరాలైనా హైదరాబాద్ కృష్ణా జలాలు తెచ్చి ఇచ్చారా? లేదు· ప్రపంచ బ్యాంకో ఎవరో లోన్స్ ఇస్తారు కాబట్టి వారు చెప్పిన విధంగా నడుద్దామనే ఉద్దేశ్యంతో వీరు కార్పొరేషన్స్ పెట్టడానికి ముందుకు వచ్చారు· ఏదేమైనా

మన రాష్ట్రాన్ని అభివృద్ధిపరచాలి. రోడ్స్ బాగు చేయడంలో మనం ముందుండాలి. జాతీయ రోడ్డు విభాగంనుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జట్‌ని మనం సద్వినియోగం చేసుకొంటున్నామా? దానిని ఎక్కువగా రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నామా? నేషనల్ హైవేలను ఎక్కువగా గుర్తించగలుగుతున్నామా? అన్న విషయాలు ఆలోచించాలి. జిల్లా రోడ్లు, జిల్లా పరిషత్ రోడ్లు, నేషనల్ హైవేకి అనుకూలంగా మనం ప్రణాళిక రూపొందించుకొంటున్నామా అని అడుగుతున్నాను. ఇటువంటివి ఏమీ చేయలేకపోతున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలైనప్పటికీ గ్రామాలకు రవాదార్లు లేని పరిస్థితి ఉంది. అక్కడ స్కెకిల్లు కూడా లోని పరిస్థితి వుంది. వాళ్లకు త్రాగెందుకు నీరు లేదు. మరి మనం అలాంటివి వారికి సమకూర్చలేని విధంగా ఈనాడు మన నేషనల్ హైవేలు వున్నాయి. మనకు వున్న జిల్లాపరిషత్ రోడ్లు వాటిని చూసినట్లయితే రెండు లక్షల 75 వేల కి.మీ. వున్నాయి. ఆర్. అండ్ బి. కేవలం 8 వేల 777 కి.మీ. రోడ్లు తీసుకున్నది.

5.40 సా.

ఆర్. అండ్ బి. రోడ్లు, జిల్లా పరిషత్తు రోడ్లు కలుపుకొని మొత్తం 43 వేల 760 కి.మీటర్ల నెట్ వర్క్ వొగ్గాం వుంది. 75 వేల కి.మీ. క్రింద కేవలం 43 వేల 763 కి.మీ. చేస్తామని వారంటున్నారు. ప్రపంచ బ్యాంకు సహాయం పొందుతున్నప్పటికీ అక్కడ 1400 కి.మీ. పనులు చేశారు. అసెంబ్లీ వస్తున్నప్పటికీ అర్జినెన్స్ ద్వారా 1400 కి.మీ. పనులు జరుగుతున్నాయని చెపుతున్నారు. ఇందులో మీరు 43,700 కి.మీటర్లకు గాను సుమారు 10 వేల కి.మీ. పనులు తీసుకుంటున్నాము అన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి లోన్ తీసుకుంటున్నారు తప్ప మొత్తం పనులు చెయడం లేదు. ఈనాడు ఆర్. అండ్ బి. వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు 3,600 కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతోందనీ, అందులో ప్రజలనుండి 500 కోట్ల రూపాయలు బాండ్ల రూపంలో వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నదనీ అన్నారు. మీరు ప్రజలనుండి ఎంత డబ్బును సేకరించారు. ఎన్ని రోడ్లు పూర్తిచేశారు. రైతులు సరైన సౌకర్యాలు లేక, నీరు లేక పంటలు పండక, పస్తులు పడి వుండవలసి వస్తున్నది. ఆత్మహత్యలు కూడా చెసుకొనవలసిన పరిస్థితులు వున్నాయి. మరి అలాంటి పరిస్థితులలో రోడ్ల గురించి బాండ్లు ఏవిధంగా యిస్తారు? ప్రాజెక్టుల గురించి కూడా బాండ్లు అడుగుతున్నారు. మీరు అన్నిటిని ప్రయివెట్టైజేషన్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

పోలీసు కార్పొరేషన్‌లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ వుంది. అందులో పోలీసులకు బిల్డింగులు కట్టించి యిస్తున్నారా? కార్పొరేషన్స్‌కు పనులు లేవు. మరి ఇలాంటప్పుడు ప్రయివేటు వారికి ఎలా యిచ్చారు? టోల్‌గేట్ పన్ను అంటూ పన్నుల మీద పన్నులు వేయడం మంచి పద్ధతి కాదు. కనుక ఈ రకంగా ప్రభుత్వం తొందరపడి 10 రోజులలో ఈ బిల్లు పెట్టడం మంచి పద్ధతికాదు. రాష్ట్రాభివృద్ధికి, రోడ్ల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకునుండి నిధులు తీసుకుని వాటిని సద్వినియోగం చేయండి. మీరు ఈ బిల్లును సమగ్రంగా ఆలోచించి వేయాలి. ప్రతిపక్ష పార్టీల వారందరిని పిలిచి అందరితోనూ చర్చించి బిల్లును చేయండి. అందుకుగాను సెలక్ట్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

అందువల్ల ప్రజలకు మంచి జరుగుతుంది ఏదో కార్పొరేషన్ పెట్టాలంటూ అదరాబదరాగా బిల్లు పెట్టడం సమంజసం కాదు· రైతుల అభివృద్ధికి పాటుపడుతున్నాం అంటున్నారు· మరి ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ఎందుకు మూసివేస్తున్నారు· మేము ఈ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకుగాను సెలక్ట్ కమిటీకి పంపాలని కోరుతున్నాము· అప్పుడే అందరు సభ్యులు సమగ్రంగా దీనిని పరిశీలించి ఒక నిర్ణయానికి రావచ్చని తెలుపుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఆర్· వందేశ్వరరెడ్డి.– అధ్యక్షా, ఈ ఆర్డినెన్సును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను· ఎందుకంటే మన రాష్ట్ర జనాభా దాదాపు 7 కోట్లు ఉంది· మన గ్రామాల పరిస్థితి, రోడ్ల దుస్థితి గురించి ముందు మాట్లాడిన వారంతా చెప్పారు·

చాలాచోట్ల మనకు బోర్డులు కనిపిస్తాయి· రహదారులు రాష్ట్ర ప్రగతికి, జాతి ప్రగతికి చిహ్నాలు· మరి ప్రక్కనే రోడ్డు బలహీనంగా వున్నది జాగ్రత్త అన్న బోర్డు కూడా వుంటుంది· మరి ఈ పరిస్థితులలో ఈనాడు కార్పొరేషన్స్‌ను క్రియేట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది· మనకు వున్న సమస్యలు, ఇబ్బందులు అకాశమంత· మన ప్రభుత్వం వద్ద వున్న నిధులు పాతాళమంత· ఇది మన స్థితి· కనుక దీనిని సమతుల్యం చేయాలంటే తప్పకుండా మనం ఈ బిల్లును సమర్థించాలి·

గతంలో నేను కాలేజ్ చదువుకునే రోజుల్లో పత్రికలలో వచ్చిన ఒక విషయం చెపుతాను· మద్రాసునుంచి హైదరాబాదు వచ్చేందుకు ఒక రాత్రి పడుతుంది· అయితే అక్కడ మద్రాసులో బయలుదేరినప్పుడు బస్సు ఎక్కిన వ్యక్తి నిద్రపోవడం సహజం· అయితే ఎక్కడయితే మనకు మెళకువ వస్తుందో దానితో మనం ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టినట్లే లెక్క· అంటే రోడ్లు అధ్వాన్నంగా వుండటం మూలంగా కుదుపులతో మనం నిద్ర నుండి మేల్కోవడం జరుగుతుందని అభిప్రాయం·

మనకు వున్న ట్రాఫిక్‌ను బట్టి ఈనాడు మనకు వున్న రోడ్లు సరిపోవు· ఇందూ మూలంగా మ్రొము వృథాకావడమే కాకుండా, రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువయ్యే అవకాశం వుంది· రోడ్ల పరిస్థితిని మెరుగుపరచేందుకుగాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లును వ్యతిరేకించకుండా, సహృదయంతో, సభ్యులంతా సానుకూలత ప్రకటించాలని కోరుతున్నాను·

అయితే నేను చెప్పేదేమంటే కార్పొరేషన్స్ రెండు రకాలు· Infrastructure Development Corporations like Roads, Irrigation, Electricity, Sports, Transport, Industries. They are always welcome. అలాగే మరొక్కటి కన్‌స్యూమర్స్ కార్పొరేషన్స్, పౌల్ట్రీ కార్పొరేషన్ వంటి రకరకాల కార్పొరేషన్స్ వున్నాయి· అవి వివిధ యిబ్బందులతో అవి వివిధ పార్టీల నాయకుల నాయత్వంలో నడుస్తున్నాయి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మీరు రైతులు బాధపడతారని ఏదో చెప్తున్నాం వారికోసం తప్పనిసరిగా రోడ్లను అభివృద్ధిపరచాలి· అందుకు మీరు సహకరించండి; ఇందుమూలంగా రైతులకు గిట్టుబాటు ధరలు వస్తాయి అంటున్నారు· మరి అంత రైతుల కోసం బాధపడే వారైతే ఆవో ఇండస్ట్రీస్‌ని ఎందుకు మూసి వేస్తున్నట్లు?

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది క్విజ్ అయితే నేను సమాధానం వెంటనే చెప్పే వాడినీ· మనం యిప్పుడు సభలో వున్నాము· అయన ప్రశ్నకు సమాధానం ఇవ్వలేను· వారి ప్రభుత్వం అంటే బి·జె·పి· ప్రభుత్వం, బద్దం బాల్‌రెడ్డిగారి పార్టీ ప్రభుత్వం మహారాష్ట్రలో వుంది· అది పోయిన సంవత్సరం ఈ బిల్లును పెట్టింది· ప్రజలనుండి బాండులను తీసుకుంది· ఆ విషయం అక్కడ గమనించమనండి· అక్కడ సంవత్సరం క్రితమే కార్పొరేషన్ వచ్చింది· మరి మన రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధికోసం చేస్తుంటే యిలా మాట్లాడటం సమంజసం కాదు· వారిది డబుల్ స్టాండ్·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వారు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండి·

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, వారు చాలా మాట్లాడారు· మేము హౌస్‌కు వచ్చింది బాల్‌రెడ్డిగారి మాటలను విని పోవడానికి కాదు· నేను చెప్పేది ఏమిటంటే మహారాష్ట్రలో ఇలాంటి కార్పొరేషన్ సంవత్సరం క్రితమే పెట్టడం జరిగింది· బాండ్స్ కూడా యిచ్చారు· మనకు యిక్కడ కావలసినంత ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు· మనం సర్వీస్ ఓరియంటెడ్‌గా యిక్కడ పనిచేయాలి· ఈ వివరాలన్నీ మీకు తెలుసు· ఈ వెహికిల్స్‌కు సంబంధించి గత సంవత్సరం దానియొక్క ఎనాల్సిస్ చూస్తే 480 కోట్ల రూపాయలు వినియోగదారులు, వాహన యజమానుల వేర్ అండ్ టేర్ పెరు మీద నష్టపోయిన దృష్ట్యాంతాలు మనం చదివి వున్నాము· ఇట్లాంటి పరిస్థితుల్లో విధిలేక రాష్ట్ర ప్రభుత్వం రిసోర్సెస్ ఇంప్రూవ్ చేసుకోడానికి ఇది ఏదో కొంతమందిని బాగా ఉన్న రాజకీయ నిరుద్యోగులను ఎంప్లాయిమెంట్ కోసం ఉద్దేశించిన కార్పొరేషన్ ఇది కాదు· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇది· మనకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావాలి· అందుకనీ ఉండాల్సిన అవసరం ఉందని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను· రాష్ట్ర ప్రభుత్వం 1997–98 లో 360 కోట్ల రూపాయలు పెట్టినారు, మనకు తెలుసు· మనం ఎదుర్కొబోతున్న అవసరాల దృష్ట్యా ఈ కార్పొరేషన్ ఉండుకోవలసిన అవసరం కాని ఆవశ్యకత కాని ఉంది· ఈ బిల్లులో చాలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉన్నాయి· దీంట్లో ఏదో ఆషామాషీగా రోడ్డు మీద పోయే వాళ్లకు కార్పొరేషన్ అప్పచెప్పివేసి వాళ్లు ఉన్న నాలుగు రోజులు దానిని ఖర్చు చేసుకొనివోయే వ్యవస్థ విధానం కాకుండా వచ్చే ప్రతి పైసాకు అకౌంటింగ్ ఉన్నది, ఆడిట్ ఉన్నది ప్రభుత్వ అధికారులు అందరూ ఉంటున్నారు, సర్వీస్‌లో ఉన్న వాళ్లే ఉంటున్నారు· Why should I support this Bill Sir?

5·50 సా·

Since there are many safeguards, I am supporting it. I know pretty well. I am not a Minister to Justify it. Still I am expressing my views. మన రాష్ట్రంలో ఉన్న రోడ్లు ప్రత్యేకించి ఆర్· అండ్ బి· రోడ్లు 43 వేల కిలోమీటర్లే కాకుండా మేము ప్రతిరోజు పంచాయితీరాజ్ రోడ్లు, ఆర్· అండ్ బి· రోడ్లుగా మార్చుకొంటే మాకు మెరుగైన రోడ్లు వస్తాయని అభిప్రాయం ఉన్నది· రోడ్లు బాగుపడాలంటే ఆర్· అండ్ బి· వాళ్లకు ఇచ్చినచో బాగుపడుతాయనే ఒక అభిప్రాయం ఉంది· ప్రజలకు ఉన్న ఆలోచనలకు అనుగుణంగా మేము పిటీషన్లు ఇస్తున్నాము· మనం రిసోర్సెస్ పెంచుకోవలసిన అవసరం ఉన్నది· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఆశించి ప్రజలకు సౌకర్యాలను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును పెట్టారు· ఈ బిల్లు చాలా పగడ్బందీగా, పెర్‌ఫెక్ట్‌గా వచ్చింది· అందుకని ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను· నాకు చెప్పాలనే ఉంది మీరు తొందర పడుతున్నారు కాబట్టి నేను ముగిస్తున్నాను·

శ్రీ పి· చంద్రశేఖర్:– అధ్యక్షా, ఈ బిల్లులో 60 క్లాజులు ఉన్నాయి· మీరు వివరంగా మాట్లాడేదానికి అవకాశం ఇస్తే మాట్లాడతాను, అవసరం లేదు అంటే కూర్చుంటాను· ఈ బిల్లును కుణ్ణంగా చదివాను· దింట్లో 18 అనుమానాలు ఉన్నాయి· ఈ 18 అనుమానాలను క్లాజ్ వారీగా చెబుతాను, మంత్రిగారు జవాబు ఇవ్వాలి· రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి బిల్లు తీసుకొనివచ్చినందుకు నేను అభినందిస్తున్నాను· ఏ బిల్లు అయినా కూడా రూల్సు ప్రకారం దానికి ఫైనాన్స్ స్టేట్‌మెంట్ ఒకటి ఉండాలి· ఈ బిల్లులో ఫైనాన్స్ స్టేట్‌మెంట్ ఎక్కడా కనబడడం లేదు· కార్పొరేషన్ చేస్తున్నప్పుడు అధికారులను అప్పాయింట్‌మెంట్ చేస్తారు· వారికి సంవత్సరానికి ఖర్చు ఎంత వస్తుంది· దానిని ఎలా సమకూర్చుకోగలుగుతారు? ప్రభుత్వం కంట్రిబ్యూషన్ ఏమైనా ఉన్నదా? ఆ వివరాలు అన్నీ ఎక్కడా చూపించ లేదు· అమెరికాలో ఆ ప్రెసిడెంటు ఒక మాట చెప్పారు· American roads are good not because America is a developed Nation. America is developed because of its good roads. ఏ దేశమైనా బాగుపడాలంటే మంచి రోడ్ల ఆవశ్యకత ఎంత అనేది అమెరికా వాళ్లు 200 సంవత్సరాల ముందే కనుగొన్నారు· మంచి రోడ్లు వేసుకొన్నారు కనుకనే ఈనాటికి కూడా ఎగ్జాంపులుగా నిలచి వొయింది· మన రాష్ట్రంలో మంచి రోడ్ల ఆవశ్యకత అవసరం ఎంతో ఉంది· కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు నేషనల్ హైవే మన రాష్ట్రం మధ్యనుంచి వెళుతుంది· నేషనల్ హైవే 5 ఒకటి ఉన్నది· ఇది కలకత్తా నుంచి మద్రాసుకు వెళుతుంది· ఈ రెండు చాలా ప్రాముఖ్యత కలిగిన రోడ్లు మన రాష్ట్రంలో ఉన్నాయి· వీటిని మనం 4 లైన్ల రోడ్లుగా చేయడానికి చాలా అవసరం ఉంది· ఇటువంటివి చేయాలంటే కార్పొరేషన్ ఒకటి పెడుతున్నాము, చాలా అవసరం కూడా· ఈ కార్పొరేషన్ అధ్యక్షునిగా మంత్రిగారిని పెడుతున్నారు· మంత్రిగారిని ఛైర్మన్‌గా పెట్టినప్పుడు ఈ కార్పొరేషన్‌కు సెపరేట్ ఐడెంటిటీ రాదు· మంత్రిగారిని ఛైర్మన్‌గా పెడితే రాష్ట్ర ప్రభుత్వంలో ఒక భాగం అవుతుంది, కార్పొరేషన్ ఉద్దేశ్యం వీలువ లేకుండా వోతుంది· ఆర్·బి·సి· రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా సొంతంగా

నిర్ణయాలు తీసుకొని ఆ స్వతంత్యాన్ని కాపాడుకోవడానికి అస్కారం ఉంది. ఆ విధంగా దీనిని తిసుకొని వస్తే ఇంకా బలం కల్పించిన వాళ్లం అవుతాము. తప్పకుండా దీనిని ఏ పర్పస్‌కొరకు తీసుకొని వస్తున్నామో ఆ పర్పస్ చేయడానికి అవసరం ఉంటుంది. ఈ కార్పొరేషన్ అవసరానికి అనుగుణంగా ఒక వెయ్యి కోట్ల రూపాయలకు మించకుండా బుణాలు తీసుకోవచ్చునని చెప్పారు. కార్పొరేషన్‌కు సవరేజ్ ఐడెంటిటి మీరు ఇవ్వకపోతే పారు్ల ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ అయితే లోన్స్ తీసుకోవాలంటే కార్పొరేషన్‌కు అథారిటీ ఉండదు. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవాలి, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలి ఆ తరువాత భారత ప్రభుత్వానికి వ్యాయాలి. ఆ తరువాత ఫారెన్ ఎక్స్ఛేంజ్ వాళ్లతో లింక్ పెట్టుకొని చెసు కోవాలసిన అవసరం ఉంటుంది. కనుక టెక్నికల్‌గా మళ్లీ ప్రాబ్లమ్స్ కాకుండా మూడాలంటే దీనికి సపరేట్, ఐడెంటిటి ఒకటి ఆర్.టి.సి.లాగ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. క్లాజ్ 2(జీ) రోడ్స్ గురించి డెఫినిషన్ మూస్తే కోర్టు యాల్ అన్నారు. కోర్టుయాలీ అంటే తెలుగులో నాకు తెలిసినంతవరకు అది ఇంటి వాకిలి అనే అర్థం. ఇంటి వాకిలిని మీరు రోడ్డు అని ఎలా అనుకొంటారు. ఒకవేళ రోడ్డును ఇంటి వాకిలిగా ఎవరన్నా వాడుకొంటే ఆటోమేటిక్‌గా రోడ్డు క్రిందనే ఉంటుంది. కాని సొంత వాకిలి ఏర్పరము కొంచె ప్రయివేటు ప్రాపర్టి అవుతుంది. దానిని మనం రోడ్డు అని అనుకొవడానికి వీలులేదు. ఎలా వ్యాసారో నాకు అర్థం కాదు. దీని గురించి మంత్రిగారు చెప్పాలి. తరోఫేర్ అన్నారు. తరోఫేర్ కంటే ప్రజలందరికి పనికి వచ్చే మార్గం అని అర్థం. అంత కన్నా కూడా దానిపైన ప్రయాణం చెస్తామంటే అరపేరు కాకపోతే అది ప్రయివేటు ప్రాపర్టి అవుతుంది. లేకపోతే కరన్నెజేషన్ ప్రాపర్టి అవుతుంది. లేకపోతే రిస్ట్రిక్టడ్ ఏరియా అవుతుంది. మరి మీలచర్ వాళ్ల మాదిరిగా ఈ కార్పొరేషన్ కాని కార్పొరేషన్ ద్వారా అనుమతి పొందిన వాహనానికి కాని దానిపైన ప్రయాణం చేసే అధికారం ఉండదు. దాని మీద ఏవిధంగా అనుమతి ఇస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. సెక్షన్ 2 (1) కన్‌స్ట్రక్టడ్ రోడ్ అన్నారు. గ్రామటికల్ మిస్‌టేక్ లేకపోతే నాకు అర్థం కాదు. రోడ్డు అనేది ఎప్పుడు కనస్ట్రక్ట్ చేయరు. రోడ్డులే చెస్తారు, లేకపోతే రోడ్డు ఫారం చేస్తారు. ఇది సరిచేస్తారని అనుకొంటా. సెక్షన్ 4 క్లాజ్ (ఎఫ్) says : "One non-Official member representing reputed and recognised financial institutions to be nominated by the Government;" రికగ్నైజ్డ్ ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్‌కు సంబంధించిన ఒక మెంబరును నామినేటు చెసుకోవచ్చు. చిట్ ఫండ్స్ కూడా ప్రభుత్వంచే గుర్తింపబడతాయి. చిట్ ఫండ్ వాడిని దీంట్లో ఒక మెంబరుగా నామినేట్ చేసుకొంటె అతను ఏవిధంగా కార్పొరేషన్‌కు ఉపయోగపడతాడు? టెక్నికల్ నాలెడ్జి ఉండాలి. చిట్‌ఫండ్ అతను మనకు ఏ విధంగా పనికి వస్తాడో నాకు అనుమానం. దానిని మంత్రిగారు తరువాత క్లారిఫై చేయాలి.

సెక్షన్ 5(1), (3) రెండు కూడా సిమిలర్‌గా ఉన్నాయి. సెక్షన్ 5(1) లో అతనికి ఏవిధమైన లావాదేవీల్లో సంబంధం ఉంటే పూర్తిగా ఇవ్వడానికి వీలులేదు అన్నారు. (3)లో మెంబరు అయిన తరువాత అతనికి ఏవిధమైన లావాదేవీలు ఉన్నాయని తెలుస్తుంది అప్పుడు డిస్‌క్వాలిఫై చేస్తాము అంటారు. నామినేట్ చేయకముందే కొన్ని కండిషన్సుకు లోబడి ఉంటేనే నామినేట్ చేస్తారు. చేసిన తరువాత మళ్లీ తెలిస్తే అంటే ఎవర్నైనా కంప్లయింటు చెస్తే

తెలుసుకోవాలి లేకపోతే (3) నా దృష్టిలో అవసరం లేదు అని అనుకొంటున్నాను· రిపీట్ అయినది ఇక్కడ· డిస్క్వాలిఫికేషన్ దానిని దృష్టిలో పెట్టుకొని జవాబు చెప్పాలని కోరుతున్నాను· సెక్షన్ 11 డిప్యూటేషన్ ఆఫ్ ది ఎంప్లాయీస్ అన్నారు· డిప్యూటేషన్‌కు అన్నీ సర్వీస్ రూల్స్ వర్తిస్తాయి అని చెప్పారు· డిప్యూటేషన్‌పై వచ్చిన ఎంప్లాయీస్‌కి ఆయన సర్వీస్ ప్రకారం ప్రమోషన్ ఏవిధంగా వస్తుంది ఇక్కడ చెప్పలేదు· ప్రమోషన్ ఏవిధంగా అని చెప్పకపోతే మళ్ళీ సర్వీస్ రూల్స్‌లో గొడవ వస్తుంది· ఒక డిపార్ట్‌మెంట్‌నుంచి వచ్చిన అతన్ని ఇక్కడ సీనియారిటీ లేకున్నా కూడా కంపెనీలో బాగా పనిచేస్తున్నాడని లేకపోతే అతను నచ్చాడని హ్యాయ్యర్ పోస్టుకు ప్రమోట్ చేస్తాము· డిప్యూటేషన్ క్యాన్సిల్ అయిపోతే he will be sent back to the Parent Department. అక్కడ జూనియర్‌గా ఉన్నా కూడా ఇక్కడ ప్రమోషన్ ఇచ్చామని చెప్పి అక్కడ ప్రమోషన్‌కి క్లెయిమ్ చేస్తాడు· కనుక ప్రమోషన్ విషయంలో క్లాష్ క్లియర్‌గా ఉండవలసిన అవసరం ఉంది·

6·00 సా· | సెక్షన్ 12లో డిస్క్వాలిఫికేషన్ ఆఫ్ ఆఫిసర్స్ ఇచ్చారు· ఆఫిసర్‌కు తెలిసిన వారు గాని లేక సంబంధం ఉన్నవారుగాని కాంట్రాక్ట్‌లు చేయకూడదని చెప్పారుగాని రిలేటివ్స్ అని చెప్పలేదు· కఫిసర్స్ రిలేటివ్స్ కార్పొరేషన్ వర్క్స్ చేస్తుంటే అతను డిస్క్వాలిఫై అవుతారని చెప్పలేదు కాబట్టి ఆఫిసర్స్ రిలెటివ్స్ అనే పదం కూడా యాడ్ చేయాలి· లేదంటే ఆఫిసర్స్ తన తమ్ముళ్ళ చేతగాని, అన్నల చేత గాని మాత్రమే పనులు చెయించటానికి అవకాశం ఉంటుంది, తద్వారా కార్పొరేషన్‌కు చెడ్డపేరు వస్తుంది·

సెక్షన్ – 16 క్లాజ్ 1లో 'ఫంక్షన్స్' అన్నారు· ఇందులో డెవలప్, మెయింటెన్ అండ్ మేనేజ్ అనే పదాలను మాత్రమే వాడారుగాని రోడ్స్ లేయింగ్ అనే మాటను వాడలేదు· ఇది ఎందుకు వాడలేదో నాకు అర్థంకావటం లేదు· రోడ్స్ లేయింగ్ అనే పదం దీనిలో చేర్చాలని, అది అవసరమని నేను భావిస్తున్నాను·

సెక్షన్ – 16 సబ్‌క్లాజ్ 2·బిలో రిసోర్సెస్ మొబిలైజేషన్ అన్నారు, ఏవిధంగా చేస్తారో చెప్పలేదు· ప్లాన్స్ రూపంలో చేస్తారా, లోన్స్ రూపంలో చెస్తారా లెదా బిల్ టు ఓపెన్ ఆపరేటెడ్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ రూపంలో చేస్తారో చెప్పలేదు·

సెక్షన్ – 16 సబ్‌క్లాజ్ 2· పాఛ్‌లో టోల్ ఫీజు కలెక్ట్ చేస్తామన్నారు రోడ్లపై తిరిగే వాహనాలన్నింటికి డీసిసి కలెక్ట్ చేస్తామన్నారు· దీనిలో టూ వీలర్స్ పైన కూడా టోల్ ఫీజ్ వెస్తారో, లేదో చెప్పలెదు· టూ వీలర్స్‌నుండి కూడా టోల్ ఫీజ్ కలెక్ట్ చెస్తె అది ఒక హెడిటేటింగ్ ఇస్యూ అవ్వవచ్చు కనుక వీటికి ఎగ్జంప్షన్ ఇవ్వాలి

సెక్షన్ – 16 సబ్‌క్లాజ్ 2 లోని 'ఐ' అండ్ 'జె' లలో పనులు చెయించటానికి టెండర్స్ పీలుస్తామని చెప్పారు· గ్లోబల్ టెండర్స్‌ను పిలుస్తారా లేదా ఫారిన్ ఏజన్సీ ద్వారా చెయిస్తారా అన్నది చెప్పలెదు· గ్లోబల్ టెండర్స్ పిలవాలంటే సెంట్రల్ గవర్నమెంట్‌నుండి పర్మిషన్ తీసుకోవాలి· ఇది కూడా డీటెయిల్డ్‌గా చెప్పాలి·

సెక్షన్ – 17 సబ్‌క్లాజ్ 1లో అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ అని అంటున్నారు. అందులో ఫైనాన్షియల్ లిమిట్ పెట్టుకోలేదు. సర్వెన్ లిమిట్స్ పెట్టుకోవాలి. సుమారు రూ. 200 కోట్లకు అప్రూవల్ కావాలంటే కేబినెట్ అమోదం తీసుకోవాలి.

సెక్షన్ 17 క్లాజ్ 2 సబ్‌క్లాజ్ 'బి'లో వొల్యూషన్ ఫ్రీ కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లు వెయటానికి మెటల్ అవసరం, బి.టి. రోడ్లు వేయటానికి డాంబర్ అవసరం, క్వారీస్ అవసరం. సుప్రీంకోర్టు డైరెక్షన్స్ ప్రకారం ఇవి వొల్యూషన్ క్రియేట్ చేస్తాయి. అయితే ఇవి వాడకుండా మీరు పని చేయలేరు. మరి ఏ విధంగా చేస్తారు?

సెక్షన్ 21 క్లాజ్ 3 ప్రకారం గవర్నమెంట్ ల్యాండ్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తామని అన్నారు. కార్పొరేషన్ గవర్నమెంట్ ల్యాండ్ తీసుకున్న తరువాత ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేస్తారో చెప్పాలి?

సెక్షన్ 22లో డిస్పోజింగ్ ఆఫ్ ది ల్యాండ్ అన్నారు. కార్పొరేషన్ తనవద్ద ఉన్న భూములన్ని, తన ఆస్తులన్నీ తన ఇష్టం వచ్చినట్లు డిస్పోజ్ చేస్తుందని అర్థం. కార్పొరేషన్ ప్రయివేట్ వారినుండి రోడ్డుకొరకు ల్యాండ్ ఎక్వయిర్ చేస్తే, ఒకవేళ అది అవసరం లేకుంటె తిరిగి ఒరిజినల్ ఓనర్‌కు అప్పగించాలని, లేదంటే ల్యాండ్ ఎక్విజిషన్ చట్టం ప్రకారం తెడా వస్తుంది. దీనిని కూడా పరిశీలించాలి.

సెక్షన్ 31 సబ్‌క్లాజ్ 1లో కార్పొరేషన్‌ను ప్రతి సంవత్సరం అక్టోబర్ నెల ఒకటవ తేదీకి ముందు బడ్జెట్ తయారుచేయమని అడుగుతున్నారు. అక్టోబర్ నెలలో ఎందుకో నాకు అర్థం కావటం లేదు. అక్టోబర్‌లో సంవత్సరం స్టార్ట్ కాదు. ఒక్క ఎక్స్‌ట్రీమ్ సంవత్సరమే అక్టోబర్‌లో స్టార్ట్ అవుతుంది. అన్నీ కూడా మార్చినుండి ఫిబ్రవరికి ఉంటాయి. దానిని కనీసం జనవరి చేస్తే బాగుంటుంది.

సెక్షన్ 43లో సెక్షన్స్ వయొలెట్ చేస్తే పెనాల్టీ వేయటం జరుగుతుందన్నారు. ఏయే సెక్షన్లు వయొలెట్ చేస్తే, ఏ విధంగా వయొలెట్ చేస్తే పెనాల్టీ వేస్తారో చెప్పలేదు. యాక్ట్ అయిన తరువాత తెడా వచ్చి కోర్టుకు పోతే కోర్టులో అది నిలబడాలి. ఆ విధంగా యాక్ట్ చెయాలి.

సెక్షన్ 44 లో ఏమన్నారంటే ఎవరేని అధికారి లేక సేవకుడు ఏదేని భూమి లేక ఆవరణయందు ప్రవేశించి కార్పొరేషన్ పనులను చేయవచ్చన్నారు. ఆథరైజేషన్ లేకుండా ఏ అధికారిగాని ఏ విధంగా ఏ ఆవరణలోన్నైనా ప్రవేశించవచ్చా? ఇది వయొలేషన్ ఆఫ్ ఫండ మెంటల్ రైట్స్ క్రిందికి వస్తుంది. ఇది ఏవిధంగా కోర్టులో నిలబడుతుంది? కనుక సెక్షన్ 44ను క్లియర్‌గా అల్టర్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తొందరగా ముగించండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, చంద్రశేఖర్‌గారు స్పష్టంగా చదువుకొచ్చి దానిలో వున్న నంబర్ ఆఫ్ డిఫెక్ట్‌లను పాయింట్ అవుట్ చేస్తున్నారు. అంటే దీనిలో నంబర్ ఆఫ్ డిఫెక్ట్‌స్ ఉన్నాయని అధికారపక్షం వారికే అర్థమవుతోంది. కనుక దీనిని సెలెక్ట్ కమిటీకి పంపిస్తే బాగుంటుంది, అక్కడ అందరూ ఉంటారు కాబట్టి కూలంకషంగా చర్చించవచ్చు.

శ్రీ పి. చంద్రశేఖర్:– అధ్యక్షా, సెక్షన్ 45లో ఏమన్నారంటే కార్పొరేషన్‌కు ఎవర్నైనా అప్పు, బాకీ ఉంటే ల్యాండ్ రెవిన్యూ యాక్ట్ ప్రకారం రికవరీ చేసుకోమన్నారు. ఒక వేళ కార్పొరేషన్‌కు విదేశీ సంస్థ అప్పు ఉంటే దానికి మన ల్యాండ్ రెవిన్యూ యాక్ట్ ఏ విధంగా ఉపయోగపడుతుంది?

సెక్షన్ – 46 క్లాజ్ 1లో సర్వింగ్ ఆఫ్ నోటీస్ గురించి చెప్పారు. ఎవరికైనా నోటీసు పంపించదలచినట్లయితే పేపర్లో ప్రకటించాలి. కావున పేపర్లో ప్రకటించాలనే విషయం కూడ యాడ్ చేయాలి.

సెక్షన్ – 46 సబ్‌క్లాజ్ 2.బీలో ఏ డాక్యుమెంట్ అయినా ఒక వ్యక్తికి సర్వ్ చేయడంచినప్పుడు ఆ వ్యక్తి లేనట్లయితే గోడ మీద అతికించవచ్చని ఉంది. గోడల మీద నోటీసులు అతికించవచ్చు గానీ, డాక్యుమెంట్లు ఎట్లా అతికిస్తారు? డాక్యుమెంట్లను రిజిస్టర్ పోస్ట్ ద్వారానే పంపించాలి.

సెక్షన్ – 53 కూడా వయొలేషన్ ఆఫ్ ఫండమెంటల్ రైట్స్. అధ్యక్షా, ఈ బిల్లులో ఇన్ని లోపాలు ఉన్నాయి కావున తమరు ఒకసారి పరిశీలన చేయటం సమంజసమని నేను భావిస్తున్నాను.

6-10 సా. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కూలంకషంగా చర్చించే అవకాశముండాలి. మేము ఈ బిల్లును వ్యతిరేకించడం లేదు. దీనిని ఆదరాబాదరాగా పాస్ చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాము. దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, బద్దం బాల్‌రెడ్డిగారిని చూస్తే జాలి వేస్తున్నది. వారు అష్టావధానం, ఒక్కొక్కసారి శతావధానం కూడా చేస్తున్నారు. వారి పార్టీ తరఫున ఇన్నింటికి వారే చూస్తున్నారు. విద్యాసాగర్‌రావుగారికి అయన మీద దయ రావడం లేదు. ఆయన బాధ చూస్తే ఆయనకు ఎవర్నైన అక్కడనుండి సహాయం చేస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవునవును. చాల ఏళ్లనుండి మాస్తున్నాను. ఆయన ఉదయంనుండి సభ పూర్తయ్యే వరకు చాల సిన్సియర్‌గా సభలో ఉంటారు.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ప్రపంచ బ్యాంకు ఒత్తిడివల్ల ఏర్పాటు చేస్తున్న విషయం జగమెరిగిన సత్యమే. గతంలో కూడా వాటర్ మేనేజ్‌మెంట్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఎన్నో లొసుగులున్నాయని చెప్పినా కూడా అదరాబాదరాగా పాస్ చేశారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందే. ఇటువంటి ప్రాముఖ్యత గల బిల్లును ఆమోదించేటప్పుడు సవివరంగా చర్చ జరగాలి. బిల్డింగులను రిపేర్ చేయడానికి కూడా అప్పులు తీసుకోవలసి వస్తున్నది. అప్పులు పెరగడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చంద్రశేఖర్‌గారు చాలా విషయాలు చెప్పారు. దీనిని తప్పకుండా సెలెక్ట్ కమిటీకి పంపించాలి. అర్జెన్సీ ఎలాగూ చేశారు. మరొక ఆరునెలలు పొడిగిస్తూ అర్జెన్సీ జారీ చేయండి. మేము కార్పొరేషన్‌ను వ్యతిరేకించడం లేదు. అందులోని క్లాజులను వ్యతిరేకిస్తున్నాము. కాబట్టి దయచేసి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించండి.

(శ్రీ జి. అప్పల సూర్యనారాయణగారు అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, రాష్ట్రంలోని రోడ్లను కార్పొరేషన్ పరిధిలోకి తెచ్చి తద్వారా రోడ్లను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నది. నాకు తెలిసినంతవరకు రోడ్లు, భవనాల శాఖ బాగా పనిచేస్తున్నది. రోడ్లు కూడా చాలా అభివృద్ధి చెందుతున్నాయి. ఆ శాఖలో లోపమున్నట్లు భావించడం లేదు. ఇప్పుడు ఈ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తీసుకురావడం ద్వారా ఈ రోడ్లు, భవనాల శాఖ సక్రమంగా పనిచేయడం లేదని పరోక్షంగా చెప్పినట్లవుతుంది. ప్రత్యేక కార్పొరేషన్ స్థాపిస్తేనే రోడ్లు అభివృద్ధి చెందుతాయనే విషయం వాస్తవం కాదు. ఆ శాఖకు అవసరమైన నిధులిస్తే అభివృద్ధి చేయడానికి తగిన యంత్రాంగం ఆ శాఖకు ఉంది. ఈ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే బాండ్లను జారీచేసి తద్వారా 500 కోట్ల రూపాయలను సేకరించి రోడ్లను అభివృద్ధి చేయాలనేది ఒకటి కాగా ఆ రోడ్లను ప్రయివేట్ పరం చేయడం రెండవ విషయంగా కనబడుతున్నది. ఈ బిల్లులో ఎన్నో క్లాజులున్నాయి. ఇంత పెద్ద పుస్తక రూపంలో ఉన్న ఈ బిల్లును ఒకేసారి సభముందు పెట్టి దీనిని ఆమోదించాలి, మేము అభివృద్ధి చెన్నామని చెప్పడం సమంజసం కాదు. ప్రపంచబ్యాంకు, నాబార్డు, ఎ.డి.బి.ల నుండి బుణాలు తెస్తున్నారు. అప్పుచేసి పప్పుకూడు లాగ ఇలా అప్పు చేసుకుంటూ పోతే భావితరాల వారికి బుణభారాన్ని పెంచడమే అవుతుంది. 18,500 కోట్ల అప్పు ఈ 30, 40 ఏళ్లలో చేశారు. మీరు వచ్చిన మూడేళ్లలో 10 వేల కోట్ల అప్పు చేశారు. ఒకవైపు విద్యుత్ బోర్డును అమ్ముతామంటున్నారు. ఆర్.టి.సి.ని అమ్ముతామంటున్నారు. ఆల్విన్‌ను అమ్మేశారు. ఒకవైపు కార్పొరేషన్లను అమ్మివేస్తూ మరొక వైపు కొత్త కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామంటున్నారు. ఈ కార్పొరేషన్‌కు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు ఎక్స్-అఫిషియో ఛైర్మన్‌గా ఉంటారన్నారు. చీఫ్ సెక్రటరిని ఎక్స్-అఫిషియో

వైస్-ఛైర్మన్ చేశారు· అదే విధంగా రోడ్లు, భవనాల శాఖ, ఫైనాన్స్ శాఖకు సంబంధించిన కార్యదర్శులు ఎక్స్-అఫీషియో మెంబర్లుగా ఉంటారు· రోడ్లు, భవనాల శాఖమంత్రిగారిని ఎక్స్-అఫీషియో ఛైర్మన్‌ను చేసి ఆయన పరిధిని తగ్గిస్తున్నారు· అల్టిమేట్‌గా ముఖ్య మంత్రిగారికి పవర్స్ ఉంటాయి· ఎక్స్-అఫీషియో ఛైర్మన్‌గా మంత్రిగారికి పవర్స్ లేవు· ఈ విధంగా చేయడం రూల్స్‌లో లోపంగా కనబడుతుంది· మినిస్టర్‌ను కార్పొరేషన్ ఛైర్మన్‌గా చేసిన పరిస్థితి ఉంది· గతంలో ఇరిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు· 550 కోట్ల రూపాయలను బాండ్ల రూపంలో సేకరించారు· ఆ డబ్బు ఎక్కడ పెట్టారో, దాని ఇంట్రెస్ట్ ఏమి చేశారో తెలియదు· ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసిన తరువాత ప్రయివేట్‌పరం చేసే ఉద్దేశం కనబడుతున్నది· దీనిని క్షుణ్ణంగా పరిశీలించి ఎంతవరకు సబబో ఆలోచించాలి· కాబట్టి ఈ బిల్లుకు తొందరపాటుగా ఆమోదం తెలుపకుండా క్షుణ్ణంగా పరిశీలించడానికి సెలెక్ట్ కమిటీకి పంపాలి· లేకపోతే నష్టాలు జరిగే అవకాశముంది· కోర్టుకు వెళ్లే పరిస్థితి కూడా ఉంది· కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చి నందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, ఈ బిల్లుపైన మా పార్టీ తరపున శ్రీ సుబ్బ రాజుగారు మాట్లాడారు· వారితో ఏకీభవిస్తూ, ఒకటి, రెండు లోపాలను మీ దృష్టికి తేసుకువస్తున్నాను· ప్రపంచబ్యాంకు, నబార్డు, ఎ·డి·బి·ల నుండి అప్పు తెచ్చి రోడ్లను అభివృద్ధి చేస్తామంటున్నారు· ఈ అభివృద్ధి విషయంలో సమతుల్యం పాటించాలి· వెనుక బడిన ప్రాంతాలపట్ల శ్రద్ధ మూపకపోవడం వల్ల అవి ఇంకా వెనుకబడిపోతున్నాయి· అలా వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ మొత్తాలను కేటాయించి అభివృద్ధి చేయవలసిన అవసర ముంది· ఆ ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యము ఇచ్చి వాటిని అభివృద్ధి దిశలో నడిపి వాటిని సమతుల్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది· గ్రామీణ రోడ్లు, జిల్లా పరిషత్తు రోడ్లు, ఆర్· అండ్ బి· రోడ్లు, మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లు అని వివిధ రకాలున్నాయి· వాటినన్నిటిని వైడెనింగు చేయటం చాలా అవసరం· క్రిక్కిరిసిన రోడ్లలో ఇళ్లు కట్టుకొని ఉండటం మూలంగా వైడెనింగుకు చాలా ఇబ్బందులు పడవలసి వస్తోంది· రోడ్లను వెడల్పు చేయుటను వ్యతిరేకించను· కట్టిన ఇళ్లను కూలదోసే పద్ధతి ఉంది· నడి రోడ్డులో ఉన్న ఇళ్లను తీసివేసేటప్పుడు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి తప్ప తక్కిన వారికి నష్ట పరిహారాన్ని ఇచ్చే పద్ధతి లేకుండా చేశారు· ఉదాహరణకు ఒకరికి 2, 3 ఎకరాల భూమి ఉంది· అందులో అతనికి ఒక బావి ఉంది· ఇప్పుడు ఆ బావి పోతుంది· దానికి వేరే మార్గం లేదు· దానికి నష్టపరిహారం ఇవ్వరు· పై విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ రోడ్లు, జిల్లా పరిషత్తు రోడ్లు, మునిసిపల్ రోడ్లు ఎంతెంత ఉండాలి అనే పద్ధతిని చర్చించి పరిష్కారం చేయాలి· నష్టపరిహారం ఇచ్చే వైపు ప్రయాణం సాగించాలి· రోడ్ల మూలంగా ఇళ్లను తీసవేయండి అనే పద్ధతి మంచిది కాదు· ఇళ్లను తీసివేసేటప్పుడు, మంచి చెడ్డలను కూడా ఆలోచించాలి· ఈ రోడ్లు పైన కట్టే బ్రిడ్జిల మీద పన్నులు వసూలు చేసే విధానము ప్రయివేటుకు అప్పచెప్పుతున్నారు· వాటిని ఇష్టం ఉన్నట్లు వసూలు చేస్తున్నారు· డబ్బు ముట్టిన తరువాత కూడా వసూలు చేస్తున్నారు· అజామియిషీ కాని,

చట్టం కాని లేదు. అనేకమైన ఇబ్బందులపాలు చేస్తున్నారు. దానిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి. ఈ కార్పొరేషన్ చేసిన చట్టాలను ఆలోచించాలి. దీనిని సెలెక్టు కమిటీకి పంప వలసిన అవసరం ఉంది.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:– ఈ బిల్లును చూస్తే చాలా భయంకరమైన పద్ధతిలో కనపడుతుంది. బిల్లు అడ్రసు అంటే ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్ కేర్ ఆఫ్ వాషింగ్టన్ అనే వైపు దారి తీసింది. రాబోయే రోజులలో మన రాష్ట్రంలో ఆర్. అండ్ బి. శాఖ ఎగిరి పోతుంది. మొత్తం వాషింగ్టన్‌లో చర్చించబడుతుంది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రోడ్ల గురించి చర్చించే అవకాశం లేని ప్రమాదకరమైన పద్ధతి కనబడుతుంది. ఈ పరిస్థితులను చూస్తుంటే నోస్ పాయిజన్ లాగా ఉంది. మన రోడ్లను సామ్రాజ్యవాదులకు అప్పచెప్పే పద్ధతి ఉంది. చాలా లోతుగా ఆలోచించవలసిన విషయం. ఈ మధ్యలో వరంగల్ రోడ్లకు సంబంధించి అధికారులు వస్తే నిర్ణయం తీసుకోవాలంటే వాషింగ్టన్‌లో నిర్ణయిస్తామని అన్నారు. ఎ.డి.బి. నుంచి, వరల్డ్ బ్యాంకు నుంచి డబ్బు తీసుకువచ్చి రోడ్లను బాగు చేస్తామంటే మనము నిర్ణయము చేసే హక్కు లేదు. అది నిర్ణయించవలసింది వాషింగ్టన్, వరల్డ్ బ్యాంకు టీము. తాత్కాలికమైన అన్నం కొసం, పెళ్ళి మెరుగుల కొసం రాష్ట్ర ప్రజానీకాన్ని తాకట్టు పెట్టే దుర్మార్గమైన ఆలోచన ఉంది. ఇది కార్పొరేషన్ అని చెబుతున్నారు. మంత్రి ఛైర్మన్, చీఫ్ సెక్రటరీ, వైస్–ఛైర్మన్, ఛైనాన్స్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్ కమిటీ సభ్యులను ప్రభుత్వం నిర్ణయిస్తుంది. వారు దీనిని చూస్తూ వరల్డ్ బ్యాంక్ చెప్పినట్టుగా టీకుళ్లు పెట్టడానికి కూర్చుంటారు. కొత్త స్కాఫ్ తీసుకువస్తున్నారు. ఇంజనీరింగులో ఉన్న ఎ.ఇ.లతో డి.ఇ.లతో పనిచేయించారా? స్కాఫ్ ఎంతమంది ఉన్నా మంత్రి ఉన్న తరువాత ఇదే వ్యక్తులతో ప్రయివేటు కార్పొరేషన్ పెట్టడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ప్రభుత్వంలో నేరుగా మాకు సంబంధం లేదని చెప్పి దీన్ని వరల్డ్ బ్యాంకుకు అప్పచెప్పడం దుర్మార్గమైన చర్యగా ఉంది. దీన్ని సిరియస్‌గా అపోజ్ చేయవలసిన అవసరం ఉంది. ఎన్నో బిల్లులో, రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నామని ఒక తీర్మానం చేసుకోండి. రైతుల మార్కెట్ల కోసం, పేద వాళ్ల కోసం అంటారు కాని వాళ్లకు ఇళ్లు కట్టించరు వారి ఇళ్లకు నష్టపరిహారం చెల్లించరు. ఏమి ఆశించి దీనిని పెడుతున్నారు? దీనికి అవసరమయ్యే డబ్బును టెండర్లద్వారా కాని, వేలంపాటల ద్వారా కాని, కాంట్రాక్టర్ల ద్వారా కాని కుదుర్చుకోవడం కోసమని కమిటీ అంటుంది. దీనిని ఎవరికి అప్పచెప్పి ఏమి అభివృద్ధి చేయడానికి? ఒక్కొక్క పేరా చదవనివ్వరు ఏమి ఆశించి దీనిని గుడ్డిగా ఆమోదించాలి? అభివృద్ధి అంటే రాష్ట్రంలో అట్టడుగున ఉన్న వారిని, పేదలను పైకి తీసుకువచ్చేది. రాష్ట్రంలో 20 వెల కోట్ల రూపాయలు అప్పు ఉంది మన బడ్జెట్‌లో ఎంత శాతం వడ్డీల కోసం చెల్లిస్తున్నారు? ఈ డబ్బు తిరిగి కట్టడం కోసం రాష్ట్ర ప్రజానీకాన్ని మాడకొట్టి వడ్డీలు కట్టవలసి వస్తుంది. రాష్ట్ర భవిష్యత్తు చూడకుండా బిల్లులు తీసుకువచ్చి రాష్ట్ర ప్రజానీకానికి తిన్న విషాతం కలిగించే పరిస్థితి ఉంది. లోతుగా ఆలోచించకుండా, సంఖ్యా బలం ఉందని ఆమోదం చేస్తామంటే రాష్ట్ర ప్రజలు మిమ్ములను క్షమించరు. తొందరపడి ఈ బిల్లును ఆమోదించకండి. ఇప్పటికి కాంగ్రెస్ వారు 40 సంవత్సరాలుగా నాశనం

వేశారని, వారికి వ్యతిరేకంగా మిమ్ములను అధికారంలోకి తీసుకువస్తే మీరు రెండు అడుగులు ముందుకు వేసి రాష్ట్రాన్ని ఈ స్థితికి తీసుకువచ్చారు· రాష్ట్ర ప్రజలకు విశ్వాసం కలిగించాలి· రాష్ట్రానికి వచ్చిన డబ్బు దీనికి ఖర్చు పెడుతున్నారు· ఇన్ని సంవత్సరాలుగా లేనిది ఇవాళ చెడిపోయిందా· రాష్ట్రంలో ఒక్కొక్క చెక్‌పోస్టుకు బదులు దీని ప్రకారం ఒక రోడ్డు మీద 5 చెక్‌పోస్టులు పెట్టాలి· అప్పుడు భవిష్యత్తులో స్కెకిల్స్, ఎడ్ల బళ్ళు, స్కూటర్స్ రోడ్డు మీదకు రావు· కార్లే తిరగాలి· ప్రజానీకానికి రోడ్లకు లింక్ కట్ అవుతుంది· పేద ప్రజలపై భారం మోపుతున్నారు· టోల్ టాక్సులు కట్టలేరు· భవిష్యత్తులో ఈ రోడ్లు పేద వారికి దూరం అవుతాయి· పట్టణాలకు వెళ్లకుండా, మార్కెట్లకు వెళ్ల కుండా, పట్టణ అందాలను చూడకుండా, పల్లెటూర్లలోనే పడివుండండి, ఈ నా రోడ్డు మీద స్కెకిల్స్, చిన్న వెహికల్స్ తిరగడానికి వీలు లేదు, ప్రయాణం చేయటానికి వీలులేదు· ఆర్·టి·సి· వారు డబ్బులు కడుతున్నారు· కాబట్టి బస్సు ఛార్జీలు పెంచండి·····

(అంతరాయం)

కాబట్టి, ఈ బిల్లులో చాలారకాల్నెన సమస్యలున్నాయి· దయచేసి దానికోసం ఓటింగు పెట్టకండి· నెగ్గించుకోవడం కోసమ్నెతే దీన్ని ఆమోదించండి· లోతుగా ఆలోచించి సెలెక్టు కమిటీకి పంపండి· పేదల ప్రయోజనాలు కాపాడాలని దీన్ని చాలా తీవ్రంగా ఆవోజ్ చేస్తున్నామని తెలియచేస్తున్నాను·

శ్రీ ఇ· పెద్దిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, ఈ బిల్లులో ఎంతో ఆవేదన కరమ్నెన, ఆందోళనకరమ్నెన, ప్రమాదకరమ్నెన పరిస్థితులు చోటు చేసుకున్నాయి· ఈ బిల్లును ఆమోదించినట్లయితే ఈ రాష్ట్ర అభివృద్ధి తారుమారు అయిపోతుందని, ప్రమాదం ముంచుకొస్తుందని, వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు· ఇందులో ప్రధానంగా కొన్ని ముఖ్య అంశాలు ఈ బిల్లును బలపరుస్తూ చెప్పక తప్పదు· గౌరవ సభ్యులు ఈ కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనే ప్రధానమ్నెన అంశాన్ని లెవనెత్తారు· ఈ కార్పొరేషన్ యొక్క ముఖ్య ఉద్దెశ్యమేమిటంటే ప్రముఖమ్నెనటువంటి మంత్రి మరియు సంబంధిత అధికారులతో కూడిన రెవ్యూ బోర్డు లాంటిది· కేంద్రీకృత అధికారులతో రాష్ట్రాన్ని సమతుల్యం పాటించే విధంగా శాస్త్రీయపరమ్నెన నిర్మాణం, పర్యవేక్షణ ఉండాలనే ఆలోచనా విధానంతో, నిధుల సేకరణ, ఖర్చు ప్రణాళికాబద్ధంగా ఉండాలన్నటువంటి అంశా లతో కూడిన ఒక ముఖ్యమ్నెన బిల్లు· ఈనాడు రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉందో మనందరికి తెలుసు· మన రాష్ట్ర ఆదాయాన్ని బట్టి చూస్తే మనకు ఉన్న విస్తీర్ణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఎన్నో శతాబ్దాలుగా రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వనరులు ఖర్చు పెట్టుకొగలిగితే మనము పటిష్టమ్నెన రోడ్లను నిర్మాణం చేసుకోగలము·

6·30 సా·

పటిష్టమయిన రోడ్లను నిర్మించుకోవలసిన అంశాన్ని మనం యిక్కడ ఆలోచించాలి· రాష్ట్రంలో రోడ్లను ప్రత్యేక స్థాయిలో నిర్మించాలని, అభివృద్ధి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి, ఎ·డి·బి· నుంచి లేకపోతే యితరత్రా జాతీయ సంస్థలనుంచి నిధులను సేకరించి శాస్త్రీయమయిన అభివృద్ధిని

కాంక్షించి రోడ్లను అభివృద్ధి చేస్తుంటే అభినందించవలసింది పోయి విమర్శించే పరిస్థితులు యిక్కడ కనబడడం బాధాకరం· అధ్యక్షా, ఉదాహరణకు, స్వాతంత్ర్యం వచ్చి స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా, కరీంనగర్ జిల్లాలో పంచాయతీరాజ్ రోడ్లు కేవలం 112 కిలోమీటర్లు మాత్రమే వున్నాయి· యిది ఒక జిల్లాకు సంబంధించిన విషయం కాదు, యిది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన విషయం· మొత్తం ఒక వంద కోట్ల రూపాయలను కేటాయించి, సుమారు వెయ్యి కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి, అదిలాబాదు, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో జాతీయ రహదార్లను అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో, చిత్తశుద్ధితో, ప్రభుత్వం ఆలోచిస్తుంటే, దాన్ని అభినందించవలసిందిపోయి, రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నారని, డబ్బులన్నీ చెరువుల్లో పోస్తున్నారని విమర్శించడం చాలా బాధాకరమయిన విషయం· సూచనలు యివ్వదలచుకుంటే యివ్వవచ్చు, అదెంతైనా సవరణలను కోరవచ్చు, అందులో తప్పేమి లేదు· కేంద్రీకృతమయిన ఒక కార్పొరేషన్‌ను నిర్మాణం చేసుకుని, అన్ని విషయాలను ఆలోచించుకొని, పకడ్బందీగా పటిష్టమయిన అధికారాలను అప్పచెప్పి, వారిద్వారా రాష్ట్రంలోని రోడ్లను నిర్మించుకోవలసిన, అవసరాన్ని, ఆవశ్యకతను గమనించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను·

ఉదాహరణకు హైదరాబాదు నుంచి గోదావరిఖనికి వెళ్లే రాజీవ్ రహదారి వుంది· ఆ రోడ్డు నిర్మాణం [illegible] కముందు అక్కడ అభివృద్ధి లేదు· రోడ్డుకు యిరుప్రక్కల వున్న భూమి ఎకరానికి [illegible] 10 వేల నుంచి 20 వేల వరకు మాత్రమే ధర వుండేది· యిపుడు రెండు గంటలలో కరీంనగర్‌కు చేరుకునే పరిస్థితి ఉంది· రోడ్డుకు యిరువైపుల వున్న భూమి ధర ఎకరానికి రూ· 2 లక్షలనుంచి నాలుగు లక్షల దాకా రెటు పలుకులోంది· పరిశ్రమలు ఏర్పడడానికి అవకాశం కలిగింది· ఉదయం హైదరాబాదుకు వచ్చి మళ్లీ సాయంత్రం యింటికి చేరుకునే వీలుంది· రాష్ట్రాభివృద్ధికి, రోడ్ల నిర్మాణానికి ఈ కార్పొరేషన్ అవశ్యకత ఎంతైనా వుంది· ఈ కార్పొరేషన్‌ను స్థాపించవలసిన అవసరం ఉంది· నిధులను సేకరించవలసిన అవసరం కూడా వుంది· బాండ్ల రూపేణా, అప్పుల రూపేణా నిధులను సేకరించి రోడ్లను మరమ్మత్తులు చేయకపోతే, నిర్మాణం చేపట్టకపోతే, స్కీవేటు వ్యక్తులుగాని పారిశ్రామికవేత్తలు గాని, యిక్కడ నిర్మాణాత్మకమయిన, ప్రయోజనాత్మకమయిన పరిశ్రమలను స్థాపించడానికి ముందుకురారు· వ్యవసాయం ముఖ్యాధారమయిన మన రాష్ట్రానికి, మార్కెట్‌కు వెళ్లాలన్నా, పట్టణానికి వెళ్లాలన్నా రోడ్ల నిర్మాణం చాలా అవసరం· రవాణా సౌకర్యాలు పెంపొందించుకోనట్టయితే మనం అభివృద్ధిని సాధించినట్లు కాదు· ఎవ్వరూ కూడా ఊరకే డబ్బు యివ్వరు, చెల్లించే శక్తి వుంటేనే యిస్తారు· గతంలో ఎవరూ కూడా ఎందుకు ముందుకు రాలేదు అన్న విషయాన్ని మనం యిక్కడ గమనించాలి· మన డైనమిక్ ఫిఫ్ మినిస్టర్ చేపడుతున్న కార్యక్రమాలను చూసి, భారతదేశంలో అన్ని రాష్ట్రాలు, ప్రపంచబ్యాంకు నిధులను యివ్వడానికి ముందుకు వచ్చాయి· మన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించగలదనే ఆలోచనతోటే వారు ముందుకు వస్తున్నారు· యిది శుభసూచకమా కాదా అన్నది యిక్కడ ఆలోచించవలసిన అవసరం ఉంది·

గౌరవసభ్యులంతా ఎవయినా సూచనలు చేయవచ్చు· కార్పొరేషన్ ప్రశాదకరం కాదు· కార్పొరేషన్ వుండాలన్నది ఏకాభిప్రాయంగా చెబుతూ, ఎవయినా సవరణలను సూచించవచ్చు· విమర్శించాలనే ఉద్దేశ్యంతో విమర్శించడం, ఏదో మాట్లాడాలనే ఉద్దేశ్యంతో మాట్లాడడం, ఏదో రాజకియం చేయాలని ఆలోచించడం వీచారకరమని గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటూ, ఈ బిల్లును బలపరుస్తూ, భవిష్యత్తులో అవసరమునుకుంటే సవరణలు చేయడానికి గౌరవసభ్యులు సూచనలు యివ్వవచ్చని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య (బందరు):– అధ్యక్షా, ఆర్· అండ్ బి· మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బిల్లును పూర్తిగా నేను బలపరుస్తున్నాను· నానాటికి పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను, అదేవిధంగా జనాభాను దృష్టిలో పెట్టుకొని రోడ్లను అభివృద్ధిపరచాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది· మనకున్నటువంటి సుమారు 40 వేల కిలోమీటర్ల రోడ్లలో ఒక పదివేల కిలోమీటర్లు అత్యంత ప్రధానమయినవి· మన రాష్ట్రంలో రెండు వేల కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధిపరచడానికి ప్రపంచ బ్యాంకువారు అంగీకారం తెలిపారు· 1997–98 సంవత్సరానికిగాను ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ· 360 కోట్లను కేటాయించడం జరిగింది· మినిస్టర్‌గారు చెప్పినట్లుగా మన రాష్ట్రంలో యిపుడు దరిదాపుగా 45 లక్షల వాహనాలు ప్రతిరోజు ప్రయాణం చేస్తున్నాయి·

ఈ రోడ్ల పరిస్థితి గత ప్రభుత్వం హయాంలో చెప్పుకోదగ్గదిగా లేదు· మానవుని శరీరానికి నెర్వ్స్ సిస్టం ఎంత ప్రాధాన్యత కలిగివుందో, రాష్ట్రాభివృద్ధి కూడా ఈ రోడ్స్ నెట్‌వర్క్ అంతే ప్రాధాన్యత కలిగియున్నదని మనం గమనించాలి· ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో విస్తరించివున్న రోడ్లను అభివృద్ధిపరచడానికి బాండ్లను జారీచేసి 1997–98 సంవత్సరానికి రూ· 250 కోట్లు, 1998–99 సంవత్సరానికి మరొక రూ· 250 కోట్లు మొత్తం రూ· 500 కోట్లు సమీకరించి నాలుగువేల కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధిపరచాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగిందే తప్ప, గౌరవ సభ్యులు మాట్లాడిన విధంగా యిది రూలింగ్ పార్టీ వారికి ఏదో రాజకియ పునరావాసం కల్పించే విధంగా వుందని, అదేవిధంగా ఈ బిల్లు ద్వారా కార్పొరేషన్‌ను ఏర్పాటు చెయడం వల్ల రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నారని, యిది ప్రమాదకరమయిన బిల్లని గౌరవ ప్రతిపక్ష సభ్యులు చేసిన వాదనలు సరైనవి కావు· అస్తవ్యస్తంగా వున్న రోడ్లవల్ల కూడా ట్రాఫిక్ పెరిగిపోతోంది· గ్రామాలకు వెళ్లాలంటే వెళ్లలేకపోతున్నాం, మార్కెట్లకు వెళ్లలేకపోతున్నాం· ప్రవేశపెట్టబడిన బిల్లు ఎవరికో రాజకియ పునరావాసం కల్పించడానికి కాదని గమనించాలి· రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధిపరచడానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు విదేశీ సంస్థలతో సంప్రదింపులు జరిపి నిధులను సేకరిస్తున్నారు· అదే సమయంలో బాండ్లను జారీచేసి మరికొన్ని నిధులను సమీకరించడం, పరిశ్రమల అభివృద్ధి కోసం కృషి చేయడమే తప్ప ఎవరికీ పునరావాసం కల్పించే ఉద్దేశ్యం లేదని, రాష్ట్రాన్ని యితరులకు తాకట్టుపెట్టడం లేదని, యిది ప్రమాదకరమయిన బిల్లు కాదని

మీ అందరికీ మనవిచేసుకుంటూ, మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, యింతకుముందు మా పార్టీ తరపున దివాకర్ రెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ, ఈ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గురించి ఆర్డినెన్స్ స్థానంలో తీసుకువస్తున్న ఈ బిల్లును వ్యతిరేకించడం జరిగింది. ముఖ్యంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్పొరేషన్‌ను ఎందుకు తేవాలని ఆలోచన వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. ఒకవైపు ఎలక్ట్రిసిటీ బోర్డు వుంటే, రోస్టర్‌క్కర్ పెరు మీద దాన్ని ఏ విధంగా ప్రైవేటైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నారో, అదే విధంగా సుబ్రమణ్యం కమిటీ వేసి, వారి సిఫారసులను ఆమోదించి ఫిషరీస్ కార్పొరేషన్‌ను, ఆల్విన్ ఆటోను, డిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని, అదే విధంగా ఆగ్రోకెమికల్ ఫ్యాక్టరీని మూసివేయడం జరిగింది. ఆర్థిక భారం ఎక్కువకావడం వల్ల మూసివేయడం జరుగుతోందని ముఖ్య మంత్రి చెప్పడం జరిగింది. బ్యాంకుల ద్వారా అప్పులను ఈ కార్పొరేషన్లకు తీసుకురావలసి వస్తోంది, వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి వుందని, వీటిల్లో పనిచేసే కార్మికులకు ఉద్యోగులకు యింట్లో కూర్చోబెట్టి జీతాలు యిచ్చేదే మేలు ఈ ఫ్యాక్టరీలను రన్ చేయడం కన్నా అని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఈ కార్పొరేషన్‌ను పెట్టాలని ముఖ్యమంత్రిగారికి ఎందుకు ఆలోచన వచ్చిందో అర్థం కావడం లేదు. ఏమి అయినా యీ రాష్ట్రముఖ్య మంత్రిగారు యిటువంటి కొత్త కార్యక్రమాలు తీసుకోవాలంటే, దాని వెనకాల వారి స్వార్థమే ఎక్కువగా వుంటుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈమధ్య ఏలూరులో ఒక బైపాసు రోడ్డు వారికి 8 కోట్లుతో రోడ్డును చేయడానికి ఒక సంస్థకు ఇవ్వడం జరిగింది. అంటే, వెస్టు గోదావరిలో ఏలూరు దగ్గర తమ్మిలేరు దగ్గర టోల్ టాక్స్ వసూలుచేస్తున్నారు. దాని కాస్టు కూడా వచ్చేసింది. ఇప్పుడు అక్కడ బైపాసు రోడ్డు వేస్తున్నారు. వారు పనులు మొదలు పెట్టలేదు. తరువాత పనులు మొదలు చేస్తారో ఏమో తెలియదు గాని రూ. 8–9 కోట్లు పనిని వారికి యీ రాష్ట్ర ప్రభుత్వం అప్పచెప్పింది. టోల్ టాక్స్ కూడా పనులు మొదలు పెట్టకముందే వసూలు వేసుకోవాలని చెప్పారు. రోజూ లక్షా 50 వేల రూపాయలు వస్తున్నాయి. యీ విధంగా ఉంది. శ్రీ పెద్దిరెడ్డిగారు చెప్పారు. వారు కార్మిక నాయకులు ఎన్నో సంఘాలకు అధ్యక్షులుగా వున్నారు. ఎన్నో కార్పొరేషన్లను మూసివేస్తున్నారు. దీనిని ఎందుకు తెరుస్తున్నారని వారు అడగలేదు. రైపటి రోజు ఆర్. అండ్. బి. వుంది; రాజీవ్‌గాంధి రహదారి అంటున్నారు. అది కార్పొరేషన్ ద్వారా కాదేదు. ఆ వర్కు కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడు చేసింది. డెవలప్‌చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి సలహాలు వింటున్నదీ అంటే, వరల్డ్ బ్యాంకు – అది వారికి భగవద్గీత లాంటిది. వారు అప్పు ఇచ్చినా వడ్డీ కట్టాలి. దీంట్లో కమీషన్ తీసుకోవాలి తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధిపరచాలని లేదు. ఈ కార్పొరేషన్ పేరుపెట్టి, వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ సంస్థలనుంచి లోన్లు తీసుకువచ్చి మళ్లీ దానికి వడ్డీ కట్టని పరిస్థితి వచ్చినప్పుడు ఆయన వుండరు. మళ్లీ ఆయన అయితే ఇక్కడ మూసివేసేటప్పుడు వుండదు. ఏమి అవుతుందో అర్థం కాని పరిస్థితి వున్నది. అయితే రోడ్లు అభివృద్ధి కావాలి. ఆర్. అండ్ బి. వారు బాగానే పనిచేస్తున్నారు. శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డిగారు

మినిస్టరుగా వున్నారు· గతంలో బాగా రోడ్లపని చేశారు· రోడ్సు అండ్ బిల్డింగ్స్ వారు మాత్రం దీనికి కూడా వుంటారు· అప్పులు తీసుకువచ్చి యీ సంస్థను నడిపించి, ప్రజలపై భారం వేయడం తప్ప ఏమీ లేదు·

(అంతరాయం)

ఈ ప్రభుత్వానికి నీతినిజాయితీ వుంటే, ఎందుకు ఎలక్ట్రిసిటీ బోర్డును రిస్ట్రక్చరింగ్ పేరు మీద అమ్మేస్తున్నారు? వేరే కార్పొరేషన్లను, ఆల్విన్ ఆటోను మూసివేయడం జరిగింది· ఎందుకు ఫిషరీస్ కార్పొరేషన్‌ను మూసివేశారు? రిపబ్లిక్ ఫోర్జును మూసివేశారు? మీకు డెవలప్‌మెంట్ చేయాలని ఉద్దేశ్యం వుంటే ఎందుకు· ప్రభుత్వం యీ విధంగా చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను· వారి స్వార్థంకొరకు ఏదైనా చేయలుగుతారు· దీనివల్ల బెనిఫిట్ అయ్యేది ఎవరు అంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు తప్ప రాష్ట్ర ప్రజలు కాదు· టోల్ టాక్స్ ద్వారా దాని మీదవ వచ్చిన తరువాత కూడా వసూలు చేస్తున్నారు· మా పార్టీ తరఫున ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరడం జరిగింది· వివరంగా చర్చించడం జరుగుతుంది· తరువాత బిల్లు రూపంలో వస్తే బాగుంటుంది· అధికార పార్టీ సభ్యులు కూడా చెప్పడం జరిగింది· శ్రీ చంద్రశేఖర్‌గారు 18 పాయింట్స్ చెప్పారు· దింట్లో ఎన్నో లొసుగులు ఉన్నాయి· మోసం చేయడం తప్ప ఏమీ లేదు· దయచేసి దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలని మంత్రిగారికి ప్రత్యేకంగా కోరుచున్నాను·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– మనకు 7 బీల్లాలున్నాయి· ఈరోజు దీనికి కొంచెం పాయింట్స్ ఏడ్ చెసి ఫినిష్ చేసి నెక్స్ట్ బిల్లుకు పొవచ్చు·

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి:– రాష్ట్రంలో ఉండబడిన కార్పొరేషన్స్‌ను మూసివేస్తున్నారు· కొత్తగా కార్పొరేషన్ పెట్టడం అవసరమా? ఈ రాష్ట్ర ప్రభుత్వంలో కోట్ల రూపాయలు కేటాయిస్తే సుమారు 30 – 40 లక్షలు పర్సెంటు కింద పోతున్నాయి· ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏదైనా చిత్తశుద్ధివుంటే, దానిని అరికట్టాలి? పర్సెంటేజ్ చెల్లించడం ద్వారా పనులు తగ్గిస్తున్నారు కాంట్రాక్టర్లు· అట్లా కాకుండా నాణ్యతతో పని చేయించాలి· అప్పుడు రోడ్లు అభివృద్ధి చెందుతాయి· లొసుగుల ద్వారా కోటానుకోట్ల రూపాయలు పొగొట్టుకుంటున్నాము· బీఫ్ ఇంజనీరుకు ఇతరులకు పర్సెంటేజీలు ఉన్నాయి· ఇవీ రాజకీయ నాయకులకు తెలుసు· ఇదీ చూస్తూ ఎందుకు టాలరేట్ చెయాలి? పని విధానం మెరుగుపరచుకోవాలంటే, యిటువంటి పర్సెంటేజీను అరికట్టగలిగితే అభివృద్ధి ఆటోమెటిక్‌గా జరుగుతుంది· వరల్డ్ బ్యాంకు, నాబార్డు నుంచి అప్పులు తెస్తున్నాము· పర్సంటేజ్ మామూలుగా వుంది· అభివృద్ధి చెందాలి అంటే రోడ్ల నాణ్యత వుండాలి· ఒక కాంట్రాక్టరు ఒక పనికి రూ· 80 లక్షలు టెండరు చేస్తాడు; అదే పనికి 20 పర్సెంట్ ఎక్సెస్ వేస్తారు· యీ విధానాన్ని ఎందుకు మనం సరిదిద్దలేకుండా వున్నాం· పని నాణ్యతకు ఒకే రెటు వుండాలి· ఒకరు ఎక్కువ వేస్తున్నారు; ఒకరు తక్కువ రేటు వేస్తున్నారు· ఈ పరిస్థితులు వున్నాయి·

(అంతరాయం)

మీకు చిత్తశుద్ధివుంటే, నాణ్యతను మెరుగుపరచండి? కార్పొరేషన్లు పెట్టుకుంటే, ఏమి అయ్యేది కాదు· లోకల్‌గా వున్న రోడ్లకు డిఫరెన్స్ వుంది· ఏమి చేసినా లంచగొండితనం పెరుగుతున్నది తప్ప ఏ మాత్రం లాభం లేదు·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను· ఆంధ్ర రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేసుకోవలసిందే· తద్వారా అభివృద్ధి కావలసిందే· ఇందులో మా పార్టీ తరఫున చాలా సవరణలు, సలహాలు ఇచ్చాము· ఇది పెద్ద బిల్లు, ప్రధానమైన బిల్లు, అందులో ఒక ప్రధానమైన కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయబోతున్నారు· ఇందులో ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వుంటున్నారు· దీనివల్ల స్థాయి పెరుగుతుంది· దీనివల్ల యీ కార్పొరేషన్‌లో అవకతవకలు జరగకుండా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి స్థాయిలో సరైన పద్ధతిలో నడవడానికి అవకాశం వుంటుందని నేను మనవి చేస్తున్నాను· గతంలో కూడా కి·శే· అంజయ్యగారు, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హైదరాబాదు నగరానికి నీరు తీసుకురావడానికి సెపరేట్‌గా ఒక బోర్డును కాన్స్టిట్యూట్ చేశారు· హైదరాబాదు మెట్రోపాలిటన్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డును ఏర్పాటు చేశారు· వరల్డ్ బ్యాంకు డబ్బు ఇవ్వడానికి ఏర్పాటుచేశారు· దీనికి మేము ఒప్పుకోమని అన్నారు· అందువల్ల మీరు వరల్డ్ బ్యాంకుకొరకు చేస్తున్నారు· ఇతర ఆర్థిక సంస్థల ద్వారా డబ్బు అడిగే ప్రయత్నాలు చేస్తున్నారు· ఇది లాభాలు ఏర్పాటుచేసేది కాదు· ఇది అభివృద్ధి చేసేది కాబట్టి, ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉండేదానికి సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను· చివరగా, దింట్లో చాలా విషయాలు ఉన్నాయి కాబట్టి, సెలెక్ట్ కమిటీకి పంపించి తద్వారా యీ బిల్లును పాసు చేస్తే బాగుంటుంది·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్షా,····

ఛైర్మన్:– తరువాత ఛాన్సు ఇస్తాను· కోపరేట్ చేయండి? చాలా బిల్లులున్నాయి·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– చాలా ముఖ్యమైన బిల్లు· మా అభిప్రాయం చెప్పాలి గవర్నమెంటుకు మెజారిటీ ఉంది· బిల్లు పాసు చేసుకోవచ్చు· అనుమానం లేదు· భ్రమలో లేము· మా వాదన విని మారతారనే భ్రమలో లేము· కాని, ప్రజలకు తెలియాలి· ప్రజా ప్రతినిధులుగా చెప్పుకునే అవకాశం వున్నది; చెప్పనీయండి? గౌరవనీయులైన చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నామన్నారు· సర్వీసు రంగంలో ప్రైవేటైజేషన్ చేయడం లేదు అన్నారు· కార్పొరేషన్స్‌కు వ్యతిరేకించడం లేదన్నారు· సర్వీసు రంగంలోగాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోగాని, గవర్నమెంటు తన బాధ్యతను తప్పించుకోవాలని చూస్తున్నది ఈ సభలోనే చాలా సందర్భాలలో చర్చకు వచ్చింది విద్య, వైద్యంలో కూడా ప్రైవేటైజేషన్ చేస్తున్నారు పత్రికల్లో అడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తున్నారు విద్యగాని, వైద్యంగాని, సర్వీసు రంగం పూర్తిగా,

అలాగే ఎలక్ట్రిసిటి బోర్డునుంచి ప్రభుత్వం తప్పించుకోవాలని ప్రయత్నంలో వుంది· ఆర్·టి·సి·నుంచి కూడా తప్పుకోవాలని బయట వార్తలు వస్తున్నాయి· ఒక సిద్ధాంతము మీద పనిచేయాలి· మేము చెప్పేది ఏమిటంటే, యీ సిద్ధాంతాలు పోయిన ప్రజలు బాగుపడాలి· ఏమిటి మీ సిద్ధాంతం అంటే, మీ మీద వరల్డ్ బ్యాంకు ఇన్ఫ్లుయెన్సు వుంది· ప్రజలు అభివృద్ధిని ఆశిస్తున్నారు· దీనివల్ల అభివృద్ధి జరగదు· వినాశనం జరుగుతుందని పొచ్చరిస్తున్నాను శ్రీ చంద్రబాబునాయుడు చాలా కృషి చేస్తున్నారు· ఆయన యొక్క పనిమీద అనుమానం లేదు· క్వశ్చన్ చేయడం లేదు· కాని యీ సిద్ధాంతంలో ఇంతకు ముందె భారతదేశంలోనే మన్మోహన్సింగ్గారి ప్రయోగాలున్నాయి· శ్రీ మన్మోహన్ సింగ్గారు చాలా కష్టపడినందుకు ఆర్థిక మంత్రిగా వున్నపుడు సర్టిఫికేట్ తీసుకున్నాడు మన్మోహన్ సింగ్ సిద్ధాంతాలు లేవు· వారు ఎక్కడినుంచి ఎక్కడికి పోయారో మనమందరం చూస్తున్నాము·

(అంతరాయం)

మేము ప్రజల వైపున నిలబడ్డాము· సిద్ధాంతాల మీద తగాదాలు లేవు· వీరికి ఒకటే సిద్ధాంతం· ఈ బిల్లు ద్వారా వెయ్యి కోట్లవరకు అప్పు భారం పెట్టారు· అట్లాగే దింట్లో· లాభాలు చెప్పారు· 1997-98 లో 250 కోట్ల మేరకు మొబిలైజ్ చేస్తామని చెప్పారు· బిగిసింగులో మంత్రిగారు ఎక్స్పెండిచరు, అయన లెక్క చూస్తే 2,800 కోట్లు అప్పు తెస్తామని చెపుతున్నారు· దీనితో ఏమి చేయబోతున్నారు? గ్రామీణ ప్రాంతంలో రవాదారులు లేవు· ఇప్పటికీ ఎడ్ల బండ్లు పోలిసి ప్రాంతాలు ఉన్నాయి· గ్రామీణ రవాదారులు తయారు చేస్తే అభ్యంతరం లేదు· కాని ఎక్స్ప్రెస్ మార్గాలను, వాటి కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నారు· దాని యొక్క భారం పరోక్షంగా ఎవరి మీద పడుతుంది? వినియోగదారు మీద పడుతుంది· అటువంటి దానికి గవర్నమెంటుగాని, కార్పొరేషన్గాని గ్యారంటి ఇవ్వదు· దీని ఇంటరెస్టు రెటు ఎంత? 2800 కోట్లకు ఇంటరెస్టు ఎంత? డాలర్స్తో రీపేమెంటు చేస్తారా? ఏరూపంలో చెస్తారు? ఇంటర్నేషనల్ మార్కెట్ ఎక్స్పెండితో భారం పడుతుంది· ఎక్స్ప్రెస్ వేల కోసం, కొంతమంది సుఖప్రయాణం కోసం, ఆంధ్ర రాష్ట్రంలో ఖర్చు చేయబోతున్నారు· ఇక్కడ 7 కోట్ల మంది ప్రజానికం మీద భారం వేయబోతున్నారు ఇప్పటికే సామాన్య ప్రజానికం బ్రతుకలేని పరిస్థితి వుంది· ఇది న్యాయంకాదని తెలియచేస్తున్నాను·

(అంతరాయం)

ఛైర్మన్:– కూర్చోండి· చాలా టైమ్ ఇచ్చాను·

శ్రీ పి· అశోకగజపతిరాజు:– ఒక విషయం సభా దృష్టికి తెస్తున్నాను· వరల్డ్ బ్యాంకు లేనే లేదు· డాలర్సులో వుండదు· వరల్డ్ బ్యాంకు ఇది అంతా ఊహించి చెపుతున్నాను· అంతకన్నా ఏమీ లేదు·

శ్రీ ఎం·ఏ· గఫూర్:– బిల్లు వుంది· 280 కోట్ల రికార్డు అయివున్నది· ఊహగా చెప్పడం లేదు· వాస్తవాలు మాట్లాడుతున్నాను· యివన్నీ ఆన్సర్ చేయకుండా పాసు చేయడం కాదు· దయచేసి హడావిడిగా చెయవద్దు· మళ్ళీరాష్ట్రంలో పెట్టివుండవచ్చు· ఈ దేశంలో ఎక్కడా పెట్టలేదు· కాబట్టి సెలెక్టు కమిటీకి పంపించండి? ప్రజల మీద భారం పడుతుంది; వారు మిమ్ములను మన్నించరు·

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:– దాదాపు రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై 15 మంది గౌరవ సభ్యులు సూచనలు ఇచ్చారు· బేసిక్‌గా ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు· బర్డెన్ కార్పొరేషన్ మీద ఏమాత్రం లేదు· కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అందుకని గౌరవ సభ్యులకు చెప్పేది ఏమిటంటే, దీనివల్ల అనుమానాలు, భ్రమ లేదు· వరల్డ్ బ్యాంకు రోడ్లు ప్రత్యేకంగా వున్నాయి· ఈ రాష్ట్రంలో 10 వేల కి·మీ· ఐడెంటిఫై చేయడం జరిగింది· ఎక్కడ అయితే ట్రాఫిక్ ఫ్లో డెన్సిటీ వుందో ఎక్కడెక్కడ డెవలప్‌మెంటు చేయాలో అందుకు వరల్డ్ బ్యాంకు నుంచి తీసుకురావడం జరుగుతుంది· అంతేగాని, యీ రాష్ట్రాన్ని, రాష్ట్రంలో ఉన్నరోడ్లను వరల్డ్ బ్యాంకుకు కుదువ పెట్టాలనే ఉద్దేశ్యం యీ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు· చాలా మంది సెలెక్టు కమిటీకి పంపించాలి అన్నారు· అల్‌రెడీ గవర్నరుగారు ఆర్డినెన్సు ఇష్యూ చేశారు· దాని స్థానంలో బిల్లు ప్రవేశ పెట్టాము· ఒకసారి సెలెక్టు కమిటీకి పోతే, గతంలో చాలా బిల్లులు ఇంతవరకు – వన్ ఇయర్ అయినా కూడా రాలేదు· ఇక్కడ ఏమో ఒకసారి బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే ఇన్‌వెస్టర్‌కు అనుమానాలు వచ్చే అవకాశంవున్నది· సెలెక్టు కమిటీ విలు లేదని తెలియ చేస్తున్నాను·

శ్రీ కె· బాపిరాజు:– అందుకు టైమ్ లిమిట్ పెట్టండి?
(అంతరాయం)

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:– ఫైనర్ సర్వీసు బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే వన్ ఇయర్ అయింది ఇంతవరకు రాలేదు· రోడ్డు డెవలప్‌మెంటు కార్పొరేషన్ మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది· రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడులలో ఇలాంటి కార్పొరేషన్‌లు స్థాపిస్తున్నారు స్టేట్‌లో ఉన్న నిధులతో మనకున్న భారాన్ని రోడ్లను డెవలప్‌మెంటు చేయడం కష్టం అయిన పని· కార్పొరేషన్‌లు స్థాపిస్తున్నారు· స్టేట్‌లో ఉన్న నిధులతో మనకున్న భారాన్ని రోడ్లను డెవలప్‌మెంటు చేయడం కష్టం అయిన పని· కార్పొరేషన్‌ద్వారా కనీసం 5 వేల కి మీ· డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది· గౌరవ సభ్యులు శ్రీ దివాకర రెడ్డిగారు మాట్లాడుతూ వున్న కార్పొరేషన్లను మూసి వేస్తున్నప్పుడు కొత్తగా ఏర్పాటు చేయడంలో గల ఔచిత్యం ఏమిటి అన్నారు· అంటె, వాటికి ఫైనాన్షియల్ బర్డెన్ వుంది· దీనికి ఫైనాన్షియల్ బర్డెన్‌వుంది· దినికి ఫైనాన్షియల్ బర్డెన్‌లేదు· దీనిపై ప్రభుత్వానికి ఏమాత్రం ఎక్స్‌పెండిచరు – ఒక్క పైసా లేదని మనవి చేస్తున్నాను దీనివల్ల డిపార్టుమెంటును నిర్వీర్యం చేస్తున్నారని దివాకరరెడ్డిగారన్నారు· అలా చేయడంలేదు·

కార్పొరేషన్ ద్వారా వచ్చిన నిధులతో ఆర్· అండ్ బీ· ద్వారానే యీ రోడ్లను నిర్వహించడం జరుగుతుంది· ఎం·డి·ని ఐ·ఎ·ఎస్· ఆఫీసరును పెట్టాలనే ఆలోచన వుంది· ఇ·ఎస్·సి·ని పెట్టాము· ఎవరు అయినాగాని, ఇ·ఎస్·సి· గాదే ఎం·డి·గా ఉంటారు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, దాంట్లో చాలా క్లియర్‌కట్‌గా ప్రొవిజన్ పెట్టారు· రోడ్ల పరిస్థితి ఏ రకంగా ఉందో ఇ·ఎస్·సి·కి తెలుస్తుంది కాబట్టి, దయచేసి ఐ·ఎ·ఎస్· కాకుండా డిపార్ట్‌మెంటు ఇంజనీరును పెట్టండి·

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:– తప్పకుండా రాబోయే రోజుల్లో కూడా ఎం·డి·గా ఇంజనీరే వుంటారు· ఐ·ఎ·ఎస్· ఆఫీసర్ వుండడానికి అవకాశం లేదని చెపుతున్నాను· శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డిగారు ఇంకామాట్లాడుతూ రాబోయే రోజులో జుట్టు మీద కూడా పన్ను వేస్తారని అన్నారు· జె·సి· దివాకర్‌రెడ్డిగారికి అలాంటి ఇబ్బంది ఏమీ లేదు ఎందుకంటే ఎట్లాగూ ఆయనకు జుట్టు లేదు· శ్రీ సుబ్బరాజుగారు మాట్లాడుతూ, ఇదివరకు కార్పొరేషన్ మాదిరిగా కాకుండా మూడాలన్నారు· మీగతా కార్పొరేషన్‌లకు దీనికి డిఫరెన్స్ ఇప్పుడే మనవిచేశాను· ఫైనాన్షియల్ బర్డెన్ లేదు· టోల్ గేట్ల గురించి చెప్పారు· క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది· స్కెకిల్స్, స్కూటర్స్ పెట్రోల్ బాక్సు వసూలు చేయకుండా తిసివేయడానికి ప్రయత్నం చేస్తామని సభ్యులకు మనవిచేస్తున్నాను· శ్రీ రాజగోపాల్‌గారు మాట్లాడుతూ, ఒకవైపు కార్పొరేషన్లను రద్దుచేస్తూ ఇంకొక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంలో మి ఉద్దేశ్యం ఏమిటి అన్నారు· అట్లాగే, సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు· సెలెక్ట్ కమిటీకి పంపించడానికి వీలులేదు· శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఆర్· అండ్ బీ·లో ఉన్న 43,763 కి·మీ· ట్రాఫిక్ రద్దీగా వున్న అందులో మేరు 10 వేల కిలోమీటర్లు మాత్రమే మీరు గుర్తించడం జరిగింది అన్నారు· రూ· 10 వెల కి·మీ· ఎక్కడ అయితె ట్రాఫిక్ డెన్సిటి వుందో అక్కడ మాత్రమే బాగు వేసి, ఇంటర్ నేషనల్ స్టాండర్డ్స్‌కు డెవలప్ చేయాలనే ఆలోచన ఉంది· మిగతా 33 వేల కి·మీ·లను నిర్లక్ష్యం చేయడం లేదు· వాటిని స్టేటు ఫండ్స్‌తో డెవలప్ చేస్తాము తప్ప నెగ్లెక్ట్ చేయడం లేదు· శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు యీ కార్పొరేషన్ ఏర్పాటు చెయడం మంచిదని అభినందించారు· నేను చంద్రశేఖర్‌రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను· చంద్రశేఖర్‌గారు మాట్లాడుతూ, ఎన్·హెచ్· 7, వారణాసి – కన్యాకుమారి; ఎన్·హెచ్· 5 చెన్నై – కలకత్తాకు సంబంధించి ప్రపోజల్స్ పెట్టాలని చెప్పారు· అది మేము సెంట్రల్ గవర్నమెంటుకు పంపించాము· దీని గురించి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నది· వారణాసి – కన్యాకుమారి రోడ్డు చెన్నై – కలకత్తా రోడ్డును ఇప్పటికే కేంద్ర మంత్రిగారి దృష్టికి తెచ్చాము వారికి వ్రాయడం జరిగింది· త్వరలో ఒక పరిష్కారం కూడా రాబోయే అవకాశం వున్నది· చంద్ర
7·10 సా· శేఖర్‌గారు మాట్లాడుతూ America is rich because roads are good but not roads are good because America is rich. అని చెప్పారు· ఇది ఈ మధ్య నానుడి· అయితే మన సింధు నాగరికత ఎప్పుడో వాటి చెప్పింది· "రహదారులు నాగరికతకు చిహ్నం" అని· అందుకే మన పూర్వ వైభవాన్ని

పునరావృతం చేయాలనే ఉద్దేశ్యంతో రహదారులను అభివృద్ధి చేయాలని ఈ ప్రభుత్వం నడుం కట్టింది.

పురుషోత్తమరావుగారు దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలన్నారు. పంపించడానికి పిలు లేదని ముందుగానె మనవిచేశాను. రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ అప్పు తెచ్చి 10 వేల కి.మీ. డెవలప్ చేస్తామన్నారు. 34 వేల కి.మీ. రోడ్డు పరిస్థితి ఏమిటన్నారు. ఇంతకు ముందే చెప్పాను. అప్పుతెచ్చె డబ్బుతో 10 వేల కి.మి. డెవలప్ చెస్తున్నాము. స్టేట్ ఫండ్స్‌తో మిగతా రోడ్డు డెవలష్ చేస్తాము. చినమల్లయ్యగారు మాట్లాడుతూ రోడ్డు వెడెనింగ్ చేసేటప్పుడు అవసరమ్మెనంతమేరకే చెయాలి కాని అవసరం లేకున్నా రోడ్ వెడెనింగ్ చేసి చాలామందికి ఇబ్బందులు కలుగచెస్తున్నారన్నారు. ఈ మధ్య ఇంజనిర్లకు కాని మిగతా అఫిసర్లకు కాని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏ మెరకు రోడ్ అవసరమో ఎంత విడ్త అవసరమో అంత మాత్రమే ఎంక్రోచ్‌మెంట్స్ తొలగించమని చెప్పాము. అవసరం లేకున్నా మన పుస్తకాలలో ఉంది కాబట్టి 120, 130 అడుగులు మనం వెడెన్ చేయ వలసిన అవసరం లేదని మనం ఎంక్రోచ్‌మెంట్స్ తొలగించవలసిన అవసరం లెదని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని చెబుతున్నాను. దీనిలో వెనుకబడిన ప్రాంతాలను నెగ్లెక్ట్ చేస్తున్నా మన్నారు. వెనుకబడిన ప్రాంతాలను నెగ్లెక్ట్ చేయడం అంటూ ఏమి లేదు. 10 వేల కి.మీ. రోడ్ ఎక్కడెక్కడ వెడెన్ చెస్తున్నామో, ఎక్కడెక్కడ భేకప్ చేస్తున్నామో లిస్ట్ ఇవ్వడం జరిగింది. చూడండి. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని సమగ్రంగా రాష్ట్రాభివృద్ధిని చేయాలని రోడ్స్ భేకప్ చేయడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్య:– వెనుకబడిన ప్రాంతాలకు అదనంగా ఇవ్వమని నా సూచన.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– చినమల్లయ్యగారికి దయచేసి నేను మనవిచేసేదెమంటె ఒకసారి మీరు మెమిచ్చిన లిస్ట్ చూడండి. 10 వేల కి.మీ. బడెంటొ చెసిన రొడ్లు ఇచ్చాము. ఏడ్నెనా, ఎక్కడ్నెనా ఒక ప్రాంతానికి అన్యాయం జరిగితే మాత్రం స్టేట్ ఫండ్స్‌తో ఆ అన్యాయాన్ని భర్తీచేయడానికి ప్రయత్నం చేస్తాము. అన్యాయం ఏమీ జరగదు. ఒకవేళ జరిగిందనుకుంటె దానిని సరిదిద్ది రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాము.

రాజిరెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకువెళ్లి వాషింగ్‌టన్‌కు కుదువ పెడుతున్నారని తీవ్రంగా మాట్లాడడం జరిగింది. వాషియంగ్‌టన్‌కు కుదువ పెట్టేది లేదు. వరల్డ్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకువచ్చి కేవలం 1400 కి.మీ. మాత్రమె మంచి స్టాండర్డ్స్‌తో డెవలప్ చేయాలని చేస్తున్నాము. మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ క్రింద రెండు వేల కి.మీ.లను ఎకానమి రీ స్ట్రక్చరింగ్ క్రింద రెండు వేల కి.మీ. లు మొత్తం 5400 కి.మీ. వరల్డ్ బ్యాంక్ నిధులతో డెవలప్ చేయాలని మంచి స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చెయాలనే ఉద్దేశ్యంతో ఆ రోడ్ల మీద ఖర్చు పెడుతున్నాము కాని ఈ రోడ్ కార్పొరేషన్‌కి దానికో ఏమాత్రం సంబంధం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి· వినమల్లయ్య:– ఆ 10 నేల కి·మీ· వివరాలు టేబిల్ పైన పెట్టించండి·

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:– రామయ్యగారు, పెద్దిరెడ్డిగారు ఈ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మంచిదే అన్నారు· మీ ద్వారా వారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· అలాగే అపోజిషన్ లీడర్ జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఈ కార్పొరేషన్ ఎందుకు, సుబ్రమణ్యం కమిటీ కార్పొరేషన్స్ అన్నిటినీ మూసి వేయమన్నారు కదా, దీనిని ఎందుకు ఏర్పాటు చేస్తున్నారన్నారు· తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· దీనిని మూసివేసే పరిస్థితి లేదు· తెరిచే ప్రయత్నమే· దీనిమీద ఫైనాన్షియల్ బర్డెన్ ఉండదు ఈ కమిటీలో మొత్తం అంతా ఆఫీసర్సే ఉంటారు కారులు కొనడం కాని, ఆఫీసు ఎక్స్‌పెండిచర్ కాని ఏమీ లేదు ఇ·ఎమ్ సి· ఆఫీస్‌లోనే ఒక రూమ్‌లో ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· ఫైనాన్షియల్ బర్డెన్ ఒక్క పైసా ఉండదని మనవిచేస్తున్నాను అలాగే ఏలూరు బై పాస్ గురించి చెప్పారు· మేము భూమి పూజచేసిన రోజు గౌరవ సభ్యులు బాపిరాజుగారు వచ్చారు· ఏలూరు బై పాస్ రోడ్ గురించి అక్కడి ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు· ఆందోళన పడుతున్నారు· బాపిరాజుగారు కూడా ఆ మీటింగ్‌లో ప్రసంగం చేయడం జరిగింది· టోల్ ఎందుకు వసూలు చేస్తున్నామంటే ఈ సంవత్సరానికి టోల్ కలక్షన్ లేకుంటే 14 సంవత్సరాల పాటు లీజ్ అడిగారు· అలా కాకుండా ఈ సంవత్సరానికి టోల్ కలక్షన్‌కు ఇస్తే 8 సంవత్సరాలకు మాత్రమే టోల్ కలక్షన్ చెసే కండిషన్‌తో పర్మిట్ ఇవ్వడం జరిగింది కాని వేరే ఉద్దేశ్యం, దురుద్దేశ్యం కాదని మనవిచేస్తున్నాని

వరదరాజులురెడ్డిగారు మాట్లాడుతూ ఒక కోటి రూపాయలు టెండర్స్ కాంట్రాక్టర్ షేర్ 30 నుంచి 35 శాతం ఇంజనీర్స లంచాలకు, కంట్రాక్టర్స దుబారాకు పోతోంది అన్నారు· మీరు ఒకసారి ఆర్· అండ్ బి· డిపార్ట్‌మెంట్ గురించి పునరాలోచన చేసుకోవలసిందిగా కోరుతున్నాను· ఆర్· అండ్ బి· డిపార్ట్‌మెంట్ స్టాండర్డ్స్‌లో కాని క్వాలిటీలో కాని తేడా లుండవు· ఆర్· అండ్ బి· డిపార్ట్‌మెంట్ వారు చేసే పనులు మూసి ఈ రాష్ట్రంలో ఉన్న చాలామంది గర్వపడుతున్నారు· చిత్తశుద్ధితో ఇంజనీర్స కాని కంట్రాక్టర్స కాని రోడ్స్ విషయంలో మంచి స్టాండర్స్, క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేస్తున్నారని మనవిచేస్తున్నాను·

కొదండరెడ్డిగారు ఈ కార్పొరేషన్‌కి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటేనే ఏదైనా అదివృద్ధి చెందుతుందని, అవకాశం ఉంటుందని అన్నారు· ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉండవలసిన అవసరం లేదు· గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చింది కాబట్టి దినిలో ఇన్వెస్ట్ చేయడానికి ఎవరూ వెనుకాడడం లేదు· ఇప్పటికే మేము అనుకున్న దానికంటే ఎక్కువ వచ్చింది·

గఫూర్‌గారు వరల్డ్ బ్యాంక్ ఇన్‌ఫ్లూయెన్స్ ఈ రాష్ట్రం మీద ఉందన్నారు· అలా ఏమీ లేదు· ఎందుకంటే మనకున్న నిదులతో రోడ్స్ డెవలప్ చేయడానికి వీలులేదు కాబట్టి ఎక్కడన్నా ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ఇతర దేశాలనుంచి కాని, ఇతర సంస్థలనుంచి కాని డబ్బు

తీసుకువచ్చి ఇక్కడ రోడ్లు డెవలప్ చేయవలసిన అవసరం ఉంది· వరల్డ్ బ్యాంక్‌నుంచి తెచ్చే నిధులతో కాని, లేక రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌నుంచి తీసుకున్న నిధులతో కాని ఎక్స్‌పెన్స్ ఫ్రావేస్ మీద ఒక్క నయాపైసా స్పెండ్ చేయడం లేదు· ఎక్స్‌పెన్స్ ఫ్రావేస్ గురించి బీ·ఒ·టీ· క్రింద నోటిఫై చేయడం జరిగింది· ఎవరైనా బిడ్డర్స్ ఉండి రోడ్స్ ఐడెంటిఫై చేశాము ఈ ప్రపోజల్స్ ఇవ్వమని అడగడం జరిగింది తప్ప ఈ నిధులనుంచి ఎక్స్‌పెన్స్ ఫ్రావేస్ మీద ఖర్చు పెట్టము· కేవలం స్టేట్ రోడ్స్ మీద ఈ నిధులు ఖర్చు పెట్టబోతున్నామని మనవిచేస్తూ ఈ బిల్లును అందరూ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎం· ఆంజనేయులు (పెందుర్తి):– ఒక పిన్న క్లారిఫికేషన్ సర్· చర్చ అయిన తరువాత మంత్రిగారు చెప్పిన తరువాత అనుమానాలు వస్తున్నాయి· వారు ఆర్· అండ్ బీ· చాలా బాగుంటుంది, సమర్థవంతంగా పని చేస్తుంది అన్నారు· ఎస్సెట్స్ అండ్ లయబిలిటీస్, ఫంక్షన్స్ ఆఫ్ ది కార్పొరేషన్ కాని ఇవన్ని ఒకసారి పరిశీలిస్తే గవర్నమెంట్ ద్వారా ఆర్· అండ్ బీ· డిపార్ట్‌మెంట్ చేసేటటువంటి విధులన్ని కార్పొరేసన్‌కు అప్పచెప్పడానికి, ఒక రకంగా గవర్నమెంట్‌లో ఒక భాగాన్ని తీసుకువెళ్ళి బాధ్యతలనుంచి తప్పుకునేందుకు, కార్పొరేషన్ పేరు చెప్పి తప్పించుకుంటున్నారు· అందుకె తప్ప ప్రత్యేకంగా కార్పొరేషన్ వారు అన్నట్లుగా మూతపడే ప్రమాదం లేదు· తెరిచినా అగిపోదు· దీనికి ప్రత్యేకమైన పని ఉన్నట్లు లేదు· ఒక ఆఫీసు ఉంటుంది· కార్పొరేషన్ అని చెప్పి ఇచ్చేందుకు, డిపార్ట్‌మెంట్ చేసె పని వారు చేస్తారని చెప్పడం ఇది ఒక రకంగా ప్రైవెటైజేషనో, కమర్షియలైజేషనో నాకు తెలియదు· కాని చాలామంది ప్రైవెటైజేషన్ అంటున్నారు కాసే What this Government is going to do is nothing. దానిని మీ ప్రభుత్వం మీ బాధ్యతలనుంచి తప్పించుకోవడంలో ఇది ఒక భాగం అందుకే ఈ కార్పొరేషన్ అన్నది ప్రభుత్వం తన బాధ్యతలనుంచి తప్పుకోవడానికి ఇంత కష్టపడవలసిన అవసరం లేదు· ఒకవేళ ఉంటే మీకు చెప్పండి· ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అన్నది ప్రభుత్వం తన విధులనుండి, బాధ్యతలనుండి తప్పించుకోవడానికి అన్నట్లుగా ఉంది· ఇదే అయితే కార్పొరేషన్‌ను పెడితే గాని వరల్డ్ బ్యాంక్ వారు నిధులు ఇవ్వమని ఏమైన వారు కండిషన్స్ పెట్టరా? కార్పొరేషన్ అని బోర్డు పెట్టండి, అప్పుడే డబ్బులు ఇస్తాం, నేరుగా గవర్నమెంట్‌కు ఇవ్వడం కష్టమని ఏమైన చెప్పారా? దీని ప్రకారం గవర్నమెంట్‌నుండి లయబిలిటీస్ అండ్ అసెట్స్ అన్ని ట్రాన్స్‌ఫర్ అవుతాయి· డిపార్ట్‌మెంట్ ఉంటుందని, డిపార్ట్‌మెంట్ చేసే పని ఉంటుందని చెప్పి మిస్‌లీడ్ చేయకండి· మాకు ఫ్యాక్ట్స్ చెప్పండి· కార్పొరేషన్ బోర్డు పెడితేనే డబ్బు వస్తుంది అని చెపితె, మేము ఏ ఇబ్బంది లేకుండా అంగికరిస్తాం· ఇప్పుడైనా చెప్పండి· గందర గోళం చేస్తే ఇబ్బంది అవుతుంది· కాబట్టి మంత్రిగారిని ఇంకొకసారి అడుగుతున్నాను. What is the purpose of bringing this Bill. ఇంకొకసారి ఆలోచించమని కోరుతున్నాను· ఈ బిల్‌ను సెలక్ట్ కమిటీకి పంపిస్తే అనుమానాలు వస్తాయని అంటున్నారు· ఇదేమి ఆలోచనో నాకు అర్థం కావడం లేదు· చాలసార్లు చాల బిల్లులను సెలక్ట్ కమిటీకి పంపించాం· మీరు ఇక్కడ కూర్చొన్నప్పుడు అనేక బిల్లులను సెలక్ట్ కమిటీకి పంపించమని కోరారు, అట్లాగే పంపించారు· సెలక్ట్ కమిటీకి పంపిస్తే ప్రజలు ఇన్‌వెస్టర్ల గురించి తప్పుగా ఆలోచించరు· It is a collective process. నిపుణుల అభిప్రాయం

7·20 రా·

తెలుసుకోవడానికి అది ఒక మంచి సదుపాయం· దానిని నిర్వీర్యం చేయవద్దు· But the method approved.... ఎట్లాగో బిల్ తెచ్చాం, పాస్ చేసుకొంటాం అనే పద్ధతిలో ఉంటే కష్టం· కావాలంటే మీరు పాస్ చేసుకోండి కాని సెలక్ట్ కమిటీ గురించి హీనపరిచే విధంగా మాట్లాడవద్దని మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ పి· రామయ్య:– సార్, నేను, ఒకటి, రెండు పాయింట్స్ చెపుతాను· ఒకటి, ఈ కార్పొరేషన్ అన్నది మేలి ముసుగులో ఉన్న ప్రైవేటైజేషన్· రెండవది, గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రిగారు మమ్మల్ని అందరిని మభ్యపరిచే విధంగా చెపుతున్నారు· వరల్డ్ బ్యాంక్ అని ఎక్కడ ఉంది, మెమెవరం అక్కడకు పోవడం లేదని చెప్పారు· కాని మీరు ఇచ్చిన ఈ బిల్లులోనే "ఉద్దేశ్యాలు, కారణాలు" లో స్పష్టంగా చెప్పారు – "ఈ విషయంలో ఎ·బి·డి·, ప్రపంచబ్యాంక్, ఓ·ఇ·సి·ఎఫ్· మొదలైన అంతర్జాతీయ సంస్థలు మరియు నాబార్డు బ్యాంకు...." అని స్పష్టంగా ఉంటే, దానిని చెప్పకుండా, మమ్మల్ని మభ్య పరచడం ఏమటి సార్? ఈ ప్రయత్నం బాగోలేదు· అందువల్ల ఇందులో చాల అనుమానాలు ఉన్నాయి· ఇంకా క్లారిఫై చేసుకోవలసిన విషయాలు చాల ఉన్నాయి· మీ ఉద్దేశ్యాలు మంచివే కావచ్చు· కాని మాకున్న అనుమానాలను నివృత్తి చేసుకొనే దానికి సెలక్ట్ కమిటీకి పంపమంటే ఏవో అనుమానాలు వస్తాయని మంత్రిగారంటున్నారు· ఇంకా అనుమానాలు పెట్టుకొనే దానికి కాకుండా, ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకొని, పరిపుష్టి చేసుకొనే దానికి, ఆ విధంగా తీర్చిదిద్దుకొనేందుకు మార్గాలు ఏమైనా ఉంటే వాటి గురించి ఆలోచించేందుకు సెలక్ట్ కమిటీకి పంపమంటున్నాం తప్ప ఇందులో ఎటువంటి దురుద్దేశ్యం లేదు· కాబట్టి మంత్రిగారు సెలక్ట్ కమిటీకి పంపడానికి అంగీకరించాలనీ కోరుతున్నాను·

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, నేను ఒక విషయం మనవిచేస్తున్నాను· ఏదో కార్పొరేషన్ పెడుతున్నారు· కార్పొరేషన్ దేనికి పెడుతున్నారు? పబ్లిక్ దగ్గర నుండి బాండ్స్ రేయిష్ చేసి, పబ్లిక్ మనీ తీసుకొని రోడ్లు వేసుకోవడానికి పెడుతున్నారు· అఖరుకు ఏమిటంటే, ఈ 10 వేల కి·మీటర్ల రోడ్లు నిర్మాణంకొరకు ఎవరి దగ్గరినుండి వసూలు చేస్తారు? అది తిరిగి ప్రజల దగ్గరనుండి టోల్ ట్యాక్స్ రూపంలో వసూలు చేస్తారు· కాబట్టి అల్టిమేట్‌గా జరిగేది ఏమిటంటే ఒకవైపు 1400 కి·మీటర్లు రోడ్డు అంటున్నారు అది కూడా అప్పులోనే· అది వేరే విషయం· ఇంకొక రోడ్డు అంటున్నారు· అది వేరే విషయం · నాబార్డు ఏయిడ్ అంటున్నారు అది వేరే విషయం· ఇప్పుడు కొత్తగా కార్పొరేషన్ పేరుతో 1000 కోట్ల రూపాయలతో రోడ్లు బాగు చేస్తామని చెపుతూనే, ప్రజల మీద పన్ను వేసి, వసూలు చేయడానికి it is one of way of privatisation. ఈ గవర్నమెంట్ చేసే పని ఏమిటి? 2020 విజన్ విధానమని గవర్నమెంట్ చెపుతున్నది· ఎడ్యుకేషన్, హెల్త్, లా అండ్ ఆర్డర్ తప్పిస్తే, ఇంకేమీ మాకు అక్కర్లేదు, అంతా ప్రయివేటైజేషన్ చేస్తామంటున్నారు ఇది మంచి పద్ధతి కాదు· ఇప్పటికే ప్రజల మీద పన్నుల భారం వేశారు·

*An asterisk before the name indicates confirmation by the Member.

రోడ్ల అభివృద్ధి సంస్థ బిల్లు".

ఇంకా ప్రజలమీద ఈ విధంగా పన్నుల భారం వేయడం మంచి పద్ధతి కాదు. ఏలూరు విషయం గురించి చెప్పారు – రోజుకు లక్షలాది రూపాయలన్ని పని ప్రారంభించక ముందే టోల్‌ట్యాక్స్ వసూలు చేస్తున్నారని....

(అంతరాయం)

అందువల్ల ప్రజల డబ్బు తీసుకొనే ఈ ప్రయత్నాన్ని విరమించుకోమని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. మేము ప్రపంచ బ్యాంక్ దగ్గరకు పోవడం లేదు, ఇంకో బ్యాంక్ దగ్గరకు పోవడం లేదని చెప్పారు. అయితే ఇప్పుడు రామయ్యగారు చెప్పినట్లుగా బిల్‌లో స్పష్టంగా వ్రాయబడి ఉంది. – "రెండు వేల కి.మీటర్ల ప్రధాన రోడ్డు నెట్‌వర్క్‌ను అభివృద్ధిపరచడానికి ప్రపంచ బ్యాంక్ ఋణ సహాయం అందించడానికి అంగీకరించిందని" చెప్పారు. మరి ఇప్పుడెమో పోవడం లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఇది మంచి పద్ధతి కాదు.

మంత్రిగారు ఏమంటున్నారు – ఈ బిల్లు సెలక్ట్ కమిటీకి పోయినట్లయితే, ఎవరయితే డబ్బు ఇచ్చారో, వారికి అనుమానాలు వస్తాయుంటున్నారు. అనుమానం రావలసిన అవసరం లేదు. ఒక టైమ్ పెట్టి, సెలక్ట్ కమిటీకి పంపించండి. మార్చి 31 వరకు పెట్టండి. ఆ లోపల సమగ్రంగా చర్చించి, ఈ బిల్‌ను ఆమోదింపచేయవలసిందిగా కోరితే బాగుంటుంది. సెలక్ట్ కమిటీకి పంపకుండా, ఏవో కుంటిసాకులు చెప్పడం మంచిది కాదు. కాబట్టి ఈ బిల్‌ను సెలక్ట్ కమిటీకి పంపవలసిందిగా మళ్లీ ఒకసారి కోరుతున్నాను.

శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందువల్ల ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పించుకొంటున్నదని చెప్పారు· మేము మా బాధ్యతలనుండి తప్పించుకోవడం లేదు· ఈ స్టేట్‌లో 10 వేల కి·మీ· రోడ్డును డెవలప్ చెయాలి ఎక్స్‌టర్నల్ ఏయిడ్‌తో అని, అదే విధంగా రాష్ట్రంలో ఉన్న వనరులతో చేయాలనే ఆలోచనతో కార్పొరేషన్‌ను పెడుతున్నాం తప్ప, విధులనుండి ఏ మాత్రం తప్పించుకొనే ఉద్దేశ్యం లేదు· వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, టోల్ ట్యాక్స్ కలెక్ట్ చేస్తున్నారు అన్నారు, ప్రయివేటైజేషన్ చెస్తున్నారన్నారు వెంకటరెడ్డిగారు చాల విదేశాలకు వెళ్ళి వచ్చారు· వారికి తెలుసు అక్కడ రోడ్ల ఏ విధంగా ఉంటాయో· చాలా దేశాలలో రోడ్డు పైన వెళ్లె వారినుండి టోల్ కలెక్ట్ చేస్తున్నారు· ఇక్కడ ఇంకా అటువంటిది లేదు· కేవలం బ్రిడ్జిలపైన కలెక్ట్‌చేస్తున్నాం· దాదాయే రొజుల్లో ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌తో డెవలప్‌చేస్తే, అప్పుడు కలెక్ట్ చేసే దానికి అవకాశం ఉంటుంది· ఇంతకుముందే గౌరవ సభ్యులు రాజీవ్ రహదారి గురించి చెప్పారు· హైదరాబాద్-కరీంనగర్ మధ్య ఇంతకుముందు, మూడున్నర, నాలుగు గంటలు పట్టేది, ఇప్పుడు రెండు గంటల్లో కరీంనగర్ పోగల్గుతున్నామని· ఆ విధంగా రొడ్లు, డెవలప్ చేయాలని, మన రాష్ట్రం అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా ఉండాలని, 5 వేల కి·మీ· రోడ్డు డెవలప్ చెయాలని ఆలోచిస్తున్నాం· అయితే వరల్డ్ బ్యాంక్‌కు దీనికి సంబంధం లేదు· వరల్డ్ బ్యాంక్ నిధులతో 4 వేల కి·మీ· డెవలప్ చేసి, మగతాది రోడ్డు డెవలప్‌మెంట్ బాండ్స్‌తో డెవలప్ చెయాలని చూస్తున్నాం తప్ప, దానికి, దీనికి లింక్ లేదని మనవిచేస్తున్నాను· బిల్ సెలెక్ట్ కమిటీకి పోవలసిన అవసరం లేదు· ఆర్డినెన్స్ రిప్లేస్ చేస్తున్నాం· ఎక్కడో, ఎవరికో ఇన్వెస్టర్స్‌కు అనుమానం వస్తుందని కాదు, సెలెక్ట్ కమిటికి పంపిస్తే లేట్ అవుతుంది· This is only replacement of Ordinance అనే చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తూ బిల్ పాస్ చెయ్యవలసిందిగా మనవిచేస్తున్నాను·

Mr. Chairman.- There is one Statutory Resolution.

(Interruptions)

Sri S.V. Subba Reddy.- Mr. Speaker Sir, I beg to move that the Bill be....

శ్రీ పి. రామయ్య:– వినండి సార్, సార్ ... ఒక్క విషయం.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్ష, మేము ఈ బిల్లుకు వ్యతిరేకం కాదు. మేము చాలా బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమం, ఈ బిల్లు చాలా ఇంపార్టెంట్‌గా తీసుకున్నాము కాబట్టి చర్చ జరిగింది. సెలక్ట్ కమిటీకి పంపే విషయంలో అనవసరంగా ఫాల్స్ పెర్సెప్షన్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. చాలా జాగ్రత్తగా, అవసరం అయితే మంత్రిగారు టైం లిమిట్ పెట్టుకోండి. సెలక్ట్ కమిటీలో సంవత్సరాలు గడిచిపోతుందని బాధపడుతున్నారేమో. అటువంటి బాధ అవసరం లేదు. జనవరి 1 వరకు ఇవ్వాలనీ టైమ్ లిమిట్ పెట్టుకోండి. సెలక్ట్ కమిటీకి పంపడం మరి రూలింగ్ గవర్నమెంట్‌కు అమర్యాద అని భావించవసరం లేదు. రోడ్స్ కోసం ఎంత ఫార్వర్డ్ థింకింగ్ వుందో ఈ బిల్ పాస్ చేసుకొనేదాంట్లో కూడా అదే ఫార్వర్డ్ థింకింగ్ ఉండాలని కోరుతున్నాను. దయుంచేసి పెద్దమనసుతో గౌరవప్రదంగా సెలక్ట్ కమిటీకి పంపి, హుందాగా దీనిపై అన్ని రకాల శ్రద్ధ తీసుకొని జనవరి 1 వరకు టైం పెట్టి చేయాలని కోరుతున్నాను. అంగీకరిస్తే సంతోషమే. అంగీకరించకపోతే పొలిటిక్స్ చేసి వెళ్లవలసి వస్తుంది. ఈ విషయంలో ఆయన రియాక్షన్ ఏమిటో చెప్పమనండి. ఆయన రియాక్ట్ కాకపోతే మా దారిని మేము పోతాము.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– గౌరవసభ్యులు బాపిరాజుగారికి అన్ని తెలుసు. ఇది సెలక్ట్ కమిటీకి పంపాల్సిన అవసరం లేదు. వారు అపోజిషన్‌లో ఉన్నారు కాబట్టి అడగాలని అడుగుతున్నారు. సెలక్ట్ కమిటీకి పంపాల్సిన అవసరం లేదు. ఇది రీప్లేస్‌మెంట్ ఆఫ్ ఆర్డినెన్స్ మీ ద్వారా I request that the Bill be passed.

శ్రీ కె. బాపిరాజు:– మంత్రిగారు పెద్దమనిషి. బాపిరాజుగారికి ఇంటరెస్ట్ ఉన్నా అపోజిషన్ కాబట్టి అంటున్నారని చెబుతున్నారు. ఆయన కేవలం రూలింగ్ పార్టీగా భావించి సెలక్ట్ కమిటీని నిరాకరిస్తున్నారు. మరొకసారి పునరాలోచించమని సలహా ఇస్తూ మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్–ఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్ష, మేము సలహా ఇచ్చాము. గవర్నమెంట్ తొందర పడకుండా సెలక్ట్ కమిటీకి పోతే ఇది మరింత పరిపుష్టం కావడానికి, యాక్ట్ తయారు చేసుకోడానికి అవకాశం ఉంటుందని ఎన్ని సలహాలు చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెట్టారు కాబట్టి ఇందులో మేము పాల్గొన దలచలేదు. దీనికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, దయచేసి వినే ఓపిక ప్రదర్శించండి. ఎట్లాగూ ఆర్డినెన్స్ ఇస్యూ చేసుకొన్నారు. మార్చి వరకు దాని బ్రతుకు ఉంది. మార్చి లోపల పాస్ చేసుకోవచ్చు. ఆర్డినెన్స్ అమలులో ఉంది. ఎందుకు తొందర పడుతున్నారో అర్థం కావడం లేదు. మార్చి వరకు గడువు ఉంది కాబట్టి సెలక్ట్ కమిటీకి పంపి బిల్ చేసుకోవచ్చు. సెలక్ట్ కమిటీ అడిగితే విదేశాల రోడ్లు చూడమని చెబుతున్నారు. ఆయన ఇచ్చే ఆయన మనం పుచ్చుకొనే వాళ్ళం. ఇడ్ ఇక్క ఐశ్వర్యం చూపి చెల్లెలు విరగబడినట్లు ఉంది. ఈ విషయం ఆలోచించి ప్రభుత్వం సెలక్ట్ కమిటీకి అంగీకరించాలి. లేకపోతే మేము కూడా వాకౌట్ చేయడం తప్పనిసరి అవుతుంది.

శ్రీ వి. రామయ్య:- అధ్యక్షా, ఈ బిల్లులో ఉన్న మంచి చెడ్డలు ఇంకా పరిశీలించాలి. దీనిని పరిపుష్టం చేసుకోవలసిన అవసరం ఉంది. మేము పదే పదే కోరాము. చాలా విషయాలు చెప్పాము. అయినా మీ మనసుకు ఎక్కలేదు. మీ ఆలోచనలో మీరు గట్టిగా నిలబడి వున్నారు. దీనిని సెలక్ట్ కమిటీకి పంపితే ఏమిటి? అంత తొందర ఎందుకు? సెలక్ట్ కమిటీకి పంపనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎం పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇందాక చీఫ్ విప్ వంద్యశేఖర్ రెడ్డిగారు చెప్పారు మహారాష్ట్రలో మా ప్రభుత్వమే ఉంది. రాజస్థాన్‌లో మా ప్రభుత్వమే ఉంది. మేము కార్పొరేషన్‌కు వ్యతిరేకం కాదని చెప్పాము. ఒకవైపు లాభాలు లేవని కార్పొరేషన్లు మూసి వేస్తున్నారు. మరొకవైపు తెరవడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం హడావిడిగా పాస్ చేసుకోవలసిన అవసరం లేదు. ఆర్డినెన్స్ తీశారు. దానికి మార్చివరకు సమయం ఉంది. మరి ఈ బిల్లు ఈ సెషన్లో పాస్ చేసుకోవాలనుకోవడం మంచి పద్ధతి కాదని పదే పదే మిత్రపక్షాలు, ప్రతిపక్షాలు చెబుతున్నాయి. కానీ మంత్రిగారు 11 ఎమెండ్‌మెంట్స్ ఇచ్చారు. ఈ 11 ఎమెండ్‌మెంట్స్‌లో అవకతవకలు ఉన్నాయనే విషయం సభ దృష్టికి తెస్తున్నాను. మరొకసారి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి. పంపలేదు కాబట్టి ప్రతిపక్షంగా మా పార్టీ వైపు నుండి మేము కూడా నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపికి చెందిన గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

Chairman:- The question is:

"That this House disapproves the Andhra Pradesh Road Development Corporation Ordinance, 1997 (A.P. Ordinance No.14 of 1997) promulgated by Governor on 27th September, 1997".

(Pause)

The Motion was negatived and the Resolution was lost.

Chairman:- The question is:

"That the Andhra Pradesh Road Development Corporation Bill, 1997 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered

CLAUSE 2

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (c) in item (iii) for "Corporation" substituted "Corporations".

Chairman:- Motion moved. The Question is

"That in sub-clause (c) in item (iii) for "Corporation" substituted "Corporations".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That the Clause 2 as amended do stand part of the Bill".

The motion was adopted and clause 2, as amended, was added to the Bill.

CLAUSES 3 TO 5

Chairman:- There as no amendments to Clauses 3 to 5.

The question is:

"That the Clauses 3 to 5 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clauses 3 to 5 were added to the Bill.

CLAUSE 6

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (i) for "A Chairman" substitute "The Chairman"

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (i) for "A Chairman" substitute "The Chairmen".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That the Clause 6 as amended do stand part of the Bill."

CLAUSE 7

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in line 2 of Clause 7 for "Committee", substitute "a Committe".

Chairman:- Motion moved. The question is:

"That in line 2 of Clause 7 for "Committee", substitute "a Committee".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in line 6 of Clause 7, for "such Committee of Committees" substitute "such Committee or Committees".

Chairman:- Motion moved. The question is:

"That in line 6 of Clause 7, for "such Committee of Committees" substitute "such Committee or Committees"

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

That the Clause 7 as amended do stand part of the Bill.

The motion was adopted and clause 7 as amended, was added to the Bill.

CLAUSES 8 TO 13

Chairman:- There are no amendments to Clauses 8 to 13.

The question is:

"That the Clauses 8 to 13 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clauses 8 to 13 were added to the Bill.

CLAUSE 14

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in the marginal heading for "vest of entrust" substitute 'Vest or entrust".

Chairman:- Motion moved. The question is:

"That in the marginal heading for 'Vest of entrust' substitute 'Vest or entrust"

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 14 as amended do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 14 as amended, was added to the Bill.

CLAUSE 15

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in marginal heading for 'Government' substitute 'Government to the Corporation".

Chairman:- Motion moved: The question is:

"That in marginal heading for 'Goverment' substitute 'Government to the Corporation"

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

That the Clause 15 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 15, as amended, was added to the Bill.

CLAUSES 16 TO 20

Chairman:- There are no amendments to the Clauses 16 to 20.

The question is:

"That the Clauses 16 to 20 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clauses 16 to 20 were added to the Bill.

CLAUSE 21

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (i) of Clause 21 for 'Notifications' substitute 'Notification' "

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (i) of Clause 21 for 'Notifications' substitute 'Notification'.

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 21 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 21, as amended, was added to the Bill.

CLAUSES 22 TO 41

Chairman:- There are no amendments to the Clauses 22 to 41.

The question is:

That the Clause 22 to 41 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clauses 22 to 41 were added to the Bill.

CLAUSE 42

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in the marginal heading of Clause 42 for 'Contractors' substitute 'Contracts".

Chairman:- Motion moved. The question is:

"That in the marginal heading of Clause 42 for 'Contractors' substitute 'Contracts".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 42 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 42, as amended, was added to the Bill.

CLAUSE 43

Chairman:- There is no amendment to Clause 43.

The question is:

"That the Clause 43 do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and the Clause 43 was added to the Bill.

CLAUSE 44

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in Clause 44 for the words 'the exercise of powers of the performance' substitute 'the exercise of powers or the performance".

Chairman:- Motion moved. The question is:

"That in Clause 44 for the words 'the exercise of powers of the performance' substitute 'the exercise of powers or the performance".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 44 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 44, as amended, do stand part of the Bill.

CLAUSE 45

Chairman:- There is no amendment to the Clause 45.

The question is:

"That Clause 45 do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and the Clause 45 was added to the Bill.

CLAUSE 46

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (a) of Clause 146 in the marginal heading for "Central Act 51 of 1956' substitute 'Central Act 1 of 1956".

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (a) of Clause 46 in the marginal heading for "Central Act 51 of 1956' substitute 'Central Act 1 of 1956."

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (c) of Clause 46 in the opening paragraph for 'Principal Officer' substitute 'Principal Office'.

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (c) of Clause 46 in the opening paragraph for 'Principal Officer' substitute 'Principal Office'.

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That Clause 46 as amended to stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 46, as amended, was added to the Bill.

CLAUSES 47 TO 51

Chairman:- There are no amendments to the Clauses 47 to 51.

The question is:

That the Clause 47 to 51 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and the Clauses 47 to 51 were added to the Bill.

CLAUSE 52

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in sub-clause (i) of Clause 52 for 'Punishable to' substitute 'punished by".

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (i) of Clause 52 for 'Punishable to substitute 'punished by".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

That the Clause 52 as amended to stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clause 52, as amended, was added to the Bill.

CLAUSE 53

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That in line 8 of Clause 53 for 'be published' substitute 'be punished".

Chairman:- Motion moved. The question is:

"That in line 8 of Clause 53 for 'be published' substituted 'be punished".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 53 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 55, as amended, was added to the Bill.

CLAUSES 54 TO 61, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Chairman:- There are no amendments to the Clauses 54 to 61, Clause 1, Enacting Formula and Long Title.

The question is:

That the Clauses 54 to 61, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion as adopted and the Clauses 54 to 61, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S.V. Subba Reddy:- Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Road Development Corporation Bill, 1997" be passed.

Chairman:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Road Development Corporation Bill, 1997" be passed.

(Pause)

The Motion was adopted and the Bill was passed.

సభా కార్యక్రమము

7.40 | Mr. Chairman:- A Statutory Resolution - Andhra Pradesh
రా | Co-operative Societies (Amendment) Ordinance, 1997.
ఇందులో స్టాట్యుటరీ రిజల్యూషన్ ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, వన్ సబ్మిషన్.... అధ్యక్ష, బిల్స్ పాస్ చేసుకొనేందుకు మేము కోఆపరేట్ చేస్తామని చెప్పాం. కాని అది బ్యాండెడ్ లేబర్‌గా ఉండకూడదు. ఉదయం 9 గంటలనుండి రాత్రి 9 గంటలవరకు కొడితే మాలాంటి వాళ్ళం భరించలేం, ఈవెన్ ఫర్ యు ఆల్సో. 8 గంటలవరకు కూర్చొంటాం. మీ ద్వారా అధికారపక్షానికి చెపుతున్నాం ఇంకొక బిల్ పాస్ చేసే వరకు ఉంటాం. ప్రత్యేకించి వాకౌట్ చేయనక్కర్లేదు. మా బెంచీలన్నీ ఖాళీగా ఉంటాయి. మమ్మల్ని అపార్థం చేసుకోవద్దు కావాలంటే రేపు సాయంత్రం కూర్చొందాం and we will co-operate with the Chair in passing all the Bills.

శ్రీ పి. అశోకగజపతిరాజు.- బి.ఎ.సి.లో స్పష్టంగా చెప్పాం. ఆల్రెడీ 10 బిల్స్ ఇంట్రడ్యూస్ అయినవి ఉన్నాయి, దానితోబాటు మరో 6 బిల్స్ మేము తీసుకొని వస్తున్నాం అని స్పష్టంగా ఫ్లోర్ లీడర్స్ అందరికి చెప్పాం. అప్పుడు స్పీకర్‌గారు ఏమన్నారు అంటే ప్రతి రోజు రెండు బిల్స్ పాసు చేసుకొంటే, మనకు ఈవెనింగ్ సెషన్ అక్కర్లేదు అని. ఈ రోజు 9వ రోజు. ప్రతి రోజూ రెండు బిల్స్ పాస్ చేసేసుకొని ఉంటే మీకు ఇబ్బంది ఉండేది కాదు, మాకు ఉండేది కాదు. అది జరగలేదు. శాసనసభ శాసనాన్ని పాస్ చేసుకోకపోతే we will be failing in our Constitutional duty. మేరు బాండెడ్ లేబర్ కాదు, మేము కూడా కాదు. మనకు ఒక బాధ్యత ఉంది మన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని తమరిద్వారా గౌరవ సభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్ష, మంత్రిగారు పదే, పదే బాధపడుతున్నారు అయన ఒకసారి పాత చరిత్రను గురు్ చేసుకొంటే తెలుస్తుంది. 1989-94 సంవత్సరాల్లో నూటికి నూరు శాతం అన్ని డిమాండ్స్ గిలిటిన్ చేసిన బాధ్యత నా మీద వచ్చింది. అధ్యక్ష, ఇప్పుడు మీ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, 8 గంటల వరకు కూర్చోవడానికి ఒక నిర్ణయానికి వచ్చాం. అయితే మీరు ఇప్పుడు తీసుకొనే బిల్ పాస్ చేసుకోవడానికి 8 అయినా 10 అయినా డిస్కస్ చేసుకొద్దాం కాని మీరు పెట్టిన బిల్లులు అన్ని పూర్తి చేసుకోవడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తే మాత్రం అంతకంటే దురదృష్టం ఉండదు. మీరు దయ ఉంచి ఇంకొక బిల్లు తీసుకోకండి. ప్రజాస్వామ్యంలో మేము కూడా సహకరిస్తాం. అది ధర్మం. ఆ తరువాత ఇంకా కూర్చొందామని మమ్మల్ని అడగడం అధర్మం అని చెపుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఒక విషయం వారికి తెలియదు. వారే చెప్పారు తెల్లవార్లూ కూర్చొవడానికి సిద్ధంగా ఉన్నాం, అన్ని బిల్స్ పాస్ చేసుకొందామని గతంలో చెప్పారు. ఇప్పుడు 8 గంటలే అయింది. మరి ఇప్పుడే అభ్యంతరం ఎందుకు చెపుతున్నారో అర్థం కావడం లేదు. ఖచ్చితంగా అన్ని బిల్స్ పాస్ చేసుకోవాలి. దాంట్లో అనుమానం ఎవరికీ ఉండకూడదు.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, కరవు గురించి, నీటి సమస్య గురించి మాట్లాడుదాం అని చెప్పండి తెల్లవార్లూ కూర్చొంటాం. అలాగే ఎలక్ట్రిసిటీ గురించి చెప్పండి కూర్చొంటాం. అంతేగాని పెట్టిన బిల్స్ అన్నీ పాస్ చేసుకొందామంటే మాత్రం కుదరదు. ఎలక్ట్రిసిటీ గురించి డిస్కషన్ పెట్టండి సూర్యోదయం వరకు, మీరు వెళ్లిపోమనేంతవరకు, కూర్చొని డిస్కస్ చేసుకొందాం.

7.50 రా. | శ్రీమతి కె. ప్రతిభా భారతి:– బిల్స్ అన్ని పూర్తిచేసుకొని తరువాత కరవు మీద డిస్కషన్ స్టార్ట్ చేద్దాము, మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఎన్ని గంటలవరక్కైనా కూర్చుందాం.

చట్టబద్ధ తీర్మానం

"1997, నవంబర్ 6వ తేదీన గవర్నర్ జారీచేసిన 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ"

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 15 of 1997) promulgated by the Governor on 6th November, 1997".

Chairman:- Motion moved.

ప్రభుత్వ బిల్లులు

(1) 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1997 (L.A. BILL No. 39 OF 1997)

Dr. Metla Satyanarayana Rao:- Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1997 be taken into consideration".

Chairman:- Motion moved.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, సహకార సంఘాలకు సంబంధించి భాయిలాపడిన యూనిట్లను, యూనిట్ల ఆస్తులను మరియు అప్పులను లెక్కించటానికి చట్టంలో పొందుపరచిన కాలపరిమితి ఒక సంవత్సరం మాత్రమే. అయితే ఈ ప్రక్రియ

పూర్తిచేయటానికి ఒక సంవత్సరం సరిపోదని గుర్తించి రెండు సంవత్సరాలకు పొడింగించటానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘం చట్టం 1964 యొక్క సెక్షన్ – 12 ఎ. సబ్-సెక్షన్ – 3 ని తగు విధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించినది· ఈ నిర్ణయాన్ని అమలులోకి తేవాలని నిర్ణయించినప్పుడు అప్పటి శాసనసభ సమావేశంలో లేనందున ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల సవరణ కోరుతూ 1997, నవంబర్ 6వ తేదిన గవర్నర్‌చే ఒక ఆర్డినెన్స్‌ను తేవటం జరిగింది· దయచేసి ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– దీవాళా తీసిన సంస్థకు అప్పులు, ఆస్తులు ఎంతెంత ఉన్నాయో లెక్కకట్టటానికి మంత్రిగారు ఒక సంవత్సరం సరిపోదు, రెండు సంవత్సరాలు కావాలని అంటున్నారు· నాకు ఆశ్చర్యంగా ఉంది· ఈ రెండేళ్లలోపల అప్పు ఎంత ఉందో మరలా అంత వడ్డీ అవుతుంది· ఆ పని చేస్తే మిగిలి ఉన్న ఆ కాస్త డబ్బులు కూడా అయిపోతాయి· ఇంత పెద్ద గవర్నమెంట్, అంతమంది యంత్రాంగాన్ని పెట్టుకొని అప్పు లెక్కకట్టటానికి సంవత్సరం సరిపోదంటున్నారు· అసలు ఈ ఆర్డినెన్స్ ఎందుకు? బిల్ ఎందుకు? దీనికి అర్థంపర్థం ఏమైనా ఉందా? ఒక సంవత్సరంలో ఎన్ని ఫ్యాక్టరీలు దీవాళా తీసినాయో అన్నింటికి డబుల్ లెక్క కట్టమన్చు· యంత్రాంగం అంతా ఏమి చేస్తున్నారు? భాయిలపడ్డ ఫ్యాక్టరీలోని వర్కర్స్ అందరనూ ఏమిచేస్తారు? వారంతా ఏమైనారు? వారిని ఎక్కడ పెడుతున్నారు? ఏయే ఫ్యాక్టరీలు మూలపడ్డాయి?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– అధ్యక్ష, గౌరవనీయులైన సహకార శాఖామాత్యులుగారు ప్రవేశపెట్టిన బిల్లును మేము మా పార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము· గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు కూడా చెప్పారు· ఇప్పటికే మన రాష్ట్రంలో సహకార వ్యవస్థలో ఉన్నటువంటి షుగర్ ఫ్యాక్టరీస్‌గాని, స్పిన్నింగ్ మిల్స్‌గాని, ఇంకా అనేక ఇండస్ట్రీస్ సిక్ అయిపోయాయి· దానిలో పనిచేసే వేలాదిమంది కార్మికులు బజారునపడ్డారు· సిక్ ఇండస్ట్రీస్‌ను ఎడెండిష్టె వేసి ఆస్తులు బదలాయింపు అని బిల్‌లో పేర్కొన్నారు· ఎవరికి బదలాయింపు చేస్తున్నారు? మంత్రిగారు దీనిని కరెక్ట్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేయలేదు· ఎన్ని ఇండస్ట్రీలు నడుస్తున్నాయో, ఎన్ని ఇండస్ట్రీలు నడవటంలేదో ప్రభుత్వానికి తెలుసు· ఈ సంవత్సర కాలంలో ఏయే ఇండస్ట్రీ ఎంత పనిచేసిందో చెప్పలేకపోవటం నిజంగా దురదృష్టకరం· ఆస్తులను, అప్పులను లెక్కకట్టడానికి ఒక సంవత్సరం ఏవిధంగా సరిపోదు? వేలాదిమంది కార్మికుల గోడుమీనని పరిస్థితిని మనం కల్పించిన వారమవుతాము· మంత్రిగారు చాలా మంచివారు, మెతకవారు· దానిని చూసుకుని మిగిలినవారు ఇదంతా చేస్తున్నారో లేదో నాకు తెలియదు· రెండు సంవత్సరాలు పొడిగించటం అనే విషయం ఏ మాత్రం ధర్మం కాదు· ప్రభుత్వం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని వేలాదిమంది కార్మికులను దృష్టిలో పెట్టుకొని పనిచేస్తారని భావిస్తున్నాను·

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎమ్. ఆంజనేయులు:– అధ్యక్షా, మన రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితి ఉంది. ఎక్కడా దేశంలో రెండు చట్టాలు లేవు. కాని ఒక మంచే జరిగింది, మేము కాదని అనటం లేదు. 1964, కోఆపరేటివ్ యాక్ట్ ఒకటి అమలులో ఉన్నది. రెండవది 1995 లో మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ తీసుకువచ్చాము. భారతదేశంలో ఎక్కడా కూడా ఈ విధంగా రెండు చట్టాలు ఒకే సంఘాన్ని గురించి లేవు. భారతదేశంలో కోఆపరేటివ్ యాక్ట్‌లు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయనే ఉద్దేశ్యంతోనే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మనం 1995లో యాక్ట్ తీసుకువచ్చాము. పనులను చూసి మిగిలిన రాష్ట్రాలు కూడా అదే విధంగా చట్టాలు తీసుకువస్తున్నారు. ఇది మనకు ట్రాన్సిషన్ పీరియడ్. 1964 యాక్ట్ క్రమేణా పోవాలి, 1995 యాక్ట్ బలపడుతూ ఉండాలి. ఇలాంటి దశలో చాలాచిన్నచిన్న విషయాలు తీసుకురావటం చూస్తే ఇది పాలసీలు నిర్ణయించేటటువంటి ప్రభుత్వాధీనేతలకన్నా బ్యూరోక్రసీ చేసేటటువంటి చర్యలలో భాగంగా కనిపిస్తున్నది. అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక సంవత్సరం మేము ఈ పనులు చేయలేము కాబట్టి రెండు సంవత్సరములు కావాలని వారు కోరుతున్నారు. మన ప్రభుత్వ అధినేతలంతా బ్యూరోక్రసీ చేతిలో ప్రిజనర్స్ అయి పోతున్నట్లుగా ఇది ఉంది. ముఖ్యమంత్రిగారు ప్యాటిక్ అంటూ పనులు చాలా త్వరితంగా చేయాలని అంటుండగా దానిని ప్రక్కన పెట్టి సంవత్సరంలో చేయలేము, రెండు సంవత్సరాలు కావాలంటున్నారు. మనం చేసేదానివల్ల చాలా నష్టం ఏర్పడుతుంది. ఈ ఒక సంవత్సరంలో మీరు చేయాల్సిన పనేమంటే 1. ఐడెంటిఫికేషన్ ఆఫ్ సిక్ యూనిట్స్ 2. ట్రాన్స్ ఫర్ ఆఫ్ లయబిలిటీస్ అండ్ ఎసెట్స్ టు అదర్ పార్టీస్. సిక్ యూనిట్స్‌ను ఐడెంటిఫై చేయటం కోసం మీకు సంవత్సరం లేక ఆరు నెలలు లేక మూడు నెలలు అవసరం లేదు. దీనికొరకు వేరే యంత్రాంగం ఉంది, అది బి.ఐ.ఎఫ్.ఆర్. ఏదైనా ఫ్యాక్టరీ సిక్ యూనిట్‌గా ఇండికేషన్ వస్తే బి.ఐ.ఎఫ్.ఆర్. యాక్ట్ చేస్తోంది. ఎవరి పని వారు చేసుకోగలరు. దీనికొరకు కోఆపరేటివ్ యాక్ట్‌లో చెప్పవలసిన పని లేదు. రెండవదైన ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ ట్రాన్స్‌ఫర్ విషయానికొస్తే బదలాయింపుకొరకు మీరు ఎక్కువ సమయం కావాలంటున్నారు. మన అనుభవం ఏమి చెబుతుందంటే ఏదైనా సంస్థకు రుగ్మత వచ్చినప్పుడు సంబంధిత శాఖవారు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోని కారణంగా అనేక సంస్థలు నష్టాలలో కూరుకుపోతున్నాయి. సరైన చర్యలు తీసుకొని ఉంటే అనేక సంస్థలు రక్షింపబడేవి. సరైన సమయంలో మనం రియాక్ట్ కావటం లేదు, ఆయా సంస్థలు మూలనపడివోయినప్పుడే మనం లోపాన్ని గుర్తిస్తున్నాము. కాబట్టి నేను చెప్పే

8.00 రా. దేమంటే గత అనుభవాలనుంచి కావాలంటే ఒక సంవత్సరమో కాకపోతే సంవత్సరన్నరో పడుతుంది. సంవత్సరం లోపే ఈ అసెట్స్ అండ్ లయబిలిటీస్ మార్చాలి. కానీ ఎక్కడ కొంత ఆలస్యం జరిగితే అధికారులు దీనికి రీజన్స్ చెప్పాలి. అనే క్లాజ్ పెట్టుకొని వారిచే పనిచేయించేట్లు మాడాలి. 1964 యాక్ట్ క్రమేణా తీసివేసే దాంట్లో ఇప్పుడు చిన్నపాటి సవరణలు చేసుకోవాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీ డిపార్ట్‌మెంట్ మీ చేతుల్లో ఉంది. మీ ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా వారు వ్యవహరించడం లేదు. దీనిని ఇంకా ఎక్కువ కాలం కొనసాగించాలనే ఇంకా పటిష్టంగా చేయాలని అనుకొంటున్నారు. ఇది అత్యంత అప్రజాస్వామిక చర్య. కోఆపరేటివ్ ప్రిన్సిపుల్స్ ఏమి లేని

ఈ 1964 యాక్ట్‌ని కేవలం రిజిస్ట్రార్ దగ్గర, ప్రభుత్వం దగ్గర అధికారాలు ఉంచుకొని ఈ యాక్ట్‌ని కొనసాగించాలనే ఉద్దేశ్యంతో వారు వ్యవహరిస్తున్నారు· క్రమేణా దీనిని తొలగించాల్సిన దీంట్లో ఇప్పుడు అమెండ్‌మెంట్స్ అవసరం లేదు· ఇది అవసరమైతే ఒక సంవత్సరం కాకపోతే సంవత్సరన్నరలో మేరు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు· అయితే ఎందుకు ఆలస్యం అయ్యిందో రీజన్స్ చెప్పమని వారిచే పనిచేయించండని అడగండి· దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను·

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా, ఇది చాలా విచిత్రమైన బిల్లు· సిక్ ఇండస్ట్రీస్‌కి ఎందుకు లాస్ వచ్చింది? ఏ విధంగా పరిష్కరించాలి? అప్పులు, ఆస్తులు వివరాలు ఏమిటన్నది తెలుసుకోడానికి రెండు సంవత్సరాలు కావాలని చెప్పడం అన్నది చాలా విచిత్రకరమైన అంశం· అనేక పరిశ్రమలు సిక్ అయి ఉన్నాయి· వేలాది మంది ఫ్యాక్టరీ కార్మికులు రోడ్డుపైన పడ్డారు· ఇటువంటి వారి జీతాల అంచనా వేసి పరిష్కారం చేయడానికి సంవత్సర కాలంలో పరిష్కారం చేయలేమన్న విషయం మీసింగ్ లెస్· ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఈ బిల్లుని తెచ్చింది· నా లెక్క ప్రకారంగా సంవత్సరం గడువు ఇస్తే ఇంకా లెక్క తేల్చ లేకపోతున్నారు· నిర్లక్ష్యంవల్ల చేయలేకపోతున్నారు· సంవత్సరం లోపు తేల్చాల్సినదిగా యాక్ట్ ప్రకారంగా ఉంటే సిక్ ఇండస్ట్రీస్ విషయంలో, ఇంట్రస్ట్ విషయంలో కాని వారు ఈ సంవత్సరం లోపు వినియోగించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు· మా రిక్వెస్ట్ ఏమంటే రెండు సంవత్సరాలు పెట్టడం వల్ల కార్మికులకు ఇబ్బంది కలుగుతుంది· ఫాక్టరీలకు ఇంకా నష్టం వస్తుంది· సిక్ ఇండస్ట్రీస్ అంచనా వెయడానికే ఇంకా నష్టం వస్తుంది· కాబట్టి తప్పనిసరిగా ఒక సంవత్సరమే ఉంచండి· రెండు సంవత్సరాలు పెట్టడం వల్ల నష్టం వస్తుంది· పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ, జనపనార మిల్లు వేలాదిమంది కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు· ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది· మిరిప్పుడు రెండేళ్లు చేస్తే వారికి దిక్కు లేని పరిస్థితి ఉంటుంది· ఇది స్వల్పమైన బిల్లు కాదని మా పార్టీ తరపున స్పష్టంగా చెప్పదలచుకొన్నాను· మేము మా పార్టీ తరపునుండి ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాము· ఇది ఒక సంవత్సరానికైనా పరిమితం చేస్తే మంచిది· మీరు ఇది ఇట్లాగే కొనసాగిస్తే వారి భాగాలు చెల్లించడానికి వీలులేని విధంగా వారికి ఉపయోగం లేకుండా చేసి విధంగా ఔతుంది· దీనిని వ్యతిరేకిస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఈ సంవత్సరంలో వారు ఎన్ని సిక్ మిల్స్‌ని అంచనా వేశారు? చెప్పమనండి? ఎందుకు ఆలస్యం అయ్యిందో కూడా చెప్పించండి· వారు (అధికారులు) మోసుకు వచ్చే సమాచారం మాకు ఎందుకు చెపుతున్నారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఈ మిల్స్ సిక్ కావడం వల్ల కార్మికులు రోడ్డు పైకి వస్తున్నారు· ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతోంది· దీనికి ముఖ్యంగా కోఆపరేషన్ శాఖే కారణమని తెలియచేస్తున్నాను· కోఆపరేషన్ శాఖ నిద్రపోతున్నట్లు కనిపిస్తున్నది· మీరు బిల్లు ద్వారా రెండు సంవత్సరాలు తీసుకువస్తే ఇక కుంభకర్ణుని నిద్రలాగా నిద్ర పోయే

పరిస్థితి కనిపిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు హ్యాబిక్ ప్రభుత్వమని ప్లెడ్జ్ ని 8 రోజులలో క్లియర్ చేశామనీ, కంప్యూటరీకరణ చేస్తామని చెపుతూ ఉంటారు. 1996 యాక్ట్ వచ్చి 33 సంవత్సరాలైనది. మీరు మూడు నెలలోనో ఆరు నెలలలోనో చేస్తామంటే అభినందించే వారం. నేడు 1998వ సంవత్సరం వస్తున్నా ఇంకా రెండు సంవత్సరాలు కావాలంటే ఇదెక్కడి న్యాయం. తొందరగా చేయవమ్మ. సిక్ ఇండస్ట్రీస్ త్వరగా క్లియరెన్స్ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. అప్పుడే కార్మికులకు లాభం చేయగలుగుతాము. చక్కెర పరిశ్రమలను లాభాలలోకి పంపించగలుగుతాము. ఈ పరిస్థితుల్లో ఒక సంవత్సరం పెంచడం మంచిది కాదు. ఈ బిల్లుని మా పార్టీ తరపున విరమించుకోవాల్సినదిగా కోరుతున్నాము.

- డాక్టర్ మెట్ల సత్యనారాయణ:- అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ వారి యొక్క అనుమానాలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ప్రత్యేకించి స్పిన్నింగ్‌మిల్స్‌కి సంబంధించినట్లే మొత్తం 9 సహకార రంగంలో ఉన్నాయి. నెల్లూరు, రాజమండ్రి, సిరిసిల్లా, నంద్యాల, గుంతకల్లు, సత్తెనపల్లి, అదిలాబాద్ మరియు అంతర్గామ్, మెహబూబ్‌నగర్‌లలో ఉన్న మిల్లుల్ని ప్రయివేటీకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎందుకంటే అవి విపరీతమైన నష్టాల్లో నడుస్తున్నాయి. ఇవి నష్టాలోకి వెళ్లడం వల్ల ముఖ్యమైన వాటాదారు ప్రభుత్వం, పెట్టుబడిపెట్టలేని పరిస్థితులో వాటాదారుగా ఉండడం వల్ల, ఆర్థిక సంస్థలు ముందుకు రాకపోవడం వల్ల, ఈ మిల్స్‌లో పనిచేస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటీకరణ తప్ప వేరే మార్గం లేదనే నిర్ణయం తీసుకొన్నాము. గతంలో చేసిన ఈ బిల్లు టైం అయిపోయింది. వర్క్స్ ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి కాబట్టి వాటిని కంప్లీట్ చేయడానికి మేము ఒక సంవత్సరమైనా తీసుకోవాలని నిర్ణయించాము. సత్వర చర్యలు తీసుకొని కార్మికులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మూడు చక్కెర కర్మాగారాలు విపరీతమైన నష్టాల్లో ఉన్నాయి. వాటిని తగ్గించడానికి చర్యలు తీసుకొంటున్నాము. దాంట్లో భాగంగానే ఈ ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికులను సత్వరంగా ఆదుకోడానికి ఈ బిల్లు తేవడం జరిగిందని తెలియచేస్తున్నాను. బిల్లు ద్వారా ప్రయివేటీకరణ చేయడానికి, వాటా అసెట్స్ గుర్తించ డానికి అవకాశం ఉంటుంది. దీని ద్వారా మేము అడిగిన సమయంలో ఒక సంవత్సరం ఎక్స్‌టెన్షన్ ఇవ్వాల్సినదిగా కోరుతున్నాము. వాల్యుయేషన్ చేయాల్సి ఉంది. దయచేసి గౌరవ సభ్యులు ఈ సింపుల్ బిల్లుని పాస్ చేయాలని కోరుతున్నాను.

*శ్రీ గాది వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేను డిటేల్స్‌లోకి వెళ్లను. కోఆపరేషన్ అనే పదం చాలా ఉత్తమమైన పదం. ఈ కోఆపరేషన్‌ని ఆపరేషన్ చేసి టోటల్‌గా నాశనం చేశారు. సిక్ యూనిట్స్‌పేరుతో రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీలు, బియ్యం, స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి.

*An asterisk before the name indicates confirmation by the Member.

వేటన్నిటికి నష్టం వస్తోంది· కాబట్టి మొత్తం అమ్మేస్తామనే విధానం ప్రభుత్వం వారు చెప్పిన దానిని బట్టి అర్థమౌతోంది· బోల్డ్‌గా డెసిషన్ తీసుకొంటామని అంటున్నారు·

8·10 రా· మేము దానిని వ్యతిరేకిస్తున్నాము· మొత్తం యిప్పుడు వున్నటువంటి మిల్లులలో కొన్ని మిల్లులు నష్టాలలో నడుస్తున్నాయి· కొన్ని బకాయిలు పడి వున్నాయి· కొన్ని కోపరేటివ్ సహకార మిల్లులు వున్నాయి; రైస్ మిల్స్ వున్నాయి· వేటన్నిటినీ అమ్మడానికే మీరు నిర్ణయించుకున్నారు· మరలాంటప్పుడు తొందరగా అమ్మితే మంచిది· మరి అలాంటప్పుడు యింకా ఈ టైము అడగడం ఎందుకు? Why should you extend for two years. You close them, you handover them and you put them for auction and sell them. It should be the policy of the Government. You need not extend the time upto two years, as you have already come to the conclusion to close all these sick units. తొందరగా అమ్మేయండి· ప్రభుత్వానికి డబ్బు అయినా వస్తుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు చెప్పేది కార్మికులను సత్వరం ఆదుకునేందుకు ఇంకో ఏడాది టైము కావాలి అంటున్నారు· మంత్రిగారి వాదం ఎలా వుందంటే, కసలు నేనడిగేది, ఈ సిక్ యూనిట్స్ ఎందుకు కావలసి వచ్చింది? అవి సిక్ కావడానికి మీరే కారణం· మీరు వాటి మీద నిపుణులను పెట్టకుండా, మీ ఇష్టం వచ్చిన వాళ్ళను ఛైర్మన్లను చేశారు· ఇష్టం లేని ఆఫీసర్లను ఎం·డి·లుగా పెట్టారు· అందువల్ల ఆ కర్మాగారాలు అలా అయ్యాయి· మీరు చేసేది ఎలా వుందంటే, ఒకతను తల్లితండ్రిని వంపి, అరెస్టు చేసి తిసుకుపోతే ఏదో తప్పయిపోయింది అయ్యా, అయ్యా నన్ను కరుణించండి అన్నట్లు ఉంది· మీరు చెప్పే దానికి అర్థం లేదు· రైతులు వేలాది, కోట్లాది రూపాయలు బకాయి పెట్టారు, వారికి ప్రపంచ బ్యాంకునుండి నిధులు అంటూ అప్పులు కూడా ఇప్పించారు· ఇప్పుడు వడ్డీల మీద వడ్డీలు వారు కట్టవలసి వస్తోంది· ఆ అప్పులే తీరలేదు· అర్థికంగా దెబ్బతిన్నాయనీ, మరోటని అందరినీ ఇబ్బందులపాలు చేస్తున్నారు· ఈ కర్మాగారాలను తిసివేస్తామనీ, ప్రయివేట్‌కి ఇస్తామనీ అంటున్నారు· అసలు నాకు అర్థం కావడం లేదు· ఈ గొడవంతా ఎందుకు? మంత్రులు, అధికారులు ఏ లెక్కలు ఎన్ని వేశారు? యిప్పుడే ఎలా అయింది· ఇంకో ఏడాది కాలం గడువు ఎందుకు? మీరు ఈ శాసనసభకు ఏదో లెక్కలనీ మోసుకురావడం మమ్ములను అడగడం, మేము ఏదో అనడం, మీరు చెసెది చేయడం ఇవన్నీ ఎందుకండీ? మీరు అమ్మదలచుకున్నారు అమ్ముకోండి· నేనడుగుతున్నాను మంత్రిగారిని, శాసనసభలో వేసే కర్తవ్యం మీకుంది· మీరు ఏదంటే అదే శాసనం· అసలు మీ కర్తవ్యం శాసనం చేయడమా? అదీ ఈ విధంగానా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రైతులు వాటాల గూర్చి ఏమి చేస్తారు? వాళ్ళకు ఇవ్వ వలసిన బకాయిలు, వాళ్ళ షేర్స్ విషయం తెలుపమంటున్నారు·

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:- అధ్యక్షా, మేము పెట్టే బిల్లు ఆ యొక్క ఆస్తులను అంచనా వేయడం కోసం పెట్టినదని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇది చాలా సింపుల్ బిల్లు కనుక అందరిని ఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

*Sri Gade Venkat Reddy:- You have put a very pertinent question. We are very glad. You are going to return the shares. We would like to know as to when you are going to handover this Bill to the individual and as to how you are going to deal with the situation.

డాక్టర్ మెట్ట సత్యనారాయణ:- అధ్యక్షా, ఈ బిల్లు ద్వారా వాల్యుయేషన్ ఆఫ్ ల్యాండ్ అండ్ బిల్డింగ్స్‌కు సంబంధించిన విషయమ్మె ట్టెము పెంచడానికి అడుగుతున్నాము. మీగిలిన విషయాలు ఈ బిల్లుకు సంబంధం లేవు. వాటిని గూర్చి అడిగితే నేను ఏమి చెప్పాను? కేవలం అస్సెట్స్ యొక్క వాల్యుయేషన్ కోసం మాత్రమే తప్ప ఈ బిల్లు యింకో దానికి కాదని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

*Sri Gade Venkat Reddy:- The intention of the Bill is to extend from one year to two years. మీరు సిక్ యూనిట్స్‌ను గుర్తించడానికి దీనిని పెట్టిన తరువాత, ఒకటి రెండు సంవత్సరాలు అంటే ఎలా? That is not the way. You should explain all these factors. The Minister should expect such questions from the Opposition Parties and explain.

శ్రీ ఎం.ఏ. గఫూర్:- అధ్యక్షా, ఇక్కడ ఈ కోపరేటివ్ సెక్టార్స్‌లో వున్న స్పిన్నింగ్ మిల్స్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో చాలా మోడరన్ ఎక్విప్‌మెంట్ వున్నది. అలాగే ఇందులో ప్రపంచ బ్యాంకునుండి లోన్స్‌ను పొందడం ద్వారా నడుస్తున్న మిల్స్ కూడా వున్నాయి. అక్కడ వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అనవసరం. అయితే ప్రపంచ బ్యాంకు నార్మ్స్ మేరకు ఖర్చు పెట్టాలన్న పేరుతో వీటిని మొదలు పెట్టారు. అధ్యక్షా, తమ నియోజక వర్గంలోని నంద్యాల స్పిన్నింగ్‌మిల్‌ను గౌరవనీయులు ఎన్.టి. రామారావుగారు ప్రారంభించారు. అప్పుడాయన దానిని అక్కడి రైతులకు వరప్రసాదినీగా వర్ణించారు. అందులో రైతులు షేర్స్ తీసుకున్నారు. ఇప్పుడు అది దివాలా తీసింది. కనుక అమ్ముతాము అంటున్నారు. లయబిలిటీ, డిప్రిషియేషన్స్ పెరుగుతూ వున్నాయి. వడ్డీ పెరుగుతున్నది. మరి ఈ విషయంలో

*An asterisk before the name indicates confirmation by the Member.

గవర్నమెంటు కనీస బాధ్యతను కూడా ఎందుకు సహించడం లేదో అర్థం కావడం లేదు· అలా వడ్డీలు పెరగకుండా వీల్లెనంత తొందరలో నిర్ణయాలు చేయాలి· మరి అలాంటప్పుడు యింకా ఒక సంవత్సర కాలం ఎందుకు? మీరు తీసుకున్న ఈ నిర్ణయంవల్ల యింకా వడ్డీలు పెరిగి, వచ్చేది వడ్డీలు కట్టేందుకు సరిపోదు· దీనివల్ల రైతుల షేర్స్ జీరో అయిపోతాయి· వర్కర్స్ ఎన్నో బాధలు పడుతున్నారు· కనుక ప్రభుత్వం వెంటనే తగు చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను·

అలాగే కొన్ని చోట్ల టెండర్స్ చేయడం జరిగింది· అయినా ఎందుకో వాటిని వాపస్ తీసుకుంటున్నారు· మరి సకాలంలో రివైజ్ చేయకపోవడం వల్ల నష్టాలే వస్తాయి· నిజానికి మేము ప్రైవేటీకరణకు వ్యతిరేకులం అయినప్పటికీ ఈ విధానంవల్ల రైతులు దెబ్బ తింటారుకనుక, ఇంకా సంవత్సరం రెండు సంవత్సరాల కాలం పొడిగించేకన్నా యిప్పుడే అమ్మివేస్తే బాగుంటుంది· లేకపోతే యూనిట్స్ పూర్తిగా మూతపడే అవకాశం ఉంది· కనుక ఈ విషయమై ప్రభుత్వాన్ని స్పందించవలసిందిగా కోరుతున్నాను·

ఛాక్పర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, ఇక్కడ అస్తులను అప్పులను గుర్తించడం అనే కార్యక్రమం ఇప్పటికే పూర్తి అయింది· కొన్ని కర్మాగారాల విషయంలో టెండర్స్ నోటిఫికేషన్ కూడా యిచ్చాము· అయితే రైతులకు రావలసిన బకాయిలు, మొదలయినవి ఇచ్చిన తరువాతనే ప్రయివేటీకరణ చేయడం జరుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను· అలాగే కార్మికులందరికి లే ఆఫ్ అయిన కాలంలో యివ్వవలసిన బకాయిలు, గ్రాట్యుటీ, పి·ఎఫ్· తదితరములను బీడ్ దారుడు చెల్లించవలసిన అవసరం ఉంది· అంతేకాకుండా ఉద్యోగస్తుల విషయంలో వారిని కొనసాగించడమా లేక చట్ట ప్రకారం వారికి, ఐ·డి· యాక్టు ప్రకారం వారికి రావలసిన పరిహారాలను కూడా యివ్వాలని టెండర్స్‌లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగిందని కూడా తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

టెండర్స్‌ను ఫిక్స్ చేయడంలో సి·ఐ·ఐ·సి· సంస్థ కన్సల్టేషన్ తీసుకుని అప్పులు అస్తులు అన్నవి కమీషనర్ హ్యాండ్లూమ్స్‌కు గానీ, సంబంధిత అధికారులతో గాని మాట్లాడి ఫిక్స్ చేయడం జరుగుతుంది· నంద్యాల స్పిన్నింగ్ మిల్ వచ్చినప్పుడు గవర్నమెంటు 15 కోట్ల రూపాయలకు టెండర్స్ ఫిక్స్ చేస్తే, 7 కోట్ల రూపాయలు వచ్చింది· దానితో దానిని తిరస్కరించడం జరిగింది· ప్రభుత్వానికి రావలసిన డబ్బు రాలేదని దానిని తిరస్కరించడం జరిగింది· కావలసిన డబ్బు వచ్చేట్లయితే యిచ్చివేయడం జరుగుతుంది·

(అంతరాయం)

అధ్యక్షా, టెండర్స్ ఆఫర్ చేసిన వాటిని గూర్చి తెలియచేశాను· మిగిలిన వాటికి యింకా టెండర్స్ నోటిఫికేషన్ యివ్వలేదు· ఇచ్చిన వెంటనే తప్పకుండా తెలియచేస్తామని తమద్వారా తెలుపుతున్నాను·

ఇక ఉద్యోగస్తుల గురించి అడిగారు కొన్ని లే ఆఫ్ అయి వున్నాయి. కొన్ని ఫంక్షన్ చేస్తున్నాయి. వాటి వివరాలన్ని నా వద్ద వున్నాయి. గౌరవ సభ్యులకు తెలియ చేస్తాను. ఇక చక్కెర కర్మాగారాలు మూడు వున్నాయి. పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ 1993-94 సంవత్సరంనుంచి లే అవుట్‌లో వుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియ చెస్తున్నాను. అసలు మూడు కర్మాగారాలు నష్టాలలో నడుస్తున్నాయి. రమారమి ఇప్పటి వరకు 7 కోట్ల 98 లక్షల రూపాయల నష్టాలలో పాలకొల్లు ఫ్యాక్టరి వుంది. అందులో 396 మంది ఉద్యోగస్తులు వున్నారు.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, వారికి వేతనాలు ఎప్పుడు యిస్తారు? నంద్యాల చక్కెర ఫ్యాక్టరీ 1991 నుంచి ఈనాటి వరకు నష్టాలలో నడుస్తోంది మధ్యలో 1991-92, 1995-96 తప్పించి మిగతా అన్ని సంవత్సరాలు నష్టాలతో నడిపింది ఇక్కడ 16 కోట్ల 12 లక్షల రూపాయలు నష్టం ఉంది. ఉద్యోగస్తులు 294 మంది నిరాశ్రయులు అయినారు. నాగార్జున షుగర్ ఫ్యాక్టరీ 1992 నుంచి 1996-97 వరకు మధ్య ఒక్క సంవత్సరం తప్పించి నష్టాల్లో నడిపింది. రమారమి 30 కోట్ల రూపాయలతో ఈ కర్మాగారం నష్టాల్లో నడుస్తోంది. దీంట్లో 646 మంది ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. ఇక్కడ లే ఆఫ్ కారణాలు ఏమంటే ఇక్కడ తగినంత చెరకు లభ్యం కాకపోవడం కారణం అదే విధంగా వరుసగా నష్టాల్లో ఉండడం వల్ల ఈయొక్క ఫ్యాక్టరీ క్లోజ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇవి అన్నీ ఎస్.ఎఫ్.సి. వాటియొక్క అంచనా వేయడానికి కాలపరిమితిని ఒక సంవత్సరానికి పెంచమని గౌరవ సభ్యులను అడుగుతున్నాను. అందుచేత ఒక సంవత్సరం పెంచడానికి వారు తప్పకుండా అంగీకరించాలని సభ ద్వారా వారిని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The Question is:

"That this House disapproves the Andhra Pradesh Cooperative Societies (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 15 of 1997) promulgated by the Governor on 6th November, 1997."

The Motion was negatived and the Statutory Resolution was lost.

The Question is:

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

Motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- The question is:

"That Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clauses 2, 3 and Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Dr. Metla Satyanarayana Rao:- Sir, I beg to move:

That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1997 be passed.

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1997 be passed.

(Pause)

Motion was adopted and the Bill was passed.

(2) 1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) వడ్డీ వ్యాపారుల (సవరణ) బిల్లు

Sri T. Devender Goud (Deputing the Chief Minister):- Sir, I beg to move:

"That the Andhra Pradesh (Telangana Area) Money Lenders (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

(Sri M. Kodanda Reddy, Sri N. Raghava Reddy and others on their legs)

Mr. Deputy Speaker:- Yes, Mr. Kodanda Reddy, what do you want?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్ష, రెవిన్యూ మంత్రిగారు ముఖ్యమంత్రిగారు తరఫున ఒక బిల్లు సభలో పెట్టినారు. మా అభిప్రాయం వినండి. బిల్లు 35 ఆఫ్ 1997 దీంట్లో మనీ లెండర్సు యాక్టును ఒక ఎమెండుమెంటు తీసుకొచ్చినారు. దీంట్లో గిరివి అనే మాట ఎవర్నైతే గిరివి పెట్టుకొంటారో దాని విషయంలో తెలంగాణాలో ఒక రకమైన చట్టం కోస్తా ఆంధ్రలో ఒక రకమైన చట్టం ఉంది. రాష్ట్ర మొత్తం మీద ఒకే చట్టం తీసుకురావడానికి మీ అభిప్రాయం. ఇదే కాకుండా చట్ట పరిధిలో లేకుండా చాలా పెద్ద ఎత్తున మిత్తికి ఇస్తున్నారు. అందువల్ల దీంట్లో చాలా లొసుగులు ఉన్నాయి. చాలా విషయాలు చర్చించుకోవాలి. కాబట్టి నేను విషయాలలోకి లోతుగా పోకుండా మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించాలని తద్వారా సెలక్టు కమిటీలో చర్చ చేసుకొన్న తరువాత సంపూర్ణమైన బిల్లు తీసుకురావడానికి ప్రభుత్వానికి మీద్వారా సలహా ఇస్తున్నాము.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్ష, ఈ బిల్లుకు సంబంధించినంతవరకు చాలా చర్చించవలసినటువంటి అవసరం ఉంది. అనేక ప్రాంతాలలో వడ్డీ వ్యాపారం చేసేటటువంటి దాంట్లో ఇవి అన్ని ఒక్కొక్క చోట ఒక్కొక్క రకమైన పద్ధతుల్లో ఉన్నాయి. ముఖ్యంగా పేద వాళ్లలోనే ఈ తాకట్టులు పెట్టడానికి అవకాశం ఉంది కాబట్టి కొంచెము చర్చించి సమగ్రంగా దీనిని తీసుకురావడం కోసం ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపించవలసిందిగా మా పార్టీ తరఫున కోరుతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్ష, నాకు తెలియక అడుగుతున్నాను తెలంగాణాలో వేరే వడ్డీ వ్యాపారం, ఆంధ్రలో వేరే వడ్డీ వ్యాపారం ఉన్నదా? వేరువేరుగా ఎందుకు ఉండాలి? రెండు కలిపి ఒకటే చేయలేరా? అసలు ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపితే అందులో మాట్లాడుతాము వివరాలన్నీ దయచేసి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్ష, మనీ లెండింగ్ విషయంలో తెలంగాణాకు ఒక రకంగా ఎమెండుమెంటు, ఆంధ్ర ప్రాంతానికి ఒక రకంగా ఉండడం జరిగింది. సమగ్రంగా చర్చించుకోడానికి మంచి అవకాశం వస్తుంది కావున ఈ యొక్క బిల్లును సెలక్టు కమిటీకి పంపించాలని మా పార్టీ తరఫున మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ డి. రామ్‌మోహన్:- అధ్యక్ష, తెలంగాణా అనే మాట సరిగాలేకుగా వచ్చింది, ఇది మంచిది కాదు. దీనిని తప్పకుండా సెలక్టు కమిటీకి పంపించాలని మా ఇండిపెండెంట్సు తరఫున కోరుతున్నాను.

శ్రీ సి· కృష్ణయాదవ్:- అధ్యక్ష, ఈ బిల్లు ఇంకా అసమగ్రంగా ఉంది కాబట్టి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించాలని మిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్ష, ఈ బిల్లు కోదండరెడ్డిగారు మిగతా వాళ్లు సెలక్టు కమిటీకి పంపించమని అడిగారు· కోదండరెడ్డిగారు అనుకొన్నట్టు టోటల్‌గా యూనిఫాం యాక్టు ఏమీ కాదు ఇది· తెలంగాణా ఏరియాకు మనీ బెండర్స్ యాక్టుకు కొన్ని ఎమెండుమెంట్స్ మాత్రమే తీసుకొనివచ్చారు· ఆంధ్ర ఏరియాలో సెపరేటు యాక్టు ఉన్నది· ఇక్కడ కూడా అదే యాక్టుకు కొన్ని ఎమెండుమెంట్స్ మాత్రమే ఈ ఏరియాకు సంబంధించినంతవరకు తీసుకురావడం జరిగింది· అయినా గౌరవ సభ్యులు అందరూ అడుగుతున్నారు కనుక మాకు ఎలాంటి అభ్యంతరం లేదు సెలక్టు కమిటీ వేయడానికి· We will move a separate motion for referring it to the Select Committee Sir.

ప్రభుత్వ బిల్లులు

(3) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (మూడవ సవరణ) బిల్లు

Sri P. Ashok Gajapathi Raju (Deputing the Chief Minister):- Mr. Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there are only four very small Bills. We can finish all the four.

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్ష, మేము అందరం చెప్పి వున్నాము· మంత్రిగారు 5 నిముషములు టైము అడిగారు· ఇప్పుడు 5 నిముషములు కాదు 10 నిముషములు అయి పోయింది· రెవిన్యూ మంత్రి లాగ పెద్ద మనిషిగా వ్యవహరించమని ఫైనాన్స్ మంత్రిగారికి సలహా ఇచ్చి సెలవు తీసుకొంటున్నాము· థ్యాంక్యూ·

(ప్రతిపక్ష సభ్యులు అందరూ సభనుంచి వెళ్లిపోయినారు)

శ్రీ పి· అశోకగజపతిరాజు:- అధ్యక్ష, నేను 5 బిల్సు పాస్ చేద్దామని చెప్పాను· ఒక బిల్లు సెలక్టు కమిటీకి వెళ్లిపోయింది· ఇంకా నాలుగు బిల్స్ వున్నాయి· ఈ నాలుగు బిల్స్ పాస్ చేసుకొని వెళదాము· చెప్పిన మాట నిలబెడతాము· ఈ బిల్లులోని సేలియంట్స్ పాయింట్స్····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరు లేకుండానేనా?

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, వాళ్లకి ఇంటరెస్టు లేదు, వెళ్లిపోయారు పోతేపోనీ ఈ బిల్స్ పాస్ కావాలి. టైము లేదు. వారికి సింప్లిఫికేషన్ బిట్ట ట్యాక్సేషన్ కావాలి. అందుకోసం వాళ్లతో సంప్రదించి ఎస్ ఎఫ్.టి. నాలుగు రూపాయలు వేయాలనే ఉద్దేశ్యంతో పెట్టినాము డిలే పేమెంటుకు ఎక్కువ ఇంటరెస్టు ఉండాలనే ఉద్దేశ్యంతో పెట్టినాము. చిన్న వ్యాపారస్థులు 10 లక్షల రూపాయలు టర్న్ ఓవర్ లోపల ఉన్న వారిని పూర్తిగా నూటికి నూరు పాళ్లు ఇంచుమించు అయన ఇచ్చిన టర్న్ ఓవర్ మనం స్వీకరించడం Only 5% of the assessments will go in for checking. చిన్న వ్యాపారస్థులను నమ్మటం తప్ప ఇంకా అంతకన్నా సవరణలు ఏమీ లేవు అని తమద్వారా గౌరవ సభ్యులను ఆమోదించమని కోరుతున్నాను.

8.30 రా | Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

Motion was adopted and the Bill was considered.

CLAUSE - 2

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That for Clause 2 substitute the following:

Amendment of Section 5 G. | 2. In the Andhra Pradesh General Sales Tax Act, 1957 (hereinafter referred to as the principal Act), after the proviso to sub-section (1) of Section 5 G, the following proviso shall be added namely:-

"Provided further that if a dealer who executes a works contract of construction of apartments or buildings, so opts, the assessing authority of the area may accept, by way of composition an amount calculated at the rate of rupees 4/- (Rupees four only) per square foot of the constructed area."

Mr. Deputy Speaker:- Amendment moved.

The Question is:-

"That for Clause 2 substitute the following:

Amendment of Section 5G. | 2. In the Andhra Pradesh General Sales Tax Act, 1957 (hereinafter referred to as the principal Act), after the proviso to sub-section (1) of Section 5 G, the following proviso shall be added namely:-

"Provided further that if a dealer who executes a works contract of construction of apartments or buildings, so opts, the assessing authority of the area may accept, by way of composition an amount calculated at the rate of rupees 4/- (rupees four only) per square foot of the constructed area."

(Pause)

Motion was adopted and the Amendment was carried.

Mr. Deputy Speaker:- The Question is:

That Clause 2, as amended, do stand part of the Bill.

(Pause)

Motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSES

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 3 to 7, Clause 1, Enacting formula and long title.

The Question is:

That Clauses 3 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

Motion was adopted and Clauses 3 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997 be passed.

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997 be passed.

(Pause)

Motion was adopted and the Bill was passed.

(4) 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపములను హేతుబద్ధము చేయు (రెండవ సవరణ) బిల్లు

Sri P. Ashok Gajapathi Raju (Deputing the Chief Minister):- I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of staff pattern and pay structure) (Second Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the reason for bringing this Bill is very simple. For victims of atrocities particularly Scheduled Castes and Scheduled Tribes people there is an avenue

for appointment in Government. Then, also to give an avenue to those who has worked in the Government under G.O.Ms.No. 212 and G.O.P. No. 112. Sir, this is accepted policy of the Government that has been going on for sometime. We want to give it a legal status. That is why we are bringing this amendment to the Bill Sir. I request the august House to pass the Bill.

Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh (Regulation of appointments) to Public Services and rationalisation of staff pattern and pay structure (Second Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

Motion was adopted. The Bill was considered.

CLAUSE - 2

Mr. Deputy Speaker:- The Question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE - 3

Mr. Deputy Speaker:- The Question is:

That Clause 3, do stand part of the Bill.

(Pause)

Motion was adopted and Clause 3 was added to the Bill.

There are no amendments to Clause 1, Enacting Formula and Long Title.

The Question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

That the Andhra Pradesh Regulation of appointments to Public Services and rationalisation of staff pattern and pay structure (Second Amendment) Bill, 1997 be passed.

Mr. Deputy Speaker:- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh Regulation of appointments to Public Services and rationalisation of staff pattern and pay structure (Second Amendment) Bill, 1997 be passed."

(Pause)

Motion was adopted and the Bill was passed.

(5) 1997; ఆరోగ్య వైజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

Dr. N. Janardhan Reddy (Minister for Health, Medical and Family Welfare):- I beg to move:

"That the University of Health Sciences (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

డాక్టర్ ఎస్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు ఎన్·టి·ఆర్· పేరును పెట్టాలని ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేయటం జరిగింది· ఈ యూనివర్సిటీ ఎన్·టి·ఆర్·కు కన్నబిడ్డ వంటిది· అఖిలాంధ్ర ప్రజలయొక్క ఖ్యాతిని, తెలుగుదేశం యొక్క గౌరవాన్ని దేశదేశాలలో వ్యాపింపజేసినటువంటి ఎన్·టి·ఆర్·గారి పేరు మీద యూనివర్సిటీ పెడితే మనకందరకూ గర్వకారణమని తలచి ఈ యూనివర్సిటీకి ఎన్·టి·ఆర్· యూనివర్సిటీ ఆఫ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్, 1986 అని మార్పు చేయాలని, అదే విధంగా అకడమిక్ కౌన్సిల్‌కు బదులు అకడమిక్ సెనెట్ అని, శ్రీ ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్స్ బదులు శ్రీ ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్స్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ మెడిసిన్ అని ఎమెండ్‌మెంట్ కోరటం జరుగుతోంది· ఈ బిల్లును కన్‌సిడర్ చేయాలని కోరుతున్నాను·

శ్రీ జి· రామ్‌మోహన్:– అధ్యక్షా, ఈరోజున మాకందరకూ ఎంతో ఆనందంగా ఉంది· నందమూరి తారక రామారావుగారు కృష్ణా జిల్లాలో పుట్టిన వ్యక్తి· మహానుభావుడు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు· ఆయన పేరు మా జిల్లాకు పెట్టుకోవాలని అనుకోవటం జరిగింది· ఏదేమైనప్పటికీ మన రాష్ట్రంలోనే కాక యావత్ దేశంలో మొట్టమొదటిసారిగా ఈ యూనివర్సిటిని మా జిల్లాలో స్థాపించి చేయటం జరిగింది· దానికి ఎన్·టి·ఆర్· పేరు పెట్టి నందుకు నేను మా ఇండిపెండెంట్స్ ఫోరం తరఫున మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను·

శ్రీ ఎస్· ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్):– అధ్యక్షా, ఈ యూనివర్సిటీకి స్వర్గీయ ఎన్·టి·ఆర్·గారి పేరు పెట్టుకోవటం చాలా హర్షణీయం, చాలా సంతోషకరం· ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వంటి అనేక విషయాల గురించి ఈ బిల్లులో మంత్రిగారు డిటెయిల్డ్ నోట్ ఇవ్వటం జరిగింది·

In these circumstances, it is proposed to include the Secretary, Andhra Pradesh Vaidya Adhyayana Parishad also as one of the Members of the Executive Council of the University of Health Sciences, Vijayawada by amending statute IV in the second schedule to the principal Act No. 6 of 1986 as follows:-

The Amendment required in the Second Schedule to the Principal Act in the Statute IV in Clause 1 under the Head:- Clause 1 - Ex-Officio Members ..1, after item 6, the following shall be added namely: Serial No. 7 - Secretary, Andhra Pradesh Vaidya Adhyayana Parishad, may be included కాబట్టి ఈ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ యోగాధ్యయన పరిషత్‌ను కూడా మెంబర్‌గా ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వేర్పుకోవాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఆర్. వందనశేఖర్‌రెడ్డి:– ఇంద్రకరణ్‌రెడ్డిగారు మొట్టమొదటిసారిగా మాట్లాడినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బిల్లుతో ఏకీభవిస్తూ ముగిస్తున్నాను.

8.40 ర.

డాక్టర్ ఎస్.ఎ. ఖలీల్ భాషా (కడప):– అధ్యక్షా, ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో ఆరోగ్య శాఖ ముఖ్యమైనది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఏ రాష్ట్రంలో ఆరోగ్యవంతులైన వారి జనాభా ఎక్కువ ఉంటుందో ఆ రాష్ట్రం యొక్క ఆదాయం ఎక్కువగా ఉంటుంది. ఆ రాష్ట్రం యొక్క పర్ క్యాపిటా కూడా ఎక్కువ ఉంటుంది. మన రాష్ట్రంలో చాలామంది ప్రజలు పల్లె ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ పల్లె ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో 90 శాతం రైతు కూలీలున్నారు. వారికి ఏ చిన్న జబ్బు వచ్చినా చాలా కష్టమవుతుంది. ఏదో ఒక పెద్ద జబ్బు వస్తే ఎంతో శ్రమపడి పట్టణ ప్రాంతాలకు వెళ్లి ఎంతో డబ్బు ఖర్చు పెట్టుకొని నయం చేసుకోడానికి ఎన్నో ఇబ్బందులను పడవలసి వస్తుండేది. అలాంటి పరిస్థితుల్లో రోజుకు రూ. 50/– లు చొప్పున కన్‌సాలిడేటెడ్ పే మీద ఎంతోమంది వైద్యులను పల్లె ప్రాంతాల్లో నియమించి, వారి ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడానికి స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు ఎంతో దోహదం చేశారు. ఆ రోజుల్లోనే యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ యాక్ట్‌ను వారు తీసుకురావడం జరిగింది. ఆ యాక్ట్ తరువాత విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటైంది. విజయవాడ ఒక గుర్తింపు పొందిన పట్టణమయినప్పటికీ చెప్పుకోదగ్గ అభివృద్ధి చెందలేదు. ఈ యాక్ట్ చేసిన తరువాత విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ వచ్చిన తరువాత అక్కడ వైద్య, ఆరోగ్య సౌకర్యాల క్వాలిటీ పెరిగింది. ఈ రోజు వైద్య శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. ఇది ఎన్నో భాగాలుగా విస్తరించింది. ఈ వైద్య స్పెషాలిటీస్ ఈ రోజు పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు, పల్లె ప్రాంతాలకు కూడా విస్తరించాయి. పట్టణాలలో ఉన్న క్వాలిటీ సేవలు, స్పెషాలిటీలు నేడు జిల్లా కేంద్రాలకు, పల్లె ప్రాంతాలకు ఇంకా తీసుకురావలసిన అవసరముంది. పల్లె ప్రాంతాలలోని ప్రజలు స్పెషాలిటీ వైద్య సౌకర్యాలు చేయించుకోవాలంటే పట్టణాలకు వెళ్లి చేయించుకునే స్థితిలో లేరు. వాటిని పల్లె ప్రాంతాలకు కూడా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ అకాడెమిక్ కౌన్సిల్‌లను అందులో చేర్చడం జరిగింది. యునాని, హోమియోకు సంబంధించిన వైద్య నిపుణులను కూడా ఇందులో చేర్చడం చాలా సమంజసం. అన్ని వైద్య శాస్త్రాలలో ఉన్న అన్ని విభాగాలకు చోటు కల్పించడం వల్ల మెధావుల సేవలు పొంది ఆ స్పెషాలిటీ వైద్య సేవలను పల్లె ప్రాంతాలకు తీసుకువెళ్లే అవకాశం ఉంది. ఈ రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో సేవ చేసిన మహాపురుషుడు స్వర్గీయ ఎన్.టి. రామారావుగారి పేరును ఈ యూనివర్సిటీకి పెట్టడం ఎంతో సముచితం. ఎంతోమంది పేద ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ ఎమెండ్‌మెంట్ చేయడం జరిగింది. దీనికి మా మద్దతు తెలుపుతున్నాను. ఈ అవకాశాన్ని కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి (ఎమ్మిగనూర్):– అధ్యక్షా, ఈరోజు సుదినం· యావత్ప్రపంచ రాజకీయ చరిత్రలో మరచిపోలేని మహా నాయకుడు ఎన్.టి. రామారావుగారి పేరును హెల్త్ యూనివర్సిటీకి పెట్టినందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారికి అభినందనలు తెలియచేస్తున్నాను· సినిమాలను, రాజకీయాలను ఎన్నో మలుపులు తిప్పిన ఆయనతో నాకు 25 సంవత్సరాల పరిచయం ఉంది· ఈ హెల్త్ యూనివర్సిటీని ఆయనే స్థాపించారు· ఆయన స్థాపించిన యూనివర్సిటీకి ఆయన పేరును పెడుతూ తీసుకువచ్చిన ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఆ మహానాయకుని పేరు పెట్టినందుకు మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, హెల్త్ మినిస్టర్‌గారిని, మన ముఖ్య మంత్రిగారిని అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

Dr. G. Vijaya Rama Rao:- Sir, the naming of the Health University after N.T.R. is a right decision. It will be appreciated by the Medical community throughout the State. Before 1986 the eight medical colleges were distributed among three Universities. There were different syllabus and there was no unanimity among the medical syllabi in the Universities. So, the entire medical students and the medical community were asking and demanding for a separate Medical University before 1986. In 1986 it was N.T.R., the then Chief Minister who created the Medical University at Vijayawada. I want to make one request particularly for Telangana area. The Kakatiya Medical College and the two medical Colleges at Hyderabad are there. The Medical College students in these Universities are facing academic problems. You kindly create an extension counter or create some branch office on behalf of the Medical University at Hyderabad so that it will be more convenient for the medical students in the Telangana area.

డాక్టర్ ఎన్· జనార్దనరెడ్డి:– అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు ఈ బిల్లును సమర్థించినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· శ్రీ ఇందుకరణ్ రెడ్డిగారు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో యోగాధ్యయన పరిషత్ సెక్రటరిని కూడా ఒక మెంబర్‌గా చేయమని కోరడం జరిగింది· తప్పకుండా అలా చేయడానికి చర్యలు తీసుకుంటాము· అలాగే డాక్టర్ విజయరామారావుగారు ఉస్మానియా, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల ఇబ్బందులను ప్రస్తావించారు· దానిని పరిశీలించి వారికి సహాయం చేస్తామని మనవిచేస్తున్నాను· నేను చదివేటప్పుడు హెల్త్ యూనివర్సిటీ కావాలని కోరిన వారిలో నేను ఒకడిని· ఆ కోరికను స్వర్గీయ ఎన్·టి· రామారావుగారు పూర్తిచేశారు· ఆయన స్థాపించిన హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టేందుకు నాకు అవకాశం కలిగినందుకు నాకు చాలా సంతోషంగాను, ఆనందంగాను ఉంది· ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- The question is:

"That the University of Health Sciences (Amendment) Bill 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 to 11 Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. N. Janardhan Reddy:- Sir, I beg to move:

"That the University of Health Sciences (Amendment) Bill 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the University of Health Sciences (Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(6) 1997. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు.

Dr. Metla Satyanarayana Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్ష, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1994 క్రింద నమోదు కాబడిన సంఘాలకు మాత్రమే సహకార సంఘాల సమాఖ్యలో సభ్యులుగా చేరుటకు అర్హత వున్నది· కనుక ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయసహకార చట్టం 1995 క్రింద నమోదు కాబడిన సంఘాలను 1964 చట్టం క్రింద నమోదు కాబడిన కేంద్ర ఎపెక్స్ సంఘాల సమాఖ్యలో సభ్యత్వం పొందే అర్హత లేదు· నూతన సొసైటీ చట్టం క్రింద నమోదు అయిన సొసైటీలు ఒక ఎపెక్స్‌బాడీగా ఏర్పడి తమ వ్యాపార కార్యక్రమాలను అభివృద్ధిపరచుకోగల అవకాశం వున్న సొసైటీలు తక్కువ సంఖ్యలో రిజిష్టర్ అయినందున సమాఖ్యగా ఏర్పడడానికి ప్రస్తుతం వీలులేదు· అంతేగాక ఈ సొసైటీలు కొత్తగా ఏర్పడినందున వ్యాపార కార్యక్రమాలు నిర్వర్తించడానికి మౌళిక సదుపాయాలు ఏర్పడక పోవడం వల్ల యిప్పటికే మౌళిక సదుపాయాలు కలిగి 1964 చట్టం క్రింద రిజిష్టర్ అయిన సొసైటీలతో వ్యాపార లావాదేవీలు ఏర్పరచుకోవలసిన అవశ్యకత వున్నది· కనుక 1964 చట్టానికి తగిన సవరణలు జరిపితే, నూతన చట్టం 1995 క్రింద నమోదైన సంఘాలకు కూడా ఎపెక్స్ లెవెల్ సొసైటీలో సభ్యులుగా గుర్తింపు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతారు· తద్వారా ఎపెక్స్ సొసైటీ వ్యాపారం కూడా అభివృద్ధి చెందుతుంది· కనుక సహకార వ్యవస్థను పటిష్టపరచాలనే ధృక్పథంతో తలపెట్టిన సెక్షన్ 19(బి)ను సభ ఆమోదించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 2, Clause 1 Enacting Formula and Long Title. The question is:

"That Clause 2 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. Metla Satyanarayana Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 8.52 p.m. to meet again at 9.00 a.m. on Friday the 28th November, 1997)

పేజీ·నెం·

9· ప్రభుత్వ బిల్లులు· .. 395

(1) 1997, ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ బిల్లు·

(2) 1997, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలు పాల్గొను) బిల్లు·

– (ప్రతిపాదించబడినవి)

10· రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన .. 396
విషయము:
"అదిలాబాద్ జిల్లాలో గిరిజనులపై పోలీసు
అత్యాచారాలను గూర్చి"·

11· సభాపతి రూలింగ్: .. 418

"వాయిదా తీర్మానముల అనుమతి గురించి"·

12· సభా కార్యక్రమము· .. 420

13· ప్రభుత్వ బిల్లు: .. 420

1997, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ రెండవ సవరణ బిల్లు·

– (ఆమోదించబడినది)

14· చట్టబద్ధ తీర్మాణం: .. 438
"1997, సెప్టెంబరు 27వ తేదీన గవర్నరు
జారీ చేసిన 1997, ఆంధ్రప్రదేశ్ రోడ్ల
అభివృద్ధి సంస్థ ఆర్డినెన్స్‌ను నిరాకరిస్తూ"

15· ప్రభుత్వ బిల్లు: .. 438

1997, ఆంధ్రప్రదేశ్ రోడ్ల అభివృద్ధి సంస్థ బిల్లు·

– (ఆమోదించబడినది)

16· సభా కార్యక్రమం· .. 482

(తరువాయి నాలుగవ కవరులో

పేజి.నెం.

17. చట్టబద్ధ తీర్మానం: .. 483
"1997, నవంబర్ 6వ తేదీన గవర్నర్ జారీ చేసిన 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్స్‌ను నిరాకరిస్తూ".

18. ప్రభుత్వ బిల్లులు: .. 483
(1) 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు.
- (ఆమోదించబడినది)

(2) 1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) వడ్డీ వ్యాపారుల (సవరణ) బిల్లు.
- (కొనసాగింపు)

(3) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (మూడవ సవరణ) బిల్లు.
- (ఆమోదించబడినది)

(4) 1997, ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (రెండవ సవరణ) బిల్లు.
- (ఆమోదించబడినది)

(5) 1997, ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.
- (ఆమోదించబడినది)

(6) 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు.
- (ఆమోదించబడినది)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."